శ్రీ కొండపల్లి వెంకటవరదయ్యగారి

జీవిత చరిత్రము



గ్రంథకర్తలు

పద్యాల సోదరులు

“శ్రీ రామ శరణ్”

శ్రీ కుందుర్తి వేంకట నరసయ్యగారి

జీవిత చరిత్రము



గ్రంథకర్తలు :

పద్యాల సోదరులు

ప్రథమముద్రణ : 1966

వెల : రు. 2-25 పై

పాండురంగా ప్రెస్,
తెనాలి.

శ్రీ గాయత్రీ పీఠాధిపతులగు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీస్వామివారి

ఆశీఃపూర్వక ప్రశంస

శ్రీ నరసదాసుగారు నామసంకీర్తనావతారపురుషులు :

ధర్మానుష్ఠానవర్జితమై, పాపభూయిష్ఠమైన కలియుగములోని మానవులు పూర్వయుగములలోవలె తపస్సులను గాని, ధ్యానములనుగాని చేయలేరుకనుక వారు తరించు సాధనమేమని అగస్త్యులవారు హయగ్రీవులవారిని, నారదుడు బ్రహ్మదేవుని అడుగగా, కలియుగములోని మానవులు తరించుటకు భగవన్నామసంకీర్తనమే ముఖ్యసాధనమని వారు సెలవిచ్చిరి.

కలియుగములో 5000 సం॥లు దాటినతరువాత కలిపురుషుని ప్రభావము యింకను ఎక్కువ అగుటచే, భగవన్నామ సంకీర్తన, రూపభక్తి ప్రచారము చేయవలసిన ఆవశ్యకత మరింత ఎక్కువయ్యెను. ఉత్తరదేశములో శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారిగారు, హరేరాంబాబాజీగారు, శ్రీ సియారఘునాధశరణ్ గారు మున్నగు మహాపురుషులను భగవంతుడు తన అంశచేత నవతరింపజేసి వారిద్వారా నామసంకీర్తన, రూపభక్తిని ప్రచారములోనికిదెచ్చి, ఆంధ్రదేశములో అట్టి భక్తిప్రచారమునకై శ్రీ కుందుర్తి నరసదాసుగారిని, శ్రీరఘువరదాసుగారిని తన అంశచేత నవతరింపజేసినారు.

రఘువరదాసుగారు పూర్వాశ్రమములోను, తురీయాశ్రమమును స్వీకరించి శ్రీ అవధూతేంద్ర సరస్వతీస్వామి అను పేరులోను, భగవన్నామమును మధురముగా గానము చేయుచూ నాస్తికప్రజానీకమును ఆస్తికులుగను, భక్తులుగను గావించి వారినందరిని భక్తితరంగములలో నోలలాడించుచున్నారు.

శ్రీ సరసదాసుగారు భగవదంశ సంభూతులును కారణజన్ములును అగుటచేత, జన్మించినది మొదలు భగవన్నామ సంకీర్తనమాధుర్యమును చవిచూచుచు, క్రమేణ నామసంకీర్తనావతారపురుషులుగ రూపొందిరి. వారికి చిన్నప్పటినుండియు ప్రపంచవిషయములలోకి మనస్సుపోక, భగవన్నామసంకీర్తనములోనే నిమగ్నమై యుండెడిది. అందుకుతగినట్లుగ వారికి ఆంధ్రవాల్మీకులు అగు శ్రీవాసుదాసుగారు గురువులుగలభించి వారికి రామమంత్రము నుపదేశించి ప్రోత్సహించిరి. ఆ మంత్రమును జపించుచు, శ్రీరామకోటిని వ్రాయుచు, ఎంతో పవిత్రముగ నామసంకీర్తనములో జీవితమును గడుపుచున్న సరసదాసుగారిని, వాసుదాసుగారు చూచి 'లోకకళ్యాణముకొరకే నీ మూర్తి అవతరించినది. కనుక, నీవు రామనామప్రభావమును ప్రజలకు బోధించి తరించుమని ఆశీర్వదించిరి.

అంతట సరసదాసుగారు ప్రయాగలోని త్రివేణీసంగమ జపమహాత్మ్యమునువిని, అచటికేగి, మాఘమాసమంతయు అచటతపస్సుచేయుచు రోజుఒకటికి 80, 90 వేల రామనామమును జపముచేసిరి. ఆ తపఃఫలితముగ నొక మహాపురుషుడు ఆయనఎదుట ప్రత్యక్షమై, హాస్తమస్తక సంయోగముతో

వారికి శ్రీరామత్రయోదశాక్షర మహామంత్రము నుపదేశించి నామప్రచారముద్వారా ప్రజలను తరింపచేయవలసినదని వారిని ఆశీర్వదించి అంతర్ధానమైరి. అంతట నరసదాసుగారు శ్రీరాముని జన్మక్షేత్రమైన అయోధ్యకు వెడలి, ఆ మంత్రమును అక్షరలక్ష పురశ్చరణ గావించుచుండగా, కన్నులు మూసికొనివున్న స్థితిలోనే రామసాక్షాత్కారమును పొందిరి. కన్నులు తెరువగనే ఆమూర్తి అంతర్ధానమయ్యెను. అంతట ఆచోటనే జీవన్ముక్త మహాపురుషులగు శ్రీసియా రఘునాథ శరణ్ గారు నరసదాసుగారి యోగ్యతనుగ్రహించి, రామ పంచాయతన మంత్రమునుగూడ నుపదేశించి 'శ్రీరామశరణ్' అను దీక్షానామమును అనుగ్రహించి ఆశీర్వదించిరి. తదుపరి నరసదాసుగారు కాశీలో శివపంచాక్షరీమంత్రమును, బృందావనములో కృష్ణమంత్రమును పురశ్చరణగావించి ఆదేవతల అనుగ్రహమునుకూడ పొందిరి. తరువాత ప్రభుదత్త బ్రహ్మచారిగారి ఆశీస్సులనుపొంది ఆంధ్రదేశమునకు వచ్చిరి.

తరువాత నరసదాసుగారు రామనామసంకీర్తన చేయుచూ ఇతరులచేత చేయించుచుండగాక, రామ నామముతో బియ్యమును ఏరి దానినే అన్నముగ స్వీకరించు చుండిరి. ఇంకను రామకోటిని వ్రాయుచూ ఒక కోటిన్నర రామకోటితో రాముని జననము మొదలు, రామ పట్టాభిషేకమువరకు బొమ్మలను చిత్రించిరి. ఆచిత్రలేఖనమును గుంటూరులోని రామనామక్షేత్రములో నాచేత బహిరంగ పరిచించిరి. ఆ రామకోటి లేఖనకుగాక మొత్తంమీద సుమారు 8 కోట్ల రామనామమును లిఖించిరి. వారు నివసించి యున్న బుద్దాం అను గ్రామములో రామమందిరమునునిర్మించి,

అచటి ప్రజల నందరిని భక్తులుగ జేసి ఆ గ్రామమును 'నామ ప్రయాగ'గ మార్చిరి. ఆ మందిర నిర్మాణమునకు తమకున్న స్వల్పభూమిని, ఆస్తి కూడ వ్యయపరచిరి. ఇంకను అనేక చోట్ల రామమందిరములను నిర్మాణము కావించిరి బందలాయ చెరువులోని రామమందిరము రామనామోచ్చారణతోనే నిర్మింపబడినది. రామనామ ప్రభావమునుగురించి అనేక గ్రంథ ములను వ్రాసిరి. రామనామ ప్రభావమును గురించి వారికృషి అసదృశమగుటచేత, వారి ప్రవచనము కథా సంకీర్తనము, నిరుపమానములై, శ్రోతలను భక్తితరంగములలో నోలలాడించును ఇట్టివారి భక్తి నిష్ఠకు తోడుగ, వారు సకాల సంధ్యా వందనము, సహస్ర గాయత్రీజపము, యితర అనుష్ఠానములు, వైశ్వదేవము మున్నగు సదాచార సంపత్తులతో గూడిన కర్మ నిష్ఠను జగద్గురు శంకరుల అద్వైత భాష్య శ్రవణము, మననములద్వారా జ్ఞాననిష్ఠనుగూడ సంపాదించుకొనిరి. వారి గురు సేవ అద్భుతము. వారి శిష్యవాత్సల్యము ఇంకను అద్భుతము. శుద్ధసత్వప్రధానమై ప్రేమపూరితమైన మన స్సుతో, ప్రేమపూరితమై నోరునిండిన వాక్కులతో, ప్రేమ పూరితమైన ఆదరణతో వారు పండిత పామరులను అన్ని వర్ణ ముల వారిని, స్త్రీ పురుష బాలురను అందరిని ఆకర్షించి భక్తిలో ముంచివేయుచున్నారు, ఇల్లు రామనామ లేఖనము, రామనామసంకీర్తనము, రామనామ ప్రవచనము, రామ నామాన్న భోజనము, రామనామవస్త్ర ధారణము అను పంచ శీల ప్రణాళికతో వారిమనస్సు రామనామమయమై, దేహము కూడ పవిత్రమై రామనామమును ధ్వనింపచేయుచున్నదా అన్నట్లయినది.

ఈ విధముగ వారి జీవితము నిరాడంబరమై, పవిత్రమై రామనామమయమై ధన్యమైనది. అందుచేత, వారి దర్శనము చేతను, సాంగత్యము చేతను, శిష్యత్వము చేతను, సేవచేతను అనేకమంది నాస్తికులు భక్తులుగ మారిరి. దివిసీమలో అనేక గ్రామములలోనివారు వారిని సాక్షాద్భగవంతునిగనే సేవించుచున్నారు. అట్టి మహిమాన్వితులగుటచే వారిని శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారిగారు 'మహామండలేశ్వర్' అను సార్థక బిరుదముతో నలంకరించిరి. వారు 'రామ' అను పరబ్రహ్మమునందు చరించుటచేత బ్రహ్మచారులును, కాంతా కనకములందు వాంఛలేని గృహస్థులును, నిరంతర రామనామ మననము చేయు వానప్రస్థులును, అందరిని ఆత్మస్వరూపులుగ చూచు సర్వాత్మ భావము కలిగి, జగత్కుటుంబులై, కాషాయవస్త్రధారణము మాత్రము చేయని యతీశ్వరులును అయి విరాజిల్లుచున్నారు. నా అధ్యక్షతను జరిగిన వారి షష్ట్యబ్దిపూర్తి మహోత్సవములో వారియందు భక్తిగలవారు, శిష్యులు, భూరివిరాళముల నొసంగి భూమిని వారికి సమర్పించదలచుకొనగా, దీనినంతను బుద్ధాంలోని రామమందిరమునకు సమర్పించిరి. ధనమునందు ఎంతటి నిర్లిప్తత ! వారు రచించిన గ్రంథములను చేతనగునంతవరకు అచ్చువేయుట, వారిచ్చిన మంత్రములను జపించుచూ నామసంకీర్తనము చేసి తరించుట వారి శిష్యులు వారికిచ్చు గురుదక్షిణ అని వారు వ్రాసిచ్చిరి.

నేనును, నా పూర్వాశ్రమములో అడ్వకేటుగ నుండగ వీరి సహవాసముచే రామకోటిని వ్రాయుట, రామనామ సంకీర్తన చేయుట, రామనామముతో బియ్యమును ఏరి భుజించుట మున్నగు పవిత్ర కార్యములను చేయుచూ, వారిద్వారా

ప్రభుదత్త బ్రహ్మచారి, శ్రీసియా రఘునాథశరణ్ మున్నగు మహాపురుషుల దర్శనముచేసి వారి ఆశీస్సులను పొందగల్గితిని. తత్ఫలితముగ తురీయాశ్రమమును స్వీకరించ గల్గితిని.

ఇట్టి అద్భుతమై, పవిత్రమైన చరిత్రగల నరసదాసుగారు భగవదంశచే అవతరించిన సంకీర్తనావతార పురుషులనుటలో అతిశయోక్తిలేదు. వారు తరించిన ధన్యులుగనుక వారి వలన అశేషజనము తరింతురుగాక అని మా నారాయణ స్మరణ పూర్వక ఆశీస్సులు.

ఈ మహాపురుషుల జీవితమును రచించిన వారి శిష్యులగు శ్రీ పద్యాల సోదరులు సంస్కృతాంధ్రములలో పండితులును, కవులు నగుటయేకాక, గురు శుశ్రూషచే పవిత్రమైన మనస్సు వాక్కు కలవారై యిట్టి గ్రంథమును వ్రాయగల్గినారు. శ్రీనరసదాసుగారి జీవిత మెంత మధురమై, పవిత్రమైనదో, యీ గ్రంథరచనమున్ను అంత మధురమై పవిత్రమై విరాజిల్లుచున్నది. వీనులకు విందు గొలుపు మృదుమధురమైన భాషతోను. సమాసములతోను, యమకములతోను యీ గ్రంథము అందరిని ఆకర్షించు ననుటలో సందియములేదు. మనోవాక్కాయముల మాలిన్యమును క్షాళనము చేసికొనుటకు గురుస్తుతికి మించిన జలములేదు. అందుకనే నాకును, జగత్తునకును గురువులైన శంకరుల చరిత్రను నేను వ్రాసికొన్నాను. అటులనే యీ పద్యాల సోదరులు తమ గురువరేణ్యులు నరసదాసుగారి జీవితమును రచించి, తమ జీవితమును ధన్యము చేసికొన్నారు. వారికి సకల శ్రేయస్సులు కలుగుగాక అని మా నారాయణ స్మరణపూర్వక ఆశీస్సులు.

బందరు
17-11-1966

గాయత్రీ పీఠము.

"సర్వతంత్రవిశారద" శ్రీ కుప్పా శ్రీఆంజనేయశాస్త్రిగారి

ప్రశంసాశీర్వచనము

శ్రీరామశరణ్ కుందుర్తి వేంకటనరసయ్యగారు ఆదర్శచరిత్రముగల వ్యక్తి. వారు చిన్నప్పటినుండియు నాకు పరిచితులు. వారిది చక్కని సంప్రదాయముగల కుటుంబము. వారి తల్లిదండ్రులు లోకసమ్మాన్యులు. ఏకోపించి తల్లి ఆదర్శనారీమణి, పతివ్రతాశిరోమణి ఆమె బంగారు కడుపుపంటయే నరసదాసుగారు ఉత్తమమైన. కుటుంబములో జన్మించుటచే నుత్తమమైన నడవడి వారి కలవడినది.

చిన్నతనమునుండియు నరసదాసుగారు భక్తియందను రాగముకలవారు. భజనపూజ జపము మొదలైన సగుణోపాసన వారికి అత్యంతప్రీతికరమైనది. వారు ఎల్లప్పుడును సంకీర్తనయందు మగ్నమగుచుండెడివారు. చిన్నతనములోనే వారు చాలకీర్తనలను వ్రాసినారు. వారికీర్తనలను వినునపుడు మదికి ముదమొదవెడిది. మధురమైన కంఠస్వరముగలవారు. 'నరసుయువరాజు' అనునదిగల కీర్తనను నేను తఱచు వారిచే పాడించి ఆనందించెడివాడను.

జపముచేయుట నరసదాసుగారికి ఆబాల్యాభ్యస్తము స్నానసంధ్యాదులెల్లప్పుడును సకాలములో చేయుట వారి కర్తవ్యము. భగవంతునికి అత్యంత సన్నిహితముగా నొన

గూర్చునది పూజగాన నరసదాసుగా రత్యంతప్రీతిలో శ్రీరామ పూజచేయుచుండెడివారు. ఒకసారి శ్రీ పిసుపాటి లక్ష్మీనారా యణగారు నాతో నిట్లనిరి. నరసయ్యగారు పవిత్రమైనభావము కలవారు. వారు భగవంతున కత్యంతసన్నిహితులు. ఒకరోజున వారు భగవంతునకు పూజచేసి ప్రసాదమునకు చేతులుపట్టగా శ్రీరామ విగ్రహమునుండి ఒకపుష్పము వారిచేతిలోబడెను. ప్రత్యక్షముగా భగవదనుగ్రహము కలిగినదనుటలో నాశ్చర్యము లేదు. ఇంకను లక్ష్మీనారాయణగారు వారినిగూర్చి ఎన్నియోవిషయముల నాశ్చర్యముగ జెప్పిరి. వారి పవిత్ర భావమునకును భక్తిపూరిత హృదయమునకును మేమెంతయు సంతోషపడి వారినిగూర్చి చాలసేపు ముచ్చటించుకొంటిమి. ఇప్పటికాలములో ప్రత్యక్షముగా భగవదనుగ్రహమును ఈ రీతిగా సంపాదించుట ఎంతయు కొనియాడదగిన విషయము.

చిన్నతనములోనే వారి హృదయమున అంకురించిన భక్తిబీజములు దినదినాభివృద్ధియగుచు నేటికి బాగుగా విస్తరించినవి. ఆధ్యాత్మికమందు వారుజేసినకృషి చక్కగా ఫలించినది. ఒడుదుడుకులులేని వారినడక భక్తియం దాసక్తి కెందుచు శక్తివంతమైనది. దానిప్రభావమే వారికి మహాత్ముల సాంగత్యపరిచయములు లభించుట. ఆర్థికముగా సామాన్య కుటుంబమై ఉపాధ్యాయపదవిలో కాలముగడుపుచు ఈపూజా పురశ్చరణములు, ఈ మహాత్ముల సందర్శనభాగ్యములు, యాత్రాసేవనములు సంప్రాప్తించుట వీరిభక్తియొక్క పరా

కాష్ఠను, వీరియందలి భగవదనుగ్రహమును వేనోళ్ల చాటుచున్నది. రామమంత్రానుష్ఠానమును రామనామమును ప్రచారము చేసి తెలుగు దేశమునకు వెలుగు నిచ్చిన వీరిని రామభక్తరత్నమనుటలో సందేహమావంతయు లేదు. మఱియు వారు భక్తిప్రచారమునకుగా నెన్నియో గ్రంథముల రచించి ప్రచురించియున్నారు హిందీభాషా వేత్తగాకయే హిందీలోని గ్రంథములను తెలుగులోని కనువదించుట, అవధి భాషలో వ్రాయబడిన తులసీ రామాయణమును చక్కగా ప్రవచనము చేయుట వారి ప్రతిభా విశేషములకు ప్రత్యక్ష ప్రమాణములై యున్నవి. ఇచ్చట తులసీ రామాయణమును ప్రవచనము చేయునపుడు వారిట్లు చెప్పిరి. "ఒకసారి బాపట్లలో నన్ను తులసీరామాయణమును చెప్పుడని కొందరు కోరిరి, నేను వారిమాటను కాదనలేక చెప్పుట కొప్పుకొంటిని, కాని నాకా భాష కొత్త బాగుగా పరిచయము లేదు. నా ఇష్ట దైవమైన రామచంద్రమూర్తిని మనస్సులో ధ్యానించి చెప్పుటకు పూనుకొంటిని. రామచంద్రమూర్తి పలికించిన నా పలుకులు శ్రోతల కెంతయు నాశ్చర్యమును ఆనందమును కలిగించినవి. ఆ భగవంతుని అనుగ్రహముచేతను నే నీ రామాయణమును చెప్పుచున్నాను." కాగా వీరి జీవిత చరిత్ర మింత పరమ పావనమైనది. కలియుగమున నిట్టివారు తఱచుగా నుండుట యసంభవము. కలిప్రభావాపహృత చిత్తుల జీవితముల సరిదిద్దుట కిట్టి చరిత్ర లిక్కాలమున నెంతయు నావశ్యకములు'

* విషయమును గుర్తించి జీవితచరితమును సంగ్రహించుట

కత్యంతము శ్రమించి ప్రయత్నించి రచించిన శ్రీపద్యాల సోదరులు కడుంగడు ధన్యులు. వీరి గురుభక్తియే వీరి నీగ్రంథ కర్తలుగా నొనరించినది. ఇట్టి గురుభక్తి పరిపూర్ణులై ఇతోధికాయురారోగ్యాది శుభముల నందుచు లోకోపకార కములకు నిట్టి పెక్కు గ్రంథముల రచింతురుగాత.

మచిలీపట్టణం
18-12-66

తుప్పా శ్రీఆంజనేయశాస్త్రి
తెలుగు పండితులు, హిందూకళాశాల బందరు.

ప్రస్తావన

మనుష్యత్వము ముముక్షుత్వము మహాపురుష సంశ్రయము ప్రపంచమందు దుర్లభమైనవిగా పెద్దలు చెప్పుచున్నారు. మహాపురుషుని ఆశ్రయించుటవలననే మనుష్యత్వము ముముక్షుత్వము కలుగును. ఆ మహాపురుషుని ఆచార్య స్వామివారనియే చెప్పవలెను. తత్త్వజ్ఞానముకలిగి ప్రేమ పరిపూర్ణ హృదయులై అత్యంత సన్నిహితులుగాగల గురుస్వామి దొరకుట యదృష్టము. శ్రీరామశరణ్ గారు ఆచార్య పీఠము నధిరోహించిన తరువాతనే వారి పరిచయము మాకు లభించినది. వారియాకారమునుజూచి చాలమంది వైష్ణవులుగారనియు శైవులు గారనియు చెప్పుకొనుచుండిరి. మేమును అటులనే భావించితిమి. కాని వారి పరిచయము లభించిన తరువాత వారు వైష్ణవులనియు, రామ తత్త్వజ్ఞులనియు అత్యంత ప్రేమ పరిపూర్ణులనియు తెలిసికొంటిమి. వారి యనుగ్రహము వలన మాకు సంకుచితము నశించుటయేగాక అనేకమంది మహానుభావుల పరిచయములును, దివ్యక్షేత్ర సందర్శనంబును, అనేక కార్యక్రమములయందు పాల్గొను నవకాశములును లభించినవి. వారియందున్న భక్తిశ్రద్ధలే వారి చరిత్రమును వ్రాయుటకు సంకల్పమును కలిగించినవి. పెద్ద లాశీర్వాదములవలన నదియు నెఱవేఱినది. చిన్నతనమున మాకు సంస్కృతాంధ్రభాషల యందు విద్యాబుద్ధులొసంగి మా నాన్నగారికిని మాకును గురువరులును, భావ్యకార సమాజ సంస్థాపకులైన శ్రీ మువ్వ వేంకటదాసుగారి యనుగ్రహమే భాషారూపమున మామీద బరగినది. వారి కటాక్షమునకు ఆ జీవిత పర్యంతము మేము

హృదయపూర్వక వందనముల నర్పించుచున్నాము. మరియు కోరినంతనే మా గ్రంథము నాలోకించి మాకు నారాయణాశీస్సు లిడిన శ్రీ గాయత్రీ పీఠాధిపతులైన శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతీస్వాములవారికిని, 'సర్వతంత్ర విశారద' శ్రీ కుప్పా శ్రీ ఆంజనేయశాస్త్రిగారికిని భక్తిపూర్వక ప్రణామము లాచరించుచున్నాము. ఈ గ్రంథ ముద్రణకు సాహాయ్య మొనర్చిన మా సోదరులకును, అభిమానులకును కృతజ్ఞతాభివందనములు.

కాకినాడ
26-12-66

ఇట్లు
గ్రంథకర్తలు.



పద్యాల సోదరులు

విషయసూచిక

పేజీ



శ్రీరామ జయరామ జయజయరామ

శ్రీరామ శరణ్ గారి జీవిత చరిత్రము

శ్లో॥ అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేకదంతం భక్తానాం ఏకదంత ముపాస్మహే

,, పద్మయోనిః ప్రియాం దేవిం వీణాపుస్తకధారిణీం
హంసారూఢా మహం వందే సర్వ విద్యాధిదేవతాం

,, ఆంజనేయః ప్రసన్నోస్తు సీతారామాధికప్రియః
భువి శ్రీరామ భక్తానాం ఇష్టకామ్యార్థదోమయి

,, నమో మహేశ్వరం చోమాం భక్తిర్జ్ఞానసమన్వితౌ
రామనామోపదేశేన కాశ్యాం సర్వేషాముక్తిదా

,, ప్రశాంతనిలయా సత్యసాయీనాథ పదాంబుజౌ
అపార మహిమోపేతౌ సిద్ధిర్యచ్ఛతు మే సదా

,, స్వామీనాం బ్రాహ్మణానాంచ భక్తానాంచ విశేషతః
ఆశీర్వాదాని పూతాని మే లభంతు ముహుర్ముహుః

,, సీతాలక్ష్మణ సంయుక్తో పాణౌ కోదండ శోభితః
మత్ప్రియో రామభగవాన్ హృదయే తిష్ఠతు సర్వదా

,, రామనామామృతరసం భక్తిర్జ్ఞాన ప్రదాయినం
రససాయామలంకారం శ్వాసే వసతుమే సదా

,, నమో శ్రీరామ శరణ చరణౌ భవతారణౌ
సదా శిష్యాళి సంపూజ్యౌ వసేతాం హృదయేమమ.

సీ॥ ప్రాంజలిరస్తు శ్రీరామ శరణగురు
దేహాయ భాస్కర దేవతాయ
సాష్టాంగమస్తు శ్రీసాధ్వి శేషాంబనా
ధాయ రామనామ సంధాయకాయ
వందనమస్తు శ్రీ వాసుదాసస్వామి
శ్రీపాదవారిజ సేవకాయ
నతిరస్తు పావన నామ ప్రయాగర
మాచ్యుత స్థాపిత మందిరాయ

తే॥ ప్రణుతి శతమస్తు శిష్య సంపద్వృతాయ
భూరి మంగళమస్తు సంతారకాయ
కోటి రంజలిరస్తు సద్గురువరాయ
సర్వదా స్తోత్రమస్తు సర్వాఖ్యకాయ.

శ్లో॥ ఆచార్యదేవం హరినామ లోలం
ఆనందరూపం అరుణాబ్జహస్తం
శిష్యాళిసేవ్యం సుజనైకమిత్రం
శేషాంబనాథం శరణం గతోఽస్మి.

శ్లో॥ శ్రీరామ ముద్రాంచిత చారుహస్తం
శ్రీరామ వస్త్రేణ విశోభితాంగం
శ్రీరామ నామామృత పానలోలం
శ్రీరామ రూపం శిరసానమామి.

శ్లో॥ సువర్ణ గాత్రం సుజనాళిస్తుత్యం
సుపీతవాసం సువిశాల ఫాలం
సుధాంశువక్త్రం సుగుణాలవాలం
నమామి అస్మద్గురు దేవరత్నం.

మాతృభూమి వందనము

శ్రీమంతమైన భారతదేశమెంతయు పవిత్రమైనది. అనేక మహాత్ములను గన్న మాతామతల్లిక. పరమపావనమై శ్రీమహావిష్ణు పాదోదకమై పరమేశ్వరుని జొడలనుండి భూలోకంబునకు దిగి కాశీ ప్రయాగాది పుణ్యక్షేత్రముల యందు పతితులను పావనము జేయుచున్న గంగాది పుణ్య నదులతో గూడి, అయోధ్యా, మధుర, మాయా, కాశీ ఆది పవిత్ర పుణ్యక్షేత్రరాజంబుల విరాజిల్లుచు, అత్రి, అంగీరస, వశిష్ఠ, పరాశర, వ్యాసాది మహర్షోపేతమై, సీత, అరుంధతి, సావిత్రి, ద్రౌపది, సుమతి మొదలైన పతివ్రతాశిరోమణులచే సంశోభితంబగుచు, వీరశ్రేష్ఠులను, రాజహంసలను, పండిత ప్రకాండులను, కవిపుంగవులను, గాయక నాయకులను, భక్త రత్నంబులను గని రత్నగర్భయను బిరుదముల నొప్పారుచు, రామ కృష్ణాది భగవదవతార, విలాసములకు రంగస్థలమై శమ, దమ, అహింసాది గుణగణ మణులచే శాంతియను కాంతి ప్రసారమున ప్రపంచమును ప్రకాశింపజేయుచు, సర్వసద్గుణముల విశ్వమున కాదర్శమై విఖ్యాతి నొందుచున్న మన భరత మాతకు హృదయపూర్వక వందన శతములు.

ముక్తపురుషులు

మహాత్ముల చరిత్రములు లోకాదర్శకములు. లోకములో నున్నప్పటికిని వారప్రాకృతులుగా నుందురు. తామరాకుమీద నీటి బిందువుల వలె సంసారములో నున్నను వాస్తవముగా వారు సాంసారికులు గారు. అమ్మహానుభావు లెప్పుడును త్రికరణశుద్ధిగా నుందురు. అనగా మనోభావనయే ప్రకటింతురు. చెప్పినదియే చేతురు. త్రికరణశుద్ధి మహాత్ములయందే గాని సామాన్యుల యెడ గానరాదు. భగవంతుడు ధర్మసంస్థాపన వారిచేతగూడ చేయించును. దేహాత్మ భ్రమ చేత ప్రజలు భోగవిలాసములయందు లాలసులగుదురు. తన్నిరోధకమే ధర్మము. ధర్మము నియమముల చేత జీవితమును బంధించును. ఆ నియమోల్లంఘనమేయధర్మము. ఒకే ధర్మము మీద ప్రకృతి ఎక్కువ కాలము స్థిరముగా నుండజాలదు. క్రమముగా నందు మార్పు వచ్చును. అది ప్రకృతి సహజ స్వభావము. బుద్ధునికి ముందు కాలములో ప్రజలు యజ్ఞయాగాది క్రతువులు ప్రధాన ధర్మములనియు, ఆ క్రతువులయందు జేయు జీవహింస దోషరహితమనియు దలంచుచుండిరి. జిహ్వాచాపల్య ప్రాబల్యమున్నచో జీవహింస సశాస్త్రీయమని పుష్టి జేయుటయు సమంజసము. అట్టి తఱి బుద్ధావతార మేర్పడెను. యజ్ఞయాగాది క్రతువులపేర జిహ్వాచాపల్యముచేత ప్రజలు ధర్మచ్యుతులగుచున్నారని ఆయన తన్నిరోధక

ధర్మము నుపదేశించెను. అదియే 'అహింసా పరమోధర్మః' యనెడి ధర్మము. కొంతకాలమువరకు ప్రజలాధర్మమున కను కూలమైన కర్మలు జేయుచు వచ్చిరి. ఈశ్వరోపాసన ప్రధా నాంశము గాకపోవుటచే క్రమముగా నది నిరీశ్వర వాదము లోనికి దిగెను. తరువాత శంకర భగవత్పాదు లవతరించిరి. వారు నాస్తిక్యఖండన మాస్తిక్యమండన మాచరించి శుద్ధా ద్వైతము నుద్ధరించిరి. అదియు గొంత కాలమునకు ప్రజా బాహుళ్యమున కందకపోవుటచే రామానుజ, మధ్వాచార్యుల యుదయమయ్యెను. వారి బోధనలా యాకాలపు ప్రజల మన్న నలను బొంది వారికి సన్నిహితములైనవి. ద్రావిడ ప్రాంత మందు రామానుజాచార్యులే గాక ఆళ్వారు లనబడు మహాత్ములు సరస సంగీత సాహిత్యముల ద్వారా భక్తి మార్గంబు లుపదేశించి ముక్తి ద్వారంబులు దెఱచిరి. మహా రాష్ట్ర ప్రాంతమందు సక్కుబాయి, తుకారాం, జ్ఞానదేవ్, నామ దేవ్ ఏకనాథాదిసంతమహాశయులు సామాన్య మానవులవలెనే యావిర్భవించి సమయానుకూలముగా వారి భక్తిరసపూరిత వాక్సుధా మధురములచే ప్రజానివహంబును ముదావహం బొనర్చి భగవంతుడు భక్తపరాధీనుడు, భక్తవత్సలుడు భక్తుల కగ్నిపరీక్ష నొసంగి అగ్నితప్తమై సువర్ణమును బొందు సువర్ణము కరణి వారి ధర్మనిష్ఠాగరిష్ఠలకు మెఱుంగు లిడుచు 'అసాధులు సాధులకిడు బాధల కోర్వలేక నేనే వారికై స్వయముగా బాధల ననుభవించెద' నను భక్తవాత్సల్యమునకు

ప్రత్యక్ష ప్రమాణంబులు జూపించి కలియుగ వైకుంఠముగా నిల పండరీపురమును ధ్రువపరచినారు. నేటికిని అమ్మహా పవిత్ర క్షేత్రమందు కార్తీకశుద్ధైకాదశుల యందు జరుగు మహోత్సవములకు విశేషము భక్త శిఖామణుల భజనానురక్తత, కాలినడకతోనే యాత్ర జేయువారియునను పట్టుదల, నిరాహారజాగరణదీక్ష, నిరాడంబరత్వము, సాధువుల యెడ వినయవిధేయతలు, యాత్రానిమిత్త ప్రకారములు జూడ ఆ మహాత్ముల ఆదర్శజీవితములే దీనికి తార్కాణముగ పేర్కొనబడుచున్నవి. రాజస్థానమునందు శుద్ధ సాత్విక గుణములు ముద్దయైన మీరాబాయి రాణివాసంబుల పరిపాటికి లోటు గలిగించి సాధువుల బోధలకు లోనై వీధికెక్కినదని విషచే విషమునిచ్చి చంపదలచినవారికి "చెడని పదార్థములు విష్ణుసేవానిరతుల్" యను గుణపాఠమును బోధించి ప్రేమమయ గీతములు బాడి జనుల బునీతులుగా గావించిన విషయమందరకు విదితమే. ఉత్తర ప్రదేశమందు సూరదాసు, రసఖాన్, రామానందుడు, కబీరుదాసు మొదలైన సాధు సంత మహాశయులు ప్రేమమయ సూక్తుల సంసారము నందు విరక్తియును, భగవంతుని యందు భక్తియును, సజ్జనాసక్తియును వ్యక్తపరచిరి. శ్రీరామచంద్రచరణారవిందమకరందాస్వాదనోన్మత్తమధూకరంబవి భాసిల్లించిన శ్రీ తులసీదాసగోస్వామి భక్తి సుధాధారల నోలలాడి తనివి దీరక వ్రాసిన గ్రంథంబులు భవబంధంబుల బాపి, తుచ్ఛమైన విషయ భోగేచ్ఛనాపి,

సద్గురు చరణారవిందములు యందు భారంబు నూపి, నామా మృత రసమును రసనకు జూపి, ప్రేమమయగాధలచే మనముల నుత్తూతలూపి, వైరాగ్య భావము లేపి, కలిమహారాజు సేపును రూపుమాపి, భవ్యములై, దివ్యములై, సులభోపాయముల భగవత్ప్రాప్తి ప్రబోధకములై యుండుట జెవులార వినుచునే యున్నాము. ప్రస్తుతము శ్రీ 108 ప్రభుదత్త బ్రహ్మచారి గారు, శ్రీ కరపాత్ర స్వామివారు, శ్రీ సియారఘునాథ్ శరణ్ జీ మొదలైన దివ్యపురుషులు దర్శన, స్పర్శనాదులచే లోకమును పవిత్రముగా జేయుచు అలౌకిక కల్యాణ గుణము లచే అస్మదీయులకు విస్మయము కూర్చుచున్నారు. బెంగాలు ప్రాంతమందు శ్రీ రామకృష్ణ పరమహంస పరమకారుణ్యుడై కాళికాదేవి కటాక్షముచే భగవదవతారముల సాక్షాత్కార మును బొంది నిర్వికల్ప సమాధియందు స్వస్వరూపాను సంధా నము గావించి సగుణ నిర్గుణముల చవిజూచి వానిని సాధించు పద్ధతులు బోధించి జటిలములైన వేదాంత విషయములను చక్కని యుదాహరణముల ద్వారా సుబోధకముగా ప్రతివారి మనస్సుల కెక్కించిన తత్త్వవేత్తయని జగద్విఖ్యాతి గాంచుట ఇటీవల జరిగిన విషయమే. ఆయన శిష్యుడైన వివేకానందుడు హిందువులు మందులని తలంచు పాశ్చాత్య అవివేకులకు వివేక మును, విస్మయమును గలిగించి హిందూమతము ఆదర్శమైనది, అద్వితీయమైనది యని ప్రపంచమంతటను చాటిన సింహ గర్జితము లింకను వర్జితములు కాలేదు. నవద్వీపమందు

శ్రీ చైతన్య స్వామివారిని కృష్ణావతారమనియు, రాధావతారమనియు, నామావతారమనియు ప్రజలు తమ తమ, యనుభవములను బట్టి పలికినారు. వారు జూపిన విగ్రహము, విశుద్ధప్రేమ, నామానురక్తి వర్ణనాతీతము. నేటికిని నవద్వీపమందాయన గావించిన హరేర్నామ గాన సుధామాధుర్యము వీనులయందు లీనమగుచునేయున్నది. అఖండ నామమును వినవలయుననిన, చూడవలయుననిన, తనివిదీఱ త్రాగవలయుననిన తగిన స్థానమదియే. ఇట్టి శుద్ధ చైతన్యము ఆంధ్రప్రదేశమందప్పుడప్పుడు వెల్లివిరియుచే నేయున్నది. త్యాగరాజు సంగీత రసాస్వాదనచే భగవంతుని యందు లయమును జెందెను. నేటికిని ఆయన వ్రాసిన కీర్తనలను వినుచుండ పూర్తిగా మనో లీనమగును. పోతరాజుగారి భాగవతము భక్తి జ్ఞానవైరాగ్యములకు మూలకందము. అందలి రసవత్తర ఘట్టముల శ్రావ్యముచే ఆకలిదప్పులు సోకవు. పోతన్న భక్తి భావములకు ముగ్ధుడై శ్రీరామచంద్రు డాతనియందు జూపిన అపారకృపాకటాక్షమే అమ్మధుర కవిత్వము. అందువలననే ప్రతి యాంధ్రుడును పోతరాజు ఆదర్శచరిత్ర విని చేతోమోదము నొందుచున్నాడు. వైరాగ్య శిరోమణియైన వేమన చరిత్రము వైరాగ్యము సద్గుణంబులకు మూలకందమనియు అదియే భగవత్ప్రాప్తికి ప్రధానమైన సధాత్రిశ్రేష్ఠమని వీధివీధుల జాటుచున్నది. ఆయన పేరు వినగానే క్షణభంగురమైన ఈ శరీరముపైన ప్రతివానికిని మమకారము వీడి వికారము కలుగు

చున్నది. అదియే ఆధ్యాత్మిక సాధనకు పట్టుగల మెట్టు. పన్నెండు సంవత్సరములు బందెఖానలో నుండి చేసిన ఋణమును శ్రీరామచంద్రుని చేతనే చెల్లింపజేసిన భక్తావతంసుడైన రామదాసుగారి మందిర స్థాపన పొందికలు కడు వందనీయములు. ఆ మహానుభావుడు కట్టించిన భద్రాద్రి రామాలయము ముక్కోటి ఆంధ్రులకు మక్కువతో గూడిన చక్కని పుణ్యక్షేత్రమై, నుత్సవములో పాల్గొన నుత్సుకత చే దెంగు చెంగున పొంగుచు బోయెడి భక్తులకు రంగస్థలమై, గగన చుంబిత ప్రాకార గోపుర మంటపమై చూపరుల పాపములు రూపుమాపుచు కనులపండువు గూర్చుచున్నది. ఆ భద్రాచలముపై శ్రీరామచంద్రుని స్థిరముగా నిల్పిన రామదాసుగారు ఆచంద్రతారార్కముగా యావదాంధ్రుల హృదయములలో పదిలముగా నెలకొని యుండుట పూర్వ పుణ్యఫలముల దశములు. ఉపర్యుక్త మహాత్ములందరు ముక్త పురుషులు. భక్తిలోనిరక్తిని ఆస్వాదించుచు ముక్తినిగోరకలోక కల్యాణమునకై మరలమరల నుద్భవించుచుందురు. ఇటువంటి మహానుభావు లెప్పుడును భరతమాత గర్భ శుక్తి ముక్తాఫలంబులై మనదేశమంతటను లెక్కకు మిక్కుటంబుగా జన్మించుచునేయుందురు. కాని వారి మహిమాతిశయ మరయుట చాల యరుదు. వారి ఉపాధులు నిర్యాణమును జెందినను కల్యాణమును గూర్చు ఆనందధామంబులైన వారి భావంబులు మన భావంబుల హత్తుకొని భక్తిభావంబులను ప్రేరేపించుచునే యున్నవి.

ఆంధ్రమందు అనన్య చైతన్యము

భారత దేశమందు సారవంతమైనది ఆంధ్రప్రదేశము. ఇది సంగీత సాహిత్యములకు ఆలవాలము. పాడిపంటలకు పట్టు గొమ్మ. లలిత కళల కునికిపట్టు. ఔదార్యాది కల్యాణగుణము లకు నిలయము. సంస్కృతి సదాచార సంపన్నము. సాధు సన్న్యాస సంశోభితము. సత్య అహింసాది సూక్తియుక్తము. సత్కర్మానుష్ఠానములకు, సత్ప్రవర్తనలకు,సత్కాలక్షేపము లకు సర్వదా ప్రశంసనీయము. భోగంబుల దాటి త్యాగంబుల మీటి చిత్తము భగవదాయత్తము జేసి తన్మయత చే చిన్మయ లగు ముక్తినైన గోరని భక్తాదుల కత్యంతానురక్తమైనది. పవిత్రమైన కృష్ణవేణీ గోదావరులచే సస్యశ్యామలమై భోగ భాగ్యంబులచే దులదూగుచు, భారతదేశములో అన్నపూర్ణ యని పొగడబడుచున్న నిట్టియాంధ్ర ప్రదేశమున జన్మించుట పూర్వజన్మ సుకృతము. కలిమల సంకుల సంకుచిత బుద్ధులు మెండుగా నిండుకొనియున్న నిక్కలికాలంబున నించు మించుగా నాంధ్రప్రదేశమంతటను నిప్పుడు ఆధ్యాత్మిక వెల్లువ యన్నివైపుల వ్యాపించి తాపత్రయంబుల రూపుమాపు చున్నది. ప్రతి గ్రామమందును వార్షికోత్సవములు వైభవో పేతముగా జరుగుచున్నవి. సభలు సమావేశములు లెక్కకు మిక్కుటముగా గానవచ్చుచున్నవి. సన్మార్గము, సత్ప్రవర్తన, సదాచారము, సచ్ఛీలము, సత్యాన్వేషణము మొదలైనవానిని

గూర్చి అహోరాత్రములు జెప్పు మహోపన్యాసములు మానసమందు వైరాగ్యమోసుల మొలకలెత్తించు చున్నవి. రసవత్తరమైన భగవంతుని లీలావిలాసములతో గూడిన ప్రేమమయ పురాణ ప్రవచనములు అమందానంద సందోహముల మిన్నందింపజేయుచున్నవి. మధుర స్వరములతో భగవన్నామమును మేళవించి నాదామృతపు సోనలచే వీనులకు విందుజేయుచు ఒడలు తెలియని నృత్యముచే చిత్తము భగవదాయత్తము జేయు హరికథాసంకీర్తనంబుల గీర్తింప మూర్తీభవించిన వాగ్దేవికైనను శక్యంబే? కాళ్లకు గట్టిన గజ్జెలు ఘల్లుమన ఒడలు ఝల్లుమన నుల్లము పల్లవింప కరతాళాది వాయిద్య విశేషంబుల మనోలయంబు జెంది నుచ్చైస్స్వరములతో భజనజేయు సుజనులకోలాహలధ్వనులచే నంతఃకరణమందలి ఆగామిసంచిత ప్రారబ్ధకర్మలు పటాపంచలై పోవ సందేహమావంతయులేదు. అగాధ సంసార పాథోధింబడి దీరిగానక పరిపరివిధంబుల బాధనొందువారిని పరమపదనాథుని చరణారవిందముల సన్నిధికి గొనిపోవ గురుతెప్పలై యొప్పు మహాత్ముల దర్శన, స్పర్శనాదులను, వారి నిర్హేతుక కృపాకటాక్ష వీక్షణంబులను తదనుగుణ్యముగా తారకనామ ప్రసాదంబును, భగవత్ప్రాప్తికి అత్యంత సులభోపాయమైన రామనామ మహిమాతిశయ ప్రబోధంబును, సర్వకాల సర్వావస్థలయందు యానామ సంజీవనీకరణిని జపించు సరణియు, దానినెదలోన పదిలముగా లయమును జేయు నియమములును,

ఏకాహ్నిక, త్రయాహ్నిక, పంచాహ్నిక, సప్తాహ్ని
సప్తాహ్నిక దీక్షలూని, కలిసంతరణ మహామం
అఖండముగా గానము జేయించు విధానములు జూడ
మందీతరుణ మన్నియుగములకంటె ఎన్నో విధము
యని నొక్కి వక్కాణించుటలో నతిశయోక్తి లే
మంచి తరుణమునకు కారణభూతులు మహాత్ము
యమానుష గుణంబులే దీనికి నిదర్శనము. మహా
లాధ్యాత్మిక సంఘంబుల నెలకొల్పి సుబోధకములై
ములచే భ్రాంతిని బోగొట్టి శాంతిని గలుగజేయు
అందు గుంటూరులోని రామనామ క్షేత్రము ర
రాశియని వాసిగాంచినది. విభిన్న సంప్రదాయ
మహాత్ములనేకులు సన్నిహితులై జన్మతారణ తరుణ
నుండి సులభమైన తరుణోపాయమును నెఱిగి ర
కరుణతో ప్రజానీకమునకు వితరణ జేయుటలోని
ఈ క్షేత్రమందలి విశిష్టము. పవిత్ర భద్రాచలము
బింబమోయనునట్లుగా గుంటూరు పట్టణములోని
హారమునందు నిర్మింపబడిన ఈ క్షేత్రము భారత
గాక విదేశముల యందును గీర్తి ప్రతిష్ఠల నొప్పారు
ఈ క్షేత్రమహిమ వర్ణనాతీతము. ప్రస్తుతము ఆం
మందలి జరుగు వార్షికోత్సవములన్నియు దీని శాఖో
నిమ్మహాపవిత్ర క్షేత్రము భక్తి జ్ఞాన వైరాగ్యముల
యుల్లముల వెదజల్లుచున్నది. సుందరమైన మ

తోడను, చూపరుల కద్భుతంబొనర్చు గోపురములతోడను, మదికి ముదమును గూర్చు సదనములతోడను, కల్పనాతీతమైన శిల్పకళతోడను, కంటికింపగు మంటపములతోడను, వేద ధ్వనులచే మోదమును గూర్చు వేదికలతోడను, తాపంబుల బాపువాపీకూపతటాకములతోడను, పూజోపకరణములైన మేటి బూదోటలతోడను ప్రదక్షిణము చేతనే అక్షయమైన మోక్షమునిచ్చు రామనామ గుంఫిత రామనామ క్రతు స్తంభములతోడను, ఏకాంతసాధన కనువగు పటీరములవలె హాయినిగూర్చు వృక్షములుగల చక్కని కుటీరములతోడను, వందనీయులైన భాగవతమందిరములతోడను, చిత్తశుద్ధితో ముత్తెములవంటి యక్షరములుగల రామకోటి పాత్రముల తోడను, భూరి విరాళములిచ్చి మరాళంబుల బగిది వన్నె కెక్కిన పుణ్యపురుషుల పేరుల బారులతోడను, ఆధ్యాత్మిక మును ప్రబోధించు సుబోధకములైన గ్రంథములతోడను, నిత్యానుష్ఠానంబుల కత్యావశ్యకంబగు నికరంబైన వస్తు నిక రంబుతోడను, ఆర్తిని బాపు అఖండ హరేర్నామ కీర్తన తోడను, సమగ్రానుగ్రహము వెదజల్లు సుందర విగ్రహముల తోడను, చూపరుల జూడ్కులను జూఱగొను రూపముల తోడను, తోషదాయక మణిభూషణంబుల భూషితంబులైన వేషములతోడను, ఛత్ర, చామర, చేలాద్యలంకార చమ త్కారములతోడను, నీమముతో జేయు నామమువిన పరం ధామమును వీడి భూమికి దిగిన సీతారాములోయన చంద్ర

కాంత శిలానిర్మిత హనుమత్సతా లక్ష్మణయుక్త కోదండ రామ చంద్రస్వామి దర్శనంబుచే గనులపండువు గూర్చుచు, వార్షికోత్సవములయందు మహోపన్యాస పురాణప్రవచన సంకీర్తన హరికథాది కాలక్షేపంబుల పాపవిక్షేపంబు జేయుచు మోక్షమార్గమునుజూపు నిమ్మహాక్షేత్రమును వీక్షింప వలయునేగాని నొక్కి-వక్కా-ణించినను నిక్క-ము మనమున కెక్క-దు. ఈ యానందమునకు మూలకందము ఆక్షేత్ర కార్యకర్తల విరక్తప్రవర్తనలే. వారి శుద్ధమైన సాత్విక బుద్ధులే నీక్షేత్రాభివృద్ధికి కారణములు. ఈ క్షేత్రముద్వారా నామప్రచారము విరివిగా జరుగుచున్నది. మరియు నీ క్షేత్ర పవిత్ర చరిత్రనువిని ముక్తపురుషు లత్యంతానురక్తితో నలుమూలలనుండి నిచ్చటకు విచ్చేయుచుందురు. నవచైతన్య మునకు ఈ క్షేత్రము పాత్రమైయున్నది. మరియు అపరశుక మహర్షియనబడు శ్రీసియారఘువరదాసుగారు (పూర్వాశ్రమ మున) నామగానామృతవర్షముచే హర్షముగూర్చు చున్నారు. వారు గానప్రియులు. వారి కంఠమాధుర్యము శ్రుతికి సోదర్యము. నామతాసక్తియే ముక్తియని వారి శ్రీ సూక్తులు. ఆంధ్రప్రదేశమందలి అన్ని గ్రామముల యందును ఏకాహ, సప్తాహ, సప్తసప్తాహ, దీక్షచే కలి సంతరణ మహామంత్రమైన 'హరేరామ హరేరామ రామరామ హరేహరే హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే' యను మంత్రయజనమును భజనజేయు సుజనులచేత జేయించి

కలిలోలికుజనుల రుజలను విస్మయముగా భస్మము జేయు చున్నారు. వీనులకు విందు జేయు నమ్మహాత్ముని గానమాధు ర్యమునకు సాక్షి— అబ్బురముచే నిబ్బంము లేక తబ్బిబ్బు జెంది గొబ్బుననుబ్బి చెలరేగి అబ్బ! ఏమిమాధుర్యమని మైమఱచి విభిన్న వర్ణాశ్రమ మత సంప్రదాయములవారందరు వింతగా పంతమువీడి సంతసమున గంతులువేసి చెంతగూర్చొని వంత బాడుచు స్వాంతమున మధురసంకీర్తనకు గరగిన మహావిష్ణువు కలికాలమందు కఠినుల కాఠిన్యహృదయమునుగరగింపంబంపిన తుంబుర నారదు లేకమై వీకతో లోకమున కరుదెంచిన పరమా వతారమో; లేక నామమహిమచే సంసారవారిధిని దాటింప ప్రభంజనసుతు డాంజనేయుని భవపాశముల భంజించి ప్రజల రంజింపజేయు మంజులావతారమో; లేక గిరిధరుని అధరముల యందు సుధలనీను మధుర స్వరాళియైన మురళి మురహరుని కరమునువీడి పంతమున కలికాలపు ప్రజలవంతనుబాపి శ్రీకాంతుని చెంతకు గొనిపోవ నేతెంచిన మధురస్వరావతా రమో, లేక మేధావంతులైనను వేదంబుల యదార్థంబు లెఱుంగజాలక వాదోపవాదంబులచే ఖేదంబుగలిగి మోదంబు నొందజాలనివారిని మందులై నందనందనుని చరణారవిందము లను డెందములో బంధింపలేనివారిని, కలిమల సంకులముచే మనోనిశ్చలము లేక వెలవెలబోవు తులువలను సులభోపాయ మైన నామసంకీర్తనచే పరంధామమును జేర్చుటకు కలిసంత రణమంత్రమైన హరేర్నామమే భూమిలో నీ మహాత్ముని రూపున నవతరించెనో యని తర్కవితర్కముల నమ్మహా త్ముని గానమాధుర్య మహిమను పరిపరివిధముల వివరింపు

చున్నారు. నృశంసులతో గూడ ప్రశంసింపబడుచున్న నమ్మ హాత్ము లనేకంబులైన భజనసంఘంబులు స్థాపించి ఆంధ్ర ప్రాంతమందు నామప్రచారముచే నవచైతన్యమును గలిగించిరి. ప్రస్తుతము వారు సన్యాసాశ్రమమును స్వీకరించి శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామియను పేరుతో నామప్రచారమును గావించుచున్నారు. మరియు ప్రశాంతనిలయులును, ప్రత్యక్ష భగవంతుడనబడు శ్రీ సత్యసాయీబాబాగారు నిత్యము అలౌకిక శక్తులజూపి సాంసారికవ్యక్తులను భగవద్భక్తులుగా జేయుచున్నారు. వారి దర్శన స్పర్శనములు ప్రశాంతమునకు నిదర్శనములు. వారి మహోపన్యాసములు శ్రుతికి అనుకూలములై, సద్గతికి మూలములై, ప్రేమకు ఆలవాలములై, యమభటులకు శూలములై, సజ్జనశీలములై, అమృత కాలువలై, ప్రజల డెందములకు అమందానంద సందోహముల జెందించుచున్నవి. నవచైతన్యమునకు వారు ప్రత్యక్ష ప్రమాణమైయున్నారు. ఇంకను నిపుడనేకమహాత్ములు భక్తి రసమును రసనకు అశనముగా జేసి ప్రజల పరవశుల జేయుచున్నారు. ఉపర్యుక్త మహాత్ములందరు ముక్తపురుషులే. కేవలము భక్తిలోని రక్తి నాస్వాదించి ముక్తినిగోరక జన్మమెత్తుచు ఆ యనుభవ చవిని ప్రజలకందించుచున్నారు. అమ్మహాత్ములందరిలోని శక్తియంతయు యుక్తమై వ్యక్తిగా వ్యక్తమైన ముక్తపురుషులే అస్మదీయగురువరులైన నరసదాసుగారు. పరమపూజ్యులైన వారి పవిత్ర చరిత్రము విచిత్రమై భవపాశలవిత్రమై, దుర్గుణఖనిత్రమై, సాధుజనమిత్రమై నామ ప్రచారమునకు కరపత్రమై, తాపత్రయంబుల తాప

మునకు ఛత్రమై, విశుద్ధప్రేమకు పాత్రమై, భవ్యమై, దివ్యమై ఇంపుగా సొంపారుచున్నది. ఊహాపోహాలకందని ప్రేమవాహిని యైన వారి నిట్లు చెప్పుటొప్పునని భావింపబడుచున్నది.

సీ॥ రామచంద్రుని శుద్ధ ప్రేమలో మునిఁగి యా
పరమేశ్వరుడు బొందు పరవశంబు
కాకభుసుండి శ్రీకాకుస్థకథ బాడి
జెందు నలౌకికానంద రసము
తులసిదాసెంతయు తోరంబుగా జెప్పు
మానసమున దాస్య భక్తిరసము
రామనామామృతరాసి నాస్వాదింప
మైమఱపును జెందు మధురరసము

తే॥ భక్తి ప్రేమల సంయోగ భవ్యరసము
మహితజ్ఞాన సంప్రాప్త సమాధిరసము
రామచంద్రుని మాధుర్య నామరసము
పుడమి శ్రీరామ శరణుగా బుట్టె ధ్రువము.

ఇట్లనన్య చైతన్యమును గలిగించి భక్తిరస వెల్లువచే నుల్లమును పల్లవింపజేయు మహాత్ములచే పూతమైన ఆంధ్ర మాతకు వినీతులై చేతులు జోడించుట ఆంధ్రుల కర్తవ్య ముగా గుర్తింపబడు చున్నది.

బాల్యము

ఆంధ్రప్రదేశమందు గుంటూరు మండలము అన్ని విషయములలో మిన్నయని వన్నెకెక్కినది. పూర్వమది జమీందారులచేత బాలింపబడుచుండెను. ఆనగరమునకు పడమరగా నర్సారావుపేట, వినుకొండలకు మధ్య కుందుర్తి యను చిన్న గ్రామముకలదు. అదియే మా గురువరులైన శ్రీ నరసదాసుగారి పూర్వుల జన్మస్థానము. వారిది భారద్వాజస గోత్రము. వారి పూర్వులైన లక్ష్మీనరసయ్యగారు ప్రాత గుంటూరునకు జమీందారులైన మానూరివారివద్ద సముద్దారులు. ఆ జమీందారుల వంశీయులు చిలుకలూరిపేట లోను, ఉప్పటూరులోను నుండుటచే అచ్చటగూడ వీరు సముద్దారులుగా నుండిరి. ఉప్పటూరునకు సమీపముగా నుండుటచే పెద్దచెరుకూరును నివాసముగా జేసికొనిరి. క్రమముగా వారి కదియే స్వగ్రామమయ్యెను. కొంతకాలము గడచిన తరువాత వారిపదవులు సన్నగిల్లి వన్నెతగ్గినవి. ఆవంశమునకు ఏడవతరమువారు లక్ష్మీనరసయ్యగారు. వీరు హాస్యకళయందు చాల చాకచక్యముగలవారు. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు, భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు వీరి హాస్యమునకుమెచ్చి 'హాస్యకళాప్రపూర్ణ' యను బిరుదము నిచ్చిరి. వారి అనుకరణశక్తి ప్రజానురక్తిగలది. వారి హాస్యకళ కచ్చెరువునొంది తిరుపతి వెంకటకవులు ఆశువుగా వీరిపైన శతకమును జెప్పిరి. వెంకటగిరి, పిఠాపురం, చల్లపల్లి, బొబ్బిలి మొదలైన యాస్థానములయందును, పుష్పగిరి పీఠాధి

పతులైన శ్రీ నృసింహభారతీస్వాములవారి సన్నిధియందునను వాక్యమునందు ఘనమైన సన్మానములను బొందిరి.

వీరి సతీమణి సహధర్మచారిణి. అతిధి అభ్యాగత పరాయణ లలనాశిరోమణి. స్మితభాషిణియైన సీతమ్మ. బంగారమునకు సింగారమును గూర్చు పసిమి చాయతోడను, మిసిమికి పసగూర్చు కోమల హృదయముతోడను. సదనమును సరిదిద్దుటయందు సాటిలేని సద్గృహిణియై కమనీయమైన కార్యముల కాంతుని స్వాంతమునకు శాంతిని గూర్చుచుండెను. ఆమెకు తొలి మలి సంతానములు సంతాపమును కలుగజేసినవి. తరువాత విశ్వావసునామ సంవత్సర చైత్ర బహుళ త్రయోదశియందు రేవతినక్షత్ర మకరలగ్నమందు రాత్రి ఇంచుమించుగా పదిగంటలవేళ (2-5-1905)శుభసమయమున నభమునందు గ్రహములు అనుగ్రహముజూప అస్మదాచార్యులవా రవనియం దవతరించిరి.

చ	ర బు గు శు		
శ కే	రాశి		
ల			రా
		కు	

	బు		కు శు
	అంశ		
కే చం			రా
శ		ర గు	

చల్లనిచూపుల యుల్లమును పల్లవింపజేయు నా బిడ్డకు తల్లిదండ్రులు వెంకటనరసయ్య యను నామకరణమును జేసిరి.

ఆపాప చక్కని రూపమును గలిగి చూపరుల చూడ్కులను చూఱగొనుచుండెను. చందురుని అందమును మందము జేయు మందస్మిత ముఖారవిందమును, అద్దములోని నిద్దమును రద్దు జేయు ముద్దుల పాలబుగ్గలును, కెంపునకు సొంపునునింపు ఇంపగు నెఱ్ఱని పెదవులును, చిగురుటాకుల సొగసును నగుచు నెఱ్ఱతో గల మిగులు మెత్తని అఱచేతులును, తమ్ముల సొరును వమ్ముజేయు కమ్మని పదతలమ్ములును, పసిడిపసకు ముసుంగు విడుచు మిసమిసలాడు తనువుచే మన్మథునిమనస్సును మథింప జేయుచు అందాలరాశియని వాసిగాంచిన నబ్బాలుని సౌంద ర్యమునకు ముగ్ధయై విరహదగ్ధయై సీతమ్మగారు లేనిసమయ మం దామె తోడికోడ లాపాప నొడియందిడికొని 'పరాయి దానవైన నాకే ఇంత అందమును గూర్చుచున్నాడు ప్రేమతో బెంచు తల్లిదండ్రుల కెంత సంతసమును గూర్చునో' యని తనివిదీర ముద్దాడి మరల ఆమె వచ్చుసరికి మంచమునం దుంచెడిది.

ఒకరోజున తల్లి భావిదగ్గరకు వెళ్ళగా చిన్నిపాప భోరు భోరున మాఱుమ్రోగునట్లు ఏడువసాగెను. ఇంతలో నొక భిక్షువు చెంతకువచ్చి 'రామా దయజూడవే' యను కీర్తనను బాడెను. వెంటనే శిశువు ఏడ్పుచాలించి నమ్మధురగాన మాలించుచుండెను. తల్లి వచ్చినదని తలంచి భిక్షువు కీర్తన బాడుటనాపెను. వెంటనే రోదననాదము వీనులకు వెగటుగా వినవచ్చెను. మరల కీర్తన బాడగనే ఏడుపు నాపుచుండెను. తల్లి వచ్చువరకు కీర్తనబాడుచు నతడు తల్లితో నిట్లనెను. అమ్మా! నీపుత్రుడు సంకీర్తన మిత్రుడమ్మా!' ఇప్పుడే నాను

గాసమందు లీనమగుచున్నాడు. ముందుముందు అందెను బొందిన రామభక్తరత్నము కాగలడమ్మా!' యని యనేక విధముల నా శిశువును దీవించి వెళ్ళిపోయెను. అదివిని తల్లి అపరిమితానందమును బొందెను.

ఇట్లు శుక్లపక్షచంద్రుని పగిది దినదిన ప్రవర్ధమానులగుచు నరసయ్యగారైదేండ్ల వారయ్యె. వారి తరువాత ఆ దంపతులకు అన్నపూర్ణమ్మ, లక్ష్మీనరసమ్మ యను బాలిక లిద్ద రుద్భవించిరి. ఐదేండ్లు నిండగానే శ్రీ తుర్లపాటి నరసింహం గారు నరసయ్యగారికి అక్షరాభ్యాసమును జేసిరి.

ఆ సంవత్సరము అనగా 1910 లో చెరుకూరులోని నిమ్మగడ్డ రమణమ్మగారింటికి సీమములుగల స్వాములవారేతెంచిరి. వారు ప్రతిదినమును దేవాలయములో వేదాంత ప్రవచనమును జేయుచుండిరి. ఆ దేవాలయము జీర్ణావస్థయందుండెను. దాని నుద్ధరించు పద్ధతులు బోధింపనెంచి ఊరిలోని వారినందఱను బిలిపించి సమావేశమును జరిపిరి. అందు ముందు కూర్చున్న బాలురను బిలిచి 'దేవుడెక్కడున్నాడు' అని ప్రశ్నించిరి. ఒక బాలుడు లేచి దేవుడు దేవాలయము లోనున్నాడని సమాధానము జెప్పెను. స్వామివారికి ఎదురుగా నున్న నరసయ్యగారు లేచి చేయినెత్తి దేవుడు దేవాలయములోనేగాదు అంతటను యున్నాడని చేయిత్రిప్పి కూర్చొనిరి. దేవాలయములోనే దేవుడున్నాడని బాలురు చెప్పెదరని

స్వామివారియూహ. కాని పెద్దలకు తద్దయు ముద్దులుగూర్చు నబోధబాలుని సూటియైనమాటలకు దేటపడి విస్మయవిస్ఫారిత నేత్రములతో నాతనిని తిలకించి పులకించిన మేనుతో నొడియందిడుకొని వీడు ప్రహ్లాదునిభంగి. లోకమున కాహ్లాదమును గలుగజేయు భక్తావతంసుడు కాగలడని దీవించెను. అచ్చటి వారందర చ్చెరువు నొందిరి. పూవుపుట్టగానే పరిమళించు పగిది నరసయార్యుని ప్రతిభావిశేషంబులు ప్రశంసనీయములై యుండెను. చెరుకూరులోనే వారు మూడవతరగతి వరకు విద్య నభ్యసించిరి.

దురభ్యాసములను వీడుట

మూడవ తరగతి పూర్తియైన తరువాత నరసయ్య గారు ప్రైవేటుగా ఇంగ్లీషును జదివి పొన్నూరు హైస్కూలు యందు ఏడవతరగతిలో జేరిరి. చెరుకూరులోయుండి పొన్నూరులో జదువుట కష్టమగుటచే లక్ష్మీనరసయ్యగారు పొన్నూరులోనే కాపురమును బెట్టిరి. నరసయ్యగారు ఆట పాటలయందు మేటియై తోటిబాలురతో బడికి బోవుచుండిరి. ఒక్క తెలుగుభాషలోదప్ప తక్కిన విషయములయందు తరగతిలో మెఱుగుగానుండిరి. అందువలన చాలమంది బాలు రాయనతో కలసిమెలసి చనువుగా మెలగుచుండిరి. వారిలో గొందరు దురభ్యాసములు గలవారుగూడనుండిరి.

సహవాసమే వికాసమునకు మూలకారణము. మంచి వారితో సహవాసము జేసినచో మంచి కార్యములయందు మనోవికాసము గలుగును. చెడ్డవారితో చెలిమిజేసిన చెడు భావములచే చేత మపూతమగును. సత్సాంగత్యము వలన వివేకము గలుగును. సాధువుల సహవాసము మాధవుని జేరు చక్కని సాధనము. జీవితమునకు బాల్యమే మూల్యమైనది. బాల్యమునం దేయే సంస్కారములు హృదయమునందు బడునో వాని ప్రభావము హృదయమునందు హత్తుకొని పోవును. అందువలననే బాల్యమునందు విద్యాభ్యాసమును గఱపుదురు. చిన్ననాటి చదువు లెన్నిరోజులున్నను వన్నె కెక్కును. గాని సన్నగిల్లదు. బాలుర చరిత్రమును పవిత్రము జేయుటకు నీతు లూతములు. సహవాసమేగాక బాలుర జీవిత

మునకు మెఱుగు దెచ్చు బరువు గురువు వంతుగూడ కలదు. వారిచ్చు యుపదేశములు ఆదేశములు బాలుర నీతినియమములకు సహాయపడును. కొంటెపనుల జేయువానిని శుంఠ యని విడువరాదు. ఆవిద్యార్థికి సుద్దులు బోధించు టుపాధ్యాయుని విధి. బాలుడైన నరసయ్యగారుకూడ తులువల చెలిమి బలిమిచేత అప్పుడప్పుడు సిగరెట్లు, బీడీలు ద్రాగుట నేర్చుకొనిరి. వారి సంస్కృతమాష్టరుగారు ఓగిరాల వెంకట్రామ దీక్షితులు. సంస్కారశిక్షితులు. విలక్షణ దీక్షాలక్షితులు.

ఒకరోజు సాయంత్రమున నరసయ్యగారు తన చెలికానితో గలసి బీడీ త్రాగుచు పొగను పైకి ఊదుచుండిరి. అదే సమయమున దీక్షితులుగారా ప్రక్కగ వెళ్ళిరి. వారిని నరసయ్యగారు చూడలేదు. కాని వారి పక్షముననే బోవు దీక్షితులు వారిని వీక్షించిరి. మరునటిరోజున బడికి వెళ్లగనే దీక్షితులవారు నరసయ్యగారి నొక గదిలోనికి బిలిచిరి. ఆయన ప్రక్కన రెండు పేము బెత్తము లుంచబడియుండెను. "నీవు బీడీలు త్రాగుదువా" యని ఆయన నరసయ్యగారి నడిగెను. "నేను బీడీలు త్రాగను. నాకు ఆయలవాటు లేద"ని నరసయ్యగారు సమాధాన మిచ్చిరి.

'నిన్న సాయంత్రము నీవు నీ చెలికానితోగూడి వీధిలో బీడీ త్రాగలేదా ? అబద్ధమాడుచుంటివి. బీడీలు త్రాగుటయే తప్పు. అందులో నబద్ధమాడుట అంతకంటె ఎంతో గొప్ప తప్పు'. యని దీక్షితులుగారు కోపమున నోపికబూని ఒడలంతయు వాతలు దేలునట్లు బెత్తము తుత్తునియ లగువరకు

గొట్టిరి. పాపము సువర్ణమునకు వర్ణమునిచ్చి విరిసెనను బెరుసు యను నరసయ్యగారి ఒడలంతయు వాతలచే నెఱ్ఱగా రక్తము గ్రమ్మెను. బాలుడైన నరసయ్యగారు పశ్చాత్తాపముచే నిశ్చేష్టులైరి. ఇంటివద్ద నెవ్వరితోను జెప్పలేదు.

రాత్రి పరుండబోవునపుడు దీక్షితులుగారు ఖేదముచేత మోదములేక నిల్లు బాధపడజొచ్చిరి. 'అయ్యో! వంచన ఎఱుగని మంచిబాలుని కించిదపరాధముచే నలుగదంచితినే! సబ్బాలుని మొగమును జూచిన పగవానికైనను ఎదలో ముదము నొదవును. కటకటా! కుటిలునివలె కఠినుడనై కోపము నాపుకొనలేక చేసిన చేతమునకు తాపమిది'.

తెల్లవాఱిన తరువాత పదిగంటలకు పంతులుగారు పాఠశాలకేతెంచిరి. రాగానే నరసయ్యగారిని చెంతకు బిలిపించిరి. నరసయ్యగారు మాష్టరుగారికి సాష్టాంగము గావించి ఇట్లనిరి ''స్వామీ! అపరాధిని. నేను ఒట్టు బెట్టుకొని చెప్పుచున్నాను. నా జీవితములో నెన్నడును చెడుపనులను జేయను. అబద్ధమాడను. మీ శిక్షయే నన్ను రక్షించినది. నే నెంతయు కృతజ్ఞుడను.''

వీనులకు విందుజేయు విన్నపమాలించి దీక్షితులుగారు తాను జేసినది కఠినమైనను ప్రతిఫలము లెస్సగానుండుట కెంతయు సంతసించి 'నీవు లోకమున కాదర్శమైనవాడవు కాగల'వని దీవించిరి.

అప్పుడప్పుడు కాఫీహోటలునకు పోవుట నరసయ్యగారికి అలవాటయ్యెను. వారుండు ఇంటికి దగ్గరలోనే వారి బంధువుల

కాఫీహోటలు గలదు. దాని మేనేజరు మడి యాచారము కల వాడు. పదార్థము లన్నియు రుచిగాను, శుచిగాను చేయించును. ఆచారముగల బ్రాహ్మణులచేతనే పదార్థములు జేయించుచుండెను. మడిగల బ్రాహ్మణులందరు నిత్యము ఫలహారములు జేయుచుండెడువారు. వారివలెనే నరసయ్యగారు కూడ అప్పు డప్పు డచ్చటకు వచ్చుచుండెడువారు. ఒకరోజు మధ్యాహ్నమున నరసయ్యగారు హోటలులోని వంటశాలకేగిరి. అచ్చట నొక బ్రాహ్మణేతర స్త్రీ మినపప్పు ఇడ్లీకి రుబ్బుచుండెను. ఆమెనుజూచి నరసయ్యగా రాశ్చర్యపడుచు పదార్థములందించు వానితో నిట్లనిరి.

'అబ్బాయీ! ఈ రుబ్బుచున్న చిన్న దెవరు?' అతడిట్లు సమాధానమిచ్చెను.

'ఈ సొంపుగల చిన్నది మేనేజరుగారికి కింపగు నుంపుడుగత్తె. ఆమె పప్పురుబ్బి మా కందించును. మేము మడిలో బదార్థముల దయారుజేసెదము'.

వాని మాటలు వీనులకు సోకగనే నరసయ్యగారు వెలవెల బోయిరి. 'అయ్యో! ఈ హోటలువారు సదాచారమని పేరుబెట్టి దురాచారమునకు దలపడినారు. నిజముగా హోటలునందు నీతినియమములు లేవు. ఇచ్చటి మడి అవినీతికి దడి. చెడులకు ముడి. పతనమునకు సుడి, సదాచారముగలవారి కిది సదాదూరము. అని వివగించుకొని 'నేటినుండి భోజన, కాఫీ హోటలునకు వెళ్లుటగాని, వానినుండి తెచ్చిన వస్తువులు దీసికొనుటగాని, బజారు నందమ్ము తినుబండారములనుగాని

ముట్టుకొనము' అని శపథమును జేసిరి. నాటినుండి హోటలుకు బోవుట నాపివేసిరి. మరియు సోడా, షర్బత్ మొదలైన పానీయములు, సినిమా, సర్కస్ మొదలైన వినోద కార్యములను విసర్జనీయములుగా భావించిరి. చీటికి మాటికి హోటలునకు వెంగలుల వెంగిలికై పొంగుచు బోయెడివారిని జూచి నాటి తన చరిత్రను నేటికిని అస్మదీయులకు విస్మయముగా జెప్పెదరు. చిన్నతనమునందే వన్నెను గూర్చు సదాచార మొలకలు పవిత్రమైన వారి హృదయ క్షేత్రమున నాటుకొని పిలకలు వేయసాగెను. పశ్చాత్తాపము హృదయమున హత్తుకొని పోవుటచే నుత్తమమైన జీవిత మాయత్తము కాగలదు.

భక్తిబీజాంకురము

సంసారమునందు విరక్తియు భగవద్భక్తియం దనురక్తియే ముక్తపురుషుల లక్షణము. క్రిందటి జన్మమందే సంస్కారములు మనకున్నచో ఇప్పటి జన్మమం దా సంస్కారములందు త్వరగా మనస్సు లీనమగును. మరియు ఆ యా కళలయందు వికాసము గలుగును. పూర్వజన్మములో కవిత్వ సంస్కారమున్నచో ఈ జన్మమందు స్వతస్సిద్ధముగా కవిత్వకళ వికాసమును జెందును. అటులనే భక్తియందు సంస్కారమున్నవానికి ఆ భక్తి బీజాంకురములు వాటంతటవియే సమయానుకూలముగా వికాసమును జెందును.

పొన్నూరులో లక్ష్మీనరసయ్యగారు చావలి సుబ్బారాయుడుగారింట్లో అద్దెకు కాపురముండిరి. అచటనే వెంకటరాయుడుగారింట్లో నిత్యము రాత్రిపూట భజన జరుగుచుండెడిది. భజనానంతరము ప్రసాదవినియోగ ముండెడిది. బాలురకు ప్రసాదమన్న ప్రీతిమెండు. నరసయ్యగారు ప్రసాదమునకు రోజూ హాజరగుచుండెడువారు. ప్రసాదమందలి ప్రీతియే భక్తి ప్రసారమునకు ప్రధాన కారణమయ్యెను. భజనలో బాల్గొని తాళము వేయుచు చెంత గూర్చొని వంతలాడుట నరసయ్యగారికి సంతసముగా నుండెడిది. క్రమముగా కీర్తనలయందు మక్కువ ఎక్కువ యయ్యెను. ఆ భజనలో పాటూరి రామస్వామిశాస్త్రిలుగారు 'కాలము చాల విలువగలది. వృథాగా కాలయాపనము జేయరాదు. సత్కాలక్షేపమునకై ప్రీతిం

చుట మోహనకాంత కోటానుమని కాలమహిమను గూర్చి విశేషముగా చెప్పుచుండెడువారు. ఆ మాటలు నరసయ్యగారికి రతనంపు మూటలైనవి. ప్రతిరోజూ భజనలో పాల్గొనెడు వారు. ప్రొద్దుపోయేవరకు గానములో లీనమగుచుండెడువారు.

అప్పుడు కొల్లూరులో శ్రీకృష్ణజయంతులు వార్షికముగా జరుగుచుండెడివి. ఆ యుత్సవములకు లక్ష్మీనరసయ్యగారు వెళ్లుచుండెడువారు. ఒకసారి అయ్యుత్సవముల చూడనుత్సుకతో తండ్రితో పాటు నరసయ్యగారు కూడ వెళ్ళిరి. అచ్చట ములుకుట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారు కృష్ణచరిత్రను వీనులకువిందుగా వినిపించిరి. బాలకృష్ణుని లీలావిలాస మాధుర్యమును యశోదవాత్సల్యవైభవంబును విని నరసయ్యగారు పరవశమొందిరి. వారి హృదయపద్మము వికసించెను. అందు నందనందనుని సుందర చరణారవిందములను బంధించి తనను యశోదగా భావించుకొని వాత్సల్యభక్తియుం దనురక్తులైరి.

కొల్లూరునుండి పొన్నూరు వచ్చినతరువాత నిరంతరమూ చిన్నికృష్ణుని చిలిపిచేష్టలయందు నరసయ్యగారి చిత్తమాసక్తమయ్యెను. అది వేసవి కాలము. పొన్నూరుచుట్టును ఖాళీగానుండు మాగాణిపొలము కలదు. ఒకనాటి సాయంత్రము మూడుగంటల సమయములో నరసయ్యగారు ఏకాంతముగా నా పొలమునకుబోయి భావమున బాలకృష్ణుని నిలిపి తాను

యశోదనై కృష్ణుని ఒడియందిడుకొనబోవ నా సుందరాంగుడు మందస్మిత వదనారవిందుడై తల్లికి యందక చిందులుద్రొక్కుచు సందులు గొందులు ద్రిప్పుచు మందగమన పొందకజూపి ఇందువదన డెందంబున సందుకొను నాశను జెందించుచు, అప్పుడే విల్లివిరిసిన తెల్లతామరలకాంతి వెల్లువను పొల్లుజేసి వన్నెలజిందు కన్నుల వాలుచూపుల తాపమును బాపుచు, అందాలుచిందు చందురుని డిందుపరచు ముఖారవిందమునుండి పుష్పాలొలికించు కిలకిలనవ్వులు నెవ్వాగల నొవ్వజేయుచు, కాళ్ళయందలి యందియలు సందడిసేయు బొజ్జక్రింద గజ్జెలధ్వని శ్రుతికి గుజ్జైనగూడుబెట్ట, కాఱుమేఘమును మీఱు శ్యామల కోమల తనువుపై స్వేదకణములు మోదమును గూర్చు ముత్యాలసరములై మెఱయ, దివ్యమంగళమూర్తియైన చిన్ని కృష్ణుని చిలిపిచేష్టలకు చేష్టలుదక్కి పరవశపు నూరవడిచే బరుగిడుచు కరములుచాచి 'నా వరాలమూటా! బిరానరా, నా బంగారుకొండా! ముంగురులు దువ్వి సింగారించెదరా! నా ముద్దులపట్టీ! వెన్నముద్దలివిగో, చిన్నినాన్న! జున్నిదిగో; నా చిట్టిబాబూ! వట్టిదిగాదు గట్టిపెరుగు పొట్టనిండబెడతా' చక్కనయ్యా! ఒక్కసారిరా' యని వాత్సల్యమగ్న మనస్కుడై అటునిటు పరుగెత్తుచుండ ఎత్తైనగట్టునవు గొట్టుకొని ముందుకు పడిరి. మనమోహనుని మధురలీలల మగ్నమైన మనము భగ్నమై ప్రకృతియందు లగ్నమయ్యెను. బాహ్యస్మృతి కలుగగానే అంధకారబంధురమై నిశ్శబ్దముగానున్న పొలమున

తానొక్కడే నిలిచియుండెను. సజలిన నొడలుతో బుడమిపై మెల్లగా నడుగులిడుచు నా మధురానందముచే దనివిదీరక మాటిమాటికి మననంబుజేయుచు నింటికివచ్చిచూడ రాత్రి పన్నెండుగంటలయ్యెను. సాయంత్ర మారుగంటలనుండి రాత్రి 12 గంటలవరకు గల 6 గంటలకాలము బాలకృష్ణుని లీలల యందు క్షణముగా గడచిపోయెను. ఆ భక్తి తన్మయత్వము లోనే వారు 'లాలకురారనాన్న' యను గీతమును వ్రాసిరి. ఆ గీతమిది.

శ్రీరాగము - ఆది తాళము

రా. రా. రా. గోపాలకృష్ణ రారా

లాలకు రార నాన్న నీలశరీర నీ
వేలాదిక్కవు నాకు చాల అలసితి తండ్రీ. ॥రా॥

ప్రొద్దుగ్రుంకుచుండె రద్దిసేయక నా
వద్దకు లాలకురార ముద్దుగోపాలకృష్ణ ॥రా॥

కల్లగాదుర నిజము మల్లిక జాజులు నీ
తల్లో బెట్టెదరార మెల్లగ నల్లనిబాబు. ॥రా॥

పంచలన్ని ద్రిప్పి వంచన సేయకరార
పించము తలనుబెట్టి పంచ పట్టుది గట్టెదు ॥రా॥

వేణుగానలోల డాణాబెట్టెద రార
ప్రాణతనము మాని ప్రాణసమానరార ॥రా॥

కట్టావు పాలు బోస్తా నెట్టావు వెన్నబెడతా
నెట్టివేషాలుమాని చిట్టిముట్టి పనులుసేయక ॥రా॥

దొంగ చూపులు చాలు దొంగి ముచ్చులు మాను
బంగరు కొండరార సింగారించిపంపుతాను ॥రా॥
కల్లమూసుకొన్న కళ్ళిబెట్టక నా
వల్లోకరాకున్నంత రారా యిల్లెల్లి పోదువుగాని ॥రా॥
పాడుచు నరసదాసు నీకై నెయ్యుండె వాని
గోడు నాలకించి నేడె వానిని బ్రోవ ॥రా॥

నేటికిని వారు జేయు కథాసంకీర్తనలయందు ఆకీర్తనను బాడుచుండ వాత్సల్యభక్తి ఉట్టిపడుచు కన్నెదుట కనిపించుచునే యున్నది.

కృష్ణచరిత్రయందలి మక్కువచే పోతన్నగారి భాగవతమును జదువ నారంభించిరి. తెలుగునందు వెనుకబడుటచే ఆ గ్రంథము అర్థముకాలేదు. 'ఆంధ్రుడై పుట్టి ఆంధ్రమును అర్థము జేసికొనలేనివాడు అంధుడగుటకు సందియములేదని బంధువైన గుంటూరు వెంకటప్పయ్యగారు పలుకగా నా ములుకులవంటి పలుకుల కులికిపడి నరసయ్యగారు పొన్నూరులోని గ్రంథాలయములో వెంకటపార్వతీశ కవుల నవలలను జదివి సంవత్సరములో తెలుగులోని మెలుకువల నెరుగుటయేగాక వివిధ వృత్తములలో గవిత్వముల వ్రాసిరి. అందు గోపాల కృష్ణ శతకము ప్రాముఖ్యమైనది. మచ్చునకు పద్యములు :-

తే॥ శ్రీరమారమణీమణి చిత్తచోర
భక్తజన మానసోద్యాన పారిజాత
రాధికాకుచ సరసిజ రాజహంస
వందనంబిదె వేణుగోపాలకృష్ణ.

ముక్తపదగ్రస్తము :-

సరసతర వేషరత్నభూషావిశేష
శేషభూషణ హృత్సరసిజ నివాస
వాసవాది సురవినుత పాదపద్మ
పద్మదళనేత్ర వేణుగోపాలకృష్ణ.

మరియు 'నరసదాస కీర్తనలు' యను మూడు భాగములు వ్రాసిరి. అందలి గీతములు మధుర రసోపేతములు. భక్తి ముక్తుల కూతములు. అవి మధురభావ బంధురములై సులభశైలిని నలరారుచు పాడుకొనుట కెంతయు అనువుగా దనరారుచున్నవి.

అసహాయోద్యమమందు పాల్గొనుట

స్వార్థము అనర్థములకు మూలము. నిస్వార్థము యదార్థమైన పరమార్థము. త్యాగశీలురై భోగంబులవదలి మానవసేవయే మాధవసేవయని నిస్వార్థముగా దేశసేవకై పాటుబడిన మేటి పురుషుడు బాలగంగాధరతిలక్. తెల్లవారిని మెల్లగా వెళ్ళగొట్టి పారతంత్ర్యమున కన్నీరుగార్చు భారతావనిని బంధవిముక్తి జేయు యత్నములో రత్నమని సపత్నుల చేతగూడ కొనియాడబడిన బాలగంగాధరతిలక్ ది.31-7-1920 వ దినమున దివంగతులైరి స్వాతంత్ర్యసమరములో సమరుల వలె నిరాటంకముగా సరాతుల నెదుర్కొను సమయమది. భారతమాత తిలక్‌గారి కన్నుమూతచే వన్నె డక్కెనది. నితాంతసంతాపంబులు దిగంతములై యంతరంగముల వేధించుచుండెను. దేశములో నావేశసమావేశములాంగ్లేయు లాదేశములను ద్రోసివేసినవి. ప్రభుత్వకార్యాలయము లన్నియు మూసివేయబడినవి. నరసయ్యగారు పొన్నూరు హైస్కూలులో నైదవఫారమునఁ జదువుచుండిరి. కాయమున వాయుజునకు సాటియైన మేటి మల్లవీరుడు కోమాండూరి సంపత్కుమారుని అధ్యక్షమున విద్యాలయమున విద్యార్థులందరు సమ్మెజేసిరి. అదియు విజయవంతముగా నంతమయ్యెను.

తరువాత 23-8-1920 వ దినమున మహాత్ములైన షౌకతాలీ, గాంధీగారును విజయవాడకు విచ్చేసిరి. నరసయ్యగారు వారినిజూడ మిక్కిలి కోరికతో వచ్చుటకు కరుదెంచిరి. గాంధీగారి నిరాడంబరము, నిస్వార్థనియమ చయములు

నరసయ్యగారి హృదయమునకు మోదము గూర్చినవి వారు పలికిన పలుకుల తేనెలొలికినవి దేశసేవకై జేసిన ప్రబోధములు అవరోధములేని విశాలవీధులైనవి సహాయనిరాకరణోద్యమములో విహారము జేయ మొదలుపెట్టుటచే నరసయ్యగారు బడినుండి వెడలగొట్టబడిరి. తదుపరి బందరులోని ఆంధ్ర జాతీయ కళాశాలలో ప్రవేశించి విద్యాధ్యయనమును జేయ సాగిరి. అచ్చట శ్రీయుతులు చిల్లరిగ శ్రీనివాసరావుగారును, కోపల్లె హనుమంతరావుగారును సంస్కృతమును, హిందీని కొలదిగా నేర్పిరి. ఆ కొలది శిక్షణయే నేటి వారి విలక్షణమైన నామ ప్రచారదక్షత. సంహితలయందును, పురాణముల యందును అన్ని శాస్త్రములయందును నామవందనమును గూర్చి ప్రత్యక్ష ప్రమాణములెన్నియో నిచ్చి పాషండపండితుల ఖండించుచున్నారు. హిందీలో వందనీయమని పేరొందిన తులసీరామాయణమును విపులీకరించి వీనులకు విందుగా వినిపించుచున్నారు. ఇంకను అచ్చట వారు శ్రీ వెంకటశాస్త్రిగారి వద్ద కొలదికాలములో చిత్రముగా చిత్రలేఖనమును గూడ నేర్చుకొనిరి రామనామముతో రామాయణమంతయు నామూలాగ్రముగా చిత్రలేఖనమున చిత్రించుట పవిత్రమైన రామనామక్షేత్రమున మన మిత్రులు నేటికిని విచిత్రముగా జూచుచునేయున్నారు. వానితోబాటు కొలదిగా సంగీతము పేము నేత, వడ్రంగము, తివాసీనేత, రాట్నము మొదలైన దేశము నుద్ధరించు గాంధీగారి సిద్ధాంతములోని పద్ధతులను బుద్ధిపూర్వకముగా నేర్చుకొనసాగిరి.

ఇంతలో వింతగా దేశములో స్వాతంత్ర్
ప్రచారము నలుమూలల ప్రసారము కా జొచ్చెను.
సారముల ప్రచారకులు లేని విచారముతో రమయ్యెను.
రాజకీయవేత్తయైన శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ
పద్యముల గద్యముల ఉద్బోధకములైన విద్యల నేర్పి
ముకు వృద్ధిజేయుటకై విద్యార్థుల నుద్యోగించెను.
నరసయ్యగారు వీటవీట దేటయైన మాటల, బాటల
నెన్నుకొన్నగా ఉద్యమమును బోధించి తోటివారిలో న
మేటియని పేరుగాంచిరి. ప్రభుత్వమువారు వేధి
స్వాతంత్ర్యసాధనను గూర్చి వీధివీధుల బోధించుచు నేర
ప జేపదే ఈ ఆదనరంగమందు పపములుంచుటవలన చ
గూడ వదలివేయవలసివచ్చెను. ఆశువుగా జెప్పువారి
కథలు అట్టిలె త్తిజూచు ప్రజలు నుత్సాతలూగించినవి.
రము విరివిగా జరుగుచుండెను. ఇట్లు ప్రచారమును జే
నరసయ్యగారు కాంగ్రెసు వలంటీరుగా పనిజేయ నారం

అప్పుడు బాపట్ల తాలూకాలోని పెదనందిపాడుకి
శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరిగారి నాయకత్వమున
నిరాకరణోద్యమము నడుపబడెను. ప్రజలు ప్రభుత్వ
పన్నులన్నియు నున్న జట్టిరి. పొన్నూరునకు పెదనం
పదిమైళ్ళదూరము. నరసయ్యగారు రాత్రులందు పొ
నుండి ప్రయాణము జేసి పెదనందిపాడువెళ్ళి అచ్చ
ప్రభుత్వపు విషయములను విశదీకరించుచు మరల త్రె
నప్పటికి ఎప్పటివలె పొన్నూరులో వలంటీరుగానుండెడు
ఈ ఉద్యమము నణచుటకై తెల్లవారు మతఫిరం

బొన్నాయువచ్చిరి. మరిఫిరంగులతో మారవడించి ఆరి వీరుల వీరులగాంచి కొబ్బరిమంది కాంగ్రెసువలంటీర్లు ఊరములు బ్రద్ధలై తిరము లేక పరుగుపరుగున మయిదానుపడిరి. అప్పట్లో మన్నచో మరుప్పు తప్పదని చెప్పుకొని ప్రకటించి తప్పుకొనిరి. కాని త్యాగియైన నరసయ్యగారు నిర్భయముగా ముందుకుసాగి వారికడకేగిరి. ఖద్దరు టోపీలవారు వలంటీర్లని గుర్తింపబడిరి. నరసయ్యగారును వారి అనుచరుడైన తూములూరి శివ రామయ్యగారును అర్చకులైనను నిర్భయముగా దుర్భరమైన ప్రాణత్యాగమునకు వెనుకాడ లేదు. మొదల ఖద్దరు టోపీల ధరించి, చొక్కాలువిప్పి కుటిలతనమూన చటులురైన యువ భటులకంటె ఘుటికులైన పాశ్చాత్యుల కాఠిన్యమును గరి గించుచు నిల్లనిరి.

'పూతమైన భరతమాతను మీవాతముంచి కాపాడు టయే మా విధ్యుక్త ధర్మమైన కర్మలోని మార్గము. దానికై తుచ్ఛమైన చర్మమునువీడి నిర్మలమైన ధర్మపథమ్మున కేగ దము. ఫిరంగులతో గుండ్లు పింపుడు. చంపుడు. మా తలల ద్రెంపుడు. మా నియమమునకు భయములేదు.'

ఇట్టి దేహముని మోహములేని సాహసమునకు తెల్ల వారి మొగములు తెల్లబోయినవి. ఉల్లములు తల్లడిల్లినవి స్వాంతము భ్రాంతిజెందెను. చేష్టలు దక్కి కాష్ఠములైరి. హేటు, బూటు, సూటుల ఘాతైన మాటలు నోటుబడినవి తబ్బిబ్బుజెంది వారిట్లనిరి

'నిజర్బముగల అబ్బాయిలూ! మిమ్ములను వదలి వేసితిమి. మీరు వెళ్ళవచ్చును.' నరసయ్యగారి బృందము ఒక్కుమ్మడిగా దిక్కులు పిక్కటిల్ల 'స్వతంత్ర భరతమాతకు జై' యని విజయధ్వనుల జేయుచు తిరిగివచ్చిరి.

అటు పిమ్మట టంగుటూరి ప్రకాశముగారి అధ్వర్యమున గుంటూరులో శాసనోల్లంఘనము జరిగెను. నరసయ్యగారు కూడ ఆ సంఘములో గలసి సత్యాగ్రహమును జేసిరి. దానిలో వారికి జెయిలులోనికి బోవుటగూడ సంభవించెను. జెయిలులోని వాతావరణ మాయనకు చేతోమోదమును గలిగించలేదు. రాజకీయములో యదార్థమైన యానందము గలుగక పోవుటచే మనము పరమార్థము వైపునకు పరుగిడ జొచ్చెను. జెయిలునుండి విడివడిన తరువాత వారాధ్యాత్మికమందు శ్రమ జేయసాగిరి.

ఆధ్యాత్మిక సాధన వైరాగ్య ప్రాప్తి

ఆధ్యాత్మికము ఆధిభౌతికమునకు అనంతదూరము స్థూలశరీరము సుఖజాలములకు ఆలవాలమని చాలమందికి మూలసూత్రము. వారు కేవలము అజ్ఞానులలో శ్రేష్ఠులు. కొందరు భౌతికవాదులు నైతికముగా నుందురు. నీతి మానవునికిరీతి. నైతిక పతనములేని జనతమే జీవిత రతనము. ఆరోగ్యమే మహాభాగ్యము యనువారు విజ్ఞానులు. శారీరిక భోగములు రోగములకు పారావారము. దేహమే తాననుకొనుట మోహమందు లీనమగుట. కుటుంబములోని యందము భవపాశబంధము. ధనాగారవృద్ధి ఘనాదానలబ్ధి. కళాచమత్కారము పూర్వజన్మ సంస్కారము. పూర్వజన్మ అపకారోపకారములు ఇహజన్మ శత్రు మిత్రుత్వములు. లౌకిక విద్య పరమార్థమిధ్య. సాధుజనసేవ మాధవుని జేరుత్రోవ. యోగశక్తి జీవన్ముక్తి. గురుచరణము భవతరణము. కామినీ కాంచనముల త్యాజ్యము వైరాగ్యవహ్నికి ఆజ్యము. దేవతార్చన సుఖధామమునకు నిచ్చెన. నామగానము అమృతపానము. ఇంద్రియదమనము పరమపద గమనము. అని సంసారమునందు మనస్సువిరిగి, పుణ్యక్షేత్రముల దిరిగి సత్కార్యముల మఱగి, సత్సాంగత్యమునకరగి, గురు చరణంబుల కెఱగి నియమములబఱగి, సాధనయందు బెరిగి, భక్తి భావంబునకరగి, భగవంతుని నెరిగి, ఆయనయందు లీనమగుటకు పూనికతోయున్న వాడు జ్ఞాని. ఆధ్యాత్మికోన్నతియే జ్ఞానము. "జ్ఞానీతు ఆత్మైవమే మంత" అని గీతాచార్యులు

చెప్పినట్లుగా జ్ఞాని భగవంతుడు. అట్టి పరిపక్వ జ్ఞానము జీవన్ముక్తులకే గాని సామాన్యుల కగమ్యము.

నరసయ్యగారికి ఉత్తమమైన ఆధ్యాత్మిక చింతనయందు చిత్తమాయత్తమయ్యెను. కుమారుని గుణగణములు తల్లిదండ్రుల యుల్లమును పల్లవింప జేసినవి వారు ఆయన కెనిమిదవ యేట సమయమున ఉపనయన సంస్కారములు గావించిరి. ఉపనయన మనగా మూడవ నేత్రము. అనగా అక్షయమైన మోక్షమును వీక్షించు జ్ఞాన చక్షువు. ఉపనయన సమయమున ఆ సంస్కారపరులు నరసయ్యగారికి గాయత్రీ మహామంత్రము నుపదేశించిరి. మరియు స్వేచ్ఛకు బంధమైన సంధ్యావందనమును మందముగా డెందమున కెక్కునట్లుగా బోధించిరి. 'సంధ్యా వందనము ఇంధనముల చందనము దుర్గుణానికందనము సంధ్యా వందనము లేనివాడు వంధ్యానందనుడనియు' జెప్పిరి. మరియు గాయత్రీ మంత్రము నుపదేశించి ఇట్లనిరి. "ధరిత్రిలో గాయత్రి పవిత్రమైనది. ఇమ్మహామంత్రమును గరిష్ఠముగా ననుష్ఠించిన పటిష్ఠమైన సిద్ధి తటస్థించును. అవనీసురుల కిది అవశ్యము ఆచరణీయము విప్రత్వమునకు నిది వ్రపవంటిది." అని యా మంత్రమహిమ ప్రాధాన్యమును దాని అనుసంధాన విధానమునుగూడ బోధించిరి. నియమముల నిలయమున కయినమైన నరసయ్యగారు అనయము వినయమున నమ్మంత్రమును యంత్రముపగిది జపించుచుండిరి. 'సహస్ర పరమా దేవీ శత మధ్యాం. దశాంవరాం' అని యుండుటచే 'సహస్ర గాయత్రీ చేసినగాని భోజనము జేయను' అని నిశ్చయించుకొనిరి.

ఇట్లు ఏకాగ్రచిత్తమున నాకారమును జూచుచు జపమును జేయుచుండగా నొక్కనాటి నిశుధసమయమున నరసయ్యగారి స్వప్నమందు ముక్తావిద్రుమ హేమనీలధవళ వర్ణంబుల నొప్పు పంచవదనంబులతోడను, వజ్రము, పాశము, అంకుశము, శంఖము, చక్రము, పద్మము మొదలైన వస్తువులు గలిగి నిస్తుల తేజములనిచ్చు హస్తములతోడను, హారకేయూరాది భూషణంబుల భూషితయై సూర్యకాంతికి వికాసమును గలిగించు ప్రకాశముతో, ప్రశస్తమైన అభయ హస్తముతో తోషణ ప్రదములైన భాషణంబుల నిట్లనెను.

''వత్సా! నీ నిష్ఠాగరిష్ఠలు పుష్టిగా తుష్టిని గలుగజేసె. నీ హృదయ పరిపక్వత మనోనిశ్చలత ప్రశంసనీయములు. విలక్షణమైన నీజపదీక్షయే నన్నిట కాకర్షించినది. 'మంత్రాధీనంతు దైవతం' అనెడి న్యాయమున నీజపమునకు అధీననై అను ధావన మొనర్చితిని. నీ నియమ చయములు లోకమునకు ఆదర్శములై, ఆశ్చర్యములై, ఆనందములై ఆకర్షణీయములగును.'' అని చెప్పి అంతర్ధానమగుటయు వెంటనే వింతయైన స్వప్నమంతమయ్యెను. మేల్కొని నరసయ్యగారు ఆ దేవి తేజోపుంజముల కంజలిఘటించి. 'నా జపము సఫలమయ్యె నా జీవనము పావనమయ్యె. నా కెంతయు సంతసమయ్యె తల్లీ! నీ అనుగ్రహమే నాకు సమగ్రము. నా పుణ్యమగణ్యము. కాని నాకు సంభాషించు నవకాశము లేకపోయెను. అదియే ఈ చిఱుతవాసికొఱత' యని చింతించి శయనించిరి.

అప్పటినుండి వారు 'మంత్రాధీనంతు దైవతం' అని వినుట చే మనమును మథించు దధి-చోరుని హృదయ పథమున బంధించు నుపాయము ఆ దేవతమంత్రమేయని నిశ్చయించుకొనిరి. అమ్మహామంత్రము దొరికెనేని గోంకృష్ణుని తుంటరి తనమును కంటుపరచి వెంటనంటుకొని యుండునట్లు చేయవచ్చును. ఆతనిని అనయము మననమునుండి చననీయని సూటియైనబాటను జూపు మేటి ఎవరు ? ఎచ్చట దొరుకును ? అను విచార భారము తోరమయ్యెను. కృష్ణమంత్రముచేత కృష్ణుని బాపుకొనతలంచిరి. కాని వారి దృష్టిలో దననిష్టమును పుష్టి చేయుగల శిష్టుడు దొరకుట కష్టమయ్యెను. సగుణ నిర్గుణముల భేదమును వేదములు చదివి, వాదముల గెల్చి మోదమున పాద పూజలందుకొను బోధగురువులు దెలుపలేరైరి. నిక్కమమైన సమన్వయము నొక్కి వక్కాణించలేరు. సందియము అజ్ఞాన మందిరము. నిస్సందేహమే సత్సందేశము. నరసయ్యగారట్టి పరమగురువు నరయలేక పరిపరివిధముల చింతింపసాగిరి.

ఇట్లు నరసయ్యగారు నిరంతరము భక్తియందుండుటచే భుక్తికి కొదువయయ్యెను. శిష్టులకు క్లిష్టములు మెండు. నరసయ్యగారి స్థిరాస్తి చరాస్తి ధరావశమయ్యెను. ఉండ నిల్లు లేదు. తినుటకు తిండిలేదు. ఘనముగానుండుటకు ధనము లేదు. వ్యాపారము లేదు. వృత్తినివీడుటచే నివృత్తి హృదయమునకు హత్తుకొనెను. మర్యాద మన్ననలు సన్నగిల్లెను. ఆకలి వచ్చునపుడు పోటలేదు. లౌకికమునువీడి పారలౌకికమునుగొన మనము

గట్టిపట్టుదలబట్టిరి. దేహామునందలి మోహము వైరాగ్యవహ్నికి ఆహుతియయ్యె. ఏకాంతముగా శ్రీకాంతుని స్వాంతమున బంధించి భవబంధంబుల ద్రెంప సమకట్టిరి. వైరాగ్యము ఆనంద సామ్రాజ్యమునకు భాగ్యము.

ఇట్లు వైరాగ్యసామ్రాజ్యమును పడసి క్షుద్రమైన భోగభాగ్యముల దూరమాడు నరసయ్యగారి సుకృతమునకు ప్రతికృతి నొందినది. తమ ఏకైకపుత్రుడు లోకమునుపడని ఏకాకియై మూకవాని పగిది నుండుట నరసయ్యగారి దంపతులకు ఇంపుగా లేదు. వారెట్లైనను కుమారుని పరివారమునందు బంధింప సమకట్టిరి.

వివాహము ఉదరపోషణ విధి

వివాహము మోహమునకు దోహదమని ప్రజాభిప్రాయము యూహించెనది. సతియే ప్రకృతికి హితమైనది. విష్టప మునకు సృష్టియే పుష్టి. సృష్టి లేనిచో ప్రపంచ ముండుట కష్టము. గార్హస్థ్య సుఖములకు అర్ధాంగులే మూలమనుట యదార్థము. ఆశ్రమములన్నిటికిని ఆశ్రయము గృహస్థాశ్రమము. గృహము నకు స్త్రీయే గృహిణి. గృహస్థులమీదనే ప్రపంచమంతయు నాధారపడియున్నది. పతికి సతియేగతి. సతిలేనిపతి నియతిలేని యతి. అనుకూల దాంపత్యజీవితము స్వర్లోకపూజితము. గృహ స్థులు ధర్మశాలయంతస్థులు. వారి సద్మములు గోదావరి పద్మములు గృహస్థులహస్తములు వస్తువుల నస్తిమింప జేయు టకు ప్రశస్తంబులు ప్రపంచములో నూటికి 99 మంది గృహ స్థులు గానే యుందురు. అశేషజనానీకమునకు ఆదర్శముగా నుండుట విశేషము.

లక్ష్మీనరసయ్యగారి దంపతులు తమ కుమారుని ఆదర్శ గృహస్థునిగా జేయ సంకల్పించుకొనిరి. వారు నరసయ్య గారికి మేనమామ కూతురను పత్నినిగా జేయ యత్నించిరి. సకల సద్గుణవిశేష, నయనానందకర వేష; సుగుణాభరణ భూష, అతిధి అభ్యాగత పోష, అశేష బంధుజనతోష, నిర్భర భుజాతోష, సదావర్జితదోష, మృదు మధుర భాషయైన శేషాంబను నరసయ్యగారికి సహధర్మచారి ణిగా జేసిరి. ఆమెను మగనికి తగిన సొగసురాలని

మిగుల పొంగెను. ఈడుజోడుల, అందచందముల, ంబుఖ, తేటమాటల, ధర్మకర్మముల విశేషముల చే ంబా నరసార్యదంపతులు లోకుల కింపునుంగూర్చుచు గ్రాశ్రమమున ఆదర్శ జీవితమున గాలము గడపు . ఆనందమునతో, అనుకూలతకు ఆదర్శమానకు నిలయమగు వారి జీవితము లోకసేవితములై యుండెను.

తల్లిదండ్రులు ముసలివారగుటయు స్థిరాస్థియంతయు చే కుటుంబభారమంతయు నరసయ్యగారి శిరముపై తిర బడెను. కుటుంబపోషణ విధి కాయకష్టములనిధి. కార్యములను తీర్చిదిద్దుట మెళకువగల వారికైనను నగా న తెలువలకు నిలువేమున్న ది. సామాన్యముగా సుఖమునను బడయగోరు కోర్కెలుదిరిగిన జనము గా గలరుకాని స్వల్పధనార్జనచే సంసారమును దిద్దు ను అనల్ప సుఖము ననుభవించు ఆదర్శపురుషు లుండుట ను. నరసయ్యగారు ఉదరపోషణవిధికై నేదేని వృత్తి ప ప్రవేశింప నిశ్చయించిరి. అందులకై వారు మదరా కమీషను వ్యాపారము జేయు గొప్ప షావుకారు ంమాస్తాగా జేరిరి.

ఒక రోజున మరియొక కమీషను వ్యాపారస్తుడు య్యగారివద్దకువచ్చి 500 రూపాయిలు బదులియడిగెను. ఉన్నదికాని ఇచ్చు నధికారము లేదు కనుక మాయజ ని యడిగి తీసికొండ'ని నరసయ్యగారు చెప్పిరి. ఆయన మాని యడుగగా 'మావద్ద డబ్బులేదని' ఆయన సమా మిచ్చెను. 'మీ గుమాస్తా ఉన్నదని చెప్పుచుండ నీవు

లేదని అబద్ధమాడుచున్నా వేమయ్యా' యని ఆయన నిష్ఠురముగా లాడుచుబోయెను. షాహుకారు సరసయ్యగారివద్దకు వచ్చి ఇట్లనెను "యదార్థము జెప్పుటకు ఇది పరిమార్గముగాదు. వ్యాపారమందు యదార్థము అర్థమునకు 'అనర్థము' కలిగించును. నిత్యము అసత్యమాడు చిత్తముచే విత్తము నార్జించుటయే కృత్యమే వ్యాపారధర్మములోని మర్మము. ఇక నుండి నీవు బుద్ధిపూర్వకముగా అబద్ధమాడు పద్ధతిని నేర్చుకొనవలెను" ఈ బూటకపుమాటలు సరసయ్యగారి వృద్ధికి లోటుగా కనిపించినవి. ఆ పనిలోని తీరునకు ఎంతో వ్యథ జెంది అచ్చటనుండి తిరిగి గుంటూరుకువచ్చిరి.

అచ్చట ఆయన ఒక న్యాయవాదివద్ద ప్లీడరుగుమాస్తాగా జేరిరి. ఇందును సత్యమునకు బొత్తిగ లేదు. ఇచ్చట అబద్ధమాడుటయేగాక ఆడింపుటకు వలయు రికార్డు తయారు చేయవలయును లేనిచో కాసీకూడ రాదు. వారు ప్రాణము నకై మానమును చంపుకొని హానికరమైన దానిని ప్రాసికతో చేయుట దానవత్వమని మాని వేసిరి.

ఆసమయములో చతుర్భుజదాసను నొక జ్యోతిషశాస్త్రజ్ఞుడు తెనాలిలో జ్యోతిషాలయమును స్థాపించెను. ఎవ్వరైనను వెళ్లగనే వారి ముఖములనుచూచి వారు వచ్చిన పనిని చెప్పు ప్రతిభ ఆయన గడించెను. వారికి మనస్సులోనున్న నిష్టమును స్పష్టముగా జెప్పెడువాడు. రహస్యములను వెలిబుచ్చు నాతని ప్రతిభా విశేషముల కచ్చెరువడి మెచ్చుకొని వచ్చినవారు చెచ్చెరనిచ్చిన లచ్చిచే పెచ్చు పెరిగిన ధనవంతుడాయెను. జ్యోతిషములలోని వాస్తవమును తెలిసికొని ఆస్తిని గడించు

టకును ఆతనియందు నేత్రముగల సామూస్త్రాలు చేరిరి. నర్సయ్య గారుకూడ ఆతని విద్యయందలి తథ్యమును గనియుల కరిగిరి. వీరిని చూడగనే చతుర్భుజదాసు తనవద్ద నుండుమని కోరెను. నరసయ్యగారుకూడ దాని కంగీకరించిరి. ఆతని జ్యోతిషాలయ మునకు ప్రతినిధి ఆలయములు నెల్లూరు, కావలిలోగూడ గలవు. ఆయన నర్సయ్యగారిని తనవద్దకు తెనాలిలో నుంచుకొనెను. నర్సయ్యగారియం దెక్కువ మక్కువతో ప్రక్కనకూర్చుండ బెట్టుకొని రొక్కములిచ్చియు మిక్కిలి శ్రద్ధజూపుచు చక్కగా నందలి రహస్య విషయములను ఆయన బోధించెను. అందరి కంటె రొక్కముకూడ నెక్కువగా నిచ్చుచుండెను. నర్సయ్య గారుకూడ అందలి విషయములను చాలవరకు తెలిసికగా గ్రహించగలిగిరి. అత్యంత సన్నిహితుడగుటచే నాతని ప్రవర్తన లన్నియు చక్కగా నర్థమయ్యెను. ఆతని శీలము మంచిది కాదు. వికారమును కలిగించు పంచమ కారములతో మెలగు నాతని శీలము ధర్మపథమ్మునుజూచు నర్సయ్యగారి నిర్మల మనమునకు ఏవగింపును నావరింపజేసెను. 'శీలము సన్మార్గమునకు మూలము. ఆచారము ఆనందపూరము. ఐహికములకు దూరము. ఆచార విహీనుడు కాసర సమానుడు' యని నాతని శీలసంపత్తులచే దక్క సత్సాధన విచ్ఛిత్తి కాగలదని ఉద్యోగమును సద్యోవిరమణ గావించిరి.

తరువాత నర్సయ్యగారు ఉపాధ్యాయవృత్తి అపాయము లేని పవిత్రమైనదని నిర్ణయించుకొని జన్మస్థానంలో చిన్న పిల్లలకు ప్రైవేటుగా చదువులు జెప్పసాగిరి. ట్రైనింగు కాక పోవుటచే గవర్నమెంటువారి ఉద్యోగము చేయ వీలుగాక

పోయెను. ప్రైవేటు చెప్పగావచ్చు ధనముతో కుటుంబపోషణ గావించుచు అబోధ బాలురకు సుబోధులుగ అవుచు ప్రశాంతముగా విశ్రాంతమువరకు భక్తియందనురక్తులగుచుండిరి.

జమ్మలపాలెంలో నరసయ్యగారు స్నేహితుల ప్రోగుజేసి 'ఆర్తితో హరిని కీర్తించిన పూర్తిగా దుఃఖంబులు నివృత్తియగును. భజనచే కుజనులను సుజనులనుగా మార్చును' యని సంకీర్తన ప్రాముఖ్యమును సఖ్యముగా బోధించి భజనసంఘంబులు స్థాపించి ప్రతి శుక్రవారము సక్రమముగా రాత్రి 10 గంటలనుండి 12 గంటల వఱకు సమిష్టి సంకీర్తనయందు వర్తించుచుండిరి. మఱియు వారు సద్గ్రంథంబులు అంధకారమును భస్మముచేయుటకు ఇంధనములనియు, ఇందిరాధవుని సుందరపదంబు జెందించు పథంబులనియు భవబంధంబుల ఛేదించు నిశాత ఆయుధంబులనియు పలువిధంబుల వానినిగూర్చి చెప్ప వాని ప్రభావంబు భావంబుల హత్తుకొని విత్తములు పాత్రములకిచ్చునట్లుగా మిత్రులాయత్తులైరి. వారి సహాయముతో లైబ్రరీస్థాపన గావించి అచ్చట నిత్యము సంకీర్తనముజేయునట్లు ఏర్పాటు జేసిరి. సంగీతమందభిరుచి యుండుటచే నరసయ్యగారు పెదకొత్తపల్లి నివాసియైన చదలవాడ వెంకటసుబ్బయ్యగారివద్ద అంతరంగమందలి ఆనంద తరంగములకు మెఱుంగులిడు తరంగములను నేర్చుకొని గానామృతమును పానముజేయుచు కాలమును గడుపుచుండిరి.

ఆచార్యానుగ్రహము

సీ॥ కలియుగంబున పాతకముల తుషారంబు
దూలింపవచ్చిన సహస్రమణియనగ
ఈషణత్రయము తాపమెలమి వారింపంగ
వచ్చిన గంగాస్రవంతి యనగ
వివిధవాదవ్యాధి వెడలింపవచ్చిన
రామనామౌషధ రత్నమనగ
సంసారవారిధి చయ్యన దాటింప
తరలివచ్చిన గురు తెప్పయనగ

తే. సకల సాత్వికముల శుద్ధ సారమనగ
భక్తవత్సలు కరుణార్ద్ర భావమనగ
ధ్రువము శ్రీరామనామ మాధుర్యమనగ
తరవచ్చెను ఆచార్య శేఖరుండు.

భగవంతుడు దయార్ద్ర హృదయుడు. ఆయన హృదయము నవనీతముకన్న మృదువైనది. తననే నమ్ముకొనిన వానిని ఇమ్ముగా బ్రోచుట ఆయనసొమ్ము. భక్తులకోరిక దీర్చుటయే భగవంతుని సహజస్వభావము. వారికి ఆనందమును గూర్చుటే నందనందనుని సుందరమైన దినచర్య. భగవంతుని యనుగ్రహము అనేక రూపములుగా సమగ్రమగుచుండును. 'భక్తి భక్త భగవంత గురు చతుర నామవపు ఏక' యని భక్తి భక్తుడు భగవంతుడు గురువు ఈ నలుగురికి పేరులు వేరుగా

కనిపించుచున్నవి. కాని శరీరమొక్కటే. అనగా భగవంతుడు ఈ నాలుగు రూపములు జగములను రక్షించుచుండును. సాధువుల దర్శన స్పర్శనములు భగవంతుని అవ్యాజకరుణా కటాక్ష వీక్షణములే. సజ్జన సహవాసము మనోవికాసమునకు సదవకాశము. 'ఆచార్యోమాం విజానీయాత్' యనుటచే గురువు ప్రత్యక్షదైవము. వారి కరుణయే జన్మమరణ వరుణాలయమునకు శరణమైన తరణి. వారిచ్చు దీక్షయే విలక్షణానందమునకు నాంది. బహుజన్మార్జిత అగణ్యపుణ్య సంచయంబులు సంచలనంబులుగాక ఏకముగా నేపదెంచినగాని సద్గురుస్వామి ప్రాప్తించు భాగ్యంబు భోగ్యంబుగాదు. ఆ భారము భగవంతుని యందే యుంచి భగవదనుగ్రహము కొరకు నిరీక్షించు వారికి భగవంతుడు తనంతట తానే గురుమూర్తిగా సాక్షాత్కరించి దీక్ష నొసంగును. ఆ యదృష్టము మహాత్ములయెడ స్పష్టముగాని సామాన్యులకు కష్టము.

(ఆ సమయము) అనగా 1926వ సంవత్సరములో భగవదవతార మనబడు ఆంధ్ర వాల్మీకులవారు అజ్ఞానాంధకార బంధురముచే అంధులైన ఆంధ్రులను ఆనందవాసమైన ఇనకుల తిలకుని తత్త్వప్రకాశముచే పలుప్రాంతముల భ్రాంతినిబోగొట్టి శాంతిని గలుగజేయుచు నిమ్నగా జనమ్ములపాలిటి మేతెంచిరి. అచ్చట వారు రామాలయములో రామతత్త్వమునుగూర్చి ఉపన్యసించిరి. రామునిమించిన దైవము లేదనియు, రామ మంత్రమునకు మించిన మంత్రము లేదనియు బోధించిరి, రామ

నామ సముత్పన్నః ప్రమాదో మోక్షదాయకః 'సప్తకోటి మహామంత్రాః చిత్తవిభ్రమ కారకాః ఏకఏవ పరోమంత్రః రామ ఇత్యక్షరద్వయం' అనియు అనేక ఉదాహరణములిచ్చి అతి రాసుంబుగా మనసునకు విరామముగూర్చుచు హృదయమును రంజింపజేయుచు శరీరము పులకరించునట్లుగా ½ గంట ఉపన్యసించిరి. వారి ఉపన్యాసమందు ఆకర్షణ, ఆనందము, ఆవేశము, ఆర్ద్రత్వముగ నుండెను. అద్భుతమైన వారి ఉపన్యాసము విని సభ్యులు నిరభ్యంతరముగా దానిని ఆచరించుటకు వేచియుండిరి.

తరువాత ఆంధ్ర వాల్మీకులవారు రామకోటి రాముని జేరుటకు సూటియైన మేటిబాట. మరియు చిత్తమును క్రమముగా శ్రీరామునియందు చేర్చుటకు చేయుతగినచిన్న సేతము. నియమములేక అనయమును ధనవ్యయములేక కాలమును సద్వినియోగము చేయవచ్చును. శోధనలేని ఈ సాధన సాధువులకెంతయు బాధలేనిది. అల్పకాలములో అనల్ప ఫలమును కల్పించునది. ఇంద్రియములను రామచంద్రునియందు కేంద్రీకరింపజేయు మహేంద్రజాలము. కనుక రామనామ జపమును రామనామ లేఖనమును సంకోచములేక సంతసు చేయవలయును. ఇదియే నా ఉపన్యాసములోని సారమైన మాటము. ఇది దేవాలయము. సత్యమునకు నిలయము. ఇచ్చిన మాట తప్పుట కూడదనిపని. కనుక ఇచట నేను చెప్పు నియమములను పాటించెదమని చేతులెత్తుడు. 'ఒప్పుకొనిన తరువాత తప్పక చేయవలయును.' యని పలుక నందరు హస్తంబులెత్తిరి.

నరసయ్యగారును ఆయన స్నేహితుడైన శ్రీ బాపట్ల హనుమంతరాయ కవియును స్వామివారి సన్నిధిలో పెన్నిధులవలె కూర్చుండిరి. ఇద్దరు కృష్ణభక్తియుక్తులు స్వామివారి ఉపన్యాసమునకు ముగ్ధులై సంధిగ్ధులైరి. ఆ నియమములన్నియు మనస్సును ఆకర్షించినవి కాని ఇష్టదైవమునందలి భేదము కష్టతరమయ్యెను. హనుమంతరాయకవి చేయినెత్తి నరసయ్యగారి చేతినికూడ బలవంతముగా నెత్తెను. ఆంధ్రవాల్మీకుల వారిది వీక్షించుచునేయుండిరి. ఆయన తుష్టికల దృష్టి శిష్టుడైన నరసయ్యగారి యందేయుండెను. సమావేశములోనివారు దేశికుని ఆదేశముగొని నివేశముల ప్రవేశించిన తరువాత నరసయ్యగారు గురువరుల చరణంబుల కెరగెను. సంతసమున అంతరంగముబ్బపరవశులైన నరసయ్యగారిని లేవదీసి కౌగిలించుకొని ఆచార్యవర్యు లిట్లనిరి.

కుమారా! చిఱునగవు చిందులాడుచు తేజమున రాజిల్లు నీ ముఖారవిందమును జూచి నా డెందము ఆనందము జెందుచున్నది. నీ వినయవిధేయతలు, భక్తిభావంబులు, నియమచయములు, నిష్ఠాగరిష్ఠలు, నిరాడంబరత్వము, తెలిసికొనవలయుననెడి జిజ్ఞాస ఆధ్యాత్మికమందభిరుచి నామనస్సునకింతయు సముగూర్చినవి. నీ భవిష్యత్తు చాల ఉజ్వలముగా నడుపబడుచున్నది. నీ కీర్తిప్రతిష్ఠలు అనంతరములై దిగంతములవరకు వ్యాపించగలవు. లోకముసుద్ధరించుటకే నీవీధరిత్రి నుద్భవించితివి. ఆగ్రహముచే ఆవేశముజెంది ఆవేదనబడి

ఆలోచనలేక ఆందోళనజెందు నీ కలికాలమునకు [illegible]
సంపూజ్యమై, సంభావ్యమై, [illegible]మై, [illegible]మై,
సంతోషదమై, సంతారకము[illegible] గలిగి, [illegible]
రంగమున నేటికి అనిర్వచనీయమైన [illegible]
జూడ నేను జేయు రామనామ ప్రచారము[illegible],
ప్రభావమును, ప్రయోజనమును. [illegible]
[illegible] భావిత [illegible]మున్న [illegible]
వృద్ధిగాంచి సంసిద్ధి వొందిన రామ మంత్రము [illegible]
ముగా పాత్రమైన నీ హృదయక్షేత్రము [illegible].
అది సాకల్యముగా సాఫల్యముకాగలదు. [illegible]
సాధనచే నీ శరీరమంతయు, నీవు వెళ్లు చోటులందు [illegible]
ములు, నీ వ్రాతలు, నీ భావములు, నీ వస్తువులు, [illegible]
వేయేల నీకుసంబంధించిన దంతయు రామనామ [illegible]
గలదు. నీ మూర్తి పూర్తిగా రామమూర్తియ[illegible]
గలదు. మరియు అనేక మహాత్ముల దివ్యదృష్టుల [illegible]
చును' యని దీవించి అతియ కరుణా[illegible]
వీక్షించి శీఘ్ర నొసంగె. మరియు [illegible]
యున్న నియమ విషయములను వివరించి [illegible]. రామ
భక్తులకు రామనామ జపముతో [illegible]
కూడ అత్యంత ఆవశ్యకంబని [illegible]
ప్రేమతో రామమంత్రమును యుపదేశించి [illegible]
[illegible]ంబముల కంజలి ఘటించి అంతేవాసులైన [illegible]
సంతోషంబున నిట్లనిరి.

"స్వామీ! నాజన్మము ధన్యమైనది. నాపుణ్యమగణ్యము. నా నోము ఫలియించె. మీ రాక నాజీవనశరధికి రాకయైనది. నిర్హేతుక కృపా కటాక్ష వీక్షణంబుల వీక్షించి అక్షయమైన రామ మంత్రమును నిచ్చుటకు సాక్షాత్పర మేశ్వరుడు నా సమక్షమున ఈరూపమున ప్రత్యక్షమయ్యె. మీరు చెప్పినదే నాకు ఒప్పు. మీరు సెలవిచ్చినట్లుగా నాత ను వీడి ఇమ్మహామంత్రసిద్ధి కొరకు సాధ్యమైన తీవ్రకృషి చేయగలను. గురుకృపాపాత్రుల కేమాత్రము కొరత యుండదు.' అనిపలుక గురువుగారు వారి ననేకరీతుల నాశీర్వదించి వెళ్లిపోయిరి.

నరసయ్యగారు నియమబద్ధులై బద్ధానురాగమున కడు శ్రద్ధజూపుచు సాధనవృద్ధితో మంత్రసిద్ధి బొందవలయునని రోజునకు 21600ల జపము నాలుగు గంటల కాలములోనే చేయుచు రోజునకు 10 వేల రామనామమును వ్రాయుచు రాత్రింబవలు రామచంద్రుని అనూపమైనరూపములో నవీన సొగసు పూనికతో ధ్యానము జేయసాగిరి. ఆరు మాసముల కాలము చేరువ యగుసరికి ఈతీరునఘోరమైన సాధనచే వ్యధల బాసి సుధల జేకూర్చు మైథిలీనాథుని హృదయమున బంధించి ఇంద్రియముల నిరోధించి సాంసారిక బంధంబు డెందంబున జెంద నీక రూపదేశమును నిరూపింపజేయు ధృఢసంకల్పముతో వృధాగా కాలమును ద్రోలనీక కాలమునకై సమయమున తదేకదృష్టితో పదేపదే నెదురుజూచు శబరి యాతురత నధిగమించి బాహ్యప్రపంచము నేహ్యముగా భావించి రూపధ్యానమును గానము జేయుచుండ నొక నాటిరేయి హాయిని

గొన్న స్వప్నముత్పన్నమయ్యెను వన్నెల సీసు చిన్నికృష్ణుడు
గన్నుల నీరు గార్చుచు నిట్లనియె.

''ఎన్ని దినములనుండియో నీ సున్నిత హృదయమున మన్ననగాంచిన నన్ను వీడుచున్నావు. నమ్మకము చేత అమ్ముడు బోయి నీ సొమ్మునైన నన్ను బొమ్మనుట నీకిమ్ముగునా! ఇది యేనా నీ యదార్థమైన ప్రేమ! నాకనిష్టము గలిగించిన నీ నిష్ఠాగరిష్ఠులు పుష్టినొందలేవు. నీ తీవ్రసాధన అరణ్యరోదన తానే స్వయముగా మెచ్చివచ్చిన లచ్చిని మోకాలడ్డుపెట్టి పోనిచ్చుట అచ్ఛమైనపిచ్చిపని. మచ్చికతోడ నాడునామాటలు పొచ్చెములు గావు'' వెఱవును గొలుపుచు మఱపురాని నా ముద్దుకృష్ణుని సుద్దులువిని నరసయ్యగా రిట్లనిరి.

'స్వామీ! మీరేగా ఆచార్యుని రూపముగా సాక్షాత్క-రించి నాకు దీక్షనొసంగితిరి. మఱియు శ్రీరామోబ్రహ్మ తారకం అని తారకమంత్రము నుపదేశించి రామునికంటె రమ్య మైన రూపము, భవ్యమైన ధామము లేదనియు, రామమూర్తి అనగా ఆనందమును రాశియే శ్రీరామచంద్రమూర్తియని బోధించి తిరిగదా! ఏదియెట్లున్నను నాకు గురువే కల్పతరువు ధరణిలో వారి చరణమే శరణము. వారిబోధయే పరమ పదమునకు సిద్ధి వారి కటాక్షమే నాకు మోక్షము. వారు చెప్పినదియే నాకు చేయవలసిన విధి కర్తవ్యమును నెఱవేర్చుకొనుటయే నా ధర్మము. దాని ఫలము సఫలమో విఫలమోయని తలచుట నా చపలము. కృపాసిద్ధమైన గురువుగారు విధించిన పదమును దొలగుట అధములవిధి, బుధులకది నిధనము.'

ఇట్లు గురుభక్తి యుక్తులైన నర్సమ్మగారి పలుకులకు
అలుకమూని కిలకిలనవ్వుచు బాలకృష్ణుడిట్లనెను. సందియము
లేని నీ సాధన వందనీయమైనది. నీ జపము సఫలమైనది. నీ
పట్టుదల నెఱవేరెను, నీవు సిద్ధినిబొందితివి యని సమ్మోహ
నాంగుడు తన శ్యామల కోమలమూర్తిని కోదండరామ
మూర్తిగా మార్చుటయు చందురుని ధిక్కరించు మందస్మిత
సుందర వదనారవిందమును దొండపండుకంటె మెండైన ఎఱ్ఱని
పెదవులును, సంపెంగకు తలవొంపు గలిగించు చక్కని
ముక్కును అక్షయ కరుణాకటాక్షముల నిక్షేపించు కంజాక్షు
లును, వేణు పత్రముచే రాణించు విశాల ఫాలభాగమును
దినమణిని అణువుగా జేయ నగణ్యాదివ్యమణులచే గన్నులమిఱు
మిట్లుగొలుపు రమణీయ కిరీటమును, సంకుయందమును డిందు
బరచు కంధరమును, జానువులతో మేలమాడు సుదీర్ఘ
బాహువులును, అరుణాబ్జములకు కరుణతోడ మెఱుగులిడుచు
భక్తరక్షణ దీక్షా కంకణముచే నంకితములగు అభయ
హస్తములును, తోరమ్ములైన హారములు మేలమాడుచు ముద
మును గూర్చు విశాల హృదయమును, కంఠీరవ మధ్యమునకు
వన్నెగూర్చు సన్నని నెన్నడుమును, వందనీయ భక్తబృందము
హృదయారవిందముల పొంకముగ చరియించు సుందర పాదార
విందములును. పచ్చని పసిడికాంతుల చేత దశదిశలను సింగా
రింపజేయు బంగారువస్త్రమును గలిగి, శరత్కాల మేఘమున
సొంపునింపు శంపాలతికలకైవడి నిఱుప్రక్కల మెఱుంగు
లిడుచున్న సీతాలక్ష్మణయుక్తమై, ఆనందామృతరాసులేకమై
మూర్తీభవించి ముద్దయై మన్మథుని మనస్సును మథింపజేయు

దివ్యమంగళమూర్తియైన శ్రీరామచంద్రమూర్తి సాక్షాత్కరించగనే నరసయ్యగారి శరీరము పరవశమొందెను. అవాఙ్మనస గోచరమైన నమ్మధురానందమునుబొంది తన్మయుడై గొబ్బున కేక వేయగా జాగ్రదవస్థచే స్వప్నావస్థ యస్తమించెను. 'అయ్యో! నిమ్మధురానందము నందుకొంటిని గాని తృప్తిగాంచలేని మందభాగ్యుడనైతి'నని నరసయ్యగారు పదేపదే ఆ మధురమూర్తిని కీర్తించుచు మరల దర్శించుటకు ఉవ్విళ్లూరుచుండిరి.

ఇట్లు నిరంతరము రామస్మరణతోనే కాలము గడుపుచు నొక కోటి పదిలక్షల రామనామములను వ్రాసిరి. [illegible] శాలలో నేర్చుకొన్న చిత్రలేఖనముతో రామాయణమునంతయు రామనామముతో పటములుగా చిత్రించిరి. ఆ నామములు సుమారు ఒకకోటి కాగలదు. అప్పటినుండి ఆ [illegible] తము శ్రీరామచంద్రమూర్తికి అంకితము చేసెను. భవబంధముల ఛేదించు రామనామసంబంధమాయనకు బంధువై [illegible] మునకు సుగంధము గూర్చెను. వారు తమ ఆప్తమిత్రులైన ఆంధ్రవాల్మీకిగారికి నెయ్యమున 'గురుపూజావిధానము' అను పుస్తకమును సంస్కృతమున వ్రాసి పూజచేసిరి. నేటికిని వారా మంది ఆ పుస్తకముతో దమ ఆచార్యుని పూజించుచున్నారు. ఇట్లు రామచింతనచే నంతరంగమున సంతోషము నొందుచు కొంతకాలము జమ్ములపాలెంలోనే గడిపిరి.

ఉపాధ్యాయవృత్తి

విద్య వివేకమునకు రథ్య. విద్య అజ్ఞానమును దొలగించి జ్ఞానమును గలుగజేయును. చదువు మూడవ నేత్రము. అధఃపతనముగాకుండ జీవితము నాదర్శమార్గమున నడపుకొనుట నెఱుగుటయే చదువు. విద్యను బాలురకు బోధించి వారి జీవితములకు వివేకమును గలిగించి వికాసములుగ జేయు నుపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని సర్వత్ర ప్రశంసనీయమగుచున్నది. నీతులలోని రీతులు, పూతమైన చేతములు, ధర్మమునకు సంబంధించి కర్మలు, సాధనకు తగిన బోధనలు గణనకెక్కు గుణములు సభ్యత్వమునకుతగిన యభ్యసనము, దుర్గుణములనుండి నిర్గమించు మార్గములును, చరిత్రను బెంపొందించు పవిత్ర భావములును, కాఠిన్యము లేని పాఠములు మొదలగు సద్విద్యలను విద్యార్థులకు నేర్పు నుద్యోగము అజ్ఞానాంధకారములకు ఖద్యోతమునివంటిది. అట్టి పవిత్రమైన యుపాధ్యాయవృత్తి విపత్తులేని సంపత్తుయని నరసయ్యగారు తలంచిరి. ప్రైవేటుగా చదువు జెప్పుటకు దగినంతమంది విద్యార్థులు లేకపోవుటచే బత్తెములు నిత్యములుగాకుండెను. ఉపాధ్యాయ యోగ్యత సంపాదించి కదలని పదవిచే నదనమును సరిదిద్దుకొనదలచి ఒంగోలులో ట్రైనింగుస్కూలులో విద్యార్థిగా జేరిరి.

అది బ్రాహ్మణహాస్టలు, అందలి వారందరు బ్రాహ్మణులు. కాని వా రాచారనియమముల కంజలిఘటించి మడి కట్టుకొనుటకు పెడమొగము బెట్టి నీతిబాహ్యులై విహ్యాయమును

కలిగియుండిరి సరసయ్యగారి హృదయము నియమములకు నిల
యము. అంతర్బహిశ్శుద్ధులు ఆధ్యాత్మికవృద్ధిని కలిగించి సిద్ధిని
సమకూర్చునని వారి సిద్ధాంతము. బైబిలుకు సంబం
ధించిన యన్ని విషయములలో నగ్రగణ్యు లగుటచే సరసయ్య
గారు హాస్టలుకుగూడ నాధిపత్యము వహించిరి. గుణగణం
బులచేతను, తెలివితేటలచేతను, శీలసంపత్తులచేతను, కార్య
ముల నిర్వహించు ధైర్య సాహసాదులచేతను, నాయన
విద్యార్థులనేగాక ఉపాధ్యాయుల నందరి నాకర్షించెను.
ఆచార మాన్యత్వమునకు ఆవశ్యకమనియు అగ్రజన్ములాచా
రమునకు నాలవాలమనియు, సంధ్యావందనము, మడియాచా
రము, దేవతార్చన, వేదపారాయణ, గాయత్రీ ఉపాసన మొద
లైన సత్కర్మల నాచరించి బ్రాహ్మణులు భూలోకమున దేవ
త్వమును బొందుచున్నారనియు, మరియు భగవంతుడు మంత్ర
మున కధీనుడనియు, మంత్రము బ్రాహ్మణుల కధీనమనియు,
యావత్ప్రపంచము సద్బ్రాహ్మణుల యనుగ్రహము మీదనే
యాధారపడియున్నదనియు, అట్టి బ్రాహ్మణత్వము శీలసంపత్తుల
మీద నిలిచియున్నదనియు సదాచార మహిమనుగూర్చి విపు
లీకరించి నొక్కి వక్కాణించగా నిక్కమును గ్రహించి వారికి
మడియాచారములయందు మిక్కుటమైన మక్కువ మనమున
కెక్కెను. అప్పటినుండి వారు బ్రాహ్మణోచితమైన క్రియలు
యథావిధిగా నాచరించుచుండిరి. ప్రతి శనివారము రాత్రి
గం. 9-00 ల నుండి గం. 12-00 ల వరకు భజనజేయు నియ
మమున కలవడిరి. శ్రీరామనవమి, శ్రీకృష్ణజయంతి, శంకర
జయంతి మొదలైన పర్వదినములయందు భజనయేగాక ఉప
న్యాసములు, హరికథాది కాలక్షేపములు జరుగుట కేర్పాట్లు

చేయబడెను. ఇట్లు నరసయ్యగారు బ్రాహ్మణహాష్టలును సదాచార క్షేత్రముగా జేసిరి విద్యార్థులందరు వారి శ్రీసూక్తులకు అనురక్తులైరి,

అప్పుడు విద్యాశాఖాధికారి వర్గీసు. ఆయన క్రైస్తవుడు. ఒకరోజున ఆయన స్కూలును సందర్శించుటకై యచ్చటకు వచ్చెను. స్కూలునకు సంబంధించిన విషయముల బరిశీలించి తమపరి హాస్టలులోనికికూడ వెళ్లిచూచెను. రెండవ రోజున ఆయన వెళ్లినతరువాత స్కూలు ప్రారంభమయ్యెను. చాలమంది విద్యార్థులు హాజరుకాలేదు. హెడ్ మాష్టరుగారు నాయకుడైన నర్సయ్యగారికి పిలిచి రాని కారణ మడిగెను. నర్సయ్యగారు భోజనము జేయు లేదనియు నందుకు కారణము భోజనహాష్టలపవిత్రమైనదనియు, దానికి పుణ్యాహవాచనాదులు జరుపనిచో తాను భోజనము జేయననియు స్పష్టముగా జెప్పిరి. విద్యార్థివర్గము నర్సయ్యగారి మార్గముననే నిర్గమించుట కుద్యుక్తులైరి. చేయునదిలేక ప్రధానోపాధ్యాయుడు రెండురోజులు స్కూలుకు సెలవిచ్చెను. విలక్షణుడైన నరసయ్యగారు అందరిసమక్షమున సశాస్త్రీయముగా పుణ్యాహవాచనాదులు నిర్వర్తించి మరల విద్యాలయమును చక్కగా నడుపసాగిరి. అపర్వమైన వారి నిష్ఠాగరిష్ఠలు ఉపాధ్యాయుల కాశ్చర్యమును గలిగించినవి.

అచ్చట వారు చాలమంది మహాత్ముల ఆశీర్వాదములను బొందిరి. భగవంతుని ఎదుట భజనజేయుచు ప్రాణములను వదలిన మహాభక్తులగు బొమ్మరాజు సీతారామయ్యగారిని దర్శించి వారి పాదములకు నమస్కరించగా వారు

మోహమున ననేకాశీర్వాదములిచ్చి యపారప్రేమచే శరీర
మంతయు నిమురుచు 'నీవు శుద్ధసాత్త్వికగుణముల ముద్దవు. మరియు ఆధునికులకు సాంసారికవ్యాధులబాధలను నివారించి మాధవునిజేరు సాధనను బోధించు మేధావివి కాగలవని దీవించిరి మరియు ఆదర్శపురుషులైన బొమ్మరాజు జానకిరామయ్యగారు పల్లవోలు సుబ్బారావుగారు, నీలంరాజు ఆదిమూర్తిగారు, విక్రాముల రామచంద్రాచార్యులుగారు మొదలుగా ననేకమంది మహానుభావులు వారి హాస్టలుకు వచ్చుటచే వారి సేవాభాగ్యములు నరసయ్యగారికి లభించినవి.

ఒంగోలు మెట్టప్రాంతము. అచ్చట వడగాడ్పులు మెండు. అది వేసవికాలమగుటచే నొకరోజున వారిస్కూలునకు 1 మైలుదూరములో దిక్కులేక రోడ్డుప్రక్కన పంచమజాతి వాడొకడు వడదెబ్బకు సడలి పడిపోయెనని నరసయ్యగారికి దెలియవచ్చెను. వెంటనే వారు తన సహాధ్యాయుని వెంట నిడుకొని యాతనివద్దరకు వెళ్లిరి. పాపము ఆతడు స్మృతిలేక పడియుండెను. మొలపైన చిన్నవస్త్రము కప్పబడియుండెను. అదియు మలముచే నలముకొనియుండెను. ఆ వస్త్రమును దీసివేసి శుభ్రముగా నతనినికడిగి తన పైవస్త్రమునుకప్పి నరసయ్యగారును ఆతని మిత్రుడును భుజముమీద వేసికొని స్వగృహమునకు దీసికొనివచ్చిరి. శీతలోపచారములచేత నాతని శ్రమదీర్చి కడుపునిండ భోజనముబెట్టి రెండవరోజున నతనిని యింటికి నరసయ్యగారు పంపివచ్చిరి. వారెంతటి నిష్ఠాపరులో యంతటి ఉదారచరితులుగూడ. అంటరాని వానిని భుజముల మీద నెత్తుకొని శేయరానిపనులు ఏవగించుకొనక, చేసి వాని

ప్రాణమును కాపాడుట గాంధిగారి సిద్ధాంతములు నరసయ్య గారి హృదయమున సిద్ధిబొందినవి. మరియు 'శునిచైవ శ్వపాకేచపండితాః సమదర్శినః' యను గీతావాక్యము వారి నెడ ప్రత్యక్ష ప్రమాణమయ్యెను.

ఇట్లు సంతసమున జరుగు ట్రైనింగు అంశము కాజొచ్చెను. టీచర్సు అసోసియేషన్ జరిగెను. దానికి విద్యాశాఖాధికారి అయిన వర్గీసు అధ్యక్షతవహించెను. ఆయనచే విద్యార్థుల యోగ్యతలు చక్కగా పరిశీలింపబడెను. అన్నివిధముల నరసయ్యగారు ఉపాధ్యాయావతంసుడుగా ప్రశంసింపబడిరి. వారు తెలుగులోను, ఇంగ్లీషులోను సభాధ్యక్షునకు స్వాగత పద్యపత్రము వ్రాసిరి. ట్రైనింగుచదువు విద్యార్థి ఆంగ్లభాషలో కవిత్వము వ్రాయుట యందరకు ఎంతో వింతగాను, సంతసముగాను నుండెను. ఆ స్వాగతపత్రమిది :

PUPIL TEACHERS' ASSOCIATION
GOVT. TRAINING SCHOOL, ONGOLE

1. May God save our learned audiance
Are the men under His guidance
God ! Bless the association of ours
To have a grouth with great powers

2. This was born in ninteen not nine
Had a grouth with a pleasant shine
Now she is having twenty one years
Hath delivered here good teachers

3. Welcome! welcome beloved poets
Teachers, students, patient ryots

Governament servants, happy pleaders
Welcome! great spiritual leaders,

4. 'tis luck to have as president
Mr? verghese with fine talent
Students, teachers do all him praise
And for his kind heart our thanks raise

5. Though know not the metre well
My desire to write this was full
Blunders in this will be my shame
While correct 'tis my teachers fame.

Ongole
3—3—1931

K: V. NARASAIAH
Higher Senior.

అప్పుడు ఒంగోలు సబ్ కలెక్టరు ప్రస్తుతం ఆంధ్రప్రభుత్వ కార్యదర్శి శ్రీ యం. పి. పాయిగారు (ఆల్ రౌండు మెడల్) సర్వతోముఖసమగ్రతా పతకమును బహుమానముగా నరసయ్యగారికిచ్చిరి. వారు నరసయ్యగారి ప్రతిభావిశేషముల కచ్చెరువొందిరి. ఆ సంవత్సరము చెన్నరాజధానిలో (1931) లో నరసయ్యగారు ప్రథమునుగా నుత్తీర్ణులైరి. అప్పటికి 30 సంవత్సరములనుండి ట్రైనింగులో తెలుగు వారికి ప్రథమ స్థానము రాలేదు. అపార సంసారపారావారమును ఉత్తీర్ణుడగుటలో పూర్ణ ప్రఖ్యాతిగాంచిన నరసయ్యగారు సామాన్యమైన ట్రైనింగులో నుత్తీర్ణుడగుటను చిత్రము ఆశ్చర్యాయత్తము కాదేమోనని అస్మదీయుల యూహా. తరువాత వారు జమ్ములపాలెంలోనే ప్రభుత్వోద్యోగమైన యుపాధ్యాయవృత్తితో జీవించుచు గాలము గడుపుచుండిరి.

యోగాభ్యాస మహిమలు

యోగము ఇంద్రియ భోగములకు దూరము. విషయానురాగమును త్యాగము చేయుటయే ఆగమములు చెప్పు యోగము. అధఃపతనమునకు గొనిపోవు ఇంద్రియములవేగము యోగముచే నాగును. ఆధ్యాత్మిక సాధనకు యోగము ప్రధాన భాగము. భోగములయందలి యనురాగమే రోగమునకు కారణము. ఇంద్రియ నిగ్రహముచే సాధనసమగ్రము భగవదనుగ్రహము కలుగును. ఆరోగ్యమే ఆనందభాగ్యము. ఆరోగ్యవంతునకు ఇంద్రియముల జయించుట చాల సులభము. ఇంద్రియజయము వలన మనస్సు స్వాధీనమగును. అప్పుడే దేహాత్మ భ్రాంతి తొలగి శాంతి కలుగును. జితేంద్రియుడై మనస్సు ఇష్టదైవమునందు లయింప జేయుటే యోగమనబడును. ఆభోగమైన ఆధ్యాత్మిక భోగము యోగియే యనుభవించును. యోగి భగవంతునకత్యంత సన్నిహితుడు గీతలో భగవంతుడిట్లు చెప్పెను. "తపస్విభ్యోఽధికో యోగీ, జ్ఞానిభ్యోఽపిమతోఽధికః కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున" భగవంతుని జేరు పద్ధతులలో యోగసిద్ధి సాధన శ్రేష్ఠతమముగా జెప్పబడియున్నది. యోగము యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధ్యానము, ధారణము, సమాధియను అష్టాంగములు గలిగి యున్నది. హఠయోగ ప్రదీపికయందు యోగరహస్యములు చక్కగా వ్రాయబడియున్నవి. యోగాభ్యాసమునందు బాగుగా అనుభవముగల వారివద్ద యోగము నేర్చుకొనుట మంచిది. శుద్ధమైన యోగాభ్యాసముచే సిద్ధినొందిన వారికి

అనేకములైన మహిమలు గలుగును ఐహిక సుఖముల
నపేక్షింపక చిత్తము భగవదాయత్తముజేసి కేవలము భగ
వంతుని బొందుటకే సాధనజేయువాని కాతని మనస్సును
బరీక్షించుటకు భగవంతు డనేక మహిమలు గలుగజేయు
చుండును. వాటికి లోబడక యవి భగవల్లీలలుగా నెంచి
భగవంతునిగోరుట ప్రయత్నించుటయే భక్తుని లక్షణము.
ఆమహిమలలోనై పతనము జెందువారును గలరు. ఎంతటి
వైరాగ్యమును సంపాదించినను లోకేషణను విసర్జించుట
చాలకష్టము. కామినీకాంచనములకంటె కీర్తికాంక్ష మిక్కిలి
బలమైనది. విరాగుల యోగపతనములు దానివలన నాగవు.
భగవత్ప్రాప్తి ప్రయత్నములో కీర్తికాంక్షను సపత్నముగా
జూచువాడే సాధకరత్నము కాగలడు.

నరసయ్యగారు యోగసాధన జేయవలెనని సంకల్పిం
చిరి. హఠయోగ ప్రదీపికను జదువుకొని స్వయముగా యోగా
భ్యాసమును జేయసాగిరి. చిత్తశుద్ధితో బాటు శరీరశుద్ధియును
అత్యంతావసరమగుటచే ఆహారమునందును, విహారమునందును
మార్పులు చేయవలయును. యోగాభ్యాసమునకు నానారికి
వ్యక్తుల కభ్యాసశక్తిని గొల్పు నుపకారములు ముక్తములు,
నరసయ్యగారు పాడియావునుగొని ఆవుపాలతోనే భుజించుచు
జిహ్వాచాపల్యమును సాకల్యముగా విసర్జించిరి. ఉప్పు కారము
లేని చప్పని కూరలు గోక్షీర దధ్యాజ్యములనే భోజ్యములుగా
జేసి మిగిలినవానిని త్యాజ్యములుగా భావించిరి. షుమారు
రెండు వత్సరములగువరకు వారి శరీరము నిరామయమై
ఓజమునకు తేజమునకు భాజనమై శుద్ధసాత్విక గుణంబుల

ముద్దమై, జపశక్తి యుక్తమై హేయగుణంబులైన నిద్రా,
ఆలస్యాది విహీనంబై, శమదమాది సుగుణంబులకు నిల
యంబై, చూపరుల చూపులను జూఱగొనుచు, ఇంపుగా
సొంపారుచుండెను. అది వారికి యవ్వనమున నివ్వటిల్లుదశ.
అసలే సుందరమైన రూపము. అందు బ్రహ్మచర్యాది నిష్ఠా
గరిష్ఠులచే సౌష్ఠవమునొంది తెల్లగులాబీ పువ్వులను నవ్వుచున్న
శుద్ధమైన రక్తము కాయమంతయు సోయగమును జింద
జేయ, అసాధారణమైన సాధనాదీక్షితులు హృదయ వీధిని
నిర్గమించి ఆస్యమునం దాసీనమైయుండ, కపటాహంకారాదుల
యభావమైన స్వభావము ప్రేమభావముల సర్వజంతుకోటికి
హృదయ వీధిని బర్వజేయు చిఱునగవు చిందులాడు ఆననాంబు
జము ఆనందామృతము నొలకబోయు ఆదర్శ శ్రేష్ఠములైన
చేష్టములు సంతోషభూయిష్ఠములై నొప్ప, అచ్చమైన బంగా
రమునకు మచ్చునిచ్చి పెచ్చుపెరిగిన పచ్చనిచాయగల
దేహము మోహమునుగూర్చుచు, విధిచే నిర్మింపబడి
ఆనందసుధలకు నిధియైన నరసయ్యగారు, యోగసంప్రాప్త
ఆధ్యాత్మిక భోగంబులచే దులదూగుచుండిరి. చపలమైన
చేతమును జేతబట్టి శ్రీరామచంద్రుని దివ్యమంగళ స్వరూప
మందు లీనము జేసిరి. ఇరువది నాలుగు గంటలు పద్మాసన
మున జపధ్యానములు జేయు శక్తిని గడించిరి. యోగప్రభావ
మున జాగు నేగె. ఆవులింతలు యావరించుట లేదు. చీకు
చిరాకులు జోకుట లేదు. కొరుకుపాటులు చేరసోలగి
దూరములయ్యె. రాజస, తామసభావంబు లభావంబులయ్యె
ఇంద్రియ విషయంబులు విషములయ్యె. పద్మాసనమున నిక్క
కూర్చుని అక్షరమాలతో నుదయము సాయంత్రము నిరువది

యొక్క వెయ్యి ఆరువందల జపమును చెదరని మనముతో వదలని శ్రీరామ రూపముతో నొడుదుడుకులులేని నక్షరత్తో జపముజేయుచు, రాత్రిపూట 11 గంటలవరకు భజనజేయుచు, తెల్లవారుఝామున 4 గంటలకు లేచుచు అర్థరాత్రమంకు ధ్యానముజేయుచు యోగసిద్ధియందు వృద్ధినొందుచున్న నరసయ్యగారికి యలౌకికమహిమలు కానరాజొచ్చెను.

ఒకనాటిరేయి సీతామాత మెఱపుతీగవలె మెఱయుచు, అనేకాభరణములచే నలంకృతయై నరసయ్యగారి స్వప్నమున దర్శనమిచ్చెను. నరసయ్యగారానందాశ్చర్యములు నుప్పిరిగొన తదేకదృష్టితో నామెపై పూజాచుచుండిరి. వెంటనే యామె చిన్న పసిపాపయై నరసయ్యగారొడియందు బారకాడజొచ్చెను. నరసయ్యగారాపాపనెత్తుకొని ముద్దాడబోవ కల తొలగి మెలుకువయయ్యె. ఆయన భార్యను లేపి స్వప్న విషయమంతయు విన్నవించిరి దంపతులిద్దరు సంతోషమున చిన్నిపాప ముచ్చట్లను ముచ్చటించుకొనుచుండ నించుక సేపటిలో శేషమ్మగారికి ప్రసవవేదనలు పొడుర్భవించెను. అప్పటివరకామెకు గర్భచిహ్నము లేమియు లేవు. ఆశ్చర్యముగా నామెకు యాడుపిల్ల జనియించెను. సీతా యనుగ్రహమేయని నిశ్చయించి వారామెకు సీతా కల్యాణియని పేరుబెట్టిరి. అప్పటికే వారికి భావనారాయణ యను కుమారుడు గలిగెను.

నరసయ్యగారు నవవిధమైన భక్తియందలి రసామృతము నాస్వాదింపసాగిరి. ముఖ్యముగా సఖ్యభక్తి జేయునపుడు రామచంద్రమూర్తి వారితో నాటఁబాటల మెలగుచుండెడి

వాసి. ఒకనాటిరాత్రి నరసయ్యగారు నిద్రించియుండ సఖీరూపమున రామచంద్రమూర్తి వారిప్రక్కనే శయనించిరి. నరసయ్యగారాయనను భార్యయని తలంచి కాలు పైన వేసిరి. వెంటనే రామచంద్రమూర్తి లేచి 'నీయందలి నెయ్యముతో శయ్యయందున్న నాపై పాదమును వేయుట నీకు న్యాయమా!' యని యలుకతో పలుక నరసయ్యగారు వెలవెలబోయిరి. వన్నెచెడి విన్నదనముతోడ గూడిన వారి మోమును గాంచి స్వామివా రిట్లనిరి. "మిత్రమా! నీ పాదము నాకు మోదము గూర్చినది. నన్నే నమ్మి భజనచేయు సుజనుల పాదరజము నాకెంతయు సంతసము నొసగూర్చు పవిత్రమైన భస్మము. దానిని ధరించవలయుననియే నేను మీవెంట వచ్చుచుందును". అని చెప్పి వింతగా నంతర్ధానమైరి. భగవంతుని భక్తవాత్సల్య మపారమైనదిగదా! యని నరసయ్యగారు విస్మితులైరి.

రామభక్తుల కాంజనేయోపాసనాత్యంతావశ్యకము. రామునకును రామోపాసకులకు మధ్యవర్తిగా మారుతి సంచరించును. ఇరువురను సన్నిహితులజేయు యత్నమే ఆయన నిత్యకృత్యము. నరసయ్యగారు ఆంజనేయుని నత్యంత భక్తితో నర్చించుచుండిరి. రామసేవకై ఆయన తనకున్న సర్వస్వమును అర్పించుటకు వెనుకాడుట లేదు. నిత్యము రాత్రి గం. 11-00 ల వరకు భజన జరుగుచుండెడిది. ఒకనాటి మామూలుగా భజన జరిగిన తరువాత పరుండబోవునప్పుడు శేషమ్మగారు భర్తతో నిట్లనిరి.

'మనము చాలా బీదవారము. గృహము జరుగుటయే కష్టముగానున్నది. ఇట్టిస్థితిలో మీరు ఏదేని డబ్బును సంపాదించుటకై ప్రయత్నించక ఈ రామభజన నీమాలతో ఊగులాడి..

సంసారముసాగునా! వయస్సులోనే ధనమును సంపాదింపవల యును గాని ముసలితనములో సంపాదన సాధ్యమా? [illegible] భజనలనుగూర్చి అవహేళనగా మాట్లాడెను. అందుకు భర్త గారిట్లనిరి.

పిచ్చిదానా! రామకైంకర్య సామ్రాజ్యము కలిగి [illegible] రాగ్యమహాభాగ్యభోగ్యమునకు [illegible] కొఱతయుండదు. అదియే యథార్థమైన భాగ్యము. [illegible] మున కంతటికిని ప్రభువైన శ్రీరామచంద్రుని [illegible] తనో ఇకతీరని కోరికేమున్నది! "అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే తేషాం నిత్యాభియుక్తానాం యోగ క్షేమం వహామ్యహం" యనెడు సూత్రము ప్రకారము మనము నమ్ముకొనిన దేవుడే మనకు సొమ్ము. [illegible] ఘనమైన్న యశమ్మును కమ్మని సుఖమ్ము [illegible] డును. అది వయస్సులోనే సంపాదింపవలయును. [illegible] వ్యాధి బాధలచేనిండి నిబిడీకృతమైన ఈ శరీరము [illegible] రూపము చెడి, కోపము పెరిగి, ఏపుగాంచిన [illegible]. అప్పు డొనలేని తీపుతో వాపోవు వృద్ధావస్థ అవస్థల [illegible] గాని ఆధ్యాత్మికానందము నారాధించుటకు. [illegible] సనర్హము. పురుషార్థము నింపుగా సంపాదించుటకు [illegible] సమయమిదియే. భయపడవలదు. భగవంతుడు [illegible] రానీయడు.

భర్తగారి చక్కనిమాట లామె మనమున [illegible]. '[illegible] లేక మన ఇక్కట్లు గట్టెక్కుట [illegible] పలుకుచు గడిపేయుటకు సుమ్మమాదరము [illegible] అచ్చట

ఒక కోతివచ్చి బలాత్కారముగ నామె వెంట్రుకలనులాగెను.
భయమున అరచుచు ఆమె భూమిమీద పడిపోయెను.
నరసయ్యగారు చేయిపట్టుకొని దీపము దగ్గరకు తీసికొని వచ్చి
చూడగ తల మధ్యభాగములోని వెంట్రుకలు కత్తిరింపబడి
యుండెను. 'భాగవతాపచారము జేసితివి క్షమాపణ వేడు
కొమ్మ'ని భర్తగారు జెప్పగా ఆమె 'నా తలపోటు తగ్గిన నా
బంగారుగొలుసు నిత్తును. మరియు అప్పములు, పానకము
చేయుదున'ని ఆంజనేయునికి మ్రొక్కెను. వెంటనే మాధయం
దలి బాధతీరెను ఆ మరునాడు పూజాసామాగ్రిగల చిన్న
పెట్టెలో 76-00 రూపాయలు ఉండెను. ఆంజనేయానుగ్రహ
మని నరసయ్యగారు ఆ ధనమును భగవంతుని పటములకై
వినియోగించి చాలీచాలని భోజనము జేయుచున్న వారి
బియ్యపుడబ్బాలో నొకశేరు బియ్యమెప్పుడును దరుగుటలేక
యుండెడివి. రోజును జేయు భోజనమునకు మాత్రము భగవం
తుడు లోటు రానీయకుండెనని వారు తలంచిరి.

భగవంతునకు నిత్యము నూతనమైనవి మృదుమధురము
లైన పదార్థములు నివేదింపవలయునని నరసయ్యగారు కోరు
చుండెడువారు, పాపము బీదవారికి మోదమునుగూర్చు స్వాద
మైన ఖాదనము నిత్యమెచ్చట లభించును! ఒకరోజున ఈ
చింతచే స్వాంతము సంతసము చెడి వంతజెంది ఆయన శయ
నించిరి. మరునటిరోజున పూజాసామాగ్రిగల పెట్టెలో పెద్దవి
నాలుగు పంచదారలడ్లు వాసిజెందిన సువాసనలతో పలుచని
కాగితములో బొట్లముగా నమర్చబడియుండెను, దానిమీద
'సీతారాం నిలయ్' అయోధ్యా యని హిందీలో వ్రాయబడి

యుండెను. నరసయ్యగారు అపరిమితానందమునుబొంది వాని నందరకు బంచిపెట్టిరి. భక్తులు ప్రసాదమునుబొంది ఆనంద ప్రాసాదము నెక్కిరి. ఇంకను నిత్యము ననేకములైన మహిమలు కనిపించుచుండెను. శేషమ్మగారికి బాగుగా నమ్మకము గలుగునట్లుగా నామె సొమ్ములబోవుచు మరల కనిపించు చుండెడివి. ఆమెకప్పుడప్పు డాంజనేయు నావేశము లావహించు చుండెను. ఆమె గురువుగారైన వాసుదాసుగారి దగ్గరకు వెళ్ళి మహిమలనుగూర్చి చెప్పి యుని వలదని ప్రార్థించెను. వాసు దాసుగారు తనశిష్యుడు యోగసిద్ధినొందుట సత్యము అయ యను జూడ వేడుక వారను జమ్మలపాలెము విచ్చేసిరి వారు తేజఃపుంజముల మంజులమూర్తియై కరకంజముల నంజలి ఘటించియున్న అంతేవాసియైన నరసయ్యగారిని సంతసమున కౌగిలించుకొని కృపాదృష్టిచే అపారశక్తిసృష్టి వర్షించుచు నిట్లనిరి.

'కుమారా! నీ యోగాభ్యాససిద్ధి, తదనుగుణ్యమైన వినయవిధేయతలసొంపారు బుద్ధి ఆధ్యాత్మికవృద్ధి, మృదు మధురమైన సుద్దులు తద్దయు నాకు ముద్దులుగూర్చుచున్నవి. నిర్మలమైన నీమనము ధర్మపథమ్మును జూచుచున్నది. కాని మహిమలు అతఃపతనమునకు బలమైన జతనములని మతి మంతులు సతతము వచించుచుందురు. తన్నిరోధక సాధన

బాధ లేనిది. ఆ విషయమందు తగు జాగ్రత్తతో మెలంగ వలయును సుమా!' అని చెప్పి వెడలిపోయిరి. నరసదాసుగారు మహిమలు తనకేమియు వలదని భగవంతుని పరిపరివిధముల మొఱబెట్టుకొనిరి. క్రమముగా నవి సన్నగిల్లెను.

యోగాభ్యాసమునందు నాయన తనశరీరమునుండి బయటికి వచ్చి శవాకారముగనున్న తన శరీరమును జూచుకొనిరి. ఒక రోజున రాత్రి పరుండబోవుసమయములో అచ్చట రెండుగడియల నుండి ప్రాణము వీడి పైకిబోవుచు శిరము దగ్గరనున్నను. వెంటనే ఎవరో నెత్తిమీద చేయివేసి క్రిందికి యీడ్చగా మరల ప్రాణము యథాస్థానములోనికి వచ్చెను. ఆశ్చర్యముగా నరస దాసుగారు అటునిటుచూడగా సమీపమున దివ్యగురువు లేరు. శరీరము వీడుటకు భగవంతుడే ఇష్టపడ లేదని వారు స్పష్టీకరించుకొనిరి.

శ్రీరామనామ క్షేత్రసంబంధము

హృదయసంబంధ మెడతెగని ప్రేమబంధము. శరీర సంబంధము ఋణానుబంధము. శరీరసంబంధము ప్రాకృతము హృదయసంబంధ మప్రాకృతము. హృదయసంబంధము గల వా రేవర్ణములో నెచ్చట జన్మించినను అవ్యక్తములైనవారి ప్రేమలు సమయానుకూలమైన వారి కలయికచే వ్యక్తమగు చుండును. ఒక్కసారి వారు ఒకరినొకరు జూచుకొనగానే వారి ప్రేమప్రవాహములు పొంగిపొరలి పోవుచుండును. ఆ ప్రేమ ప్రవాహములు మిక్కుటమై ఒక్కటిగా గలసిపోవ యత్నించును. కాని ఆ ప్రవాహమునకు వారి యుపాధులడ్డమగును. అదియే కౌగిలించుకొనుట యందలి భావము. వారి అమూల్యమైన చెలిమి బలముగానలముకొని యుండుటచే ఒకరినొకరు విడిచియుండజాలరు. ఆశ్రమవర్ణ సంప్రదాయములు సంస్కార జన్యములు. వానియందు శారీరకభేదమున్నను సాధనయందు భేదముండదు. సత్యము, ధర్మము, అహింస మొదలైనవి యన్ని మతములకును మూలాధారములు. అవిలేని మతము పతనమగును. ఆశ్రమ, వర్ణ, సంప్రదాయములయందు భేదమున్నను సాధనయందు భేదములేదను రహస్యము సాధువులు గ్రహింతురు. మతపాషండు లభేదము నరయలేక ఖేదముతోడ వాదములాడి మోదము నొందలేకున్నారు. అసత్యపరనింద, పరాపకార, అసూయ, ఈర్ష్యాదంభాహంకారాది హేయగుణ సంగతిలేనివారే సాధుపుంగవులు. వారికి స్వకీయ పరకీయ భేదములేదు. వారికి ప్రపంచమంతయు వాసుదేవ స్వరూపముగా భాసించును.

అట్టి సాధుపుంగవులకూటమి కలిపురుషుని ఓటమి, కామినీ కాంచనముల యారాటములనణచు పోరాటము. వారి సాధనాపాఠము మాధవునిపీఠము. వారి చెలిమిబలిమి కలిలో విలువైన ఆధ్యాత్మికకలిమి. మరియు వారిమాటలు రతనపు మూటలు. తన్మయత్వముచే నుచ్ఛైస్స్వరముతో పాడువారి పాటలు యమభటులకు ఘూర్ణైనపోటులు. ముక్తికి సూటియైన మేటిబాటలు. వారి హృదయములు ప్రేమకు సదనములు. అమ్మహాత్ములు పలువురు ఏకమై భగవంతునిప్రేమ లీలావిలాసములనుగూర్చి ముచ్చటించుకొందురు, అదియే సాధు సమావేశము. సాధుసమావేశమందలి ఆ దేశములు హృదయ నివేశముల ప్రవేశించగనే అవగుణంబు లణగిపోవును. స్వాంతమందలి భ్రాంతి యంతమొంది శాంతి కలుగును. ఆ సాధు సమావేశమందలి మాధుర్యము గొన విచ్చల విడిగా జనులచ్చటికి వచ్చెదరు. వారికి చక్కని గుణానుభవంబు జెప్పుచు భగవత్సేవ ప్రబోధముజేయుటకై భగవన్మందిరము సుందరముగా స్థాపింపబడును, జనసమ్మర్దము హెచ్చెనకొలది నచ్చట అఖండముగా భగవత్సంబంధమైన కాలక్షేపములు జరుగును. "మద్భక్తాః యత్రగాయంతే తత్రతిష్ఠామినారద" యని చెప్పినట్లు భక్తలోలుడైన భగవంతుడుగూడ అచ్చటనే నిష్ఠతో తిష్ఠ వేసికొని యుండును. ఇట్లు సాధువుల పవిత్రప్రేమ భావముల ఏకత్రితమే మహత్తర క్షేత్రము యనబడును. వారి పాదపద్మముల పవిత్రరజముచే పావనమై ఆ క్షేత్రరాజము హృదయమునకు ఆనంద సందోహముల జెందించుచుండును.

మరియు పాపములపేపునురూపుమాపును, రామనామ క్షేత్రము కూడ నిక్కే ఏర్పడెను.

వంగిపురములో శ్రీవాసుదాసుగారి కోదండరామ సేవక వార్షికోత్సవములు జరుగుచుండెను. అందు నరసయ్యగారు కూడ పాల్గొనిరి. అమ్మహోత్సవములు జూడ జనులు తండోప తండములుగా విచ్చేసిరి. శ్రీరామనామ క్షేత్రమునకు ముఖ్యముగా సఖ్యము నెఱపు సభ్యులు శ్రీరాగం ఆంజనేయులుగారు, పెండ్యాల రామసుబ్బయ్యగారు, పన్నాల లక్ష్మినరసింహం గారు, పన్నాల రామకృష్ణయ్యగారు మొదలైనవారుకూడ అయ్యుత్సవముల జూచు నుత్సుకతో నచ్చటికి విచ్చేసిరి. సాయంత్రం 4 గంటల నుండి భక్తినిగూర్చి నరసయ్యగా రచ్చట నుపన్యసించిరి. మొదట సంకీర్తనజేసి తరువాత ఉపన్యాసమును జెప్పిరి. వారు వేదిక మీదకు రాగానే సభ్యులమనములు అయన యందే నిలిచిపోయెను. తేజఃపుంజముల విరజిల్లుచు చిరునగవు చిందులాడు వారి ముఖారవిందమునుండి వెడలు చిలుక పలుకుల తేనె లొలుకుచుండెను. కంఠమధుర రసమున నాని ప్రేమరసముతో మిళితమై వెడలు రామనామామృత మాధుర్యముజూడ రామచంద్రమూర్తి వారి హృదయమునుండి వెడలి ఆస్యమునం దాసీనుడై భక్తుల యుల్లములు పల్లవింపజేయుటకు వాగ్రూపమున వెడలుచున్నాడోయను నట్లుండెను. మాటిమాటికి తన్మయత్వంబున దనరుచు రామచంద్రుని లీలావిలాస మాధుర్యము శ్రోతలశ్రుతికి యమృతము గూర్చుచు, సాధనామృతమును బోధన ద్వారా ప్రజల హృదయవీధుల బర్వజేయుచు, మంజులమూర్తియైన

ఆంజనేయుని అపరావతారమో లేక రామచంద్రుని ప్రేమయే నీమముతోడ పరంధాముని వీడి పామరులై సోమరులై కాము కులై యున్న కలిలోని తులువలను విలువైన రామనామ పలు కుల సుఖ నిలయమునకు జేర్చుటకు అభిరామమూర్తిగా నేతెంచెనోయను నట్లున్న నరసయ్యగారికి ఆనందాశ్చర్యములు ముప్పిరిగొన సభ్యులు సాష్టాంగ ప్రణామమాచరించిరి. సీతా రామనామ సంకీర్తన సంఘసభ్యులందరు ఆయనను కౌగిలించు కొనిరి. అవ్యక్తములైన వారి ప్రేమలు వ్యక్తములై యుక్త ములగుటకు నుపాధులచే నశక్తములైనవి. వారిసమాగమము రామభరత సమాగమమునకు ప్రతిబింబముగా నుండెను. వారిలో మంజుల స్వాంతమున రంజనుడైన రాగం ఆంజనేయులు గారు కరకంజముల నంజలి ఘటించి ఇట్లనిరి.

"స్వామీ ! మీదర్శన భాగ్యము మాకెంతయు సంత సమును గూర్చినది. మీ భక్తిభావంబులు నియమచయములు సంకీర్తన ప్రవచనంబులు ఆదర్శములుగాను ఆనందములుగాను యున్నవి. మీ మధురోపన్యాసంబులు ముదావాసంబులు. మిమ్ములను జూడ మాహృదయమందు సోదరభావంబు ప్రాదుర్భావ మగుచున్నది. స్నేహము దోహదమగుచున్నది. గుంటూరులోని సీతారామనామ సంకీర్తన సంఘము యను చిన్న సంఘమున్నది. మేము దానియందలి సభ్యులము. మీ సంకీర్తన ప్రవచనాదులు మాసంకీర్తన సంఘమునకు ఎంతయు ఉచితములుగా నుండునని తలచుచున్నాము. మా ప్రచారము నకు మీ విచారము తోడునీడుగా యుండును, కనుక మా

ఘమును దర్శించి దాని పురోభివృద్ధి సిద్ధించు పద్ధతుల నుద్ధరించుటకు బద్ధకంకణుడుగా గలవని మా ఆశయము."

ఆంజనేయులగారాశయము నరసయ్యగారి హృదయమునకు పాశమైనది. గంగా యమునలవలె వారిరువురి పవిత్రభావము లేకమై లోకమున వాసిజెందినవి. ఆ సంఘముచేయు కార్యక్రమమునకు చాల సంతోషపడి వారివెంట నరసయ్యగారు గుంటూరువెళ్ళిరి. అప్పటినుండి యా సంఘమువారు నరసయ్యగారిని తమ సంఘ సభ్యునిగా నెంచి ప్రచారము చేయు చోట్లకు వారి నాహ్వానించు చుండిరి. సువర్ణమునకు సుగంధమబ్బినట్లు వారి సంఘము విలువ నలుమూలల వ్యాపింపనొచ్చెను. తరువాత నరసయ్యగారు జమ్ములపాలెం నుండి బుద్దాంవచ్చిరి. అచ్చట వారు బోర్డు ఎలిమెంటిరీ స్కూలులో టీచరుగా పనిచేయు చుండిరి. ఇప్పుడువారు రామనామ ప్రచారములో నవిరామముగా బనిచేయ బ్రారంభించిరి. బుద్దాంనుండి బాపట్ల 8 మైళ్లదూరము. వారములో 4, 5 రోజులు రాత్రి భజనకు బాపట్ల వెళ్లుచుండెడువారు. కాలి నడకతోనే సాయంత్రము 5 గంటలకు వెళ్లుట రాత్రి 11, 12 గంటల వరకు భజనాది సత్కాలక్షేపముల జేయుట, తెల్లవారు ఝామున 4½ లేచి మరల బుద్దాం వచ్చి స్కూలులో పని చేయుట. ఇంకను ఇతరత్ర అవసరమైనపుడు పలుచోట్లకు వెళ్లి కార్యక్రమములో పాల్గొనుచుండుట వారికి నిత్యకృత్యమయ్యెను. వారు తీవ్రసాధనజేసి ఏ సిద్ధిని బడసిరో దానిని సుబోధకముగా ప్రజల హృదయముల కందించవలయునని వారి యాశయము. అందుకై శారీరక కష్టములను లెక్కజేయక

ప్రయాణముల ప్రయోజనమును ప్రధానముగా నెంచి నామ ప్రచారమునకై సమయము దొరికినపు డెచ్చటికైనను వెళ్లు చుండిరి.

ఇట్లు ప్రచారముల యందు విరివిగా పాల్గొనుటయు ముఖ్యముగా గురువు లేకయే యోగాభ్యాసము జేయుటచే వారి శరీరమందు చాల మార్పులు వచ్చెను. కాలినడక బడలికలు, నిదుర లేక భజనచే గడపిన దినములు, యోగాభ్యాసమునకు త్యాజ్యమైన భోజ్యములు, మండు టెండలలో మెండుగా దిరిగిన కాలము వారి యారోగ్యము ననారోగ్యముగా జేసెను. యాచించుట కాశించక దొరికిన దానితో మురిపమును జెందు స్వభావముగల వారగుటచే తన నియముల నితరులకు జెప్పక వారిచ్చు పదార్థములను ఉపయోగించుటచే ముఖ్యముగా నుప్పు కారములు తప్పనిసరిగా తినవలసి వచ్చుటచే యోగమున నమలమైన వారి దేహము రోగములకు నిలయమయ్యెను. కీళ్లవాతముచే కీళ్లన్నియు బంధించుకొని పోయెను, చెప్పరాని నొప్పులచే కదలమెదల లేక మూటగా పడియుండెను. దానిపైన పేదరికపు బాధ సాధించుచుండెను. ఎంతటి కల్యాణగుణ నిలయులైన నేమి? జ్యేష్ఠా దేవి నలయములో నున్న వారికి విలువేమున్నది అది పల్లెటూరు. అందు వైద్యుడు దొరకుట యరుదు. బస్తీకి బోవుటకు జేతిలో చిల్లిగవ్వయైనను లేదు. ఎటులనో కష్టపడి పట్టణము జేరినను మందులకైనను మనియార్డరు చేయువారు లేరు. ఇతరులను కష్టపెట్టుట వారికిష్టము లేదు. యాచించుట కాశించని చిత్తము భగవదాయత్తము జేయుటయే ప్రస్తుత కర్తవ్యమని యెంచి ధ్యాన

మార్గమవలంభించిరి. 'ఈ శరీరము నేనుగాదు, ఇంద్రియములు నేనుగాదు, చిత్తము నేనుగాదు, బుద్ధి నేనుగాదు, మనస్సు నేను గాదు, అహంకారము నేనుగాదు' యని క్రమముగా అభ్యాసము జేయుచు వీనియందున్న మనమును తొలగించి అమనస్కత్వమును జెందెను. అదియే స్వస్వరూపానుసంధానము లేక నిర్వికల్పసమాధి. ఉచ్ఛ్వాస నిశ్వాసములు కూడ ఆగిపోవుటచే ఆయన చనిపోయెనని ఇంటిలోని వారందరు గొల్లుమని పెల్లుగా నేడ్చిరి. ఇరుగుపొరుగు వారు పరుగు పరుగున వచ్చిరి. ఆ గందరగోళము చే క్రమముగా కొంచెము సేపటికి బాహ్యస్మృతి కలిగెను. అయ్యో! ఆపదలో నున్నాడని అడ్డుకొనువారు లేరైరి. నివురుగప్పిన నిప్పులాగా మెఱుగులు దరిగి మరుగుపడియున్న వారి కల్యాణగుణ సంపత్తునరయ గలిగిన పెరవారు కఱవయ్యెను. పైపైన పూయు వాతమును విఱచుపూతల చేత కొంతవరకు బాధ లంత మొందెను. ఈ యనుభవముచే గురువు లేక యోగాభ్యాసము చేయరాదని వారు చెప్పుచుందురు. గురువుగారైన వాసుదాసు గారిచే వ్రాయబడి వందనీయమని పేరొందిన మందరమును అచ్చొత్తించుటకై సుందరముగా వ్రాయుటకు నరసయ్యగారికి ఈయబడెను. వృథాగా కాలయాపనము జేయుట కిష్టపడని వారగుటచే పడక కుర్చీలో గూర్చొని మెల్లగా మందరమంతయు చక్కని చేవ్రాలుతో వ్రాసిరి.

చాలరోజులు నుండి నరసయ్యగారు బాపట్ల రాకపోవుటచే వారి స్నేహితుడైన పుల్లెశేషగిరిరావు బుద్దాం వచ్చెను. పుల్లె శేషగిరిరావు నరసయ్యగారికి బాల్యస్నేహితుడు. మరియు

సహాధ్యాయి. దుర్వ్యసనములకు లోనై యనైతికముగా ప్రవర్తించుట కోర్వలేక నరసయ్యాగారాయనకు ముద్దులు గూర్చు సుద్దులు బోధించి ఆధ్యాత్మిక పద్ధతు లలవరచిరి. చెలికాని చెలిమి బలిమిచేత భార్యాభర్త లిరువురును భక్తాగ్రేసరులై నరసయ్యాగారిని ప్రాణముల కంటె నెక్కువ మక్కువతో జూడసాగిరి. బుద్దాంలో చెలికాని స్థితిని చూచి ఆయన హృదయము వ్యథ జెందెను. నవరత్నరాసుల విరివిగా నమ్ముకొను వారికి ఇటుకరాళ్లు దొరకుట కఅవైనట్లు భవరోగమును సునాయాసముగా బాపగల రామనామ మహౌషధరత్నమును యత్నముచే సంపాదించిన భవరోగమహా వైద్యునకు నీ వాతరోగమును పోగొట్టగల వైద్యునికై వెదక వలసివచ్చెనా ! యని అంతరంగమున ఎంతో సంతాపంబు జెంది నరసయ్యగారిని బాపట్ల తీసుకొని వెళ్లిరి. అచ్చట ఆయన స్వంతడబ్బు నెంతయో వెచ్చించి వారి యారోగ్యమును చక్కబరచెను. నిరామయులైన నరసయ్యాగారు విరామము లేక ప్రచార ప్రయాణ ప్రయత్నములో నుండిరి.

తరువాత రామనామక్షేత్రమువారు వచ్చి నరసయ్యగారిని యా సంఘమునకు మేనేజరుగా నుండుమని కోరిరి. నరసయ్యగారు దాని కంగీకరించి కాపురమును గుంటూరులో బెట్టి సంఘములో పనిచేయనారంభించిరి. కంతేరులో జరుగు వార్షికోత్సవములకు సీతారామనామ సంకీర్తన సంఘము మాహ్వానింపబడెను. కంతేరు వాస్తవ్యులందరు జ్ఞానమార్గమే ముక్తిసాధనమని నిశ్చయించుకొని యుండిరి. మరియు సగుణారాధన సత్పురుషులకు సమ్మతము కాదనియు, భక్తి ముక్తికి యుక్తము

గాదనియు, నామము నీమము తెలియు వారి కేననియు వాదన చేయు ప్రానికతో నుండిరి. అప్పటి కాలక్షేపములుకూడ వారి కనుకూలముగానే యుండెను. నరసయ్యగారుకూడ నుపన్యాసమిచ్చుటకై నియమింపబడిరి. కేవలము భక్తి ప్రేమల భవ్యరసము ముద్దయై మూర్తీభవించినట్లుగా తేజః పుంజముల విరాజిల్లుచు భక్తిరసపూరిత వాక్సుధా మధుర వర్షముచే హర్షముగూర్చుచు క్రమస్వరూప నమ్రస్వ భావంబుల నేత్రానందముగూర్చు నరసయ్యగారి యుపన్యాస విశేషంబులకు ముగ్ధులై సంశయదగ్ధులై కంతేరు వాసులంద రంతేహాసులభావంబున నంతరంగములుబ్బ సంతసమున త్రయాహ్నికముగా జరుగు నయ్యుత్సవములలో ప్రతిరోజును భక్తిని గూర్చి చెప్పుమని నరసయ్యగారిని కోరిరి. మూడురోజులును నరసయ్యగారు నవవిధభక్తినిగూర్చి చెప్పుచు భక్తిరస ప్రవాహంబుల ప్రజలను ముంచివేసిరి. ఆ యూరిలోని వారందరు భక్తియం దనురక్తులైరి. అమ్మహోపన్యాస సారాంశమే నరసయ్యగారి 'నవవిధభక్తులు' యను రచన. సీతారామనామసంకీర్తన సభ్యులా యుపన్యాసమునువిని చాల సంతోషపడిరి. వారిలో శ్రీ పన్నాల రామకృష్ణయ్య గారు 'ఆ యుపన్యాసము గ్రంథరూపమున వెలువడిన చాల బాగుండు'నని కోరిరి. నరసయ్యగారు దానిని విపులీకరించి ''నవవిధభక్తులు' యను పేరుతో చక్కని గ్రంథముగా తయారుజేసిరి. వారి సాధనాయనుభవసార మంతయు నా గ్రంథమునందు తోరముగా పూరింపబడియున్నది. మరియు

నా పుస్తకము భక్తాగ్రేసరుల కత్యంతానురక్తిని గూర్చు
చున్నది.

శ్రీ రాగం ఆంజనేయులుగారి తండ్రి పిచ్చయ్యగారు
గొప్ప రామభక్తులు. వారు అత్యంత శ్రద్ధాభక్తులతో రామ
కోటిని వ్రాసిరి. అప్పటికి ఆ సంఘసభ్యులలో రామకోటిని
పూర్తిగా వ్రాసినవారు నరసయ్యగారే. అందువలన వారిద్ద
రిలో మిక్కుటమైన మక్కువ జనించెను. వారు రామకోటి
పేరుతో నచ్చట నుత్సవములు జేయ సంకల్పించిరి. దానికి
నరసదాసుగారే ముహూర్తమును నిర్ణయించిరి. కాని రాగం
పిచ్చయ్యగారు రామకోటిని బూర్తిజేసి శ్రీ భద్రాచల రామ
చంద్రస్వామి కర్పించి అచ్చటనే శరీరత్యాగ మొనర్చిరి.
పొచ్చెములేక మచ్చికతోడ విచ్చెడు స్వచ్ఛహృదయులైన
శ్రీరాగం పిచ్చయ్యగారి రామకోటియందలి ప్రేమసంరంభమే
శ్రీ రామకోటి ఉత్సవారంభముల ప్రారంభము. మరియు
నదియే నేటికిని అమ్మహోత్సవములయందు భక్తాదులనుభ
వించు ఆనందామృత రసాతిశయము సీతారామనామ సంకీ
ర్తన సభ్యులు నరసదాసుగారు నిర్ణయించిన ముహూర్తము
నకు రామకోటికి పూజలుజేసిరి. అదియే రామకోటియుత్సవ
ముల ప్రారంభము. తరువాత వారు 'భానువారసంకీర్తనము'
యను పేరుతో ప్రతి ఆదివారమునాడును భజన యుపన్యా
సాది కాలక్షేపము జేయుచుండెడువారు. అందు నరసదాసు
గారు 'భక్త రామదాసు' కథా సంకీర్తనగావించిరి. అదియే
కథా సంకీర్తనకు పునాది, వారినిజూచి క్రమముగా ఆ సంఘ
సభ్యులు కథా సంకీర్తనజేయుట ప్రారంభించిరి.

కథాసంకీర్తన చాల విలక్షణమైనది. ఇది కేవలము భక్తినే ప్రబోధించును. భక్తిభావతరంగంబుల ప్రజల యంత రంగంబుల నుప్పొంగతలూగించును. ఇది చాల విశాలమైన నది. ప్రజలచేత నామమును జెప్పించి భక్తుల చరిత్రలను ఒప్పుగా వారిహృదయముల జొప్పించి అజ్ఞానమును తప్పించి, భక్తిభావంబుల గుప్పించి, సన్మార్గమునకు రప్పించి, ఆదర్శజీవితముగల వారినిగా జేయుటయే కథా సంకీర్తనయందలి ప్రధానాశయము. ఇది ప్రజలందరకు అనన్యచైతన్యమును సులభముగా గలిగించును. కఠినములో పాషాణహృదయములను ద్రవీభూతము జేయును. కథాసంకీర్తన యందలి పటిష్ఠమే రామనామ క్షేత్ర సంఘమందలి ప్రత్యేక వైశిష్ట్యము

ఒకసారి సీతారామనామసంఘము వారు చేబ్రోలు భజన సమాజమునకు వెళ్ళిరి. సభ్యులలో క్రమశిక్షణ లేక స్వేచ్ఛగా జేయు ననాచారములను జూచి నరసయ్యగారు చింతించిరి. భజన సమాజము వారు ఆదర్శముగా నుండవలెనని వారి యాశయము. అందువలన వారు పెండ్యాల రామసుబ్బయ్య గారితో గలసి సాధననియమములను జెప్పి ప్రతిసభ్యునకు సాధన బోధ జేయవలెనని తీర్మానించిరి. అందరు దానికి ఇష్టముగా సమ్మతించిరి. అప్పటికే నరసయ్యగారు నాగుభూషణము గారివద్ద దినచర్యను వ్రాసి 3 సోపానములయందు ప్రవేశము నధిష్ఠించిరి. 'నీవు దినచర్య వ్రాయ నవసరము లేదని' నాగభూషణము గారు పరువుగా చెప్పిరి. నరసయ్యగారు ఆ సభ్యులందరిని సమావేశపరచి దినచర్యలోని నియమములను బోధించి

అందలి నియమములను ప్రతివారును తప్పక పాటించవలె ననియు 'నియమమే ఊర్ధ్వఅయనము. దానిని పాటించినవాడే సాటిలేని మేటి. దానియందే మనుష్యత్వ మిమిడియున్నది. మరియు మనము చేసిన పనులన్నియు దినచర్య కాలముల యందు గుర్తింపబడియుండును. చేసినతప్పు చెప్పకతప్పదు. తన తప్పు ఇతరులకు చెప్పుట ముప్పాయని మెప్పును వడయుటకై తప్పుని సరిగా నొప్పునే చేయుదురు. నిర్బంధములోనే బంధవిముక్తియున్నది. భక్తులకందరకు నియమ మనివార్యము.' అని దినచర్య ప్రాశస్త్యముకుగూర్చి చక్కగా ముచ్చటించిరి. సభ్యులందరు నిరభ్యంతరముగ దానిని పూనికతో జేయ నంగీకరించిరి. ప్రతి మాసమున కొక సమావేశము జరుపుటకును, అందు సభ్యుల దినచర్యలు గుర్తించుటకును, ప్రతివారును రామకోటి నియమముగా వ్రాయవలయు ననియు నిశ్చయించుకొనిరి. ఆ సాధనశాఖకు నరసయ్యగారిని అధ్యక్షులుగా నెన్నుకొనిరి. సుమారు 25 గురు సభ్యులతో సంగంజాగర్లమూడి దేవాలయములో మొదట సమావేశములు జరిపిరి. క్రమముగా సభ్యులసంఖ్య షుమారు 200 వరకు పెరిగినది. సంఘాభ్యుదయమునుబట్టి ప్రస్తుతము రామనామ క్షేత్రములోనే ఈ సాధనశాఖాసమావేశములు జరుగుచున్నవి. ఈ సాధనశాఖయే రామనామ క్షేత్రాభివృద్ధికి కీలకమని తెలుచున్నది.

తరువాత రామనామ క్షేత్రము నేర్పాటులో నరసయ్యగారు చాల దోహదమిచ్చిరి. క్షేత్రనిర్మాణమైన తరువాత 1938 వ సంవత్సరమునుండి శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారి

గారి ప్రోత్సాహముచే నచ్చట అవిరామంబుగా హరేర్నామము జరుగుచున్నది. నేటికిని గంగాయమునా నదుల ధారల వలె నరసయ్య ఆంజనేయులుగారి పవిత్ర భావంబుల మిళితమై యాక్షేత్రపవిత్ర చరిత్ర ఆదర్శమై ఆనందమై అమృత మగుచున్నది.

మరియు వారు నామారాధనీ, అధఃపతనానురోధినీ, విషయవాంఛావిరోధినీ, సన్మార్గ సులభోపాయశోధినీ, సంశయ విచ్ఛేదినీ, వైరాగ్యబోధినీ యైన 'మోక్షసాధన' యను వాసి జెందిన మాసపత్రికకు సంపాదకులై ఇంపైన మధురభావంబులు సొంపుగా ప్రజల హృదయముల నింపుచున్నారు.

బుద్దాంలోని రఘునాచ్యుత మందిర స్థాపన

బుద్దాం సామాన్యమైన పల్లెటూరు. ఆచోటును పరిశీలించిన చారిత్రకమైన చిహ్నము లగపడుచున్నవి. పలుచోట్ల ఇటుకరాతి కట్టడముల పునాదులు ప్రాచీనమైనదిగా మనమునకు అనుమానము కలిగించుచున్నవి. 'బౌద్ధపురి'లో నుండి బుద్దాం ఏర్పడవచ్చును. అనగా బౌద్ధవిహారముల చే నిది యొక క్షేత్రముగా వ్యవహరింపబడి యుండవచ్చును. బౌద్ధభిక్షువుల చే నహర్నిశము బోధింపబడిన ఈ ప్రదేశము బుద్దాం యని పిలువబడి యుండును. ఏది ఎట్లున్నను నేడు ఈ గ్రామము నామముతో నిండి పరంధామమున కెనయగుచున్నది. ఒక వైపున వాసుదాసుగారి భజన సంఘముల చేతను, మరియొక వైపున నరసదాసుగారి శిష్యబృందము చేతను పురజనుల నుత్సుకత జేయుచుత్సవముల చేతను ఎల్లప్పుడును మోదమును గూర్చు నాదముల చే సీయూరు మాటుమ్రోగుచున్నది. గంగా యమునా సరస్వతీ సంగమమును ప్రయాగయందురు. తులసీదాసుగారు సాధు సమాగమమును సంత ప్రయాగయని వ్రాసినారు. ప్రతి రోజును నీమముతోడ నామము చేయుట చే నరసయ్యగారు దీనికి 'నామప్రయాగ' యని పేరు బెట్టినారు. నిజముగా దీనిని నామ ప్రయాగయనుటలో సందేహమావంతయు లేదు.

గుంటూరులో సీతారామనామ సంకీర్తన సంఘమునకు ఒక సంవత్సరము మేనేజరుగా నుండి తరువాత నరసయ్యగారు బుద్దాం వచ్చిరి. బుద్దాంలో తన మేనేజిమెంటు స్కూలులో

టీచరుగానుండి కుటుంబమును పోషించుకొనుచుండిరి. వీరు బుద్ధాం వచ్చిన కొద్దిరోజులలో నచ్చట ఘోరమైన కలరా వ్యాధి వ్యాపించెను. వారము రోజులలో షుమారు 80 మంది మరణించిరి ఊరిలోని వారందరు భయభ్రాంతులై స్వాంతము చెడియుండిరి. అప్పటికి యూరిలో దేవుని పేర మందిరమేదియు లేదు. వీధి వీధుల బరసిన ఈ భయంకర వ్యాధిని రూపుమాపుటకు మాధవుని కీర్తనయే ఆధునిక సాధనయని నరసయ్యగారు సప్తాహముగా అఖండ సంకీర్తన ప్రారంభించిరి. నామసంకీర్తన ప్రారంభించగనే వ్యాధి వెనుకాడ జొచ్చుట కారంభమయ్యెను. క్రమముగా వారము రోజులలో కలరా పూర్తిగా నశించెను. సంకీర్తన ప్రభావమని ప్రజలు భావించిరి. వారికి సంకీర్తన యందు మిక్కుటమైన మక్కువ జనించెను. వారి మనముల శంకలుదీఱి శ్రద్ధాభక్తు లంకురించెను. నిత్యము సంకీర్తనకు నరసయ్య గారింటికి వచ్చుచుండిరి. నరసయ్య గారిని నరసదాసుగారు యని పిలుచుట ప్రారంభించిరి. వారి యందు గూడ ఆదర భావంబులు ప్రాదుర్భవించెను. వారితో నర్సదాసుగారిట్లు చెప్పిరి.

అరిష్టములు తొలగించుటకు ప్రసన్నాంజనేయుని ఆరాధించుట అత్యంతావశ్యకము. అంజనానందనుడు సంజీవకరణి వంటివాడు. ఆయన భజన భయముల భంజన చేయును. ఆయన విగ్రహమునిచ్చట ప్రతిష్ఠించిన ఉగ్రమైన భూతప్రేతముల నిగ్రహించును. సమగ్రముగా భగవదనుగ్రహము సిద్ధించును.

తేనెలొలుకు వారిమాటలు వీటలోని వారిహృదయముల నాటుకొనినవి. నర్సదాసుగారి ద్వారా వారు వీరాంజ

నేయ ప్రతిమను స్థాపించిరి. నేటికిని ఊరులోనివారికు
యునికి అత్యంతాభి ఆదరాభిమానముతో పూజలు జేయు
శనివారమునాడు ఆకు పూజలు అప్పములు, పానకము
లైన నైవేద్యములు విశేషముగా యుండును. ఇమ
బ్రోచునను నమ్మకముచే అమ్మహాత్ముడు అందరకు
నీయుడు. ఐహిక సుఖముల కాశించనివాడు లేడుగదా!

క్రమముగా ఊరిలోనివారితో నరసదాసుగారికి
ర్తనయందు పరిచయ మేర్పడెను. ఆయునకు ప్రతిదిన
శ్లోకము తలంపునకు వచ్చుచుండెడిది. "విష్ణ్వార్చా
గ్రామే విష్ణ్వార్చారహితే గృహే నకుర్యాదన్నపానా
దివసం వసేత్," అనగా దేవతార్చనలేని గ్రామమందు
రోజుగూడ నివసించగూడదు. మరియు దేవతార్చన లే
యందు భోజనము చేయరాదు. కాని నిజుపేదయైన
చేయగలడు? యాచించుటగాని, ప్రోత్సహించుటగాని
గని సున్నిత హృదయులైనవారు మందిర నిర్మాణము
పన్నుగడ పన్నగలరు?

నరసయ్యగారి గృహములోని పరిస్థితి చాల
ముగా నుండెను. అప్పటికి తల్లిగారు చనిపోయిరి. తం
సంచార సంబితముతో గాలముగడుపుచుండిరి. ఇక
భర్త లిద్దరు కుమారుడు కుమార్తె. ఈ నలుగురిని
ముతోనే పోషింప వలెనుగాని మరియొక విధముగా
త్రోవలేదు. నెలవచ్చువరకు శేషమ్మగారు ఇంటి
నప్పుతెచ్చుకొని నెల జీతము వారికిచ్చుచుండెడిది.

ఒకసారి ఆమె పిల్లలను తీసికొని పుట్టినింటికి వెళ్ళెను. ఇంటిలో నరసదాసుగారుతప్ప ఇతరు లెవ్వరునూ లేరు. ప్రతి రోజుఉదయమునసహస్రగాయత్రియు, ఇరువదియొక్క వెయ్యిఆరు వందల జపము చేసినగాని భోజనము చేసెడువారుగాదు. లేనిచో తిండియుండదు. జపముకాగానే బడికిపోవలయును. బడినుండి వచ్చిన తరువాత వంటచేసికొని తినెడువారు. ఒక రోజున భోజనసామగ్రి సమగ్రముగా లేక పోవుటచే అసంపూర్తి భోజనముతోనే లేచిరి. సాయంత్రమేమియూ లేదు. అప్పు తెచ్చు కొనుటకు మనస్సు ఒప్పుకొనదు. బయలు యను పదము వదనమునుండి వెడలదు. సన్నిహితులై తిన్నగా ఆయనకున్న బాధ లరయగల వారు లేరు. తన బాధలు ఇతరులకు చెప్పుకొను చొప్పు నెప్పుడును లేదు. మామూలుగా సంకీర్తన జేసి శయ్యయందు పవ్వళించెను. రామచంద్రుని కల్యాణ గుణముల నెన్నుచు కన్నుమూసెను. ఆకలి సోకుటచే నిద్ర గాఢముగా బట్టలేదు. సన్నని కూరుకులో చెన్నగ స్వప్న ముత్పన్న మయ్యెను.

ఆ మధుర స్వప్నమందు శ్రీరామచంద్రమూర్తి వారొక్కరే స్వయముగా గనబడెను. వారి శరీర మలసి యుండెను. చెమటధారలు బారులుగా క్రిందికి జారుచుండెను. పైన తడిచిన చిన్న ఉత్తరీయముండెను. ధావళి బరువులేక సగము ఊడియుండెను. ఇమ్మైన పదతలమ్ములు దుమ్ముగ్రమ్మి యుండెను. ఉరవడిగా వెడలు ఉచ్ఛ్వాస విశ్వాసలు పరుగు పరుగున వచ్చినట్లరయుటకు తిరముగా నుండెను. హృద

యును సంపలి వ్యథచేత వదనము వాడి వన్నెదక్కి వెన్న నలముకొని యుండెను. కనికరమునకు ఉసికిపట్టియున నేత్రముల నుండి నీరు గారుచుండెను. ఉరము నుండి పరివడించు వాత్సల్యోద్రేకము నాపుకొన నోపిక లేక దల్లడిల్లుచు మెల్లగా నిల్లునియె.

వత్సా! ఆకలిచిచ్చు నలముకొని నీ హృదయమెంత బాధపడెనోగదా! నీ మచ్చిక తలపులువిని నేను చెచ్చెర నిచ్చుటకు రాజాలకపోతిని. నేనుకూడా ఇప్పుడే ఇంటికి వచ్చితిని. నీవంటి ప్రేమభక్తుల ఇక్కట్లడంచుట కెక్కడికోబోయితిని. నన్నే ఏడుగడగా నెంచువారిని విడజాలను. వారికొరకై నిలకడలేని నిలయము గలవాడనైతిని. నా భక్తుల యార్తిని బాపి కీర్తిని కలుగజేయుటకే నేను మూర్తిభవించెదను. వారి బాధలు నేను సహించలేను. సుందరమైన నీ ముఖారవిందము ఆహారము లేక సోయగముదక్కి సోలియున్నది. నీ కొరకై నే నాహారము నాయత్తము జేసితిని. లే లెమ్ము త్వరగా కాళ్లు చేతులు కడిగికొని భుజింపుము" యని భక్తరక్షణకై బద్ధకంకణము ధరించిన దక్షిణహస్తము నరసయ్యగారి వక్షము నందు యుంచగా నా మృదుహస్త స్పర్శసుఖాతిశయంబుచే నరసయ్యగారికి మెలకువ కలిగె. లేచి చూచుసరికి నిదురలోని సమ్మోహనమూర్తి కానరాడయ్యె. ఇంటిగుమ్మము తెఱువబడి యుండెను. లోన దీపము చక్కగా వెలుగుచుండె. ఆశ్చర్యముతో నరసయ్యగారు లోనికేగిరి. అచ్చట నొక పళ్లెములో నాలుగు గోధుమ రొట్టెలుయుండెను. వానిపైన పెద్ద వెన్న

మూర్ధ యందెను. అవి నేతితో చేయబడి కమ్మని వాసనల మనమున కిమ్ముగూర్చుచుండెను. భగవంతుని [illegible] శయమునకు నరసమ్మగారి హృదయము [illegible]. అంతరంగమున భగవంతునినిల్పి సంతసమున గంటలు వేసిరి. సంతుష్టి చేత అవయవములన్నియు పుష్టిగానుండెను. శాస్త్రి చేతులు గడిగి వానిని తినుటకై కూర్చుండిరి. అవి [illegible] తయారు చేసినట్లుగా కుంచుక వేడితో గూడియుండెను. శాస్త్రి కట్టుకొని యుండుటయు మాఖమున వెన్నపూసికొని యుండుటయు జూడ అచ్చముగా రామచంద్రమూర్తి తన కిష్టమైన యాహారము తనకిచ్చుటకై వచ్చుటకు తెచ్చెనని నరసమ్మగారు తలంచిరి. ప్రేమకు సీమలేని రాముని కోమల హృదయమే మూర్తమై వెన్న ముద్దగా వచ్చినదని వారు నిశ్చయించిరి. మధుర రసముచే రసనకు పసగూర్చ నా యశనము [illegible]పుడు రామదాసుగారికి రసీదిచ్చుట, సక్కుబాయికై అత్తగారింట ఊడిగములు చేయుట, మొదలైన భగవద్భక్తుల పవిత్ర చరిత్రలందలి మాధురఘట్టముల భగవల్లీలలు ప్రత్యక్ష ప్రమాణంబులయ్యెను.

ఇంకను నిట్టి భగవల్లీలల యనుభవము [illegible] వారి హృదయమున భక్తిభావంబుల [illegible]. తీవ్రమైన సాధన జేయవలెనని మనమున నుత్సాహము జనించుచుండెను. అచ్చటనే రామమంత్ర పురశ్చరణము చేయవలెనను దృఢమైన పట్టుదలగలిగెను. పురశ్చరణమనగా [illegible] తిరుగుట. అనగా పెద్దలెందరో [illegible]

రణ చేసినగాని లభించదు. మంత్రమునకు ఎన్ని అక్షరము లుండిన యన్నిలక్షలసార్లు జపము చేయవలెను. ఈ సాధన చాల నియమములతో జేయవలెను. అట్లుచేసిన మంత్రసిద్ధి కలుగును. అప్పుడే ఆ మంత్రమును దీసికొనుట సార్థకము కాగలదు.

నరసయ్యగారు సశాస్త్రీయముగ ఒకమాసము రోజులలో పునశ్చరణ పూర్తిగావించిరి. అహర్నిశము రామ మంత్రము జపించుటచే ఆయనమనస్సు రామమూర్తియందు పూర్తిగా లీనమయ్యెను. మానసికముగా రామచంద్రమూర్తి కత్యంత సన్నిహిత మేర్పడెను, మనమున రామచంద్ర మూర్తిని నిలిపి మనోభావనచే ఆయనకు షోడశోపచారపూజ గావించుచుండిరి. దీనినే అంతర్యాగము యందురు. రాత్రింబవలు రామచంద్రుని రూపమందు ఆయత్తమైన వారి చిత్తమున ప్రపంచమంతయు రామమయముగా కానిపింప జొచ్చెను. ఎచ్చటజూచినను ఇష్టదైవరూపములే, ఎచ్చట విన్నను వారి మధురనామములే, ఏది తినుచున్నను వారి భుక్తావశేషములే. ఏ నీరుజూచినను వారి దివ్యచరణోదకమే. రామాయణమంతయు రోజు ప్రత్యక్షముగా జూచెదువారు. అనగా విషయేంద్రియములన్నిటి చాపల్యప్రాబల్యము పూర్తిగా నశించుటచే వాటినుండి విడివడి మనము ఇష్టదైవ మందు లయమునుజెందెను. దానినే జితేంద్రియత్వమందురు. పూర్వానుభవము చేత ఇంద్రియములు మామూలుగానే పని జేయుచుండును. కాని వానికి అధినేతగాయుండి ప్రేరేపించి

పనిచేయించి ఆచవి ననుభవించు మనము వానినుండి విడివడిన తరువాత కర్తకు ఆ కార్యముల ఫలాఫలంబులు జెందవు. అనగా తెలియవనియే చెప్పనచ్చును. మనమున చరువులేని కార్యములు అనువుగావు. 'మన ఏవమనుష్యాణాం కారణం బంధమోక్షయోః' బంధమునకును మోక్షమునకును మనస్సె కారణము. మించిన ఆసక్తిచే నింద్రియ విషయముల లయించిన చంచలమైన చిత్తమును వంచనలేక చేతనుంచుకొని అంచితమైన ఇష్టదైవమునందు కదలకుండ నుంచుటయే సాధనసిద్ధిలోని తథ్యము. దేహాత్మభ్రమను స్పష్టముగా వీడుట కష్టమైనపని. ఇంద్రియసుఖములకు సాక్కిపోవుటచే నిక్కముగా మనము వానిని వీడలేకున్నది. అంతకంటె సుఖకరమైన వస్తు వేదేని లభ్యమయినచో నప్పుడు మనస్సు తనంతట తానే ఇంద్రియములనుండి వేరుపడి సుఖనిలయమైన దానియందు. లయము జెందును. ఆ సుఖదాయకమైనవస్తువే పరమాత్మ. ఆయనయందు మనస్సు లీనము జేసి తాదాత్మ్యమును బొందుటయే వాసుదేవమయము. అదియే భక్తి, జ్ఞాన, కర్మ కర్మములయందలి మర్మము. అట్టిస్థితిబొందిన మహాత్ములు సుదుర్లభులు. వారే ముక్తపురుషులు. వారు జేయు శారీరికకర్మలు ఫలాపేక్షితములుగాక ఉపేక్షితములుగా లక్షింపబడును. అందలి యదార్థమును గ్రహించుట చాల కష్టము.

నరసయ్యగారు భక్తిభావంబులందు చరమసీమకు జేరిరి. దానినే పరాకాష్ఠయందురు. వారి మనము ప్రత్యక్షముగా

భగవంతుని జూచుట కువ్విళ్ళూరుచుండెను. శరీరమంతయు రామమయముగా కాలెనని వారి సంకల్పము. పురశ్చరణపూర్తి కావచ్చెను. ఒకరోజున సాక్షాత్ రామచంద్రమూర్తి కలలో కనిపించి యిట్లనియె.

'భక్తావతంసా! నీ సాధనలన్నియు తీవ్రసిద్ధి నొందినవి. నీ ప్రేమపూరిత హృదయము చాల మధురమైనది. నీ మధుర భావములు నన్నెంతయు నాకర్షించినవి. నీతోడ ఘనిష్ఠ సంబంధమును నెలకొనవలయునని నా యాశయము. నిన్ను వీడుటకు మనస్సు ఒప్పుకొనుటలేదు. నీవు సిద్ధిబొందిన ఈ పవిత్ర ప్రదేశమున నీ ప్రక్కనే యుండవలయునని నా చక్కనియూహ. ఈ ప్రదేశము భగవద్భక్తుల కత్యంతానురక్తమై వారి పవిత్ర భావవైశిష్ట్యముచేత సంతోషభూయిష్టంబు కాగలదు. సందియములేక ఇందు సుందరముగా మందిర నిర్మాణమును పొందుపరచుము. నీ సాధనయందలి బలముచే నలముకొని చెలిమిని గూర్చు ఈ కలయిక నాకు చక్కని నిలయము కాగలదు. మరియు నీవు చేయబోవు నా నామప్రచారమునకును నా మందిర నిర్మాణములకును నిదియే పునాది కాగలదు. ఇట్లాదేశించి యా దేవాదిదేవుం డదృశ్యుండయ్యె.

నరసయ్యగారి చిత్త మానందాశ్చర్యములతో నాయత్తమయ్యెను. జానకీచిత్తేశు నాదేశానుసారము దేవాలయ నిర్మాణాయత్తమునకు చిత్తము తత్తరపడుచుండెను. కాని చేతియందు చిల్లిగవ్వకూడ లేదు. చిత్తము నాయత్తము చేయు ఉత్తమమైన సాధన యనబడు యాచన వారికి నీచముగా

దోచెను. శేషమ్మగారి సొమ్ము నమ్మకొన్న పొలము నమ్మగా రెండువేల రూపాయలు వచ్చెను. ఆ ధనముతోనే మందిర స్థాపన చేయవలెనని వారు నిశ్చయించుకొనిరి. ధనముతో కేవలము చిన్న మందిరము మాత్రమే తయారయ్యెను. అందు సీతారామలక్ష్మణ ఆంజనేయుల మట్టి విగ్రహములనుబెట్టి అవియే సువర్ణమున జేయబడిన విగ్రహములుగా భావించుచుండిరి.

రామనామ క్షేత్రమునకువచ్చు మహానుభావులందరు నరసయ్యగారియందలి అభిమాన వాత్సల్యములచే బుద్ధాం వచ్చు వాడుక యున్నది. అపరవ్యాస శుకమహర్షులకు సాక్షియై కృపాకటాక్షామృత వర్షముచే హర్షముగూర్చుచున్న శ్రీ 108 ప్రభుదత్త బ్రహ్మచారిగారు, శ్రీసియా రఘువరదాసుగారు నరసయ్యగారి మందిరముజూచు నుత్సుకతో వచ్చుటకు విచ్చేసిరి. వారు నరసయ్యగారి ప్రేమపూరిత వినమ్ర స్వభావములకును, త్యాగమయ జీవితమునకు నాశ్చర్యపడిరి. సుందరమైన మందిరము జూడ నందరును వందనము గావింతురు. అనూపమైన రూపములు చూపుల తాపమును బాపుచుండును. ప్రజల చిత్తముల భక్తి భావంబులు రేకెత్తించుటకు, వారి మనముల నాకర్షించి తనువుల పులకాంకురితము జేయుటకును చక్కని ప్రతిమలే ప్రతిభగలవి. కావున నీ సుందరమైన మందిరమున చలువరాతి విగ్రహములను ప్రతిష్ఠించినచో సౌందర్యము సమగ్రము కాగలదని వారిద్దరు ముద్దుగా బలికిరి. తరువాత శ్రీసియా రఘువరదాసు

గారు శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారిగారితో నరసయ్యగారి స్థితి గతుల చోప్పును విప్పిజెప్పిరి. వెంటనే వారు చంద్రకాంత శిలా నిర్మితములైన రమాచ్యుతుల సుందర విగ్రహముల నిచ్చెదననియు జెప్పిరి.

అది జయపూరు శిల్పము. విలువైన చిలువరాతికిని, అనల్పమైన శిల్పకళకును పేరు బొందిన ప్రదేశము జయపూరు. నరసయ్యగారచ్చటికి వెళ్ళి సీతారామ రాధాకృష్ణుల ప్రతిమలను దీసికొనివచ్చి ఆ మందిరములో ప్రతిష్ఠించిరి. మరియు వారు సగుణనిర్గుణ నామములైన ఓంకార హరేర్నామములను ప్రతిష్ఠించి, నామ ప్రయాగయని పేరుబెట్టిరి. కృత, త్రేత, ద్వాపర కలియుగముల యందలి భగవదవతారముల లోని ద్యోతక సంపూర్ణ ప్రభావమే ఆ మందిర స్థాపనలోని భావము.

ఈ మందిరనిర్మాణముకలన ఊరిలో దేవాలయము లేని లోటు మాటుపడెను. స్థాపన మొదలు నీ మందిరమునందు రోజు నిత్యము రాత్రియందు భజనయు ప్రతి ఏకాదశియందును అఖండనామమును జరుగుచున్నది. మీరాబాయి తీరుయందాటి తేటిన స్త్రీల భజనసంఘ మీ యూరియందు పేరుగాంచినది. భక్తిభావంబుల చేతను, త్యాగానురాగముల చేతను, రాగతాళముల మేళవించి కీర్తించు మధుర గానముల చేతను, నీమముతో నామగానమందు లీనమగు పూనికతోడను మహాత్ములకు చనువై వారి కృపాకటాక్షముల కనువుగానున్నది. ఈ సంఘప్రాముఖ్యము చే నిచట నెన్నియో ఏకాహ, సప్తాహ

పూజలు జరుపబడినవి. అహర్నిశలు హరేరామ నామమునే పారాయ
ణము జేయు హరేరాం బాబాగారు, బ్రహ్మతేజః ప్రభాభాసమాను
లై భక్తి ప్రేమలరాశియై కవితావాహినియగు [illegible]
శ్రీ 108 ప్రభుదత్త బ్రహ్మచారిగారు, సీతారామదాస్
ఓంకారనాథ్ గారు, నామగానామృతము పంచే [illegible]
రుల సోమసుల ఏకతాపాటును పోగొట్టి [illegible]
ప్రేమతో నామమునే జేయు [illegible]
శ్రీ అవధూతేంద్ర సరస్వతీస్వాముల వారును, [illegible]
మహానుభావ ప్రసాద ప్రచార ప్రభావ ప్రబోధ [illegible]
నీ పవిత్ర ప్రదేశమంతయు నామప్రయోగము [illegible]

మరియు నిచట 4 సంవత్సరములు [illegible]
మానుల ఆర్థికసహాయమున త్రయాహ్నికము [illegible]
జరిగినవి. ప్రస్తుతము అయాచితముగానే [illegible]
చేయబడుచున్నవి. ఈ దేవాలయము [illegible]
సంకీర్తనలు, ఉపన్యాసములకై పెద్దహాలు [illegible]
నిర్మింపబడినది. ఈ భవననిర్మాణమునకు శ్రీ [illegible]
నాగాయణగారు, శ్రీపోలిశెట్టి సోమసుందరంగారు, శ్రీ [illegible]
రామయ్యగారు, శ్రీ పాటిబండ్ల వేంకట [illegible]
యల కోటేశ్వరరావుగారు, శ్రీపోలిశెట్టి [illegible]
ఉదారవంతులై కుదావహంబౌనట్టి [illegible]
పదార్పణంబొనర్చి ఈశ్వరసేవలో [illegible]
వారిచ్చినది వెచ్చించినను [illegible]
లకు అయాచితముగా వచ్చిన ద్రవ్యము [illegible]

పెట్టియు, చివరకు యకరము పొలమమ్మియు ఈ భవననిర్మాణమును పూర్తి జేసిరి. ఈ మంటపనిర్మాణము చేతను, విద్యుద్దీపముల చేతను ఈ మందిర సౌందర్యము ఆనంద సందోహము డెందమునందు పొందుపరచు చున్నది.

నరసయ్యగారికి గృహసంబంధమైన భారము తగ్గి పోయెను. కూతురకును, కుమారునకును వివాహములు జేసిరి, కుమారునికి సంతానముకూడ కలిగెను. వారు ఉపాధ్యాయ పదవియందు కాలము గడపుచుండిరి. శేషమ్మగారు చేతో మోదమునుగూర్చు ఇల్లాలు. గృహకార్యముల తీర్చిదిద్దుట యందును, అనారత అతిథి అభ్యాగతుల యాదరణయందును, అన్నపూర్ణకు మిన్నయై మందిర కార్యకలాపంబులయందును సుందరముగా సరిదిద్దుచు సంసారమును సర్వలక్షణముల చే శోభాయమానము గూర్చుచు పతి కనుకూల సతీశిరోమణి యని పేరుగాంచినది.

ఆచార్యునిగా నుండ నాదేశము

సంసారదివాజ్వలనంబైన ఇజ్జగంబును సుఖధామముగా [illegible] జేగుపథంబు జెప్పుటకు సజ్జనులే తగు నొజ్జలు. వారు [illegible] కాల పాత్రంబుల నెఱింగి గరిష్ఠములైన [illegible] గాంగ విశిష్టమైన ప్రయత్నములు చేయుచుందురు. [illegible] కల్యాణ నిర్మాణమే అమ్మహాత్ముల జీవిత లక్ష్యము. [illegible] కీయాంగోళనలచే పెల్లు పెరిగిన యుక్లేశములచే [illegible] చున్న భారతదేశమున. అశాంతిని పోగొట్టి శాంతిని [illegible] పథంబునకు సంకీర్తనమే ప్రధానసాధనమని సాధువు [illegible] త్రివేణీ సంగమమందు 1941 లో విరాట్ సంకీర్తన మహా యజ్ఞము జేయ సంకల్పించిరి. అందుకై దేశములోని నాటి జొందిన సంకీర్తన సంఘము లన్నియు నాహ్వానింపబడెను. శ్రీ 108 ప్రభుదత్త బ్రహ్మచారిగారాధ్వర్యమున [illegible] నిమ్నహ అధ్వర్యమునకు సీతారామనామ సంకీర్తన సంఘము గూడ నాహ్వానింపబడినది. ఆ సంఘసభ్యులలో [illegible] అందు బాటు గలవారు శరసయ్యగారొక్కరే సంకీర్తనమునకు [illegible] సంభాషణయందుగాని సామర్థ్యముగలవారగుటచే [illegible] నకు నాయకత్వము వహించి పదునారుగురు [illegible] నిడుకొని అశేష దేవతాలోక పజ్ఞానమునకు [illegible] సాధుజన సమావేశ సద్భావ సంయోగమైన [illegible] వెళ్ళిరి. అమ్మహాయజ్ఞమునందు వారు సంకీర్తన [illegible] నాదుల సభ్యులనందరిని సంతోషపరచిరి. అచ్చట అనేక మహాత్ముల దర్శన స్పర్శనాదులు లభించినవి.

ఎవరినుండియైనను సాధన ప్రణాళికలకు తగుసలహాలను బొందవలయునని నరసయ్యగారి ముఖ్యమైన యాశయము. క్రమబద్ధమైన పద్ధతిచే ఆధ్యాత్మికాభివృద్ధికి తథ్యములని వారి బుద్ధి. అందుకై వారు అనేక మహాత్ములతో సంభాషించుచుండుటయు, వారిచ్చు ఉపన్యాసములలో సాధనమార్గములను సంపుటమొనర్చుకొనుటయు, సంశయములోని అంశములను వినయముతో విన్నవించి సరియైన సమాధానములను చక్కగా సంపాదించుటయు, ఆధునిక సాధన యశేషజనానీకము నకు అవరోధము లేక అనుకూలమైత్రి సులభముగా హృదయ వీధికి జేరు బోధనల శోధించుచుండిరి.

అచ్చట వారి కొకమహాత్ముని సందర్శనమయ్యెను. అమ్మహాత్ముని తేజోవిశేషంబు లాశ్చర్యమును గలిగించుచుండెను. ఆయనకు సభ్యులందరు నమస్కారములు జేసిరి. వారి నందరి నాయన ప్రేమతో కౌగిలించుకొనిరి. 'నీవెవరవు' యని వారాయనను ప్రశ్నించగా రామచంద్రమూర్తి పటమును వైపునకు వ్రేలుచూపి చిఱునవ్వు నవ్విరి. వారు నరసన్నాసు గారి యందెక్కువ మక్కువను జూపిరి, వారినుండి అనేక విషయములు తెలియగలవని నరసయ్యగారు సంతోషపడిరి. కాని ఆ మహానుభావుడు వారెదుట తిరుగుచునే మరల కన్పించలేదు. యోగసిద్ధిచే నాయన అదృశ్యమగుట సంపాదించినారని నరసయ్యగారు తలంచిరి. అచ్చట కార్యక్రమమును పూర్తిగావించుకొని తిరిగివచ్చునపుడు సీతారామనామ సంకీర్తన సభ్యులు నరసయ్యగారితో నిట్లనిరి:

మీరు సాధన నియమములు చక్కగా దెలిసినవారు. ఇంకను తెలిసికొనవలయు ననెడు జిజ్ఞాస అతిశయముగా నంతరంగమందున్నట్లర్థమగుచున్నది. సర్వసద్గుణముల కనువైనట్టి [illegible] మైన సంభాషణములు, అశేష సాధనా విశేషములు [illegible] మైన సత్ప్రవర్తనలచే మీరెంతయు దేశికోత్తమ [illegible] వాసిజెందియున్నారు. మన సంఘాభివృద్ధికి ఆచార్యులై యుండుట ఎంతయు అవసరము. సరియైన గురువు దొరకుట యరుదు. అత్యంత సన్నిహితులగుటచే మా విన్నప మాలించి మన్నించి యున్నత పీఠమును చేపట్టి నలంకరింప గలరని మా ఆశయము.

ఈ పలుకులకు నరసయ్యగారిట్లనిరి గురువుగా నుండు పదవి బరువైనది. ఎంతమందికైనను సాధకుల సంతేవాసిగా నుండవచ్చునుగాని ఒక్కనికి గురువుగానున్నను ఇక్కట్లు జెందుట నిక్కము. పూర్ణమైన సిద్ధిని బొందినవాడే దుర్గమమైన ఈ సంసారార్ణవమునకు కర్ణధారుడు కాగలడు. ఇంద్రియజయమునందు ఇంద్రుడైనవాడే అత్యున్నతమైన ఈ పదవికి నర్హుడు కాగలడు. ఆ నిబ్బరము తనకింకను అబ్బలేదని అయ్యవారుగా నుండుటకు నరసయ్యగారియ్యకొనకుండిరి.

వారిప్పటికి వెళ్ళినను అయ్యవారుగా నుండుమని చాలమంది కోరుచుండిరి. చక్కని తేజమున రాజిల్లు ముఖారవిందములును, ప్రేమపూరిత వాక్సుధా మధురములును, తత్త్వ [illegible] పులకాంకురములును, జటిలములైన రహస్యార్థములను తేటతెల్లని మాటలచేత హృదయమునకు హత్తు

నేర్పును, ప్రతివారికిని అనువైన చనువుతో సంభాషణ సల్పు సదవకాశమును ప్రేమామృతములోఁ దేలించినట్లను వారి భవ్యమైన మూర్తియును ప్రేక్షకుల చిత్తములకు నితాంతానందంబు గూర్చుచుండెను. వారి యుపన్యాసామృతవర్షము ఆర్త జనులకై అమర్షణమును తొలఁగించి హర్షము గూర్చుచుండెను. వర్ణాంతర, మతాంతర, సాంప్రదాయాంతరములు గూడ వారి దర్శనస్పర్శనాదుల విమర్శనలను వీడి అంతరంగముల సంతసము బొందుచుండిరి. ప్రతి వారి హృదయములందు వారి మృదుపదములను బట్టవలయునని అభిలాష పొడసూపె. 'వారి నవవిధభక్తులు' యను గ్రంథమును జదువుటచే నందరి మనములును ఆయన వైపునకు ఆకర్షింపబడెను. దర్శనము చేయని వారికందరకు దర్శింప మనము నువ్విళ్ళూరుచుండెను. దర్శించినవారు శాశ్వతముగ వారి ప్రేమకు పాత్రులు కావలెనని కోరుచుండిరి.

కమ్మసత్రములో నాకర్షణీయమైన భజన సమాజము గలదు. వారి భజన శ్రావ్యమై భావబంధురమై మధుర రసోపేతమై హృదయములను ద్రవీభూతములను జేయును. ఆ సంఘాధ్యక్షులైన శాస్త్రి వెంకటసుబ్బయ్యగారు నరసదాసు గారిని ఆ సంఘమునకు జూపి 'ఈయన సాక్షాత్ రామచంద్ర మూర్తియే' యని చెప్పిరి. వారందరు ఆ సౌందర్యమూర్తికి సాష్టాంగ దండప్రణామంబు లాచరించిరి. వారి వినయవిధేయతలు భక్తిభావంబులు నిర్మల హృదయంబులు శరణయ్యగారి నాకర్షించినవి. వారందరు అత్యంతభక్తితో నిట్లనిరి:

స్వామీ ! మీరే మాకు శరణము. మేము అజ్ఞానులము అర్థవిహీనులము. గాన లోకమునకును వ్యర్థులమనియే చెప్పవచ్చును. మిమ్ములనాశ్రయించవలయునని మా ఆశయముల మోసులు మొలకలెత్తుచున్నవి. నవవిధభక్తులను 'మీ రూపరేఖలెంతయు యుక్తములై అనురక్తి గలిగించుచున్నవి. మా భజనకు భగవంతుడు కరగి మమ్ములను అనుగ్రహింప ఈ రూపమున మాకు దర్శనమిచ్చుచున్నాడని ఇమ్ముగా మా మనములు నమ్ముచున్నవి. మమ్ములననుగ్రహించి మాకేదేని అనుష్ఠాన మార్గమును జూపింపవలయు'నని అనేక విధముల ప్రార్థించిరి.

సున్నితమైన హృదయములతో జేయు వారి విన్నపములు నరసయ్యగారి వీనులకు విందు జేసెను. ఆర్తితో గూడిన వారి వేడికోలు కీర్తనీయముగా నుండెను. అబోధకులు, అమాయకులును, అచంచల హృదయులైన వారివాంఛను నిరాకరించుటకు నరసయ్యగారి దయార్ద్రహృదయము వెనుకాడ జొచ్చెను. గురువుగా నుండుటకు మనము తిరముగా లేదు. భక్తిపూరిత హృదయులైన వారిని విడనాడుటకు వీలుగాకయున్నది. ఏమిచేయుటకు తోచలేదు. చివరకు శిష్యులను జేపట్టుటకు చేతము యొప్పకొనలేదు. 'శిష్యులను సేకరించిన కొలది సాధనకు బాధ గలుగును. మరియు ఘోరములైన వారి నేరములు కళంకకారములై నా మెడకు భారములు కాగలవు. ఏకాంతముగా సుఖవంతమైన జీవితమును గడుపుకొనుటెంతయు మేలు' యని నిశ్చయించుకొనిరి. కమ్మని ప్రేమలు వారేగాక

ఇంకను చాలమంది వారికి శిష్యులుగా నుండుటకు సిద్ధముగా నుండిరి.

ఒక రోజున బృందావనంలో రాత్రి భజన చేసిన తరువాత నరసయ్య గారు ప్రొద్దుపోయి నిద్రించిరి. స్వప్నములో వారికి పూజ్యులైన వాసుదాసస్వామివారు సాక్షాత్కరించి యిట్లనిరి: 'వత్సా! నీ సాధనలన్నియు చక్కగా నెరవేరెను. సనాతనుడైన నీవు సాధించిన మధుర రసమును లోకక్షేమమునకై వినియోగించి వారికి శరణమిచ్చు తరుణమిదియే. కృష్ణమను వస్తువునందు మనస్సు నిలుచుట స్పష్టము. నీయందు భక్తిశ్రద్ధలు జూపుచు నిన్ను గురువుగా నమ్మికొనిన వారిని పొమ్మనుట ధర్మముగాదు. ప్రజలు ఎవరిని ఆదర్శమూర్తులుగా జూతురో వారు చెప్పినది తప్పక ఆచరింతురు. వ్యక్తిత్వమును గుర్తించి యెవరెవరు నీకు అనుయాయులుగా నుండుటకు నాయత్తచిత్తులగుదురో వారి నుత్తములుగా నెంచి శిష్యులనుగా జేకొనవలెను. బలాత్కారముగా నచ్చజెప్పి మంత్రమిచ్చుట యుండరాదు. మరియు కీర్తి ప్రతిష్ఠలకు లోనుగాక శిష్యుల చిత్తము నెరింగి వారి చిత్తము శుద్ధిపరచి చిత్తము నాయత్తముగానీక ఉత్తమమైన మార్గమున నడచిన నీ నడవడి లోకమున కాదర్శమై ఆనందమై అభ్యుదయకారి కాగలదు. నేను నీకు మంత్ర మొసగియున్న నీ యందెంత చింతనొందియుంటినో వారును నీ నిరాకరణవలన ఖిన్నులై భిన్నహృదయులై చిన్నబోయినవారై యుందురు. లోకకల్యాణమునకొరకే నీ మూర్తి నిర్మాణమైయున్నది. నీవు సాధించిన నియమములు బోధించు సమయము వచ్చెను. రావ

ఆచార్యుని గానుండ నాదేశము

నామామృత రసమును రసనలకు ఆశనముగా [illegible] ములకు పసగూర్చుము. రామనామ ప్రభావము [illegible] అబోధకులకు సుఖధామ వీధుల ద్రిప్పి సాధనల [illegible] అందుకై నీవు ఆచార్యపీఠము నధిరోహించుము [illegible] శము. నా యాజ్ఞ శిరోధార్యము". [illegible]

నరసదాసుగారికి గురువుగారి మాటలు [illegible] మరపురాని యా మాటలు మదిలో ఘాటుగా [illegible] ఆశ్రితుల ఆశయములు నెరవేర్చ ఆతురత [illegible] దేశిక నాదేశానుసార మాచరించుట [illegible] దలంచిరి.

పురశ్చరణము మంత్రసిద్ధి

పురశ్చరణము సంసారతరణము. సాధనాంగము. సద్గుణావరణము. ఆ శేషజనానికి... పురశ్చరణమువలన తప్పక మంత్రసిద్ధి కలుగును. మంత్రాధిదేవత సాక్షాత్కారము జరిగినగాని మంత్రసిద్ధి కలుగదు. అట్టి మంత్రసిద్ధి బొందినవారే మంత్రదీక్షనివ్వగల సమర్థులు. అట్టివారిచ్చు మంత్రము సబీజాత్మకమై శిష్యుని హృదయక్షేత్రమున పరిపక్వస్థితిని బొంది శక్తివంతమై ఫలించును.

వాసుదాసుగా రాదేశానుసారము ప్రవర్తింప నరసదాసుగారికి విద్యుక్తధర్మమగుటచే వారు మంత్రసిద్ధి బొందుటకు పాఠశాలకు నెలరోజులు సెలవుపెట్టి తీర్థరాజమగు ప్రయాగకు వెళ్ళిరి. మాఘమాసమందు ప్రయాగలో గొప్ప మేలా జరుగును. మాఘమాసమున త్రివేణీస్నానము మహా పవిత్రమైనదని చెప్పుదురు. ముక్కోటి దేవతలందరక్కడ మాఘస్నానము జేసి పునీతులగుదురని ప్రతీతి. వేలకొలది సాధుపుంగవులు గంగాసంగమమందలి పావన జీవనంబుల మునింగి పావనజీవితముల ఇద్ధరణి ప్రజల నుద్ధరించుచున్నారు. లెక్కకు మిక్కుటముగా సాధుసంగమంబులు అంతరంగముల యంధకారమును బాపి వెలుగును కలుగజేయును. మహా పవిత్రమైన గంగా పులినతలమందు చక్కని సాధుకుటీరములుండును. ఒకరుగాని ఇద్దరుగాని ఆ కుటీరములయందు జపతపధ్యానములు పూనికతో జేసికొనవచ్చును. మాఘమాసమందు అచ్చట చలి హెచ్చుగానుండును. మచ్చుకైనను వెచ్చదన

ముండదు. కుటీరములు పైకప్పుమాత్రమే కలిగియుండును. అసలే చలిప్రాంతము. అందుమంచుజలము హేసింపబడి[illegible] ప్రవాహమందలి శీతలవాయువు తనువును జిల్లుగొని [illegible] లోని కరగి ఆయువును మాయము చేయునా యనునట్లుండును. దేహమునందు మోహము లేనివారే బాధను సైచి సాధన జేయగలుగుదురు. మాఘమాసమం దచ్చట జేయు సాధన అమోఘమై శ్లాఘింపబడును. కాని చేయుట చాలకష్టతరము. పగటిపూటట్లున్నను రాత్రులం దేమాత్రమును చలి [illegible] సహించరానిది. పూతమైన ప్రదేశమగుటచే శీత వాత బాధ మును సహించి చేతమును [illegible]నందు ఆయతము జేసి శీఘ్ర ముగా సిద్ధిని బొందెదరు.

నరసదాసుగారుకూడ అచ్చటనే ఒక పందిరియందు పురశ్చరణము జేయ మొదలుపెట్టిరి. వారి సహచరుడు దా[illegible] పల్లి ఆంజనేయులుగూడ వారివెంట నుండెను. [illegible] రంతర్ధాన మహర్షితో సంభాషించవలయునని గట్టి పట్టుదలతో నుండిరి. వారికొరకై నేతితో చేయబడిన [illegible] ధావళిలో బెట్టికొని శుచిగా తీసికొని వచ్చిరి. [illegible] తయు జపము జేయుచు రాత్రి పదిగంటలకు ఉప్పు[illegible]లేని చప్పని యాహారము తేలికగా తీసికొను[illegible] [illegible] ఝామున 4 గంటలకు లేచి [illegible] [illegible]కలతో [illegible] గుబ్బిపట్లు తోరముగా వీచు బోరుగాలి [illegible] బడి తేటమైన మాటలు మాటువడి [illegible] కాష్ఠమై సహించరాని చలిబాధతో గం[illegible] గంబులు చెంగున మునింగి చెప్పు[illegible]లోనే [illegible]

కప్పుకొని ఇంచుక సేపటిలో కొంచెము స్మృతిగల్గ తన నెప్పటి కార్యక్రమములో పాల్గొనుచుండిరి. అనుచరుడైన ఆంజనేయులు మాత్రము అచ్చట మేలాయందు జరుగు వినోద కార్యక్రమములు చూచుచు పగలు 7 గంటలకు లేచుచు 10 గంటలకు స్నానము చేయుచు మామూలుగానే వండుకొని భోజనము జేయుచుండెను. నరసయ్యగారాయనకు విలక్షణమైన యంతర్థాన మహర్షి గారి లక్షణంబులు తేట తెల్లముగా జెప్పి దీక్షతో వారిరాకను వీక్షించుచు వారి యాగమనము నాలస్యములేక తనకు దెలుపవలసినదిగా జెప్పిరి.

అతిశయమైనదీక్షతో నరసయ్యగారు మంత్రాధిదేవత కృపాకటాక్షముకొరకు వీక్షించుచు రోజుకు 80, 90 వేలు జపము చేయుచుండిరి. ఈ తీరున ఘోరముగా వారము రోజులు జేయగా నొకనాటి సాయంకాలమున యంతర్థాన మహర్షి యాగమనంబుజూచి నరసయ్యగారనుచరుని యంత రంగము సంతసమునబొంగె. వెంటనే ఆయన పద్మాసనా సీనుడై హృదయపద్మమునందు పద్మనాభుని మృదుపాదపద్మ ముల బంధించి వానినుండి ఇష్ఠ్మగా కారుచున్న పూదేనె ధారల తాను తుష్మోదమై కమ్మగా త్రాగుచు మత్తిల్లి ఆనంద రసాతిరేకమున మైమరచియున్న వాలికానిపై చేయివేసి 'స్నేహితుడా! నీవు చెప్పిన చిహ్నములుగలవారు చెంతకు వచ్చుచున్నారని చెప్పగా చేతకుచెదరి నరసయ్యగారు లేచిరి. నయనంబులు దెరచిచూడగ అమ్మహాత్ము నాగమనాయనం

బగపడె వెంటనే పయనమై అనందగమకంబున చిందులు త్రొక్కుచు చని సచ్చిదానందకరులైన వారి సుందరపదార విందముల నంటుకొని ఆనందాశ్రుజలముచే నయనములైన వారి చరణకమలములను గడిగిరి. అంతర్ధానమహర్షి యగు అమృత మానసచిలుకు అభయహస్తములతో నరసయ్యగారి కైవదీసి పులకాంకురిత శరీరముతో కౌగిలించుకొని 'వత్సా! నీ జపము సిద్ధించినది. నీ నిష్ఠాగరిష్ఠ లెంతయు ప్రశస్తిజెందినవి. దేహము నందు మోహమును వీడి ఈ శీతల ప్రవాహమందు నీ చేసిన సాహసకార్యము ఊహాతీతమునకు దోహదమిచ్చుచున్నది. నీ నిర్మలహృదయము ధర్మపదమును జూచుచున్నది. నీ వెంతయు ధన్యుడవ'ని కృపాకటాక్ష వీక్షణంబుల వీక్షించి తాకి నంతనే తన్మయత్వముగూర్చు చేతితో శరీరము నిమిరెను. నరసయ్యగారానంద పరవశులైరి. సాక్షాద్భగవంతుడు ప్రత్యక్షమై తన పక్షమున నిలబడి అక్షయమైన మోక్షమార్గ మును క్షుణ్ణముగా తెలుపుట కేతెంచెనని భావించిరి.

వారు అమ్మహాత్ముని తన కుటీరమునకు దీసికొనివచ్చి సుఖాసీనునిం జేసి పవిత్రమైన గంగాజలంబుచే వారి చరణ కమలంబులు గడిగి అమ్మహనీయ తీర్థమును మూర్ధమందు ధరించి తాను తెచ్చిన మధురపదార్థంబులు అధరంబుల దెఱచి ముద మున వదనమున నుంచ నమ్మహానుభావు లమ్మధురపదార్థమును ఇష్టముగా భుజించిరి. వారు నోటికందించిన పదార్థమునే తినును గాని చేతితో తీసికొని తినుటలేదు. తనకై సేకరించి తెచ్చిన తియ్యని పదార్థముల స్వీకరించినంత వదనమున ముదమును వెలి

బుచ్చిరి. ఆయన ఎప్పుడును మౌనముగా నేయుండును. కాని నరసయ్యగారి వినయ విధేయతలు, భక్తిభావంబు, సంశయ రహిత జిజ్ఞాసయు ఆయన మౌనమును మరపింప జేసినవి. నరసయ్యగారి సందేహములన్నియు చక్కని యుదాహరణముల ద్వారా తీర్చివై చెను. ముఖ్యముగా నాయనకున్న సగుణ నిర్గుణ సమన్వయ సంశయమును సులభోపాయముల నెన్నియో యుదాహరణములనిచ్చి బోధించిరి. సంశయము రహితమును చక్కగా జేసి వారిపవిత్రహస్తమును నరసయ్యగారి మస్తకమున నుంచిరి. వెంటనే వారికి నిర్వికల్ప సమాధి కలిగెను. అందలి సుఖానుభూతి వర్ణనాతీతము. అదియే జ్ఞానమార్గమందలి చరమదశ. అట్టిస్థితికై జ్ఞాని లెప్పుడును పూనికతో ఆత్మానుసంధానము జేయుదురు. అసాధ్యమైన ఆ సమాధిని సాధించిన వారు జీవన్ముక్తులు, వారినే ముక్తపురుషులని యందురు. కొంతసేపటికి నరసయ్యగారికి సమాధి వికల్పము జెందెను. ఆయనకు ప్రాకృతస్మృతి కలిగెను. భక్తి జ్ఞానముల యందలి మర్మములు నిర్మలమైన వారి హృదయమునకు విదితములై ముదితములయ్యెను. సందేహములన్నియు సమసిపోయెను. సంతోషసంపూర్ణ హృదయముతో పరవశులైన నరసయ్యగారికి అంతర్జ్ఞాన మహర్షిగారు శ్రీరామ త్రయోదశాక్షరీ మహామంత్రము నుపదేశించి యిట్లనిరి.

'భక్తావతంసా! ఉగ్రమైన నీ సాధన సమగ్రమై యను గ్రహము వెదజల్లుటకు అర్హమైయున్నది. నీవు సంపూర్ణసిద్ధిని వడసితివి. సంశయరహితము జేయు సామర్థ్యము సమకూరెను.

నీ మనోగత భావంబులన్నియు నాకు విదితములైనవి. సదాచారముల మూదాపహం బొనర్చి నీవు ఆచార్య పీఠము నధిరోహించి ఆశ్రితులకు ఆశ్రయమును నిమ్ము. నిన్నాశ్రయించుట వలన పెక్కుమంది ఇక్కట్లు లేక చక్కని జీవిత మార్గము తెలియుటచే పెక్కురీతుల ఐహిక ఆముష్మిక సుఖములు బొందెదరు. ఆర్తిని బాపి హరిని కీర్తించు సులభోపాయమును బోధించుటయే నీకు ఆధునిక సాధన. నామ ప్రచారముచేత భక్తి జ్ఞానప్రసారమును కలుగజేయుటయే నీ ప్రధాన కర్తవ్యము' యని జెప్పుచు చెంతనున్నట్లుండియే అంతర్థాన మహర్షి వింతగా నంతర్థాన మయ్యెను. వారి నామము సార్థకమై సంశయములదీర్చె. కోరికలు దీరినందుకు నరసయ్యాగారెంతయు సంతసమొందిరి.

తరువాత వారు అచ్చట తమ పురశ్చరణ దీక్షను పూర్తిజేసికొని సీతారామచరణారవింద మకరందాస్వాదనాశక్తి యుక్త భక్తిభావభరితభక్తారాధ్యయు, రామచంద్ర చరణాంక పవిత్రాయిత పులినీతలయుక్త సరయూ నిర్మలజల నిమజ్జన సాధ్యపరమపదర సాధ్యయునైన అయోధ్య కరుదెంచిరి. అచ్చట వారు పరమపావనజల ప్రవాహంబున గరిమ పాప పుంజంబుల ప్రవహింపజేయు సరయూనదీ తటమందుగల స్వర్గద్వారమున కూర్చుండి పురశ్చరణ ప్రారంభించిరి. రామచంద్రమూర్తి భక్తుల భజనచే కరిగి ద్రవీభూతమై యాత్రికుల తాపత్రయంబును రూపుమాప సరూపున నేతెంచె నోయన రామభక్తుల కత్యంతానురక్తమైన నా నదిము

తన్నికటమునందలి కెల్లుగావచ్చు నిర్మల వెల్లువనుండి వచ్చుచల్లని గాలి దేహమునకు పల్లవింపజేయుచుండెను. ఆ నిర్మల జలప్రవాహము రామచరిత ప్రేమపూరిత నిర్మలస్వభావమని మనమున తోచుచుండెను.

శ్రీరామచంద్రమూర్తిని హృదయ పథంబున నిలిపి అంతర్ధానమహర్షిచే నొసంగబడిన శ్రీరామ త్రయోదశాక్షరీ మహామంత్రమును జపము చేయుచుండగా సరయూ జల ప్రవాహమునుండి రామచంద్రమూర్తి సమీపమున కేతెంచి హస్తమును నరసయ్యగారి మస్తకమున నిడిరి. నరసయ్యగారు కన్నులు తెఱచిచూడ నచ్చట నెవ్వరునూలేరు. రామ సాక్షాత్కారము కలుగలేదని తలంచుచుండగా నొక మహాత్ముడచ్చట కరుదెంచెను. నరసయ్యగారు చయ్యన లేచి నెయ్యమున అయ్యవారి పాదపద్మములకు సాష్టాంగదండప్రణామము లాచరించిరి. వారు శ్రీ సియా రఘునాథశరణ్ గారు రామతత్త్వము బాగుగా నెఱిగినవారు. ఆ మహానుభావుని వెంట్రుకలు పొడుగై జడలుగా వ్రేలాడుచుండెను. తేజముచే భాసమైన వదనము ముదము గూర్చుచుండెను. ఊర్ధ్వపుండ్రంబు ఊర్ధ్వగమనము సూచింపజేయుచుండెను. మెడయందు తులసిమాలలు పొడవైన తొడవులై యలరారుచుండె. బంగారుచాయచే రంగారు శరీరమున కాషాయ వస్త్రము కట్టబడియుండెను. సీతారాం సీతారాం యను మధుర నామము వదనమునుండి అవిరామముగా వెడలుచు మనమునకు విరామము గూర్చుచుండెను. నేత్రములనుండి కరుణారసము విరివిగా

వెదజల్లబడుచుండెను. తేజఃపుంజముల విరాజిల్లుచున్న నమ్మహాత్ముడు మధుర భాషణంబుల తోషంబు గూర్చుచు నరసయ్యగారితో నిట్లనిరి: 'భక్తాగ్రగణ్యా నీ జేయు జపము సఫలమైనది. నీ నిష్ఠాగరిష్ఠలు నియమ చయములు నమ్రము స్వభావములు నిర్మల మనము నీ ముఖారవింద సుందరమే దెంత మున కందించుచున్నది. నీతోడ మాట్లాడవలసినవి కొన్ని యున్న'వని తన ఆశ్రమమునకు తీసికొనిపోయి అచ్చట వారు రామమంత్రము సాంగముగా నుండవలయునని చెప్పి రామ పంచాయతన మంత్రంబులొసంగి రామ మంత్రసాంగ దీక్ష నిచ్చిరి. మరియు రామ మంత్రానుష్ఠానుక్రమము సక్రమముగా బోధించిరి. వారికి 'శ్రీరామశరణ్' యను దీక్షా నామకరణము జేసిరి. అచ్చట పురశ్చరణ కార్యక్రమము పూర్తిజేసికొని శ్రీరామశరణ్ గారు పుణ్యక్షేత్ర శిరోమణియని వాసిగాంచిన కాశీపురి జేరిరి.

కాశ్యాంతు మరణాన్ముక్తిః యనుటచే ముక్తిని గోరువారు కాశిలో నివాసము జేయుచున్నారు. "కాశీ అవినాశీ" ప్రళయకాలములో గూడ నశించని అమ్మహాపవిత్ర క్షేత్రమును స్మరణము జేయగనే అంతఃకరణము లోని పాపపుంజములభావములై తేజఃపుంజములు భావితములగుచున్నవి. వరుణ అసీ నదులమధ్య పరమ పవిత్రమని గరిమకీర్తిని గాంచిన ఉత్తమ వాహినియైన గంగ ఉత్తరవాహినియై ప్రవహింప ఆతటినీ తటము పొడవున యోజనాయతమువ దక్షిణముగా కట్టబడిన కట్టడము లంబరమును చుంబించుచు క్రింద యంబువులందు వాని

బింబంబులు ప్రతిబింబుచున్న ఘట్టములందు చోటు లేక క్రేటుగాయున్న నీటియందు స్నానము చేయ క్రిక్కిరిసిన యాత్రిక బృందము పాత్రల నీరు సంపుకొని 'హరహర శంభో మహాదేవ్' యను నుచ్చైస్స్వరముచే జేయు కోలాహల ధ్వనులు చెచ్చెర శ్రవణ రంధ్రంబుల బధిరంబుగా జేయ తడిసిన బట్టలతో విడిచిన అభిమానముతో, విరిసిన పూలమాలలతో, మురిసిన మనములతో పూజోపకరములు కరమున ధరియించి తండోపతండంబులై మెండుగావచ్చి నిండుకొని విశ్వనాథు మందిరమును సందడిచే గ్రందుకొన నమ్మనీయుని దివ్యదర్శనాతురత చేతము నధిగమింప ఎట్టకేలకో నెట్టుకొని లింగము ముంగిలికేగి దర్శనస్పర్శనాభిషేక పూజాదుల విశ్వనాథస్వామిని మనసార సేవించి తనివిదీర నేత్ర సాఫల్యమును బొంది 'అభాగ్యులమైన మనకు ఇమ్మనీయుని దివ్యదర్శన భాగ్యంబు భోగ్యంబయ్యె'నని తమ అహోభాగ్యంబు లహోరాత్రంబులు కీర్తించుకొనుచు ప్రాయశ్చిత్త పిండప్రదాన, స్నానాది కర్మలయందు పండాలకు మెండుగా దక్షిణలిచ్చి అక్షయమైన పుణ్యలోకములను సంపాదించు అగణ్య పుణ్య పురుషులతో నిండి నిబిడీకృతమై కనులపండువైయై హృదయమునకు ముదముగూర్చు నమ్మహాపవిత్ర క్షేత్రమును వర్ణింప నెవరితరము !

అమ్మహాక్షేత్రమునందుగూడ శ్రీరామశరణ్ గారు మంత్రసిద్ధి బొందవలెనని సంకల్పించుకొనిరి. గంగయొడ్డున శృంగేరిమఠముయొక్క ఎత్తైన మేడలో మూడవ అంతస్థు

నందు ఒక గది తీసికొని అచ్చట శివపంచాక్షరీ మహామంత్ర జపము ప్రారంభించిరి. తెల్లవారు ఝాముననే లేచి గంగా స్నాన మాచరించి విశ్వేశ్వరునికి యభిషేకంబుజేసి జపము నందు కూర్చొనుచుండిరి. మూడురోజులు గడువగానే రాత్రి యందు విశ్వేశ్వరుని సాక్షాత్కార మయ్యెను.

వెండికంటె మెండైన తెల్లని దేహమునందు నిండుగా విభూతిపూత చేతో మోదమును గూర్ప, విశాల ఫాలభాగంబున అక్షుంబు చక్షుల నిక్షు రసంబునీయ, జటాపటలము కటితటము వరకు వ్రేలాడ పడగలువిప్పి వడిగ తిరుగు ఫణుల శిరమందలి మణిగణంబుల తళతళలాడు కాంతి పుంజములచేత కన్నులు మిఱుమిట్లుగొన, భక్తావతంసుల పవిత్ర కపాలంబు లురము నందు హారములై మెఱయ, తెల్లని శరీరమందు నల్లని విషము మెడయందుండి తొడవుగా ప్రకాశింప, గజ చర్మమును ధరించి యోగిపుంగవుని భంగి దేదీప్యమానుడై హస్తముల డమరు శూలాది వస్తువులు ధరించి చిఱునవ్వు చిందులాడు సుందర మైన ముఖారవిందమున అమృతము నొలుక పలుకుల నిట్లనియె.

'రామభక్త రత్నమా! నీ సాధన నాకెంతయు సంతస మును గలిగించినది. నేను నిత్యము జేయు రామనామమే నీయందు నిండి నిబిడీకృతమై యున్నది. రామనామముచేత పదిలమైన నా హృదయమే నీవు. రామచంద్రుని ప్రేమకు పాత్రమైన నీవు నాకత్యంత సన్నిహితుడవు. నాకత్యంత ప్రీతిని గూర్చు రామనామమును నీవు ప్రచారము జేయునపుడు నా

శక్తియంతయు నీయందు యుక్తమగుటచే ప్రవచనము ప్రభావోత్పాదకమై భక్తియం దనేక శక్తి గలిగించును. మంజులమైన మాటలచే వారి మనములు రంజిల్లును. నాయనుగ్రహముచే నీవు రామనామ ప్రచారక రత్నము కాగల'వని చెప్పి యంతర్ధాన మయ్యెను. నరసయ్యగారి సంతసమున కంతులేదు. భగవంతుని యనుగ్రహము సమగ్రముగా లభించినదని మించిన ఉత్సాహముచే నా కార్యమును ముగించుకొని బృందావనము జేరిరి.

అందు మెందుజూచిన డెందమున నందనందనుని సుందర చరణారవిందముల పొందిక చేత వందనీయమైన భాగవతబృందముచే వీనులకు విందుగా జేయు 'రాధేశ్యాం, రాధేశ్యాం' యను నవిరామముగా జేయు సంకీర్తన మాధుర్యధ్వనులు అమందానంద సందోహముల పరవశత్వమును జెందుచున్నవి. అహోరాత్రములు గోపికలుగూడి విహారముసల్పిన బృందావన విహారలీలా దర్శనముసు బొందిన మహాత్ముల పవిత్ర పాదపంకజములచే నంకితమై యమునాతటినీ తటమందలి వంశీవటమున కును పాపపుంజముల భంజించి హృదయమును రంజింప జేయు వని తకుంజములకును నంజలి ఘటించు యాత్రికబృందము చేత సందడిగొను బృందావన చందన సుగంధంబు నాఘ్రాణించి మైమఱపును జెందని వారుందురా! అట్టిమహా పవిత్ర క్షేత్ర మందు అసాధ్యమైన నిర్వికల్ప సమాధిని సాధించిన సాధు పుంగవులైన శ్రీ ఉడియాబాబాగారి ఆశ్రమమున గుహలో నుండి శ్రీరామశరణ్ గారు పురశ్చరణము జేయ ప్రారంభించిరి. పురశ్చరణ పూర్తియగులోపల వారికి రాధాకృష్ణ సందర్శన

భాగ్యంబు సమకూరె. మరియు ననేక మహాత్ముల సాంగత్యము కూడ లభించెను. అచ్చటనుండి వారు మహాపవిత్రమైన గోవర్ధనము వెళ్ళిరి.

అందును తీరములైన రాధాకృష్ణుల విహారవారముచే పవిత్రములుగా జేయబడిన నీరములచే పూరితమైన తాపభారమును పారద్రోలి కుసుమ సముదాయముచేత మనములను వశపరచుకొను కుసుమసరోవరముదగ్గర పురశ్చరణముపూర్తి జేసిరి. అచ్చటగూడ ఆనందపాథోధి చంద్రులైన రాధాకృష్ణచంద్రుల సాక్షాత్కారమును సాధించిరి. తరువాత కుంభమేలా జరుగుసమయమున హరిద్వారము వెళ్ళిరి.

అది నిజముగా ఆనందతీరము. భగీరథతపః ఫలభారము. సాధుసమావేశపూరము. స్వచ్ఛనిర్మలనీహారసంపూరితనీరము. యాత్రిక సందోహ సంతోషసంవాద కలవాద ఆమోద పరిపూర్ణాగారము. సాయంకాల గంగాసమార్చన సమాగత పుణ్యస్త్రీ సముదాయ సంపూర్ణతీరమునైన హరిద్వారము కలిలో నిజముగా పరమపద ద్వారమనుటకు సందియము లేదు. అచటి గంగాస్నానఘట్టముల సౌందర్యము వర్ణనాతీతము. చూచుచుండగనే కోపతాపముల నాపివేసి మనఃప్రసన్నత నొసగుచున్నవి. స్వచ్ఛస్ఫటికముల భంగి నిర్మలమై వేగముగా ప్రవహించు శీతలనీరముల నన్నిటిని త్రాగ వలయునని మనమున నౌత్సుక్యత నుద్భవించును. కాని ఆచలి బాధ సహింపరానిది.

హరిద్వారము అత్యంత శీతల ప్రదేశము. కుంభమేళా మహోత్సవము మాఘమాసమందు జరుగుటచే ఆశీతల

ప్రవాహము స్నానము జేయుట కెంతయు సహించరాని దై యుండును. తెల్లవారు ఝామున స్నానము జేసినచో శాస్త్రములు జెప్పు దేహాత్మల భేదము ప్రత్యక్ష ప్రమాణము కాగలదు. ఆ బాధను సహించి శ్రీరామశరణ్ గారచ్చట పురశ్చరణ సిద్ధివడసిరి. వారికి ప్రేమపాత్రులై లేజమున హిత హోత్రున కెనయైన శ్రీకరపాత్రశ్రీ స్వాములవారి దర్శన స్పర్శన పరిచయ భాగ్యములు లభించెను. అప్పమహాత్ముని భాషణంబులు జీవితమునకు భూషణము లయ్యెను. అనారోగ్యము సంభవించుటచే కుంభమేళలోనుండి తిరిగి బుద్దాం వచ్చిరి.

ఇట్లు మంత్ర సిద్ధినొంది పరిశుద్ధ హృదయముతో బ్రహ్మతేజోభివృద్ధి ఆననమందాసీనము కాగా ప్రతివారును వారి శ్రీపాదపద్మము లాశ్రయింపవలెనని యాతురత జెంది యుండిరి. ఆశ్రితులాశయము లనుబట్టి వారి శ్రద్ధాభక్తులననుసరించి దాని కనుగుణ్యముగా మంత్రదీక్ష నొసంగిరి. అనేక మంది యానందముతో వారి కాశ్రితులైరి. గుంటూరుజిల్లా యందును, కృష్ణాజిల్లాయందును వారి శిష్యులెక్కువగా నున్నారు. నెల్లూరు అనంతపురం, ఉభయ గోదావరుల యందును కర్నూలునందును, బెంగుళూరునను కొంతమంది అంతేవాసులున్నారు. ఆకర్షణీయమై ఆనందకరమైన వారి సదాచార, సచ్ఛీల, సద్భావ, సత్ప్రవచన సత్ప్రవర్తనల గుర్తించి వారి శిష్యబృందము అమందాభివృద్ధి జెందుచున్నది. అభిమానులెందరో వారిని గురుసన్నిభులుగా భావించుచున్నారు. సన్యాసాశ్రమును స్వీకరించిన స్వాములవార్లుగూడ వారియందు ఆదరాభిమానములు జూపుచున్నారు.

నామప్రచారము

శ్రీ సియారఘువరదాసుగారితో మైత్రి :

కలియుగమునందు నామావతారమే భగవదవతారము. 'కలౌ సంకీర్తనాన్ముక్తిః' యనుటచే కలిలో నామమే ప్రధాన సాధనము. నామసంకీర్తనకుగూడ ఆదర్శమైనవారును యనుభవముగలవారును జాల అవసరము. సంకీర్తన విధానమును అందలి అనుపయుక్త విషయ ముక్తమును, నామసంకీర్తన ప్రాధాన్య ప్రభావమును తెలిసిన ఉత్తమ వృత్తులవలననే అందలి అమృతరసము చిత్తమునకు హత్తుకొనిపోవును. అబోధకులకు సుబోధనలచే ప్రబోధము జేయు వివిధోపాయముల సరససంగీతమే ప్రధాన సాధనగా నూహింపబడుచున్నది. సరససంగీత అభంగ తరంగములం అంతరంగంబులజని ఎంతటి కాఠిన్య హృదయమునైనను గరగింపజేయును. అట్టి గాన మాధుర్యమునకు నామమును సోదర్యముగా జేసినచో భగవంతునియందు స్వాభావికమైన భక్తిజనించును. నామానురక్తియే భగవద్భక్తి.

ప్రస్తుతము అవధూతేంద్ర సరస్వతీ స్వాములవారు నామప్రచారాభివృద్ధికొరకు నురవడిగా పరుగిడుచున్నారు. వీరు జన్మించినది పశ్చిమ గోదావరిలోని అత్తిలి గ్రామము. తల్లిదండ్రులు వీరికి 'విశ్వేశ్వరరావు' అని నామకరణముగావించిరి. వీరికి 10, 12 సంవత్సరముల వయస్సు వచ్చుసరికి భక్తావతంసులైన వీరి తండ్రిగారు పరమపదించిరి. కొంతకాలము వీరు నాటకరంగములయందు చఖండ ప్రతిభను సంపాదించిరి తల్లి

స్వర్గసురాలైన తరువాత విరాగమందనురాగము జనింప బ్రహ్మచర్యమందు నిష్ఠాగరిష్ఠులై యోగిపుంగవ సముదాయ సంయోగమైన ప్రయాగకు వెళ్ళిరి. అచ్చట బ్రహ్మచారిగారి యాశ్రమములో కొంతకాలము సాధనచేసి అచ్చటనుండి అయోధ్యకు వెళ్ళిరి. అచ్చటనే వీరు మంత్రదీక్ష దీసికొని 'సియారఘువరదాసు' అని నామకరణములో వ్యవహరింప బడిరి. ఉత్తర దేశములోనే హిందూస్తానీ సంగీత మభ్యసించి ఆగానములో నామమును లీనము జేసిరి. ఆ నామగానామృతము వీనులవిందై అమితానందమును జెందించుచు అశేష జనానీకమును విశేషముగా నాకర్షించెను. వారు ఉత్తర దేశము నుండి ఆంధ్రకరుదెంచి మతాంధత్వము బంధురమై అందు కొన నామగాన సంజీవనీకరిణిచే మెఱుగైన సరణిజూపి ఆశ్రమవద్ద మతపాషండుల సంశయరోగములను సమూలముగా నాశనము జేసిరి.

శ్రీసియా రఘువరదాసుగారు శ్రీరామ శరణ్ గారికి అత్యంత సన్నిహితులు. వారి శరీరములు వేఱుగాని ఆత్మ ఒక్కటే. నామప్రచారమునకు వీరిద్దరు మూలకందములు. వీరిరువురిద్వారా నామప్రచారము విరివిగా జరిగినది. ఇద్దరు భావమున బాంధవ్యము గలిగియున్నారు. ఇద్దరిచిత్తములు నామాయత్తములు. ఇరివురి ఆశయములు నామపాశములచేత బాధింపబడి వాసిజెందినవి. ఇద్దరు నియమచయములలోను నిష్ఠాగరిష్ఠలలోను, భక్తిపూరిత భావంబులయందును, సత్ప్రమ స్వభావంబుల యందును, నిష్కించనత్వమునను ప్రజలకు బోధించు సాధనలయందును, నామప్రచారము విరివిగా జేయు

అవకాశముల నన్వేషించుటయందును ఏకమై ఆకారములు వేఱుగాని అంతరంగములు ఏకమునుగా నొక్కటియేనని పెక్కు భంగుల ప్రజలచేత ప్రశంసింపబడిరి. ఇద్దరు తమ తమ అనుయాయులనుగూడి యనేక ఏకాహములను, సప్తాహములను, సప్తసప్త సప్తాహములను జేసి ఆబాలగోపాలమును నామలోలురుగా జేసిరి. అంగముల రంగుల గంగాయమునాతరంగిణీ భంగుల అంతరంగమునుండి సుప్పొంగు నామప్రవాహము అంతర్వాహినియైన సరస్వతియై నామప్రయాగయనబడు నిమ్మహాను భావుల పవిత్రమైత్రి అశేష జనానీకమును పావనము జేయుచున్నది. శ్రీరఘువరదాసుగారి నామ గానమెంత శ్రావ్యమై మైమరపును గొలుపుచున్నదో శ్రీరామశరణ్ గారి నామమహిమనుగూర్చి చెప్పు ప్రవచనామృతముగూడ వారి గాన మాధుర్యమునకు సోదర్యమును గూర్చుచున్నది: శ్రావ్యగానమునను, భవ్యప్రవచనములోను ఇద్దరు సాటిలేని మేటి వీరులు. వారిద్దరి సాంగత్యము భక్తి ప్రేమల సంయోగమువలె అత్యంతానురక్తి గలిగియున్నది. నించుమించుగా నీ యాంధ్రప్రాంతమంతయు నామ ప్రచారముచే నవచైతన్యమును గలిగించిన మహానుభావులీ ఇరువురే. ఇద్దరును నామ ప్రచారమున కనువైన పుస్తకములను వ్రాసిరి. ఇద్దరును వివిధ రాగములయందు నామాధి దేవతకు ముత్యాల సరములోయన జక్కని స్వరములను గూర్చిరి. ఇద్దరును సుజనులను గూర్చి భజన సంఘంబులు స్థాపించి కలిపురుషునేపును రూపుమాపుచున్నారు. రఘువరదాసుగారు సన్న్యాసాశ్రమమును

స్వీకరించి ఆధ్యాత్మిక సరస్వతీ [illegible]
గూడ [illegible] [illegible] వాసినారు.

తులసి రామాయణ ప్రవచనము :

శ్రీ రామశరణ్ గారు హిందీభాషలో మంచి పరిచయము గలవారు. వారు అసహాయోద్యమములో పాల్గొనినపుడు హిందీని కొలదిగా నేర్చుకొనిరి. తరువాత ప్రాథమిక పుస్తకములను తెప్పించుకొని స్వయముగా నేర్చుకొనిరి. ఉత్తర ప్రదేశము వెళ్లుటచే సంభాషించుటయందు కొంత పరిచయము సంపాదించుకొనిరి. రామభక్త రత్నమని వాసికెక్కిన తులసీదాసుగారిచే వ్రాయబడిన రామచరిత మానసము భక్తి జ్ఞాన వైరాగ్యములలోని మర్మములను, నామాతిశయమును, ప్రేమాతిశయమును, వేద వేదాంతములలోని తారకమైన సారమును భారముగా లేక సామాన్యులకైనను కూర్చి తీపి[illegible] చవికెక్కించి చేతమును పూతముగా జేయుట కనుపైన దనరుచున్నది. అది హిందీభాషలో నొక యవధి భాషలో రచింపబడియున్నది. అనగా ప్రాచీనకాలమందు అయోధ్యలో మాట్లాడు గ్రామ్యభాష. హిందీభాషా వేత్తలకైనను నయ్యుత్తము రచన చిత్తమునకు శీఘ్రముగా హత్తుకొనదు. శ్రీ హనుమాన్ ప్రసాద్ పోద్దారుగారు దానికి హిందీలో వ్యాఖ్యానము వ్రాసిరి. చాలామంది దాని నాధారముగనే పురాణ ప్రవచనము చేయుదురు. కాని శ్రీ రామశరణ్ గారికి గ్రంథము కరతలామలకము. వారు వ్యాఖ్యానములలో లేని విశేషార్థములను తెలుపుచున్నారు. ఒక్కొక్కచోట యనేకార్థముల

విపులీకరించి ఒక్కొ వాక్యానికే గంటలకొలది చెప్పుచున్నారు. ఆ యప్రతిమ ప్రభావ విశేషము జూడ [illegible] శ్రీరామశరణ్ గా బుద్ధదేవుడేమోయని మనమున [illegible] దోచుచున్నది. అందరి కవిగారి సుందరమైన భావములు వారి వ్యాఖ్యానములో సుద్దేశ్యము రామతత్త్వరహస్య విజ్ఞానము, భక్త [illegible] వేదాల పరిత్రాణ హృదయము, వినయ విధేయతలు, సగుణ నిర్గుణ నామ సమన్వయము జూడ నవి అన్నియు శ్రీరామశరణ్ గారి వ్యక్తిత్వమందే వ్యక్తమగుచున్నవి. ఇవి వారి భావము లేకమగుటచే వీరు రామాయణము [illegible] జెప్పు నప్పుడు మృదుమధుర వాక్కులద్వారా పొంగిపొరలివచ్చు స్వాభావికమైన మధురరస ప్రవాహ ప్రభావాతిశయము శ్రోతలు పరవశంబుచే స్రుక్కి సోలునట్లు చేయుచున్నది. దక్షిణ భారత దేశమంతా ఈ గ్రంథమును [illegible] [illegible] నాన్నారు. అంతేమ విశేషించి [illegible] లను బ్రహ్మమైన అనుభవ మున్నగాని వ్యక్త [illegible] వీలుగాదు.

శ్రీరామశరణ్ గారు అన్నివిధముల యున్నత భావము లను [illegible] మన్నన నందుచున్నారు. 1951 వ సంవ త్సరములో ఆయన యుపాధ్యాయ పదవిని వదలి పూర్తిగా ప్రవచనములతోనే కాలక్షేపము జేయుచున్నారు. [illegible] శృంగేరి మఠమునందు శ్రీ విద్యాశంకర భారతీస్వాముల వారి సమక్షమున జెప్పినారు. బాపట్ల ఆ_జనేయ [illegible] [illegible] తాపూరు, తుంగలవారిపాలెంలోను [illegible]

వరి జిల్లాలో పలుచోట్లను ఇమ్మహాగ్రంథ ప్రవచనము జెప్పి శ్రోతల నమృత ప్రవాహమున ముంచివేసిరి.

వీరి తులసీరామాయణ ప్రవచన సందర్భమున నొక విచిత్ర ఘట్టము కలదు. వీరొకసారి బాపట్లలోని ఆంజనేయ దేవాలయమున భానువారసంకీర్తన జరుగుచుండ అచ్చటకు వచ్చిరి. ఆ సంకీర్తన సభ్యులు నామసంకీర్తన ప్రాముఖ్యమునుగూర్చి చెప్పుమని శ్రీరామశరణ్ గారిని కోరిరి. వారు తులసీరామాయణ మందలి నామవందనమునగల "వంద ఉ నామరామ రఘువరకో, హేతుకృశాను భాను హిమకరకో, విధి హరిహరమయ వేదప్రాణసో, అగుణ అనూపమ గుణనిధానసో" అను చౌపాయీని ఒక గంటసేపు ఉపన్యసించిరి. అచ్చట సంఘ సభ్యురాండ్రలో వల్లూరి రాజమ్మగారిట్లనిరి: "బాబుగారు! మీ వలన తులసీరామాయణము వినవలయునని యున్నది. శ్రీరామశరణ్ గారు వల్లెయనిరి. ఆమె చక్కగా హిందీచదివినది. గీర్వాణాంధ్రములయందును ప్రవేశము గలదు. చక్కగ జానలందఱకును పురాణప్రవచనమును జేయుచుండును. శ్రీరామశరణ్ గారు ఆమె ఎప్పుడో పిలువగలదనుకొనిరి. కాని వారము రోజుల లోనే ముహూర్తమును బెట్టి ప్రవచనమున కాహ్వానించెను. శ్రీరామశరణ్ గారప్పటికి రెండో మూడో ఘట్టములుదప్ప మిగిలిన రామాయణమును చదువనేచదువలేదు. శ్రోతలందఱును హిందీ భాషా కోవిదులే. ప్రవచన మొనర్చుటెట్లు? ఎట్లో సంస్కృతమునయున్న మొదటి శ్లోకములను రెండు దినములు ప్రవచించెను. మూడవ దినమున శ్రీరామశరణ్

మందిరమున శ్రీరాముని యెదుట గూర్చుండి యిట్లు ప్రార్థించెను. "స్వామీ? నేను అభిమానమునకు పురాణమును ప్రవచింప దొరకొంటిని నాకీ భాష క్రొత్త. నీవు తులసీదాసు హృదయమునుండి కథను బలికించితివి. ఇప్పుడు మీరిద్దరును నా హృదయమునుండి రామగాథను బలికింప వలయును. రాముడు నవ్వినట్లాయెను. అధైర్యముతో అవధిభాషలో ప్రవచనమును ప్రారంభించెను. దాని కొన్ని ఘట్టముల నెట్లు బలుకగలిగెనో శ్రీరామశరణ్ గారికే తెలియును. ఆ ఉపాధి ద్వారా ఎన్నో విషయములను జనరంజకముగను. సభలోని హిందీ పండితులచ్చెరు వొందునట్లుగను శ్రీరామచంద్ర మూర్తి పలికించి తన భక్తరక్షణ బిరుదును గాపాడుకొనెను.

ఈ గ్రంథమంతయు నామసుమ సుగంధముచే బంధురమైయున్నది. నామమునకు సాటియైన నియమము లేదనియు అదియే ప్రేమస్వరూపుడైన రామచంద్రుని పరంధామమునకు జేర్చు సాధనశ్రేష్ఠమనియు, విశేషించి కలికాలమందు నామము లేని తక్కిన సాధనలు పరంధామనిరోధకంబులై, బాధాసహితములై, శోధారహితములై, మేధావిగాహనంబులు గాక అగాధపాథోధిం బడద్రోసి మాధవుని జేరు విధిని నరయనేరక పలువిధములైన పథముల ద్రిప్పి నిహపరముల దూరము జేయుచున్నవి. కావున ప్రజలందరు నామామృతరసమును నిరంతరము పానము జేయవలెనని ఈ గ్రంథమునందు సుందరముగా బొందుపరచియున్నది. శ్రీరామశరణ్ గారి రచనయందలి రసమును స్రవింపు ఘట్టముల ప్రవచనము చేత నామప్రభావ ప్రచార ప్రబోధమును ప్రకృష్టముగా జేయుచున్నారు.

కథాసంకీర్తనము :

కథాసంకీర్తన మధురకథా సుధారసముల నిధి. అది పానము [illegible] దగినయంతటిది. తలచినకొలది అమృతము స్రవించు చుండును. [illegible] భక్తి ప్రేమలచే నిండిన విశిష్టమైన [illegible] హృదయములను [illegible] కదలించుచుండును. [illegible] [illegible] కీర్తనమైన భాగము [illegible] సంకీర్తన [illegible] ప్రజలచేత సంకీర్తన జేయిం చుటకు కథామాధుర్య రసముతో శ్రోతల శ్రోత్రముల పోషింప జేయు గాయకుడే కథాసంకీర్తనకుడు మేధావుల ప్రధానమైన [illegible] కథకుడు ధూర్తుడుగాక సత్ప్రవర్తనలనొప్పి యుండ [illegible] సమయస్ఫూర్తిమైన సూక్తులచే గీర్తనీయుడై [illegible] భావమందు బూర్తిగా లీనమగుచు మూర్తీభవిం చిన కథానాయకునిగా గీర్తింపబడవలెను. మరియు శ్రుతికి [illegible] సొంపైన కంఠస్వరమును, మనస్సును [illegible] జేయు తాళవాయిద్య లయాదులును, అంతరంగమునందు భావతరంగముల బెనంగి [illegible] జేయు నృత్యభంగిమల [illegible] మనమున నాటుకొనుచు [illegible] [illegible] తియ్యని మాటలును, హృదయ [illegible] శరీరమును మఱపించి పరవశంబు నొందించు [illegible] భావంబులును గలిగి అవర్ణనీయమై [illegible] కథాసంకీర్తన వైభవ [illegible] గోచరము.

ఇట్టి కథాసంకీర్తన విశేషములన్నియు శ్రీరామ కిరణోజ్జ్వలముగ రాణించుచున్నవి. కాళ్లకు గజ్జెలుగట్టి చేత చిటికెలు ధరించి బంగారుచాయల రంగారు శరీరము పై పట్టువస్త్రముగట్టి రామనామ కంచుకము ధరించి రామనామాంబరమును నడుమునకు బిగించి చిఱుగవ్వ చిందులాడుచు మోమునందు వేణుపత్రాకారమున తిరునామము తీర్చిదిద్ది, మధురమైన కంఠస్వరము శ్రుతిలో సోయగముగా గూర్చి, చరితము శ్రీరామునియందు చేర్చి, వీనులకు విందుగా చిందులు ద్రొక్కుచు, పరవశత్వ మధురసములను బరువుగ తెల్పుచు కరములు సాచి రామారామాయని భక్తితో కీర్తించు ప్రేమ విహ్వలమధుర భావములు అభివర్ణించుచు రామ చంద్రుని రాకకై అధీనమైన యారాటముచే తల్లడిల్లు శబరి సాటియైన విరహావేదనలు వెదజల్లు హరి కథాసంకీర్తనము, మృదుమధురములై తేనెలొలుకు చిలుక పలుకుల వీనుల అమృతరసము సోనలు దొప్పలై యుప్పతిగొను మధుర కథా ప్రవాహమునందు మగ్నమైనవారికి ప్రపంచమర్మమై తను రక్త సన్యాసముల నవలంబించుటచే అపార్థము జేసికొని అనర్థ ములను బొందిన వ్యక్తులకు పరమార్థమునకు పావనత్వమైన నారాయణ తీర్థుల యథార్థ కృష్ణలీలాగమములు అతుల వీక్షించి ఆ మహాత్మ వేషమున భారము ప్రజల హృద యము నందు ప్రకోపింపజేసి ప్రఖ్యాతి నారాయణ తీర్థ కేవని తీర్థుని మధుర కథాతీర్థము నందించు నారాయణ తీర్థ కథా సంకీర్తనము, హృదయమును రంజించు మధుర మైన ప్రేమప్రవాహముల పరవశంబు నురవడచే తనువు

మహా పవిత్రురాలై విదురాణి వెన్నున కిచ్చు ఆతిథ్య విశేషం బుచే అశేష జనానీకమును హద్దుమీరిన శుద్ధ సాత్త్విక ప్రేమ ప్రవాహంబుల ముంచి అలౌకికానందమును కలుగజేయు భక్త విదురాణి కథా సంకీర్తన విశేషంబులు, గోపన్న సదన కసాయిబా, భక్త ధనుర్దాసు, మీరాబాయి, నామదేవ ముఖ్యులైనవారి మధురకథా సుధారసంబుల హృదయమును కదలించు శ్రీరామశరణ్ గారి కథాసంకీర్తనలు తథ్యములై, హృద్యములై, అమృతములై, ఆనందములై యున్నవి. కథా సంకీర్తనద్వారా సదాచారము, సత్ప్రవర్తన, సత్సాధనయే గాక నామ ప్రచారమును విరివిగా జేయుచున్నారు. నామము జపించుచు నందలి విశేషమును తెల్పుచున్నారు.

ఉపన్యాసము :

మధురరసముచే పొదుగబడిన హృదయమునకు ముదము గూర్చు మృదుమధుర పదముల సరమే ఉపన్యాసము. అదియు సశాస్త్రీయముగాను సర్వవర్ణాశ్రమ సంప్రదాయ సముదాయమునకు సమంజసముగాను సమన్వయముగను అవలంభించుట కనువుగాను అందరకు సులభముగా నర్థమగు నట్లుగాను, ఆచరించుట కాతురత జెందించునట్లుగాను, మృదు మధురములైన మాటలచే మనమున కెక్కించునట్లుగాను నున్నచో సంపూర్ణసాఫల్యము జెందును.

శ్రీరామ శరణ్ గారి మాటలు రతనపు మూటలు. తేనెలనిండిన దొనెలు. చిలుక పలుకులకు తళుకులు. మధురరస ముల పెన్నిధులు. ప్రేమమయధామములు. తొలుత

భగవన్నామముతో ప్రారంభము జేసి ప్రజలనందరితో నామ మును జేయించి ఏ శుభకార్యారంభమైనను నామముతో ప్రారంభము జేయు నియమము నుపదేశింతురు. వారిచ్చు నుపన్యాసము వీనుల విందుగా నుండును. చూడచక్కని సుందరమైన ముఖమును, తేనెలొలుకు తియ్యని మాటలును, తేట తెల్లముగా జెప్పు నేర్పును నిరాడంబరమును ప్రతివాని మనస్సును యాకర్షింప జేయుచున్నవి. పలు చోట్ల వారియుపన్యాసములు ప్రశంసనీయములై యున్నవి. నామవందన మాయనకువిందు. నామ ప్రభావమును గూర్చి చెప్పుటకు వారిని మించిన వారెవ్వండరని యెంచవచ్చును.

కంతేరులో వారు జెప్పినయుపన్యాసము మఱపురానిది. సంకీర్తన, విగ్రహారాధనకు విరుద్ధముగా నుండెడు యాగ్రామ స్థులు వీరి యుపన్యాసమును విని ముగ్ధులై సంశయదగ్ధులై భక్తియందనురక్తిజెంది నామగానము ముక్తికి సోపానమని అహర్నిశలు నామమునే ప్రేమతో జేయుచున్నారు. మరియు వీరి ఉపన్యాసములచే నాకర్షింపబడి దురాచారులు సదాచార మున వన్నెకెక్కిన పుణ్యపురుషులై యత్నమున సానబట్టిన రత్నములవలె సాధకరత్నములై ఆధ్యాత్మిక రంగమందు ప్రకాశించుచున్నారు. మరియు దేవుడు లేడను నాస్తికు లెందరో ఆస్తికులై వీరికి ఆశ్రితులైరి.

కృష్ణాజిల్లాలోని వేకనూరు గ్రామమందు నామ సప్తా హము జరుప కొందరు మతపాషండులు నామావహేళనము జేయుచు రామనామము వలన ముక్తి లేదనగా దానినిసహించ

లేక, "రామేతి వర్ణ ద్వయమాదరేణ సదా స్మరన్ ముక్తిముపైతి జంతుః" రామయను రెండక్షరముల నాదరముతో సదా స్మరించిన ముక్తిని బొందుదురనియు, రామ నామము లేనిచో ప్రపంచమే లేదు. 'రామనామ సముత్పన్నః ప్రణవో మోక్షదాయకః' అని మోక్షమునిచ్చు ప్రణవము కూడ రామ నామమునుండి వచ్చినదనియు, సప్తకోటి మహామంత్రాః చిత్త విభ్రమకారకాః ఏక ఏవ పరో మంత్రః రామ ఇత్యక్షర ద్వయం' 7కోట్ల మహామంత్రములలో రామమంత్రమే అత్యుత్తమమైనదనియు నామము లేని సాధన లేదనియు. అన్ని సాధనల యందును హారమునందు సూత్రమువలె నామమాధారమై యున్నదనియు, సర్వవర్ణాశ్రమ, మత, సంప్రదాయముల వారికి నామమే శరణ్యమనియు కలికాలమందు నామావతారమే భగవంతుడనియు, నామమే అంతఃకరణమందలి అనాదిసంచిత ప్రారబ్ధకర్మసందోహముల భస్మంబు జేయు సమర్థసాధనమనియు, సగుణనిర్గుణ సంసిద్ధికి నామమే తథ్యమైన సాధనమనియు, శాక్త, శైవ, గాణాపత్య సౌర, వైష్ణవుల మతములకు నామమే మూలాధారమనియు, భగవంతునికిని భగవన్నామమునకును భేదము లేదనియు, భగవంతునికంటె భగవన్నామమే గొప్పదనియు. 'యథా వటబీజస్థః ప్రాకృతశ్చ మహాద్రుమః తథైవ రామబీజస్థం జగదేతచ్చరాచరమ్' చిన్న మఱ్ఱివిత్తనమందు మహోన్నతమై వ్యాపించు గొప్ప మఱ్ఱిచెట్టు ఇమిడియున్నట్లు రామనామమను నక్షరద్వయములోనే ఈ ప్రపంచమంతయు ఇమిడియున్నది యని సశాస్త్రీయముగా సోదాహరణము

తెప్పి ర్యోనిచ్చి రామనామమాహాత్మ్యరాసియం దోలలాడి, మైమఱపును జెంది విజృంభించి పరవశత్వపు పురవళ్లచే శరీర మెత్తబాఱ, హృదయమున మట్టాతలలో కదలిపోవ. సూర్య రస్మి సోకుటచే రక్తోత్పలము తాళలేక విచ్చుచున్నదోయన ఎఱ్ఱని నేత్రములనుండి వేడినీరు కాలువలై గార, అసహ్యమైన నామహావహేళన హృదయమును దహింపజేయుచు ముఖ చంద్రుని అరుణబింబముగా జేయు, ముఖనామమయమూర్తి మైన ఆంజనేయునతులయావేశ మోయనునట్లుశరీరమునుకంపింప జేయు తేజోవిశేషము అనుకూలుర కుత్సాహంబును, అనను కూలురకు భయంబును గలిగించుచు తేజిపాటజూడ నలవిగాని తేజఃపుంజములు విరాజిల్లుచు ఆవేదనచే, నావేశముచే, నాగ్ర హముచే నాశ్చర్యమునుగొలుపుచు రామనామ ప్రవచనామృత వెల్లువలో నెల్లవారిని తల్లడిల్లజేయు తెల్లబోయిన వారియుల్ల ములను పల్లవింపజేసి సంశయ సందేహములను సంకుచములను సమూలముగా సమయింపజేసి వందనీయమైన రామనామ మును నిందించి నంచులకు అమందపశ్చాత్తాపముల సందతి పొందముల జెందింపజేసి అంచితమైన రామమూర్తియని పేరుగాంచిన శ్రీరామశరణ్ గారి ఉపన్యాసముల వైఖరి నూహించుటకైనను శక్యముగాదు.

ఆంధ్రప్రదేశమందలి వార్షికోత్సవము లన్నిటియందును శ్రీరామశరణ్ గారి నామప్రభావ ప్రవచనము వీనులకు విందుగా వినిపించుచునేయున్నది. అనేక ఆధ్యాత్మిక మాస పత్రికలందు నామ వందనమునుగూర్చి శాస్త్రీయ ఉదాహరణ

ములద్వారా విపులముగా ప్రచారమును జేయుచున్నారు. మరియు లౌకిక, తార్కిక వైయాకరణ శిరోమణుల సభల యందు అనేక శాస్త్రముల నామప్రభావ ప్రాముఖ్యమును విస్మయముగా విశదీకరించుచున్నారు. ఆంధ్రప్రదేశమందంతటను వీరు నామ ప్రచారమును జేయుచున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలోని కాకుల ఇల్లిందలపఱ్ఱులో సప్తసప్తాహములు ఈయన ఆధ్వర్యము క్రిందనే జరిగినవి. అందు తులసీరామాయణ ప్రవచనము, కథాసంకీర్తనలు, ఉపన్యాసముల ద్వారా నామ ప్రభావ ప్రబోధ ప్రచారమును ప్రకృష్టముగా జేసిరి. మరియు నత్తారామేశ్వరమందు సప్త సప్త సప్తాహములు జేయించిరి. అందు కథాసంకీర్తన పురాణ నామ ప్రవచనములు విరివిగా జరిగినవి. అచ్చట నారాయణ స్వామియను వ్యక్తికి హరేరాం దక్షనిచ్చిరి. ఆయన హరేరాం బాబాయని పేరుతో పైన చెప్పబడిన కార్యములకు ముఖ్య కర్తయై చుట్టుప్రక్కల గ్రామముల యందును ముఖ్యముగా కవిటంలో 1008 రోజులు అఖండ హరేర్నామము అమ్ముప్రహ తృవి ఆధ్వర్యము క్రిందనే జరుగుచున్నది. మరల కాకులు ఇల్లిందలపఱ్ఱులో ద్వాదశవార్షిక హరినామ సంకీర్తన యాగము జరుగనున్నది. ఆ చుట్టుప్రక్కల గ్రామములయందు నవచైతన్యమును గలిగించి ప్రజలను ఆధ్యాత్మికానందమున ముంచి వేయుచున్నారు.

రామకోటి శ్రీరామశరణ్ గారికి సాటిలేని ప్రీతిగల సాధన. వారు 2 కోట్లకు పైగా రామనామమును వ్రాసిరి. వారి

శిష్యులకును, అభిమానులకును రామకోటి ప్రభావమును జెప్పి వ్రాయించుచున్నారు. రామకోటి కఠినమైన నియమములు లేనిది. తీరిన సమయములలో వ్రాసికొనవచ్చును. మనస్సును భగవంతుని యందు త్వరగా లీనము జేయును. సర్వవర్ణముల వారికినిది సాటిలేని మేటిసాధన. చదువురాని వారికిగూడ వారు చక్కని సాధన నేర్పఱచిరి.

1946 వ సంవత్సరమునుండి వారు రామనామ తండుల భోజనమును భుజించుచున్నారు. ఊరకనే కూర్చుండు తీరిక సమయములయందు శ్రీరామ యని నెయ్యమును ఒక్కొక్క బియ్యపుగింజ నేరుచు ప్రోగుజేసిన రామనామ బియ్యమును భుజించుట రామనామము ప్రచారము జేయుటకు ప్రణాళిక యనియే చెప్పవచ్చును. చాలమంది భక్తశిఖామణులు గురు సేవలో నిమగ్నులై నీ బియ్యమును సేకరించుచున్నారు. ఇంకను రామనామాంబరములద్వారా శ్రీరామశరణ్ గారు నామప్రచారమును జేయుచున్నారు. నామప్రభావము నేకచోట్ల నద్భుతముగా జెప్పి 'రామనామ ప్రచారకరత్నము' యని పేరు గాంచిరి.

రామనామము బియ్యముతో వండిన యన్నమును దినుటకు వారు గారణమిట్లు చెప్పుచుందురు: 'నేను కంటితో రాముని, రామభక్తులను, రామనామమును, జగమును సీతా రామమయముగ జూచుచున్నాను. చెవులతో రామచరిత్రనే, రామనామమునే వినుచుందును. నోటితో రామనామమునే పలుకుచుందును. దానినిగూర్చి చెప్పుచుందును. ముక్క-

నాల్కపైన రామనామ జపమొనర్చుచుండును. చేతులతో రామనామమును రామకథను వ్రాయుచుండును. కాళ్లతో రామభక్తుల కడకును. రామాలయముల కడకును బోవుచుండును. మనస్సుతో రామరూపధ్యానమును జేయుచుండును. ఇక మిగిలిన దీపాంచభౌతిక శరీరము. అనగా అన్నమయకోశము. ఇది అన్నమున బెరుగును. ఆ అన్నమును మన్నన రామనామ మయ మొనర్చిన దానితో చేర్చబడిన దీ దేహమును నా నామమయమే కాగలదు. అప్పుడు నేనీ పాంచభౌతిక దేహముతో గూడ రాముడ నేకాగలను. 'అంతా రామమయం ఈ జగమంతా రామమయం కాగలదు. నేను రామనామ సాగరమున నుండును. రామనామముతో బుట్టితిని. రామనామముతో బెరుగుదును రామనామముతో జచ్చెదను.

మహాత్ముల సాంగత్య పరిచయములు

శ్రీ 108 ప్రభుదత్త బ్రహ్మచారిగారు ప్రయాగవాస్తవ్యులు. వీరి నపరవ్యాసమహర్షి యనియే చెప్పవచ్చును. బ్రహ్మచర్యమునందు శుకమహర్షి కెనయైనవారు. పరమ తపోనిష్ఠాగరిష్ఠులు. బ్రహ్మతేజోవిరాజసంపన్నులు. మునిజనావతంసులు 'శ్రీకృష్ణగోవింద హరేమురారే హేనాథనారాయణవాసుదేవ' యను పవిత్రనామమునే యుచ్చరింపనుగాని ఇతరమాటలేమియు మాట్లాడరు. బ్రహ్మచర్యము నవలంబించి మౌనములో పూర్వకాలమునందు ఋషులు తపస్సుచేయుదురను పురాణోక్తమైన విషయమును నేడు వారు మనకు ప్రత్యక్షప్రమాణముగా జూపించుచున్నారు. త్రివేణిస్నానము, ఉదయము 8 గంటలనుండి సాయంత్రము 4 గంటలవరకు జపధ్యాన పూజాదిక అనుష్ఠానము, పురాణప్రవచనము రాత్రి భజన ఇది వారి దినచర్య. గంగయొడ్డున ఝూసీలో (ప్రతిష్ఠానపురము) వారి ఆశ్రమముకలదు. వారనుష్ఠానమును, జేసికొను భవనము వేరు. పురాణశ్రవణసదనము వేరు. ఆశ్రమములో సంస్కృతపాఠశాలకలదు. అందు సంస్కృతము నుచితముగా జెప్పి పరీక్షలకు బంపుదురు షుమారు 50 మంది విద్యార్థులుందురు. ఇంకను ఆశ్రమ కార్యకర్తలు ఏబదిమంది యుందురు. భోజనశాల వేరుగాగలదు. ఎవరైన అతిథి అభ్యాగతులువచ్చిన భోజనవసతికలదు. ఇవిగాక ప్రత్యేకముగా సంకీర్తనమందిరమను గొప్ప భవనముకలదు. అందు

ఓగలు అఖండనామము చేయుబడును. సంస్కృతమును నేర్చు కొను విద్యార్థులు పాళీలుగా నామము చేయుదురు. ఆశ్రమ ములో మంచి పండితులు గలరు. వారు బ్రహ్మచారిగారు వ్రాసిన హిందీలోని 'భాగవతచరిత్' యను గ్రంథమును నిత్యము పురాణ ప్రవచనము జేయుదురు.

బ్రహ్మచారిగారు హిందీలో గొప్పకవి. వారు భాగవత మును హిందీలో వ్రాసిరి. అదియు బ్రజ భాషలోయున్నది. అందు పద్యములు (హిందీపద్యములు) గానము చేయుట కనుకూలములై మధుర రసోపేతములై యున్నవి. ఇదియే గాక బ్రహ్మచారిగారు బదరీనాథ్ దర్శన్, మహాత్మాకర్ణ, భక్తమీరాబాయి మొదలయిన గద్య గ్రంథములను వ్రాసిరి. వారి గ్రంథములలో శ్రీచైతన్యచరితావళి యను 5 సంపుట ముల గ్రంథము మహత్తరమైనది. భావబంధురమై మధుర భాషాయుక్తమై కావ్యముగా భక్తియుక్తముగా నుండును.

1941 లో విరాటసంకీర్తన మహాయజ్ఞము జేసినపుడు శ్రీరామశరణ్ గారికి బ్రహ్మచారిగారితో బరిచయ మేర్ప డెను. ఆసంకీర్తన మహాయజ్ఞమందు శ్రీరామశరణ్ గారు సంకీ ర్తన జేయుటయేగాక హిందీలో భక్తినిగూర్చి చక్కని ప్రవ చనమును జేసిరి. అది విని బ్రహ్మచారిగారు చాలా సంతోష పడిరి. వారు నరసయ్యగారిని సమీపమున గూర్చుండబెట్టు కొని వారి విషయములు సంపూర్ణముగా దెలిసికొనిరి. వారి దినచర్యనుగూర్చి చాల సంతోషపడిరి. నరసయ్యగారి జీవితా శయము వారి కెంతయు అనుకూలముగానుండెను. తాను

వ్రాసిన చైతన్యచరితావళి 5 భాగములను తెలుగున ననువ దించుట కనుజ్ఞనిచ్చిరి. మహాభాగ్యమని నరసయ్యగారు వానిని తెలుగులోని కనువదించిరి. అందలి సుందరభాష మధురమైన భావములును, స్వాభావికమైన శైలియు ననువాదమువలెగాక స్వీయముగా వ్రాయబడిన గ్రంథమువలెయున్నది. చైతన్య చరిత్ర ప్రేమ భక్తియుక్తమైన గ్రంథము. చైతన్యమహాప్రభుని అసాధారణమైన లీలావిశేషములును 'విరహాభక్తి యుత్కృష్ట మును' హాస్యమును కలిగించు చిన్నతనపు చిలిపిచేష్టలును నామసంకీర్తనయందలి మక్కువయు గీర్తనీయములై యున్నవి. భక్త మహాశయులందరకు నది హృదయమున కెంతయు ముదము గూర్చుచున్నది. భక్తిభావంబుల వెదజల్లు నమ్మహ నీయుని దివ్యచరిత్ర వందనీయమై శ్లాఘనీయమై అవశ్యపఠ నీయమై యున్నది.

ఆంధ్ర ప్రాంతమునకు శ్రీ బ్రహ్మచారిగారెన్నిసారో పర్యాయములు వచ్చిరి. ముందుగా గుంటూరులోని రామ నామ క్షేత్రమునకు బ్రహ్మచారిగారిని దీసికొని వచ్చిరి. అప్పటనుండి వారు బుద్ధాం నర్సదాసుగారింటికి వచ్చిరి. బుద్ధాం దేవాలయములోని రమాచ్యుతుల పాలరాతి విగ్ర హము లా మహనీయునిచేత నియ్యబడినవే. ఉత్తరప్రదేశము వెళ్లినపుడు నర్సయ్యగారు వారాశ్రమమందు రెండు మూడు రోజులుండి వచ్చుచుండుటచే పరిచయము ఘనిష్ఠమయ్యెను. బ్రహ్మచారిగారు భాగవత చరితలోని భక్తులను వివరిం రించుచు భాగవతీకథా యను పేరుతో (భాగవతదర్శనము)

108 గ్రంథములు వ్రాయుచున్నారు. అందు షుమారు 60 గ్రంథములు పూర్తియైనవి. భారత, భాగవత, రామాయణాదులలోని విశేషములేగాక 18 పురాణముల యందును ఉపనిషత్తుల, సంహింతల యందలి విశేషముల నన్నిటిని క్రోడీకరించి సందర్భానుసారముగా నీ భాగవతీకథయందు సొంపుగానింపుచున్నారు. వారు 18 పురాణములను స్వయముగా జదువుకొనుటయేగాక అనేక పర్యాయములు పండితుల ద్వారా విని వానిలోని సారమును తోరముగా దెలిసికొనిరి. ఆధ్యాత్మిక సంస్థయందటువంటి యుత్తమగ్రంథ మింతవరకు వెలువడలేదు ఆ గ్రంథమనేక మహాపండితులచే బ్రశంసింప బడుచున్నది. భారతీయ సంస్కృతికీ, సభ్యతకు, భక్తిభావములకు, జ్ఞానమార్గమునకు సత్ప్రవర్తనలకు సత్యాన్వేషణమునకు సత్కథలకు సముయానుకూలములైన సందర్భమందందలి చక్కని ధర్మోపదేశములకు సంశయరహితములకు వైరాగ్య ప్రబోధకమునకు నెంతయో అనుగుణ్యమై తనరారుచున్నది. అది ఒక అమృతధారయనియే చెప్పవలెను. వానిని జదువ ప్రారంభించినవాడు పూర్తిజేయకుండ వదలలేడు. చదివిన కొలది మనస్సు నాకర్షించును. అనగా మధుర రసప్రవాహ భరితమైన చరితమైయున్నది. దానిని వారు ఇంచుమించుగా నుత్తర దేశమంతటను మాసపత్రికగా బెట్టి ప్రచారము జేయుచున్నారు. దక్షిణ ప్రాంతమందుగూడ దానిని ప్రచారము జేయవలయునని వారియూహ. దానికి అనుకూలమైన వ్యక్తి. నరసయ్యగారని వారు తలంచి వారిచేత నాగ్రంథమును యనువదించుట కాదేశించిరి.

శ్రీ రామశరణ్ గారుకూడ ఆ గ్రంథము నత్యంతాను
...తో ననువదించుచున్నారు. సుమారు ఇప్పటికి 48 భాగ
అనువాదమును జేసిరి. అనువాదమైనను దానిశోభ ఇనుమ
...డి. నరసయ్యగారి శైలి మాలికమును మఱపించినది.
...ము మృదుమధురముగా నుండును. భాషామాధుర్యము
..., భావమాధుర్యము కేతను చదివినకొలది చదువవలయు
కోరిక జనించును. ప్రస్తుతము తెలుగులో సర్వసౌలభ్య
ఉత్తమ గ్రంథమదియనియే చెప్పవచ్చును. నరసయ్య
కూడ ఆభాగముల నన్నిటి నాక్షేపర్యాయము ముద్రించు
శక్తిజాలక ఒక్కొక్కటిగా ముద్రించుచున్నారు. వారు
...వత గ్రంథమాల' యని పేరుతో నొక సంస్థను స్థాపించి
...కు మహారాజపోషకులు, రాజపోషకులు, సభ్యులు నని
...రులుగా విభజించి ఆ ద్రవ్యసహాయమున ముద్రించు
...న్నారు. ఇప్పటికి 14 భాగములు ముద్రితములైనవి. చదువు
...కు వారిసంఖ్య పెరిగినకొలది తక్కిన భాగములు
...రలో ముద్రితములగును. వందరూపాయీలు గట్టిన వారికి
...ద్రితమైన ప్రతి పుస్తకము ఉచితముగా పంపబడును.
...స్యులకు నెల 1కి రూ. 2-00 లు పంపినచో ఒక పుస్తకము
...పబడును. ఒకేసారి కొనుశక్తి లేనివారికిది ఎంతయు సుభ
...ఁగా యుండును కలికాల ప్రాధాన్యతచే సద్గ్రంథములంతగా
...చారము కావు. భాషావిహీనమై భావవిహీనమైన కట్టు
...థలును, అధఃపతనమును కలిగించు నవల లెన్నియో ప్రచా
...ములోనికి వచ్చినవి.

మట్టిపూడిలో హరేనామ సప్తసప్తాహము అఖండ వైభవముగా జరిగెను. దానికి వీరయ్యగారు ప్రధాన కార్య కర్తలైయుండిరి. పేదలకు విందు జేయుచు హృదయమునకు ముదముగూర్చు సంకీర్తన బృందములెన్నియో అఖండానంద సందోహముల నందు పాల్గొనినవి. శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వాములవారు శ్రీరామశరణ్ గారు యాజమాన్యము వహించి తమ శిష్య సమూహములతో సమ్మహోత్సవము వైభవో పేతముగా జరిపించిరి. ఆ పవిత్రమైన నామ సంకీర్తనోత్సవము నందు శ్రీ 108 బ్రహ్మచారిగారుకూడ ఆహ్వానింపబడిరి. ఆ సమయములో వీరి ప్రాంతమందలి చాలా గ్రామముల కాహ్వానింపబడిరి. ఎచ్చటికి బోయినను నరసయ్యగారు కథా సంకీర్తన జేసినారనియు, ఉపన్యాసములు జెప్పినారనియు, పురాణములు జెప్పినారనియు వినియుండుటచే ఆసప్తసప్తాహ మహోత్సవ సందర్భమందు నరసయ్యగారికి 'మహామండలేశ్వర్' యను బిరుదునిచ్చిరి. ఈ ప్రాంతమంతయు నామ ప్రచారము విరివిగా జేయుటకు ఎంతయు సంతోషించిరి.

ప్రస్తుతము బ్రహ్మచారిగారు బృందావనములో నివ సించుచున్నారు. యమునానది యొడ్డున నొక యాశ్రమము గట్టుకొని అందు సుందరమైన మందిరమును నిర్మించుకొని నిత్య కార్యక్రమము సాగించుచున్నారు. వారు గోసేవావ్రత ధారులు యమునానది అవతలియొడ్డున నొక యేబది యకర ములవైశాల్యముగల స్థలములో గోవులను మేపుచు వచ్చుటనే 6 మాసముల వరకు గోసేవావ్రతమును గడపిరి. దీనినే

గోలోకమందురు. అష్టమహోత్రవతము పూర్తి కాగానే అఖిల భాగవతాధ్యాత్మిక సంఘుసమ్మేళనము 50 రోజులవరకు జరిపిరి. ఆ సమ్మేళనమునకు వేద వేదాంత పండితులు, కవివరులు, గాయకనాయకులు, పురాణప్రవచన ప్రవీణులు, ఉపన్యాసచక్రవర్తులు, అనేక లేఖకులు మొదలైన వారెందరో పాల్గొనిరి. మరియు విజేతలు బహుమతులను గూడ పొందిరి. అందు నఖండ నామమునుగూడ నేర్పాటుజేసిరి అనేక ప్రాంతముల సంకీర్తన సంఘములు వచ్చినవి. అన్నిటియందుకూను ఆంధ్ర ప్రాంత మధికమైన ప్రతిభను సంపాదించినది. శ్రీరామశరణ్ గారుకూడ ప్రత్యేకముగా నాహ్వానింపబడిరి. ఆ సంఘు సమ్మేళన సమయమందు వీరికి బ్రహ్మచారిగారు 'భాగవత చరిత వ్యాస్' అను బిరుదును ప్రసాదించిరి. నరసయ్యగారి వ్యక్తిత్వమునకు రామనామ ప్రచారమునకు నెంతయు సంతోషించిరి. శ్రీరామశరణ్‌గారు వారి హృదయములో పదిలముగా స్థానము నాక్రమించుకొనిరి.

నిరంతర బ్రహ్మనిష్ఠలో నిమగ్నులై యుండు శ్రీ ఉడియా బాబాజీగారు నరసయ్యగారిని ప్రేమతో వీక్షించిరి. బృందావనములో బురశ్చరణ జేయుటకు వెళ్ళినపుడు వారుండు గుహలోనే యుండుటచే వారితో పరిచయ మేర్పడెను. ఆంధ్రుడైన శ్రీ శివానంద బ్రహ్మచారి ద్వారా అచ్చటనే సాక్షాత్ శ్రీకృష్ణుని దర్శించిన హరి బాబాగారి పరిచయ భాగ్యము కలిగినది. జగన్మాతా యనబడు ఆనందమయీ బృందావనములోను విరాట్ సంకీర్తన యందును అనుగ్ర

హించిరి. ఇంకను బృందావనములో సరోజినీమాతా, బిందు బ్రహ్మచారి, ఆచార్య రాఘవాచారి, చక్రపాణీ జీమహారాజ్, మాతా మీరాబాయీజీ, బాంకేబిహారీలాల్ జీ స్వామీ అఖండానందజీ మొదలగు ననేక మహానుభావుల యనుగ్రహములు సమగ్రముగా లభించినవి.

నైమిశారణ్యవాసులైన నరనారాయణులను పిలువబడు అన్నదమ్ములు ప్రయాగలో నరసయ్యగారికి దర్శనమిచ్చిరి. వారాజానుబాహులు. అద్వితీయ బలసంపన్నులు. ఇద్దరు నొక్కటిగానే యుందురు. వారియందు భేదమెంత మాత్రముగానరాదు. శరీరము నందెంత బలవంతులులో చిత్తైకాగ్రతయందును అంతటి బలవంతులు. పద్మాసనమున ధ్యానమగ్నులైనచో కొన్నిరోజులు వారికి క్షణముగా గడచిపోవును. మరియు బీహార్ ప్రాంతములోని బరైలీ ప్రాంతమునకు తాజైన శ్యామానందజీ ప్రయాగలో విరాట్ సంకీర్తన సభలో శ్రీరామశరణ్ గారి యుపన్యాసము విని చాలసంతోషించిరి. వీరు బరైలీ ప్రాంతమంతటను వాయిద్యముల నుచితముగా నొసంగి సంకీర్తన సంఘములు స్థాపించిరి. ఇంకను పండిత సుదర్శన్ (శ్రీ 'చక్ర') శరణానందజీ, హరేరాంబాబాగారు, మున్షీకన్హయలాల్ జీ మొదలైనసాధుపుంగవుల సత్సాంగత్యము ప్రయాగలో విరాట్ సంకీర్తనయందు విరివిగాదొరికినది. కాశీలో 150 సంవత్సరములు వయస్సుగల శ్రీహరిహర బాబాగారి దర్శనములభించెను. మరియు నచ్చటనే రామరాజ్య పరిష్యత్ కు అధ్యక్షులైన శ్రీకరపాత్రస్వాములవారితో

సంభాషించు సదవకాశముగూడ ప్రాప్తించెను. ఋషీకేశములో స్వర్గాశ్రమమందు 'గీతాభవన్' ప్రతిష్ఠాపకులును 'మహాదాత' యని బిరుదువహించి సత్సాంగత్యమునకై పాటుపడు శ్రీ జయదయాల్ గోయందకా గారితో ఘనిష్ఠమైనపరిచయ మేర్పడెను. అచ్చటనే విదేశముల యందు శిష్యకోటిని సంపాదించుకొని భారతీయ ఆధ్యాత్మిక వెల్లువను యన్నిదేశముల ప్రవహింపజేయు స్వామిశివానంద స్వామివారి యాశ్రమమున నుండుటచే వారి కృపాకటాక్షములకు పాత్రులైరి.

శ్రీ రామశరణ్ గారు శ్రీ సత్యసాయిబాబా గారితో కూడ తఱచైన పరిచయము నేర్పఱచుకొనిరి. బాబాగారు సనాతన భాగవత సప్తాహము జరిపిరి. శ్రీ రామశరణ్ గారు కూడ ఆ సంఘ సభ్యులగుటచే నందు పాల్గొనిరి. 104 డిగ్రీల జ్వరముతో తుంగలవారిపాలెం నుండి వెళ్ళిరి. అచ్చటకు జేరగానే జ్వరము తగ్గిపోయెను. వారు బాబాగారికి నమస్కరించగనే పరిచయమైనట్లుగా కుశలము నడిగిరి. హనుమదుపాసక మంత్రశాస్త్ర ప్రవీణ బిరుదాంకితులైన శ్రీ శిష్టా చంద్రమౌళి గారా సంఘమున నధ్యక్షత వహించిరి. ఆయన యుపన్యాసమును జెప్పు సమయములో బాబాగారు శ్రీ రామశరణ్ గారి దగ్గరకు వచ్చి చెవిలో సంకీర్తన ప్రాధాన్యమును గూర్చి చెప్పుమని సెలవిచ్చిరి. నరసయ్యగారి యుపన్యాసము రసవత్తరమై ప్రభావోత్పాదకమై ప్రజల మనముల నుఱ్ఱూతలూగించినది. బాబాగారు చాల సంతోషపడిరి. సంఘసభ్యులందరికి వందరూపాయీలు చొప్పున బాబాగారిచ్చి సన్మానించిరి.

ఆహ్వానింపబడిన సంఘసభ్యులకే గాక వారి యనుచరులకు గూడ తగిన చార్జీలు నిచ్చిపంపిరి. వారందరి తరువాత నరసయ్యగారి వంతువచ్చెను. బాబాగారు నరసయ్యగారి భుజముపై చేయివేసి సంతోష సంభాషణచేసి ఒక బంగారు రూపీని మెడలో ధరించుటకు నిచ్చిరి. మరియు పట్టుపంచలు బెట్టి రెండువందల రూపాయల నిచ్చి మహాప్రేమతో సన్మానించిరి. మరల శివరాత్రి ఉత్సవసందర్భములో 500 బ్రాహ్మణ బాలురకు వడుగు జేయించి వారికి 500 పళ్ళెములు, 500 ఉద్ధరిణెలు, 500 రూపాయీల నిచ్చిరి. ఆ సందర్భములో శ్రీరామ శరణ్ గారు గాయత్రీ మంత్రమును గూర్చి రామ నామమునుగూర్చియు రెండింటి సమన్వయమును చక్కగా ప్రవచనమును గావించిరి. బాబాగారు బాగుబాగని పలు విధముల కొనియాడిరి.

తరువాత బాబాగారి జన్మదినోత్సవమునకు గూడ వెళ్ళిరి. అమ్మహోత్సవ మతివైభవముగాను, అనంతమహిమోపేతముగాను జరిగినది. వేలకొలది యాత్రికులు బాబాగారి ప్రసాదమును బొందిరి. జనసమ్మర్దము తగ్గినతరువాత నరసయ్యగారిని సమీపమునకు బిలిచి అత్యంత ప్రీతితో జాల సన్నిహితముగా మాట్లాడిరి. ఇంటి విషయము లన్నియు బాబాగారు పూసకూర్చినట్లు చెప్పిరి. మీ ముఖ్యమైన కోరికను చెప్పుమని యడిగిరి. నరసయ్యగారిట్లనిరి 'స్వామీ! నాకు మీ స్మరణయే చాలును. అంతకంటె వేరు కోరికలేమియు లేవు. కాని నన్నే నమ్ముకొనియున్న నాశిష్యులకు మాత్రు

మిచ్చు నట్లనుగ్రహించుడు'. అదియే నాకు పదివేలు. బాబా గారెంతయు సంతసించి ఇట్లనిరి : 'ఇటువంటి కోరికగలవారిని నేనెచ్చటను జూడలేదు. మీది చాల దయార్ద్ర హృదయము. శిష్య వాత్సల్యము సహజముగా మీయందేయున్న'దని మృదు మధుర హస్తముతో వారి శరీరము నిమిరిరి.

శ్రీరామశరణ్ గారి పరిచయము వలననే గుంటూరు లోని సీతారామనామ సంఘసాధన సభ్యులకు పుట్టపర్తిలో శ్రీబాబాగారితో ఆంతరంగిక సమావేశ సదవకాశము సంప్రాప్తించెను. ఆధ్యాత్మిక సాధనను గురించి బాబాగారు అమృతోపమానములైన వాక్కులద్వారా సభ్యులను ఆనంద సముద్రములో ముంచివేసిరి.

శ్రీరామ శరణ్‌గారి రచనలు

నరసయ్యగారయోధ్యలో పురశ్చరణ జేసినపుడు వారి గురువుల వారైన శ్రీ సియా రఘునాధశరణ్ గారు వారికి రామమంత్ర ప్రభావమును అమ్మహామంత్రానుష్ఠాన ప్రధాన విధాన విశేషమును విపులముగా జెప్పిరి. ఇంటికివచ్చినతరువాత శ్రీరామశరణ్ గారా విషయములనన్నిటిని సమగ్రమైన సంపుటముగా జేసి దానికి మెఱుగులు తీర్చిదిద్దిరి. అదియే 'రామమంత్రానుష్ఠానక్రమము.' సమస్తమంత్ర శాస్త్రసంపూర్ణ సారపూరితమై, సర్వమతసమ్మతమై విశిష్టనిష్ఠాగరిష్ఠులచే భూయిష్ఠమై భక్తిజ్ఞాన కర్మాదిధర్మముల మర్మప్రబోధినియై భక్తాగ్రేసరుల కత్యంతానురక్తమై ముఖ్యముగా రామభక్తులకు కామధేనువై శిష్యసముదాయమునకు చింతామణియై, సర్వజనులకు విషయసౌలభ్యమై ఆధ్యాత్మిక సాధనముల విలువకు నిలయమై యలరారుచు ముక్తికి సూటియైన మేటి బాటను వ్రేలితో జూపుచు అగ్రగామియైన అనుచరులను వెంటనిడికొని పోవుచున్న నాపొత్తము పొత్తుగలవాడు చిత్తుయను విత్తమును ఆయుత్తము జేసికొనిన వారిలో నుత్తముడని నొక్కి వక్కాణించుటచే సందేహము లేదు.

రామతత్త్వమంతయు నందు సుందరముగా బొందు పఱచియున్నది. శ్రీరాముడు శక్తిస్వరూపుడనియు, శివుడనియు వినాయకుడనియు, సూర్యుడనియు, విష్ణువనియు సశాస్త్రీయ ప్రమాణముగా నిందు పేర్కొనబడియున్నది. అటులనే శివమంత్రములోని, నారాయణమంత్రములోని, గాయత్రీ

మంత్రములోని బీజాక్షరంబులు రామమంత్రము యేయనియు, నిర్గుణనామములన్నియు రామనామద్యోతకము లేననియు నందు పుష్టిజేసి స్పష్టముగ జెప్పబడియున్నవి. భక్తి, భక్త్యాంగములు భక్తి ప్రేమజ్ఞానములు స్వరూపస్వభావంబులు సమన్వయముగా దెలియజెప్పు సామర్థ్యము విశదముగా విపులీకరింపబడియున్నది. బొట్టులలోనిగుట్టు వానిని ధరించవలసిన పద్ధతులు, వాని ప్రయోజనములు చిత్రాసన, వ్యాఘ్రచర్మాద్యాసనములు వానిధర్మములు, అవి ధరించవలసిన విధానములు వాని ప్రయోజనములును, దిశా అంతర్బహిశ్శుద్ధులు, స్నానావశ్యకత, వాని విధములును. ధావళి మొదలైన మడుగువస్త్రముల దాల్చుటనుగూడ చెప్పబడియున్నది. అంతర్యాగ, బహిర్యాగములు, అనగా మానసిక శారీరకపూజలు వానికి అవసరమైన వస్తుచయము అవిచేయువిధానములు పెక్కురీతుల జక్కగా జెప్పబడియున్నది. అంతర్యాగమును వ్రాయువిధానముజూడ శ్రీరామశరణ్ గారు గావించిన ప్రత్యక్షానుభవము నిందు స్పష్టముగా వ్రాసిరని దోచుచున్నది. గురు శిష్యుల గుణాగణంబుల మణులిందు చక్కగా చెక్కబడినవి. వారి కర్తవ్యములు వారి ప్రవర్తనములు సప్రమాణముగా వ్యక్తపఱపబడినవి. విలక్షణమైన అతివర్ణాశ్రమీ లక్షణంబులందు నిక్షేపింపబడియున్నవి. జపమాలలు, వానిలోనిరకములు వాని నుపయోగములు అవి ధరించవలసిన పద్ధతులును నిందు పొందుపరుపబడినవి. పద్మాసన, స్వస్తికాసనాది ఆసనములు, వాని యావశ్యకతయు, వానిలోని వివిధ విశేషములును ధ్యానావశ్యకత. ధ్యానమార్గము ధ్యానమార్గముద్వారా

సమాధి జెందువిధానము, పురశ్చరణము మొదలైన ఆధ్యాత్మికసాధన పథములచే బంధురంబయి మోక్షగమనమునకు సుఖకరమైన సోపానమై దీపించు నిమ్మహోత్కృష్ట గ్రంథము నీకలియుగంబున కెంతయు అనుగుణ్యముగా నలరారుచున్నది.

సంహితలనుండియు, ఉపనిషత్తులనుండియు, పురాణములనుండియు ఎన్నియో ఉదాహరణము లిందు నేర్పుతో కూర్పబడినవి. ఆచార్యపీఠమం దాసీనులై అగ్రగణ్యులని యారాధింపబడు వారనేకులు గలరు కాని మంత్ర శాస్త్రమందింత పరిశ్రమజేసి స్వప్రమాణముగా నిన్ని విషయములను సేకరించి అనుష్ఠానావశ్యకములైన విషయములను వ్యక్తపరచగల వ్యక్తులుండుట యరుదు. మంత్రాధిదేవత సమస్తాంగముల యందు సర్వాభరణభూషితయై సుందరమైన ఈ గ్రంథము నేడు నందనవనమునందు హాయిగా విహరించుచున్నది.

ఈ రామమంత్రానుష్ఠాన క్రమము ఇంచుమించుగా నాంధ్రప్రాంతమందంతటను సదాచారముగలవారికి ముదావహంబై ఇమ్ముగా సమ్మానము నొందుచున్నది. అల్పసాధకులకైనను కల్పవృక్షమై బరగి సంశయంబులదీర్చి సంతోషబరచుచున్నది. ఇందు పొందుపరుపబడిన ఆచారాది విషయ సేకరణ విశేషము వాచామగోచరమగుటచే మంత్ర శాస్త్ర ప్రవీణబిరుదులు బొందిన మాన్యులు ఈ గ్రంథరాజమును జూచి విభ్రమాశ్చర్య విశేషంబులనొంది వినమ్రములగుచున్నారు. మరియు నీ గ్రంథరాజము, సజ్జనాగ్రేసరుల నానంద వారిధి నిమజ్జనమొనర్చి వారి ప్రశంసా భాషణభూషణ భూషి

తమై అమందముగా కీర్తిప్రతిష్ఠల నందుకొని వందనీయమని పేరొందినది. ముక్తికి ఉపయుక్తములై, భక్తికి యనురక్తములై, అవ్యక్తములైన సాధనక్రమమును చక్కగా వ్యక్త పఱచు నీ గ్రంథమున శ్రీరామశరణ్ గారి శక్తివంతమైన వ్యక్తిత్వమెంతయు గుర్తింపబడుచున్నది.

వీరి రచనలలోని 'నవవిధభక్తులు' భక్తాళి కత్యంత సన్నిహితమై వన్నెగాంచుచున్నది. వరసదాసుగారు నవవిధ భక్తిలోని రసమును పూర్ణముగా నాస్వాదించిన యనుభవశాలి. సమయానుకూలముగా వారి యుపన్యాస కథాసంకీర్తనాదుల యందు నా యనుభవము కనిపించుచునేయున్నది. దీనిని వారు తీవ్రసాధన జేయు సమయములో రచించిరి. కంతేరులోని యుత్సవములయందిచ్చిన ప్రవచముల సారమే నవవిధభక్తులు. వారి యనుభవములనిందు చక్కగా వ్యక్తపరచిరి. ఇందు నవ విధమైన భక్తిమార్గములును, ఆ భక్తిని ప్రకోపింపజేయు సాధనములును, ఆభక్తిని సాధించిన మహానీయుల, యుదాహరణములును, ఆ యా భక్తికి వలయు రసములును, భగవంతుని దివ్యలీలలును, భగవంతుడు భక్తులయెడ మెలగు రీతులును, భగవంతుని అవ్యాజ కరుణా విశేషములు మొదలైన వెన్నియో నీ గ్రంథమున సుందరముగా బొందు పరుప బడినవి. చక్కని సులభశైలితో మృదుమధురమైన పదములతో భగవల్లీలలు కన్నుల కగపడునట్లు జేయు ఘట్టములతో నానందరసాతిరేకమును మైమఱపును గొలుపు మధుర భావములతో హృదయమును గఱగించి తాదాత్మ్యమును జేయు రసములతో నిండి నిబిడీకృతమైయున్న నీ గ్రంథమును శ్రద్ధతో

చదివినవారు దుర్వ్యసనములరోసి, సంసార మమకారమును ద్రోసి, సద్గురు చరణంబులడాసి, సత్సాధన జేసి, భవపాశంబుల ఖాసి వాసుదేవ భక్తాగ్రగణ్యులై వాసిజెందెదరు.

ఇంకను శ్రీరామశరణ్ గారి రచనలుగలవు. వారు 'కలిసంతరణోపనిషత్తు' యను పుస్తకమును వ్రాసిరి. కలికాలమందున యందఱికి సులభసాధ్యమైన మార్గము ఇందు చక్కగా జెప్పబడినది. ఉపనిషత్తు బోధించిన కలిసంతరణమునే వారు విశదముగా సులభశైలిలో వ్యక్తపఱచిరి. మరియు భగవన్నామ ప్రభావము, శ్రీరామనామ ప్రభావమును వ్రాసిరి. భగవంతుని ఏ నామమైనను, ప్రభావముగల్గదె నిస్సంశయముగా మోక్షము నిచ్చును. రామనామము అన్ని మంత్రముల యందును అన్ని సాధనలయందును మిళితమైయున్నది. రామనామముతో సాటియైన మేటిరత్నము లేదనియు దాని ప్రకాశ ప్రభావము లిందు విశేషముగా జెప్పబడినవి. ఇంకను హరినామ సంకీర్తన విధానమును వ్రాసిరి. ఇందు హరేర్నామము నీమముగా జేయువిధానమును, అందలి వర్జనీయాంశములు ఆ నామములోని రహస్యార్థము మొదలైన విషయము లిందు వర్ణింపబడియున్నవి. నామమహిమార్ణవము, నామనిష్ఠ, సంకీర్తనమీమాంసను వ్రాసిరి. ఇందు నామమహిమను గూర్చియు, సంకీర్తనావశ్యకత, సర్వవర్ణాశ్రమములకు సంకీర్తనావశ్య కర్తవ్యమనియు, సంకీర్తనకు సాటియైన మేటి సాధనలేదనియు సప్రమాణముగా దీనియందు చెప్పబడియున్నది. మరియు ప్రణవప్రభావము, ధ్యానపద్ధతి, పరమార్థ

ుదలైన వారి గ్రంథములం దాధ్యాత్మిక సాధన
లభముగా సాధించు విధానములు వివరింపబడినవి.
శ్రీ 108 ప్రభుదత్త బ్రహ్మచారిగారు వ్రాసిన
చరితావళి 5 భాగములు వీరు తెలుగు భాషలో
రి. మరియు బలదేవ ఉపాధ్యాయులవారి 'భారతీయ
యను ఉత్తమ వేదాంత గ్రంథమును సరస, సరళ
తెలుగున ననువాదమొనర్చిరి. ఈ యనువాదము
జ్ఞ పండితులచే ననేకవిధముల ప్రశంసలనంది
హనుమాన్ ప్రోద్దారుగారు హిందీలో 'బ్రహ్మ
యను పుస్తకమును వ్రాసిరి. దానిని నరసయ్యగారు
ని కనువదించిరి. అందలి విషయములు మన నిత్య
నెంతయో ఆశ్చర్యచకితము జేయుచున్నవి. శరీరము
ుల విసర్జించి తేలికగా తూలిపోవుట నిందు వివరింప

మందిర స్థాపనలు

శ్రీరామశరణ్ గారిచే సుందరముగా నిర్మింపబడిన మందిరములు కడు వందనీయములుగానున్నవి. బుద్ధాంలోని రమాచ్ఛత్రి సీతారామ రాధాకృష్ణమందిరమే గాక వారి శిష్యబృందమున్న కొన్ని గ్రామములయందును మందిరములు స్థాపింపబడినవి. నెల్లూరుజిల్లాలోని రామగోవిందాపురమను చిన్న గ్రామము కలదు. అచ్చట సూర్పరాజు సూర్యనారాయణయను నుపాధ్యాయుడుగలడు. ఆయన శ్రీరామశరణ్ గారి శిష్యుడు. మందిరస్థాపన డెందమున గ్రందుకొనుటచే నా యూరివారిని కొంత అర్థమర్థించి మిగిలిన ఆర్థిక భారమంతయు స్వయముగా భరించి సీతారామలక్ష్మణుల చలువరాతి విగ్రహములను గురువుగారిద్వారా దెప్పించి తన మందిరము ప్రక్కనే సుందరమైన మందిరమున వానిని ప్రతిష్ఠించి తన కోరిక నెఱవేర్చుకొనెను. అందలి సీతారామలక్ష్మణాంజనేయ మూర్తులు ముద్దులు గూర్చుచున్నవి. గురువుగారి యాధ్వర్యమున నచ్చట కొన్నిసంవత్సరముల వార్షికోత్సవములు జరిగినవి. కాని ఆవూరు చాలాచిన్నది. ఆధ్యాత్మికమునందు అనురక్తిలేక అడుగునబడియుండుట ఆర్థికసహాయమున కనుకూలత లేకయుండెను. పాపము సూర్యనారాయణగారు స్వయముగా నిర్వహించు భారము మోయలేనివాడగుటచే నుత్సవములు చేయుట నాగిపోయెను. నిత్యము ఉదయము ధూప దీప నైవేద్యారాధనయు, రాత్రియందు భజనకాలక్షేపము మాత్రము

జరుగుచున్నది. ఏకాదశి మొదలైన పర్వదినములయందు అఖండనామము కూడ జేయబడుచున్నది.

కృష్ణాజిల్లాలోని దివితాలూకాలో శ్రీరామశరణ్ గారి ప్రోత్సాహముచే చాల మందిరములు నిర్మింపబడినవి. ఈ తాలూకాలోనే వారి శిష్యబృందము హెచ్చుగానున్నది. ఈ తాలూకాలో కమ్మనమోలు యను చిన్నగ్రామముగలదు. అందు షుమారు 20 ఇండ్లుగలవు. అందలి స్త్రీపురుషాదులందరు చక్కగా సంకీర్తన చేయుదురు. వారందరు నరసయ్యగారి శిష్యులు. ఆర్తితో జేయు వారి సంకీర్తనముజూచి శ్రీరామశరణ్ గారు తన్మయత్వము జెందిరి. ఆసంఘము రామనామ క్షేత్రమునకు బ్రాంచిగాయున్నది. ఆ సంఘమునకు కార్యదర్శి మద్ది వెంకటసుబ్బయ్యగారు. గురువుగారి ప్రోత్సాహముతో నా యూరివారి సహాయమేగాక చుట్టుప్రక్కల గ్రామముల యందు చందాలువసూలు జేసి సీతారామలక్ష్మణ ఆంజనేయుల చలువరాతి విగ్రహములను దీసికొనివచ్చి ప్రతిష్ఠ జేయించెను. చిన్నగ్రామమైనను ఉత్సవము లతివైభవముగా జరిగినవి. రామనామక్షేత్రసభ్యులు, ప్రతిసంవత్సరము వచ్చి యుత్సవాదులలో పాల్గొనెడివారు. వారి భజనానురక్తత జూచి శ్రీసియా రఘువరదాసుగారు ఒకమాస మచ్చటనే యుండి వారితో కలసి భజనచేసిరి. ఆమందిరస్థాపనకు సంఘాభివృద్ధికి శ్రీరామశరణ్ గారే ప్రధానకారకులు. ఆ ఊరివారి యందే గురువుగారికి మిక్కుటమైన మక్కువగలదు. కొంత కాలము ఊరిలోనివారే మందిరకార్యములను జూచిరి. తరు

వారి శ్రీరామశరణ్ గారు సద్బ్రాహ్మణులైన శ్రీశాస్త్రి గారిని అర్చకులుగా నియమించిరి. అచ్చటి భూదాతల ద్రవ్య సహాయముతో నర్చకులు భగత్సేవ జేయుచున్నారు. మందిర నిర్మాణము మొదలు10సంవత్సరములవరకు నుత్సవము లత్యంత వైభవముగా జరిగినవి. నిత్యము ఉదయము సహస్రనామ పూజయు రాత్రిపూట తప్పనిసరిగా భజనలు, పవ్వళింపు సేవయు తెల్లవారుఝామున ప్రభాతసేవయు జరిగినవి. ఎన్నియో ఏకాహములు, సప్తాహములు, సప్తసప్తాహములు, జరిగినవి. నామధ్వనులచేత మందిరమంతయు ఘోరుగొల్పినది. స్త్రీపురుషులు, బాలబాలికలు నిత్యము భగవద్దర్శనము జేసి తీర్థప్రసాదములు దీసికొనిగాని భోజనము జేయరు. ఎంతోమంది మహాత్ముల పవిత్రహృదయములలో నాసంఘము స్థాన మాక్ర మించుకొన్నది. కాలపరిస్థితులచే ప్రస్తుత మామందిరమునకు వన్నె సన్నగిల్లినది. వార్షికరామకోటి ఉత్సవములు జరుగుట లేదు. కాని కల్యాణోత్సవములుమాత్రము ఊరివారితోనే జరుగుచున్నవి. నిత్యము భజనమాత్రము జరుగుచున్నది.

దానికి షుమారు నాలుగుమైళ్ళ దూరములో తుంగల వారిపాలె మను చిన్న గ్రామమున్నది. అందు గురువుగారి శిష్యులు చాలమంది కలరు. చక్కగా సంకీర్తనము జేయు సంఘముకూడ కలదు. అచ్చట గురువుగారు అష్టోత్తరశత ఏకాహ అఖండహరేరామ సంఘమును స్థాపించిరి. ఆ సంఘము ఆ చుట్టుప్రక్కలనున్న యన్ని గ్రామములయందు ప్రతి ఏకాదశియందు నేకాహముజరిపినది. ఒకరి యాహ్వాన

...ను లేకున్నను స్వయముగాబోయి ఏకాహము జరిపిరి. ...ఎనిమిది ఏకాహదశులయందు నూటఎనిమిది ఏకాహ... జరిపిరి. ఈ సంఘమువలన నామప్రచారము విరివిగా ...ది. ఆ యూరియందు సప్తసప్తాహములుగూడ జరిగినవి. ...భక్తిశ్రద్ధలనుజూచి మందిర నిర్మాణావశ్యకతనుగూర్చి ...వుగారు ప్రోత్సాహ ప్రవచనమునుజేసి వారి ఉత్సాహ... ద్విగుణీకృత మొనర్చిరి. వారందరుచందాలువసూలుజేసి ...వుగారిద్వారా పాలరాతితో చేయుబడిన సీతారామ ...ణ ఆంజనేయ విగ్రహములను రమాచ్యుత, రాధికా... విగ్రహములను దెప్పించి వైభవంబుగా ప్రతిష్ఠా మహో...కంబులు జరిపిరి. నిత్యము భజన మందిరమందు సుందర...గా నందరిచేత చేయబడుచున్నది. శ్రీరామశరణ్ గారు ...చ్చట శ్రీతులసీరామాయణ ప్రవచనమును జేసిరి. వారి ...న్యులైన తుంగల నాగభూషణంగారు సంకీర్తన ప్రియులు. ...రి యుధ్వర్యమున నచ్చట భజన ఆనందముగాను యాకర్ష...ణముగాను జరుగుచున్నది.

అచ్చటి కొకమైలు దూరములో శ్రీరామపాదక్షేత్ర...ను దేవాలయమున్నది. అది పవిత్రమైన కృష్ణానదీతీరము. ...కి వాయమునకు కృష్ణకు 20 గజములదూరము మాత్రమే ...మున్నది. మొదట అచ్చట రామపటముబెట్టి అచ్చటివారు ...ందిరమును తయారుజేసిరి. కృష్ణానదికి అచ్చట చక్కని ...కివుగలదు. నాగాయలంకనుండి పెనుమూడి బోవుటకు ...ాంచీలచ్చటనేగలవు. యాత్రికుల రాకపోకలచే జనసమ్మర్ద

ముగానుండును. మరియు ఊరిలోనివారు నిత్యము పవిత్రమైన కృష్ణానదీ స్నానమునకై అచ్చటకు వచ్చెదరు. వారుస్నానము జేసి దేవుని దర్శనమును జేసికొని వెళ్ళెదరు. యాత్రికులు కూడ దేవదర్శనముజేసి సంతోషముతో దమతమ వాసముల కరుగుదురు. సుమారు 15 సంవత్సరములనుండియే అచ్చట మందిరనిర్మాణము జరిగినది. క్రమముగా నది యభివృద్ధి జెందినది. శ్రీరామశరణ్ గారా మందిరమును దర్శించి ఆ ప్రదేశ మెంతయు పవిత్రమైనదిగా భావించిరి అచ్చట వారు దేవాలయావశ్యకత దేవాలయమువలన భక్తిశ్రద్ధ లభివృద్ధి జెందుట, దేవునిసేవయే మానవుని కర్తవ్యమని యుపన్యాసము జెప్పి అచ్చట పాలరాతి విగ్రహములున్నచో ఎంతయో రాణించగలవని వానిని సాధించుటకు దగు ప్రోత్సాహమును గూడ నిచ్చి స్వయముగా తాను పదివందల రూపాయలు నిచ్చిరి. వారి ప్రవచన ప్రబోధితులై అచ్చటివారందరు మరి కొంతపైకము ప్రోగుజేసి విగ్రహముల దెచ్చుటకై నరసదాసు గారి కిచ్చిరి. వారు జైపూరువెళ్ళి అచ్చట చలువరాతి విగ్రహములను దెచ్చి వానిని ప్రతిష్ఠించి ఆ మందిరమునకు శ్రీరామ పాదక్షేత్రమని పేరుబెట్టిరి. అందు సత్యనారాయణ, రాధికా కృష్ణ, ఆంజనేయ, గణపతి, నాగ ప్రతిష్ఠలును జరిగినవి. అచ్చట ప్రతి సంవత్సరమును ఉత్సవములు చక్కగా జరుగు చున్నవి. కృష్ణానదీతీరమగుటచే నది పవిత్రక్షేత్రమనియు ప్రశంసింపబడుచున్నది. ఆ క్షేత్రముయొక్క భవిష్యత్తు ఉజ్వల మగునట్లుగా కనిపించుచున్నది.

అచ్చటకు సమీపములో పల్లెకారుల సంఘమున్నది. వారెంతయు భక్తి సంపన్నులు భజనయందు దమరాగయుక్తు లగుటచే చిన్నమందిరమును గట్టుకొని భజన జేయుచుండిరి. వారుండుచోటును పంచవటియందురు. వారుకూడ శ్రీరామ శరణ్ గారిద్వారా విగ్రహ ప్రతిష్ఠను జేయించుకొనిరి. శ్రీరామశరణ్ గారు ఆమందిరమునందు వారి కనుకూలమైన ఉపన్యాసములిచ్చిరి. వార్షికోత్సవములు వారి శక్తికొలది జరుపుచున్నారు. ప్రతి ఏకాదశి అఖండ సంకీర్తన చేయుచున్నారు.

అచ్చటికి సమీపములోనే మర్రిపాలెంలోకూడ విగ్రహ స్థాపనగావించిరి. మర్రిపాలెంలో చక్కని సంకీర్తన సంఘము గలదు. వారందరును వరసయ్యగారి శిష్యులే. ఏకాదశి మాహాత్మ్యమును. నామ ప్రాధాన్యమును గూర్చి విపుల ముగా జెప్పి ప్రతి ఏకాదశియందును అఖండహోమము జరుపు నట్లు ఆ సంఘమునకు నియమించిరి. అత్యంతోత్సాహము చే నచ్చట ప్రతి ఏకాదశియందును అఖండనామము జరుగుచున్నది. అచ్చటనే నంగేగడ్డయను గ్రామములో శ్రీరామశరణ్ గారి శిష్యబృందమున్నది. అష్టోత్తరశత ఏకాహ అఖండ హరి ర్నామ సంఘసభ్యులిందు గలరు. ఈ సంఘమునకు కార్యదర్శి యైన శ్రీ సనకా వేంకటేశ్వరరావుగారు ఈ కార్యక్రమము నందు పాల్గొని విజయవంతముగా సాగించిరి. ఈ ఊరియందు గూడ ప్రతి ఏకాదశికి అఖండ హరేర్నామము జరుగునట్లు శ్రీరామశరణ్ గారు ఏర్పాటుచేసిరి. భక్తవర్యులత్యంతో త్సాహభక్తిశ్రద్ధలతో ఈ కార్యమును నెరవేర్చుచున్నారు

ఇచ్చటికి 5 మైళ్ల దూరములోనున్న అవనిగడ్డ తాలూకులో పోలీసుస్టేషనులో నొకమందిరమునుగట్టి అందు శ్రీరామ శరణ్ గారి ద్వారా శ్రీ వేణుగోపాలస్వామివారి విగ్రహమును ప్రతిష్ఠించిరి. దానికి కార్యకర్తలు జి. వెంకటప్పయ్యనాయుడు గారు. వారు సబ్ ఇన్ స్పెక్టరుగారు. భక్తిభావసంపన్నులు. ఉత్సవాదులు జేయ నుత్సాహముగలవారు.

అచ్చటికి ఒక మైలుదూరములో బందలాయిచెర్వు అను గ్రామమున్నది. అచ్చటివారందరు భౌతికవాదులు. నైతికముగ నుండవలయునని వారి ఆశయము. ఆ ఊరియందు సుమారు 20 మంది నరసయ్యగారి శిష్యులుగలరు. అందు పర్వారు పోతురాజుగారు అద్వితీయమైన భక్తిగలవారు. ఆయన యదార్థభక్తి సాహసకార్యముచేతనే ఆ ఊరునందు గూడ సీతారామమందిరస్థాపన జరిగినది. ఆ మందిరనిర్మాణము రామనామముతో గావింపబడినది. గురువుగారిద్వారా సీతారామలక్ష్మణహనుమదాదులపాలరాతివిగ్రహములు ప్రతిష్ఠింపబడినవి. ఊరిలోనివారందరత్యంత ఉత్సాహముతో నాకార్యక్రమమందు పాల్గొని వైభవోపేతముగా జరిపిరి. అందు నిత్యము 'శ్రీరామ జయరామ జయజయరామ' అను నామము అఖండముగాసంకీర్తనజరుగుచున్నది. వార్షికోత్సవములుగూడ జరుగుచున్నవి. అచ్చటి శిష్యబృందములో చాలమంది పురశ్చరణముగూడ గావించిరి. వారి భక్తిశ్రద్ధలు కడు వందనీయములుగానున్నవి.

బాపట్లలో శంకర విద్యాలయముకలదు. అందు వేదము, సంస్కృతము, స్మార్తము చెప్పబడును. అచ్చట శ్రీరామ శరణ్‌గారు రు 4000 రూప్యములొసగి ఒక మంటపమును గట్టించిరి. అదియే శ్రీరామశరణమంటపము. దానిని శ్రీశృంగేరీ పీఠాధిపతులు ఉద్ఘాటన మొనర్చిరి.

ఇంకను నరసయ్యగారనేకచోట్ల దేవాలయముల ఆవశ్యకతనుగూర్చియు దేవాలయములు భక్తిశ్రద్ధలకెంతయు దోహదములనియు, దేవాలయములున్న ఉత్సవాదులు జరుగుననియు, ఉత్సవములలోని సంకీర్తనోపన్యాస పురాణప్రవచన హరికథాదులు భక్తిప్రచారక ప్రబోధకములు కాగలవనియు జెప్పుచు, వాని అభివృద్ధికెంతయు కృషిసల్పుచున్నారు.

రామనామమయము రూపము

శ్రీ వాసుదాసస్వామివారు రామమంత్రమహిమను వర్ణించి రామమంత్రోపదేశము జేసినప్పటినుండి నరసయ్యగారి హృదయము రామమయము కాజొచ్చెను. గురువుగారు కూడ రామమంత్రసిద్ధి ప్రభావమున నీ శరీరమంతయు రామనామమయము కాగలదని ఆశీర్వదించిరి. మంత్రదీక్ష పొందిన నాటి నుండి మంత్రసిద్ధికొరకు నరసయ్యగారు ఆతురత జెందిన [illegible] ఏకదీక్షతో జపము జేసిరి. రోజునకు ఇరువదియొక్క వెయ్యి ఆరువందల శ్వాసలు ఆరోగ్యవంతునకు నడచును. కావున ప్రతిదినము ఆ శ్వాసలకు సరిపోవునట్లుగా జపము చేయవలెనని వారు తలంచిరి. అటులనే జపము చేయుచు రోజునకు 10 వేల రామనామము వ్రాయుచు రాత్రిపూట భజన చేయుచు, అర్ధరాత్రియందు ధ్యానమున నిమగ్నులగుటచే కొద్దిరోజులలోనే వారు మంత్రసిద్ధివడసిరి. తదాది ఆ నామమునందభిరుచి ఎక్కువయ్యెను. కేవలము నామమయ మయమైన రూపముతో ప్రపంచమును రామమయము జేసి రామమయముగా జూడవలయునని వారి సంకల్పన. రామ రూపమును జూచుచునే సహస్రగాయత్రి చేయుచు మరల రామ మంత్రమును దీక్షప్రకారము జపము చేయుచుండుటచేత మనస్సు రామచంద్రునియందు లీనమగుటకు అవకాశమేర్పడెను. మనోనిశ్చలతకు జపము చాల ప్రధానమైన సాధన. ఆసనమునందు పద్మాసనము ధరించి నిక్కి కూర్చొని నిర్మలమైన హృదయమున సీతారామచంద్రమూర్తిని నిలిపి పాద

ములయందు ఒకవంద మోకాళ్లయందు ఒకవంద కటిప్రదేశ మందు ఒకవంద వక్షమునందు ఒకవంద ముఖమునందు ఒక వంద అటులనే ముఖమునుండి వరుసగా పాదములవరకు అక్షర మాలతో జపముచేయుటయం దలవడుటచే నరసయ్యగారి మనము రామచంద్రమూర్తియందు త్వరగా లీనమయ్యెను.

మరియు 'నిశ్వాసేనహివిశ్వాసః' యని క్షణభంగురమైన ఈ శరీర మేనిమిషమున పడిపోవునో ఎవరికి తెలియదు. కాని 'అంత కాలేచమా మేవస్మరన్ ముక్త్వాకళేబరం యః ప్రయాతి త్యజన్ దేహం సయాతి పరమాంగతిం' యని శాస్త్రములు జెప్పుటచే అంతకాలమందు స్మరణ జేయువాడు పరమపద ముసు జెందును. కాని చేయగలిగినవారుండుట అరుదు. 'శ్వాసశ్వాసపర్ రామకహో వృథానహోయ్ శ్వాస్' ప్రతి శ్వాసయందును రామరామయని పలుకవలెను. శ్వాస వృథాగాపోగూడదు. ప్రాణము నిశ్వాసముతోనే వెడలును. ఆ శ్వాస రామనామముతో వెడలిన రామచంద్రమూర్తినే జేరును. అదియే అంత్యస్మరణ. అందుకై రామశరణ్ గారు శ్వాసజపము ప్రారంభించిరి. శ్వాసతో జపముచయుట అల వడినచో నదిసాధనోత్తమముగా పరిగణింపబడగలదు. మనస్సు దానియందున్నను లేకున్నను శ్వాస అభ్యాసమైన తరువాత తనంతతానే పూర్వానుభవముచేత పూర్వపురీతిగానే వెడ లును. నరసయ్యగారు శ్వాసజపమును గట్టిప్రయత్నముచే నల వాటు జేసిరి. వారి శ్వాస యెప్పుడు రామమయముగానే వెడలును.

వారి వాక్కు యెన్నిగంటలు, రోజులు రామనామో చ్చారణ జేసినదో వర్ణింప నలవిగాదు. కథా సంకీర్తనలయందు రామనామమే. వారి కథాసంకీర్తనయంతయు రామనామము తోనే యుండును. హార్మోనియంమీద వాయించుచు రామ నామము చేయుదురు. ఇక రామనామమునుగూర్చి అహర్ని శలు ముచ్చటించుచుందురు. ఆంధ్రలో జరుగు వార్షికోత్సవ ములయందు వారు రామనామ ప్రవచనము జేయు నివేదిక లేదు. ఒక్కొక్కదానిమీద ఎన్నియోసార్లు గంటలతరబడి రామ నామ ప్రవచనమును జేసిరి. ప్రస్తుతము రామనామమునకు [illegible]రత్నము. అమ్మహారత్నమునుండియే భక్తలోకము ప్రకాశము సంపాదించుచున్నది. వారి వాక్కులు మృదు మధురామృతంబులగుటకు నిరంతర రామనామోచ్చార ణమే ప్రధాన కారణము.

మరియు తులసీరామాయణ ప్రవచనము వారి వాక్కు లకు మరింత మాధుర్యమును గూర్చినది. తులసీరామాయణ మంతయు రామనామమయము. అమ్మహా మధురరసమును గ్రోలి మత్తిల్లి మైమరపును జెందినవారు శ్రీరామశరణ్ గారే యని స్పష్టముగా జెప్పవచ్చును. వారెన్నిచోట్లనో ఆ మాధు ర్యరసమును ప్రజలవీనులకు విందుజేసిరి. తులసీదాసుగారు రామనామమయముగా రామాయణము వ్రాయుటయు రామనామమయ స్వభావులైన శ్రీరామశరణ్ గారు మృదు మధురవాక్కుల ఆ మాధుర్యరసమును శ్రోతలకు కర్ణామృ తంబు జేయుట సువర్ణమునకు సుగంధ మబ్బినట్లున్నది. వారి వాక్కులు నామోచ్చారణముచేత నమృతమయములైనవి.

మంత్రముజపించిన రామమంత్రమే, నామముజేసిన రామనామమే. ఉపన్యాసమును జెప్పినను రామనామమే. పురాణ ప్రవచనముజేసినను రామనామమే, కథాసంకీర్తనమందును రామనామము. వారి వాక్కులు రామనామమయములై ఆనంద రసోపేతములై అమృతస్రావములై యలరారుచున్నవి.

శ్రీరామశరణ్ గారి రామనామ లేఖనముకూడ ఆశ్చర్యమును గావింపజేయుచున్నది. వారు కొద్ది సమయములోనే 2 కోట్లకు ఎక్కువగా వ్రాసిరి. ఒక కోటి వ్రాసినవారే చాల అరుదుగా కనిపించుచున్నారు. అదియు జీవితాంతము వరకు వ్రాసినచో పూర్తియగుట దుర్లభముగా నున్నది. వారు కొద్దికాలములోనే చాల ఎక్కువగా వ్రాయుటాశ్చర్యము. రోజునకు 10 వేల నామము వ్రాసిరి. అంతసేపు వారి మనస్సు రామనామమునందే కన్నులు వర్ణనుగూర్చు ఆ సుందరాక్షరములయందే వారిచేయి చెన్నయిన రామ నామమునందే గంటలకొలది పని చేసెను. వ్రాయునపుడు శ్రీరామ శ్రీరామ శ్రీరామ యని ఉచ్చరించుటయు, మనస్సు శ్రీరాముని లయింపజేయుటయు. ముఖ్యముగా చంచలమైన దృష్టి బాహ్య ప్రపంచముమీదికి పోనీకుండ రామనామము మీదనే నిల్పుటయు, వృథా ప్రసంగములాడక మౌనము దాల్చుటయు కొనవలై పని జూడ కర్మేంద్రియము, జ్ఞానేంద్రియంబులు ఏకమై రామకోటియందు లీనమగుట కానబడుచున్నది. వీరు రామాయణము నంతను పటములు గీచి రామనామముతోడనే వ్రాసిరి. వానిని దూరమునుండి చూచిన అచ్చు పటములవలె నుండును. వానిని ప్రస్తుతము

గుంటూరు శ్రీరామనామ క్షేత్రమందలి శ్రీరామకోటి మందిరమున జూడవచ్చును.

ఇట్లు శ్రీరామశరణుగారింద్రియము లన్నియు రామనామమయములైనవి. వారి భావములన్నియు రామనామ సంభావితములే రామనామామృత రసమును రసనకు ఆశనముగా జేయుచున్నవను అనితరము ఆయన మనమును వశము జేసికొనెను. మంచినీరు త్రాగునపుడును ఏదేని పండు తీసికొనునప్పుడును, పాలు మొదలైన ద్రవపదార్థములు త్రాగునపుడును మనమున రామార్పణము గావించి రామనామోచ్చారణతో స్వీకరించుటకు. రామనివేదితము కాని వస్తువు లెంత రుచ్యములైనను వర్జనీయములనియే వారి భావము.

ఆహారమే శరీరమున కాధారము. ఆహారముయొక్క ప్రభావము వలననే ఇంద్రియములు ప్రభావితములగును. ఆ ప్రభావమే మనమున ప్రబోధకమగును. కావున పవిత్రమైన రామనామ ప్రసాదమును తినినయెడల అంతర్బహిశ్శుద్ధులు వృద్ధియగును, స్థూలశరీరములోని రక్తనాళము లన్నియు ఆ ప్రసాద ప్రభావముతో నిండియుండును. సూక్ష్మశరీరమైన అంతఃకరణముకూడ ఆ పవిత్ర ప్రసాద ప్రభావ సంభావితమగును. అప్పుడు నిలువెల్లయు విలువైన రామనామమయమే. ఇట్లగుటకు నిశ్చయించి శ్రీరామశరణ్ గారు రామనామ తండుల భోజనమునే భుజించుటకు నిశ్చయించుకొనిరి. ఒక్కొక్క బియ్యపు గింజ ఒక్కొక్క శ్రీరామనామముతో నొంచిన అతి అంచితమైన రామనామము బియ్యమనిపించు

కొనును. అట్లు ఒక్కొక్కటిగా నేరి ఏర్పరచిన బియ్యమునే వారు రామ ప్రసాదముగా స్వీకరింప మొదలు బెట్టిరి. అట్లు తయారుచేసిన అన్నము నిజముగా అమృతమయమే. ఆపవిత్ర మహా ప్రసాదమువలననే వారి శరీరమంతయు రామనామ మయమయ్యెను. ఇదికూడ రామనామ ప్రచారమున కెంతయు అనుకూలమై యున్నది. చదువను, వ్రాయను రానివారు తీరిక సమయములో చక్కగా రామనామముతో బియ్యము నేరవచ్చును. షుమారు మూనెడుబియ్యము ఒక లక్ష నామము లాగలవు. నూరుమానికలుఏరిన రామకోటివ్రాసినట్లే. ఆమహా ప్రసాదమును మహాత్ముల హృదయమునకు మొదమూ గూర్చె నచో ముల్లోకములు చల్లబడినట్లే. ఈ సాధన ప్రజలకు సుల భముగాను ఆర్థికమైన కష్టములేకయే మహాఫలప్రదముగాను యున్నది. తన భావముతోబాటు ప్రజల భావమునుగూడ రామనామ మయము చేయుటకై శ్రీరామశరణ్ గారిట్టి నియ మమును పూనికతో సాధించుచున్నారు.

మరియు ఆనందరామాయణములో రామభక్తులు రామనామ వస్త్రమును ధరించవలయునని యుండుటచే వారు రామనామముచేత ముద్రితమైన వస్త్రమునే ధరించు చున్నారు. పైనధరించు ఉత్తరీయమే రామనామముద్రితము. ఈ రామనామవస్త్రధారణ మాంధ్రప్రాంతమునకు వీరే తెచ్చిరి. వారినిచూచి చాలామంది వానిని పూనికతో ధరించుచున్నారు. ముఖ్యముగా నాధ్యాత్మిక సాధన సమయ ములో ధరించు టత్యంతావశ్యకము. ఇప్పుడిప్పుడు ఈ ప్రాంత

మందలి రామ భక్తులందరు రామనామ వస్త్రములను ధరించు చున్నారు. రామనామముద్రను వేసి రామశరణ్ గారే వారందరికి ఈ వస్త్రములను సమర్పించిరి. రామనామవస్త్ర ధారణముచేతను, రామనామతండుల భోజనముచేతను, రామ మంత్రదీక్ష నిచ్చుటతోను, రామకోటి వ్రాయుటచేతను, రామనామసంకీర్తన, పురాణ ప్రవచనములచేతను శ్రీరామ శరణ్ గారు రామనామమయులై రామనామమే ఈ మానవ నేతెంచెనోయన కలిమల బలమును తొలగజేయుట కనువైన తనువుతో ఆనందామృతము నతిశయముగా సర్వత్ర జిందించుచు సుందరముగా నిలలో నలరారుచున్నారు.

స్వభావము

స్వభావమే సుందరమైన యాభరణము. ఆయాభరణము చేతనే మనుష్యత్వ ముజ్వలమగును. మనుష్యుని వ్యక్తిత్వమంతయు స్వభావముమీదనే యాధారపడియుండును. మధురమైన స్వభావముగలవారరుదుగా నుందురు. సుందరమైన స్వభావముల పొందిక చేత వందనీయమైన చారిత్రక మేర్పడును. సత్స్వభావమువలన దుఃఖము లభావములై సుఖములు భావములగును. మరియు సత్స్వభావ చందన సుగంధబంధురంబులై తత్సాంగత్యము బొందనవన్నియు చందన సన్నిభములుగానే ప్రజాసన్నిహితములై వన్నెకెక్కును. అందువలననే సత్సాంగత్య మత్యంతమూల్యవంతమైనది. స్వభావము వలననే సాధువులుగా పరిగణింపబడుదురు. మరియు స్వభావము చేతనే అతివర్ణాశ్రమపదవి నొదవుట విదితమగుచుండును. నిర్మలస్వభావుల కర్మములు ధర్మమును సూచించుచుండును. వారికర్మలు లోకమునకు సుఖదాయకమై స్వార్థరహితములై ఊర్ధ్వపథ ప్రదర్శకములై యుండును. అట్టివారి దర్శనస్పర్శములు దుర్లభములు.

శ్రీరామశరణ్ గారి స్వభావము స్వార్థరహితమై నిష్కపటమై, ప్రజాహితముగలదై యున్నది. వారి దత్యంత కోమలమైన హృదయము. వెన్నకువన్నె దెచ్చు సున్నితమైన వారి హృదయము లోకసన్నిహితమైయున్నది. వారిది విశాలమైన స్వభావము. అందు ఉన్నతనీచములు సున్న. అందలి మాధుర్యరసమందరకు సమానమైన రుచిగానే

యుండును. మరియు అందర కందించవలయునను వేడి మిన్నయైన కుతూహలము వన్నెల చిందుచుండును. వాసుదేవ స్వరూప ముగా నిది లేశమైనను లేదని వాసిజెందినది వారి స్వభావ వైభవము.

ఆదరణ స్వభావము: ఆదరాభిమానములు జూపుట యందు నరసయ్యగా రెంతయో అత్యున్నతస్థాయియం దుందురు. ఎవరైనను తనను దర్శించుటకు వచ్చినవెంటనే లేచి పానీయాదులొసంగి చిఱునవ్వుల చిందులాడు మోమున ముఖేషములుగూర్చి ముద్దుమాటలా గంతుకుల క్షేమసమా చారము లడుగుదురు. ఎంతో ఆప్యాయతతో నత్యున్నత మైన యాసనమున నధిష్ఠింపజేసి అమృతోపమానమైన మాటల వారి హృదయమును చల్లబఱతురు. బడలిక జెందిన వడల వైఖరిని పరికించి సేదదీర్చి మోదమునుగూర్చి ప్రయత్నిమింపుగా నొనగూర్చెదరు. ఆదరముతోడ భోజ నంబు నిడి సోదరభావమున సుఖాసీనులంజేయుట నరసయ్య గారి దంపతులకు వెన్నతో బెట్టిన బువ్వ. తనకొఱకు వచ్చిన వారి నందరిని ప్రేమప్రవాహమున ముంచివేయును. వారి ఆదరాభిమానాతిశయముల కాగంతుకు లాశ్చర్యానంద మగ్నులగుచున్నారు. తీపియున్నచో చీమలు జేరునను నట్లుగా నిత్యము వారివద్దకు అనేకమంది వచ్చుచుందురు. పర మతస్థులైనను పరగురువుగారి సంబంధులైనను పరవర్ణము వారైన తనదగ్గఱకు వచ్చిన వారందరు వారికి సమానులే. వారందరికి తనహృదయములో స్థానమిచ్చును. ఎవరే సందే హముల నడిగినను వారికి తగిన సలహాలనిచ్చి సంతోషపరచె

దరు. ఏవిధముగానైనను భగవద్భక్తిని చేయుంచుటయే వారి ప్రధానమైనపని. భగవద్భక్తిగలవా డేసాంప్రదాయముగల వాడైనను ఆదరణీయుడేనని వారి స్వభావము. అతిథి అభ్యాగతుల యాదరణ గృహస్థులకు ప్రశస్తమైన కర్తవ్యమనియే వారు చెప్పుచుందురు. వారి ఆదరణాప్యాయత ఆదర్శమై ఆనందదాయకమగుచున్నది.

నిరాడంబరము : నిరాడంబరము సద్గుణ శిరోమణి సాధుమహాశయులయందే యథార్థమైన నిరాడంబరము కానఁగును. ప్రపంచమంతయు ఆడంబరమునకు ఆలవాలమై యున్నది. ప్రతివ్యక్తియు తనవ్యక్తిత్వమందలి ప్రతిభను ప్రచారము జేయజూచును. నిరాడంబరము విలక్షణమైన గుణము. కామినీ కాంచన కాంక్షలను పూర్తిగావదలినను కీర్తి కాంక్ష మాత్రము హృదయసదనమందు తిష్ఠవేసికొని యుండును. కనుక ప్రతివాడును ఆత్మగౌరవముకొరకు నిరీక్షించుచుండును. తమతమ విద్యానైపుణ్యమితరులకు జూపించి మెప్పువడయ వలెనని ప్రతివారికి సహజమైన యూహ. పండితుని మొదలు పామరుల వరకు లోకముచేత గౌరవింపబడ వలయునని కోరుచుందురు. ఆడంబరాతిశయమున బొదలలెత్తి తిరుగు వారికి శ్రీరామశరణ్‌గారు వినయవిధేయులగుచు నమ్ర స్వభావముచే నిరాడంబరత్వము నెంతయు వ్యక్తపఱతురు. అదియే వారిలోని నిరాడంబరత్వము. నామవందనము జెప్పు నపుడెన్నియో శాస్త్రములందు ఉదాహరణములనిచ్చి చెప్పు చున్నారు. అక్షరసాంఖ్యముగాకూడ సీతారామ, రాధాకృష్ణ మొదలైన మంత్రములు ఒకేసంఖ్యమీద నున్నవని 'ఓం'

తత్త్వమసి' యనునవిగూడ ఆ సంఖ్యకే సరిపోవునని వైయాక
రణయుక్తముగా నర్థము జెప్పుచున్నారు. అన్ని మంత్రము
లలోనుండి రామనామమును బైకదీసి విపులీకరించి తార్కిక
వైయాకరణ వేదాంత పండితులకుగూడ విస్మయమును గలి
గించుచున్నారు. అటులనే హిందీ పండితులకు తెలియని విష
యములనుగూడ తులసీరామాయణములో జెప్పుచున్నారు.
ఈ ప్రాంతములో వారితో సమానముగా తులసీరామా
యణము జెప్పగలశక్తి లేదని స్పష్టముగా జెప్పవచ్చును. కాని
'హిందీలో నాకేమియు యనుభవము లేద'ని పండితులఎడ
వినయముగా జెప్పెదరు.

వారి వేషమందుగూడ నిరాడంబరము ప్రతిబింబించు
చుండును. అయాచితముగా ఎవరేని హృదయపూర్వకముగా
సమర్పించిన దుస్తులను ధరించునుగాని విలువైన వస్తువులను
ధరించు స్వభావ మెప్పుడును లేదు. ఆహారమునందు వారు
చాల జాగ్రత్తగానుందురు. శుద్ధసాత్త్విక పదార్థములు చాల
మితముగా తిందురు. సాత్త్విక పదార్థములుకూడ అమితముగా
భుజించిన తామసములగుననియే వారి భావము. ఆడంబరము
ప్రపంచమును మోసగించును. ప్రపంచమునకు ఉన్నత పథ
మునుజూపి మేలుచేయవలయునని వారి భావముకాని ప్రపంచ
మంతయు ఆడంబరమునకు వశమగునుగాని యదార్థమును
గ్రహించలేదు. ఆయన జెప్పు ఉపన్యాసములుగూడ భాషా
డంబరము లేక భావబంధురమై యుండును. అందరికి తెలియు
నట్లుగా మాట్లాడుదురు. ఎంతజటిలమైన వేదాంత విషయము
నైనను నిత్యము అనుభవములోనున్న ఉదాహరణముల

ద్వారా చక్కగా తెలియునట్లు జెప్పెదరు. వేషభాషణంబుల యందును, ఆహారవిహారములయందు ఎప్పుడును ఒకేవిధముగా నాడంబరరహితులై యుండుట వారి సహజస్వభావము.

సదాచారము:- మనుష్యుని వ్యక్తిత్వ వికాసము సదాచారముమీదనే నిలబడియున్నది. ఆచారమే ఆదర్శము. ఆచారములేనిచో ఔన్నత్యమే లేదు. ఆచారమనగా నియమబద్ధమైన జీవితము. జీవితమును ఎప్పటికప్పుడు అధఃపతనము గాకుండా కాపాడుకొనవలయును. అట్లు కాపాడుకొనుటయే నియమము. ఇంద్రియముల దృష్టికోణ మెప్పుడును అధోముఖముగా నుండును. ఎత్తునుండి క్రిందికిదిగుట చాలసులభము. కావున అధోముఖములైన ఇంద్రియదృష్టిని మరల్చి ఊర్ధ్వాభిముఖముగా జేయుటకు నియమములు ప్రధాన సాధనములై యున్నవి. ఆ నియమములు సదాచారముమీదనే ఆధారపడియున్నవి. అంతఃర్బహిశ్శుద్ధులే సదాచారము. అంతశ్శుద్ధికి దోడు బాహ్యశుద్ధికూడ చాలఅవసరము. సదాచారమువలన నిర్మలమైన హృదయమేర్పడును. అట్టి పవిత్రహృదయమందు సద్గుణ సమూహము పదిలముగానుండును. సదాచారములోనే శీలప్రవర్తనాదులు అంతర్గతములై యున్నవి.

శ్రీ [illegible] శరణ్ గారి హృదయము ఆచారమునకు [illegible] వాలము. వారెప్పుడును నియమోల్లంఘనమును జేయక నియమములకు వారు నిలయముగా ఎల్లప్పుడును వారి ఆహార విహారాదులు క్రమమైన నియమబద్ధముగా నుండును. ఒంగోలులో మైనింగు చదువునపుడు అనాచారముగా నున్న

వారికి సదాచారములు నేర్పి వారి హాస్టలును సదాచార క్షేత్రముగా జేసిరి. ప్రయాణాదులందుగూడ సాధ్యమైనవరకు ఆచారముగా నేయుందురు. అనుష్ఠానమునకు అనుకూలము లేని సమయములయందు ఆహారమును మాని వేయుదురు. అనాచారముగా నున్న వారి నెందఱినో ఆచారావశ్యకతను బోధించి సదాచారవంతులనుగా జేసిరి. వారి గురువుగారైన వాసుదాసుగారు నియమించిన దినచర్యలో శ్రీరామశరణ్ గారగ్రస్థాన మధిష్ఠించిరి. గురువుగారు స్వయముగా 'నీవు దిన చర్య వ్రాయనవసరము లేదు. నీ నియమచయము లు ఆదర్శ జీవితమున కెంతయు అనుకూలములైన'వని చెప్పిరి. రామ నామ క్షేత్రమునందు జరుగు సాధనశాఖకు వారధ్యక్షులై యున్నారు. వీరు స్వానుభవముచేత వాసుదాసుగారి దిన చర్యకు మెఱుగులుగూర్చి పటిష్ఠముగా జేసిరి. రామనామ తండులాన్నముతో జీవితమును గడుపుకొనుట సాధారణ నియమముగాదు. రామమంత్రానుష్ఠానములోని సదాచార మును చదివిన వారి నిష్ఠాగరిష్ఠలు స్పష్టముగా తెలియగలవు.

సద్వినియోగము:- ప్రతివస్తువు సద్వినియోగము కావలయునని శరణయ్యగారి స్వభావము. తన శరీరమంతయు సద్వినియోగమునకే వినియోగింపవలయునని వారి ఆశయము. అనగా 'పరోపకారార్థ మిదంశరీరం'యను ఆర్యోక్తిని ప్రమాణముగా దీసికొందురు. ఏవస్తువును వృథాగా వ్యయము చేయరాదు. శరీరకష్టార్జితమునుగాని తనకాలమునుగాని దుర్వినియోగము జేయరాదు. 'ధనమూలమిదంజగత్' యను నట్లుగా ప్రపంచమంతయు ధనముమీద నే ఆధారపడియున్నది.

శారీరక సుఖమునకు ధనమే ఘనమైయున్నది. అట్టి ధనమును సర్వదా సద్వినియోగము జేయుట ఎంతయు శ్రేయోదాయకము, ఉదారవంతు లెందరో తమధనమును సద్వినియోగ బరచుటకు, దేవాలయములకును, ఉత్సవాదులకును వినియోగించి సత్ఫలమును బొందుచున్నారు. ప్రతిఫలము నపేక్షింపక సత్ఫలమును చేకూర్చునదియే సద్వినియోగము. దానిని ఎప్పుడును దృష్టిలో బెట్టుకొన్నచో దుర్వినియోగము కాదు.

శ్రీ రామశరణ్ గారు సదా సద్వినియోగమునందు ధ్యానముంచెదరు. వారి కాలక్షేపములు సద్వినియోగములగుచున్నవా లేవా యని విచారించుచుందురు. ఒక్కడైనను భక్తిశ్రద్ధలతో నివి ఆచరించుట కుద్యుక్తుడైనచో ఆ కాలక్షేపము ప్రయోజనాత్మకమగునని వారు సంతసించెదరు. ప్రతిఫలాపేక్షయందు వారికి లక్ష్యముండదు. ఎన్నియోచోట్ల స్వంత ఖర్చులతో వెళ్ళి కాలక్షేపములు చేసిరి. వారు వ్రాసిన గ్రంథముల నెన్నింటినో పంచిపెట్టిరి. ఎవరైనను చక్కగా చదివి అందలి విషయములను గ్రహించి ఆచరించినచో నా పుస్తకము వ్రాసిన శ్రమయంతయు సఫలీకృతమగు' నని వారి భావము. చాలమందికి రామనామ వస్త్రముల నిచ్చుచున్నారు, వానిని ధరించినపుడైనను వారిభావము దానియందలి విశ్వాసముచేత పవిత్రముకాగలదు. చాలమందికి జప మాలల నిచ్చుచున్నారు. వారి సంపత్తంతయు ఆధ్యాత్మికమే గనుక దానినే విరివిగా సద్వినియోగ పఱచుచున్నారు. మరియు దేవాలయ నిర్మాణములకు ధనముఖర్చుపెట్టుట చాల ఉత్తమమైన కార్యము. దేవాలయమువలన ననేకమంది తరిం

చుటకు అవకాశముగలదు. అనేకతరములవరకు ప్రజలు దాని వలన ఆధ్యాత్మిక లాభమును పొందుచునే యుందురు. నాగాయలంక దగ్గర కృష్ణ ఒడ్డునయున్న రామాలయమునకు శ్రీరామశరణ్ గారు ఒక వెయ్యి రూపాయిలు నిచ్చిరి. ఆ ఆలయమునకు శ్రీరామపాదక్షేత్రము అని పేరుబెట్టిరి. అది మహత్తరమైన పుణ్యక్షేత్రము కాగల యవకాశముగూడ గలదు. మరియు వారు కథాసంకీర్తనాదులలో అయాచితముగావచ్చిన ద్రవ్యములో 4 వేల రూపాయిలను బాపట్లలోని వేదపాఠశాలకు సమర్పించిరి వేదోద్ధరణచే దేశోద్ధరణ కాగలదు. అంతకంటె ప్రధానమేమున్నది ?

కర్మభక్తి జ్ఞానము : శ్రీరామశరణ్ గారి కర్మములన్నియు ధర్మమున కనుకూలములై యుండును. నిత్యము వారు సహస్రగాయత్రీ చేయుదురు. సహస్రగాయత్రిలేక భోజనమును జేయరు. మరియు ఔపాసన, బ్రహ్మయజ్ఞ, పితృతర్పణములు తప్పక చేయుదురు. వారు వైశ్వదేవ మొనర్చి 'పాకయాజి' యను నామమును బొందిరి. ఎచ్చటకు వెళ్ళిన వైశ్వదేవముచేసినవారింట్లోనే భుజింతురు. లేనిచో స్వయముగా వంటను జేసికొందురు. స్వధర్మానుష్ఠానక్రమముగా పూర్తియైన తరువాత ఎల్లప్పుడును పుస్తకములు వ్రాయుచుందురు. రామకోటి పూర్తియైన తరువాత వారు చాలా ఆధ్యాత్మిక గ్రంథములను వ్రాసిరి. కథాసంకీర్తన పురాణ ప్రవచనములను జెప్పుచు మిగిలిన కాలములో గ్రంథములను వ్రాయుచుందురు. ప్రభుదత్త బ్రహ్మచారిగారి భారతీయ దర్శనము అను గ్రంథమునుండి వెలువడు 'భాగవత కథ' యను

హిందీ గ్రంథములను తెలుగులోనికి అనువదించిరి. 48 భాగ ములు తెలుగించుట పూర్తి చేసిరి. మొత్తం 10౩ గ్రంథములు. మిగిలినవికూడ ఎప్పుడును వ్రాయుచునే యుందురు.

శ్రీరామశరణ్ గారి రూపమే భక్తిమయము. ఎప్పుడును భగవత్సంబంధము కలిగియుందురు. వారు ధ్యాన మార్గమునందు పూర్ణానుభవము కలవారు. ఎప్పుడును ధ్యాన మందులీనమగుదురు. ధ్యానము నిలుచుటకు ఆవశ్యక విషయ ములను వారు రామమంత్రానుష్ఠానమునందు చక్కగా పొందుపరచినారు. 'ధ్యానపద్ధతి' యను ప్రత్యేక పుస్తకము కూడ వ్రాసినారు. భగవత్పూజయందు ఆయనకు చాల ప్రీతి. పూజవలన భగవంతుడు త్వరగా ప్రసన్నుడగును. పూజకు కావలసిన వస్తుసామగ్రియంతయు వారు శ్రీరామ పూజయను గ్రంథమునందు వ్యక్తపరచిరి. పుష్పములనుగూర్చి ప్రత్యేక ముగా వ్రాసిరి. భగవంతునికి కడుప్రీతికరమైన పుష్పములును, అవి లేని సమయములో వాసిమండలైనను పనికివచ్చునని వారు వ్రాసినారు. నవవిధ భక్తులందును, 'శ్రీరామపూజ' యందును వారి పూజనుగూర్చి వ్రాయుపద్ధతినుజూడ మురికి పూజయందున్న మక్కువ అర్థమగుచున్నది. మరియు అంత ర్యాగమునందును వారు బాగుగా అనుభవమును సంపాదిం చిరి. అంతర్యాగమనగా మానసికపూజ. భగవంతునిహృదయ పీఠమునందు కూర్చుండబెట్టి సమస్తోపచారములచేత పూజింప వలయును. మానసికపూజ శ్రీరామశరణ్ గారికి చాలఇష్టము. మానసికముగాజేయు సాధన శ్రేష్ఠతమమని వారు చెప్పు దురు. మానసికపూజచేత అంతరంగము పరిశుద్ధమగును.

ఇంద్రియములు స్వాధీనమగును. మనస్సు భగవంతునియందు లీనమగును. ఇందు వస్తులోపముగాని, ధనలోపముగాని, క్రియాలోపముగాని యుండదు. చేయునది మనస్సేగనుక మనస్సు అన్నిటిని ఇష్టమువచ్చినట్లుగా సంకల్పించుకొనును. రామమంత్రార్థామృతములోని అంతర్యాగమును చదివినవారి మానసికపూజ అర్థమగును వారి అనుభవమునే అందు అంతర్యాగమను పేరుతో వ్రాసిరి. రామశరణ్ గారి జప నియమము అన్నిటికంటె విలక్షణమైనది. వారు మంత్రమును తీసికొనినప్పటినుండి విశేషముగా మంత్రజపమును జేసిరి. ఆరుమాసములలోనే వారికి మంత్రసిద్ధి గలిగినది. అనేక పుణ్య క్షేత్రములయందు పురశ్చరణ గావించి మంత్రసిద్ధిని బొందిరి. ఎల్లప్పుడును శ్వాసజపము చేయు అభ్యాసమును జేసిరి.

జ్ఞానమార్గమునందును వారు పూర్ణానుభవముకలవారు. వారు శిష్యులకుకూడ జ్ఞానమార్గ ముపదేశింతురు. 'ఒకసారి శ్రీ సుబ్బదాసుగారు రఘువరదాసుగారితో కలసి బాపట్లలోని భావనారాయణస్వామివారి దేవాలయములో హరేర్నామ సప్తాహము చేయుచుండిరి. మేముకూడ అందు పాల్గొంటిమి. శ్రీరామశరణ్ గారు అప్పుడు రాత్రులందు ఆంజనేయస్వామి వారి దేవాలయములో తులసీరామాయణ ప్రవచము జేయుచుండిరి. ఒకనాటి సాయంకాలము వారు ఆ ఊరిలోని ఒక ముసలమ్మ ఇంటికి వెళ్ళిరి. మేముకూడ వారివెంటనుంటిమి. ఆ ముసలమ్మ బ్రాహ్మణస్త్రీ. తేజఃపుంజములు మోమునం దటరారుచుండెను. ఆమె గురువుగారికి వందనం బాచరించి ఉన్నత ఆసనమునం దధిష్ఠితునిజేసి యిట్లనెను: 'స్వామీ!

నాకు సమాధి కలుగుచున్నది కాని అది స్థిరముగానుండుట లేదు. అందుకు వలయు నుపాయమేమి?' మరియు వారిరువురు జ్ఞానమునుగూర్చి చాలసేపు చర్చించుకొనిరి. గురువుగారు సమాధినిగూర్చియు, అది స్థిరముగానుండుటను గూర్చియు ఆమెకు బోధించిరి. వారి సంభాషణ మాకెంతయు భ్రాంతినిగూర్చినది. సంకీర్తన పూజ, జపము మొదలైన సగు ణోపాసన వ్యర్థమని దోచెను. అది వారుగ్రహించి సగుణము సులభమైన సాధనము. నిర్గుణము కొంచెము కఠినమైనది. కాని రెంటిలోని అంతర్యమొక్కటే. నేను ఎప్పుడును ఆత్మానుసంధానము చేయుదును. మరియు వాసుదేవ స్వరూ పముగా ప్రపంచమంతయు జూతును. అదియును భక్తిచేతనే సాధింతును. సగుణ నిర్గుణ సమన్వయము అంతర్ధానమహర్షి గారు తెలిపిరి. అది నాకు అనుభవపూర్వకముగా ఆచరణ యందున్నది!

శిష్యవాత్సల్యము:- శ్రీరామశరణ్‌గారు తనశిష్యు లను అత్యంతాదరముతో జూతురు. ఎవ్వరితోనైనను 'వీరు చాలమంచివారు చక్కనిభక్తులు' అని చెప్పును గాని నాశిష్యు లని పేర్కొనరు. శిష్యులతోబాటు వారికి చాలమంది అభి మానులుకలరు. ఇతర సాంప్రదాయమునకు చెందినవారు కూడ వీరిని గురువుగానే భావించెదరు. దానికి కారణము శ్రీరామశరణ్‌గారి ప్రేమపూరిత హృదయమే. ఎవరువచ్చి ఎటువంటిప్రశ్నలువేసినను చక్కగా శాంతముగా వాటకితగు సమాధానములనిచ్చి సందేహములను తీర్చివేయును. కొంత

ది గురుపీఠాధిపతులు ఆడంబరముగలవారై మంచిరీవితో
ల్యలస్థితికి ఉన్నతస్థాయిలో నుంచుదురు. ప్రతివారును అట్టి
తో సంభాషించుటకు వెఱతురు. కాని శ్రీరామశరణా
ర్యులవారు నిరాడంబరముగా శిష్యుల కత్యంతసన్ని
తులై యుందురు. ప్రతివారును స్వయముగా వెళ్లి మాట్లాడ
చ్చును. వారిది ప్రేమపూరితహృదయముగనుక వారియెడ
వరును శ్రద్ధాభక్తియుక్తులై మెలగుదురు. శిష్యులచేత
లు పొందవలయునని వారియందు ఆధిపత్యము చెలాయించ
యునని వారెప్పుడు కలలోకూడ తలంచరు. శిష్యులు
్త్రయులని వారి భావము. సత్యసాయీబాబాగారు 'మీ
ధానమైనకోరిక' యేమనియడుగగా వారు 'నన్నే నమ్మ
ిన నా శిష్యులకు మోక్షమీయుడని' చెప్పగా శిష్య
త్సల్యమునకు వారెంతయు సంతసించిరి. సాధనచేయు
ర్యులయందు వారికే మక్కువ మెండు. ప్రతివారును పురశ్చ
ము జేసి మంత్రసిద్ధి పొందవలయుననియు, దానికి అనుకూల
న సాధనక్రమమునుగూర్చి ఎక్కువ చెప్పుచుందురు. సంఖ్య
ిగినదానికంటె సాధన పెరిగినచో వారు చాల సంతో
ం చెదరు. ఎప్పుడును సాధనసప్తాహములు జరుపవలెననియు,
తి నెలకుగాని లేక రెండు నెలలకుగాని ఒక సాధనసమా
శము జరుపవలెనని చెప్పుదురు. విద్యలయందును కళల
ందును నైపుణ్యముగాంచిన దానికంటె సాధనయందు
ందుకువచ్చుట ఎంతయు ఉచితమనియు సాధనజేసి సిద్ధి
ందనివాడు వ్యర్థుడనియు బోధింతురు. అట్టి సాధన బోధిం
టయే శిష్యవాత్సల్యమని యర్థమగుచున్నది.

మరియ
ములు, ఈర్ష్యా
పించవు. తప్ప
తిరని చెప్పరు
బలత్కారము
యుండియు
మాట్లాడును
యానుకూల
చేయరాదని
కృషిచేయవ
ఈషణ్మాత్ర
వెళ్ళినను,
మైననూ భ
యనును. మ
కొనివెళ్ళి
యునని ప్ర
మంచి నేర్పు
ఎచ్చటికి వె
భక్తిజేసి త
సంసార స
కర్తవ్యము.
ములు లెన్ని

వా
కనబడుచు

మరియు వారియందు కోపతాపములు కఠినభాషణములు, ఈర్ష్యా అహంకారాదులు మచ్చునకైనను కానిపించవు. తప్పుజేసిన శిష్యులనైనను ప్రత్యక్షముగా తప్పుజేసితిరని చెప్పరు. ప్రకృతి బలీయమైనది. తనవైపునకు ప్రతివానిని బలత్కారముగా లాగుకొనును. కావున విధిలేక తెలిసియుండియు మనుష్యులు తప్పులుచేయుదురని ప్రేమతో మాట్లాడుదురుగాని కఠినముగా వారినిగూర్చి పలుకరు. సమయానుకూలముగా ఉపన్యాసములయందు దుష్కార్యములు చేయరాదనియు మంచిపనులు చేయుటకై నిత్యము సాధ్యమైన కృషిచేయవలయునని బోధింతురు. ఈర్ష్య వారియందు ఈషణ్మాత్రమైనను కానిపించదు. ఏ సాంప్రదాయములోనికి వెళ్ళినను, ఎవరి మహిమను చెప్పినను సంతోషపడును. ఎచ్చటైనను భక్తిచేసినచో తరించును. ఏ సంప్రదాయమైననేమి? యనును. మరియు మహాత్ములదగ్గరకు తన ఆత్మీయులను తీసికొనివెళ్ళి వారిదర్శన స్పర్శన ఆశీర్వాదములు లభింపజేయవలయునని ప్రయత్నించుచుండును. 'ఏ గురువుదగ్గరకు వెళ్ళినను మంచి నేర్చుకొనుమ'ని చెప్పును. 'నా శిష్యులు నన్నువదలి ఎచ్చటికి వెళ్ళినను భక్తిజేయుదురేని నాకదియే సంతోషము. భక్తిజేసి తరించవలయునుగాని ఎవరిశిష్యులైననేమి. ఈఅగాధ సంసార సముద్రమునుండి తరించుటయే మానవుని ప్రధాన కర్తవ్యము.' ఇంకను గురుపీఠమునకు పరువుగూర్చువర గుణములు ఎన్నియో వారియందు కన్పించుచున్నవి.

వారు కేవలము ప్రేమపిపాసులు. వారిదృష్టికి మంచియే కనబడుచుండును. వారి ప్రతి కార్యమును ఆదర్శమునుజూపుచు

ఆనందముగానుండును. గృహస్థాశ్రమమునందుండియు వారు బ్రహ్మచారులే. మరియు భావములు సన్యాసాశ్రమమునకు సముచితములుగానే యుండును. మరియు అన్ని ఆశ్రమములకు అగ్రస్థానము నలంకరించియే యుండిరి. గృహస్థులలో వారితో సమానమైన ఉత్తమ సాధకులు అరుదుగానుందురు. అన్ని విధములైన సాధనలను స్వయముగా సాధించి ఆ యనుభవము లను ఉపన్యాసములద్వారా, గ్రంథముద్వారా వ్యక్తపరచిరి. వారికి సాధన శిరోమణియని చెప్పుటలో అతిశయోక్తి లేదు.

ఆంధ్ర దేశమందన్నిచోట్ల వారు కాలక్షేపములు జేసిరి. మహాత్ములందరితోను పరిచయములను బొందిరి. ఆధ్యాత్మిక సంఘములు వారిని ఎఱుగనివి లేవు. అనేక స్వాములవారి అనుగ్రహమునకు పాత్రులైరి. శృంగేరిగాయత్రీ పీఠాధిపతుల పరిచయభాగ్యమును సంపాదించిరి. భారత దేశమందలి అన్ని తీర్థములను సేవించి, మహాత్ములనందఱినిదర్శించి వారి పవిత్రా శయములను తెలిసికొని యున్నారు. ఆంధ్ర దేశమందంతటను నామప్రచారముగావించి రామనామప్రచారక రత్నమై కీర్తి ప్రకాశముల నలరారుచున్నారు. వారి పవిత్ర జీవితకుసుమ మందలి మధుర ప్రేమ సుగంధమును ఆఘ్రాణించి లోకము మైమఱపును జెందుచున్నది. వారిసంబంధమెంతయు భవ్యమై దివ్యమై ఇంపుగా సొంపారుచున్నది.

షష్ఠిపూర్త్యుత్సవము

్రుషుల చరిత్రములు పవిత్రములు. లోకము నొద్ధ
ారిద్ధరిత్రి నొద్భవించుచుందురు. కలిచే నాకృతు
జలు సద్గతి నరయ లేకున్నారు. మఱియు వివిధము
ములచే సతమతమగుచు మతిమంతులు నైతము
పతితులగుచున్న ఇక్కలికాలమున హితమును
నాయాసముగా శ్రీపతి సన్నిధికి జేరు మార్గమును
త్పురుషులెంతయు అవసరమైయున్నారు. అట్టివా
స జన్మించుచుందురు. వారి జన్మము లాదర్శములు.
యులవలననే ఆధ్యాత్మికానందానుభూతి కలుగు
అసాధ్యములుగా కనిపించు ధ్యాన యోగ జప
మొదలైన ఆధ్యాత్మిక సాధనకుగల నియమ
వర్ణాశ్రమ సంప్రదాయముల వారి కనుకూలమైన
ర్గముల బోధించి వానియందు మిక్కుటమైన
మునకు కెక్కింతురు. అదియే మహాత్ములలోని
వారివారి మనస్తత్వములనుబట్టి ఏ సాధన వారి
ముగా నుండునో దానిని విపులీకరించి రహస్య
బోధించి దాని నలవరచుకొను పద్ధతులను బోధిం
ధ్యాత్మిక సాధనలు వేరు వేరుగా కలిపించినను వాని
మసీమ పరమపదమే. నిర్మలమైన ఏ సాధనలోని
ను ధర్మపథమున్నే సూచించును. అనగా మోక్ష
చ్చును. వానిననుభవించిన సత్పురుషులకే ఆ మర్మము
రు. కావున సత్పురుషు లన్నివిధములైన సాధనలజే

వానియందు సిద్ధిని సంపాదింతురు. ఆ యనుభవమునే ప్రజలకు బోధించి అందఱిచే సమానాదరము నొందుచున్నారు. వారి భావములయందు స్వకీయపరకీయాది భేదములుండవు. లోకహితమే వారిలక్ష్యము. అమ్మహాత్ములను లోకమాదర్శముగ జూచును. వారి యుపదేశముల స్మరణకై వారి జయంతులును జేయుదురు. మన దేశములో మహాత్ముల జయంతు లత్యంత వైభవోపేతముగా జరుగుచున్నవి. లోకహితమునకై వారాచరించిన కార్యములను, వారు బోధించిన నీతులను జ్ఞప్తి యందుంచుకొనుటకే వారి జయంతులు జరుపుటయందలి ముఖ్యోద్దేశము. వారి పవిత్ర భావములు చిరస్మరణీయములు.

మహాత్ములైన నరసదాసుగారి జయంత్యుత్సవము లత్యంత రమణీయముగా జరుగుచున్నవి. వార్షికముగా నవి ఎప్పుడును వారిచే నిర్మింపబడిన రమాచ్యుత మందిరమువద్ద నామప్రయాగలో జరుగుచున్నవి. త్రయాహ్నికముగా జరుగు నవుత్సవములకు భక్తాదులత్యంతానురాగముతో విచ్చేయు చుందురు. సంకీర్తన, ఉపన్యాస, హరికథా కాలక్షేపము లవిరామంబుగా జరుగును. శిష్యబృందముచే శ్రీరామశరణ్ గారి పాదపూజకూడ జరుగును. 15 సంవత్సరములనుండి వార్షికముగా త్రయాహ్నిక దీక్షతో ఈ జయంత్యుత్సవములు జరుగుచున్నవి. కీర్తిప్రతిష్ఠలు నొప్పారు మహాత్ములకు అరువది సంవత్సరములు నిండినతరువాత షష్టిపూర్త్యుత్సవము జరుపుట లోకపరిపాటియైయున్నది. అరువది సంవత్సరములు లోకసేవజేయుచు జీవించుట కొనియాడదగిన విషయము.

అందువలన వారికి షష్ఠిపూర్తి ఉత్సవము జేయుటయు సమంజసము.

శ్రీరామశరణ్ గారికి అరువది సంవత్సరములు నిండగానే వారి శిష్యులు, అభిమానులు, మిత్రులును గలసి వారి షష్ఠిపూర్త్యుత్సవమును జరుప నిశ్చయించిరి. 27-4-65 నుండి 29-4-65 వరకు త్రయాహ్నికముగాను ప్రయాగలోనే ఈ ఉత్సవములనుజరిపిరి. మహామండలేశ్వర్, భాగవత చరిత వ్యాస్, శ్రీరామశరణ్, కుందుర్తి వెంకటనరసయ్య, పాకయాజిగారి షష్ఠిపూర్తి మహోత్సవమునందు వారి శిష్యులును, భక్తులును అభిమానులును, మిత్రులును విరివిగా పాల్గొనిరి. శ్రీరామశరణ్ గారియందు అత్యంత వాత్సల్యముగల గాయత్రీ పీఠాధిపతులును, జగద్గురువులును నగు శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతస్వాములవారి కార్యక్రమమునకు ఆధ్వర్యమును వహించిరి. త్రయాహ్నికముగ జరుగు నిమ్మహోత్సవమందు సంకీర్తన, హరికథా, ఉపన్యాసాది కార్యక్రమము లవిరామంబుగా నేర్పఱచిరి.

26-4-65 తేదీన బుద్ధాం సమీపములో గల తుంగభద్రయందు శ్రీరామశరణ్ గారికి తురకర్మాది ప్రాయశ్చిత్తములును, మృత్తికాస్నానాదులు జరుపబడినవి. 27-4-65 చైత్రబహుళ ఏకాదశీదినమున హరేర్నామ భగవన్నామైకాహము జరుపబడినది. 28-4-65 చైత్ర బహుళ ద్వాదశీదినమున ప్రథమమున శ్రీరామశరణ్ దంపతులు జగద్గురువులగు శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతస్వాములవారికి పాదపూజను

గావించిరి. అనంతరము శ్రీరామశరణుల వారికి శిష్యులంద రును గురుపూజను గావించిరి. శ్రీ నేతి వేంకటనారాయణ మూర్తి దంపతులును, విస్సం శెట్టి నాగభూషణం దంపతులును గూడ్పుండి గంగానది తీర్థములతో నభిషేకించి పూజగావిం చిరి. శిష్యులందఱును అత్యంత శ్రద్ధాభక్తియుక్తముగా ప్రద క్షిణ నమస్కారాదులునల్పి పుష్పాంజలుల నొసర్చిరి. సాయం త్రము శ్రీ పండిత ధర్మాల సుబ్బరాయశాస్త్రులవారిచే ఉప న్యాసము గావింపబడినది. మరియు శ్రీ పద్యాల వేంకటేశ్వర భాగవతార్, శ్రీ అమ్మల రంగదాసుభాగవతార్, శ్రీ భమిడి పాటి సీతారామశాస్త్రి భాగవతార్ హరికథా కాలక్షేపము లను గావించిరి. శ్రీ సముద్రాగం ఆంజనేయులు గారును, శ్రీ కంభంమెట్టు మధుసూదనరావుగారును కథా సంకీర్తనలతో కాలక్షేపంబుల జేసిరి.

29-4-65 చైత్ర బహుళ త్రయోదశిరోజున ఉదయం శాస్త్రోక్తరీతితో విఘ్నేశ్వరపూజ పుణ్యాహవాచనము, మంటపారాధనాలతో సశాస్త్రీయముగా జరిగినది. ఈ కార్య మనంతరము శ్రీ అర్వపల్లి వేంకటేశ్వరశాస్త్రిగారును శ్రీపీసపాటి మృత్యుంజయావధానులుగారును రమణమూర్తియును హోమాదులు పూర్ణాహుతితో సహా నిర్వహించిరి. సాయం త్రము షష్టిపూర్తిమహాసభ జరిగినది. సభాధ్యక్షులైన శ్రీ శ్రీ శ్రీ గాయత్రీ పీఠాధిపతులును, జగద్గురువులునునగు శ్రీ విద్యాశంకర భారతస్వాములవారు శ్రీరామశరణ్ గారి నిరా డంబరత్వమునుగూర్చియు వారొనర్చిన రామనామప్రచార

మును గూర్చియు నుపన్యసించిరి. శ్రీ సమర్థరాగం అంజనే యులుంగారు రామనామక్షేత్రాభివృద్ధికి శ్రీరామశరణ్ గారొనర్చిన కృషినిగూర్చియు ఆ క్షేత్రమునందు సాధనశాఖను నెలకొల్పి దాని కధ్యక్షతనువహించి తాను సాధించిన ఆధ్యాత్మికానుభూతిని ఎప్పటికప్పుడు సభ్యులకు బోధించుచు అందుకు వలయు నియమములను సులభముగా నలవఱచుకొను పద్ధతులను జెప్పుచు వారిమనోవికాసమునకు జేయు మహోత్కృష్ట కార్యమునుగూర్చి విపులముగా నుపన్యసించిరి. మరియు శ్రీ కంభంమెట్టు మధుసూదనరావుగారును, శిష్య సంఘాధ్యక్షులైన శ్రీ బొలిశెట్టి సీతారామయ్యగారును, శ్రీ అంబటిపూడి సోమావధానులుగారును, శ్రీరాచకొండ వెంకటేశ్వర్లుగారును శ్రీరామశరణ్ గారినిగూర్చి తమతమ యనుభవములను వ్యక్తపఱచిరి.

అరువదిసంవత్సరములు నిండినతరువాత ఏవ్యక్తియైనను స్వాయముగా జీవనోపాధి నార్జించుకొనుట కష్టమగుటచే ఆ కర్త కేదేని జీవనోపాధిని గలిగించుట యుక్తమైయున్నది. అమ్మహోత్సవమున సన్మానింపబడినవారు తమ శక్తికొలది విరాళములనిచ్చి కార్యకర్తను సన్మానించుట షష్టిపూర్త్యుత్సవమునకు నొక అంశముగా పేర్కొనబడుచున్నది. అటులనే శ్రీరామశరణ్ గారి షష్టిపూర్త్యుత్సవమందుగూడ వారి శిష్యులు తమ గురువుగారి కొక యకరము భూమిని కొనినచో దానివలన వారిభుక్తికి కొదువయుండదని సంకల్పించుకొనిరి. ఆ సందర్భమందు ఉదాత్తులైన శ్రీ బొలిశెట్టి సోమసుందరంగారి

పుత్రులు శ్రీ ఆంజనేయులుగుప్తగారు శ్రీరామశరణ్ గారికి పట్టువస్త్రములును, 500 రూపాయిలను సమర్పించిరి. అట్లే శ్రీ బాలశెట్టి సీతారామయ్యగారు 500 రూపాయిలనిచ్చిరి. మిగిలిన శిష్యులును అభిమానులును వారివారి శక్తిననుసరించి విరాళములను వాగ్దానము గావించిరి. చివరకు శ్రీరామశరణులవారు ఈ ద్రవ్యము తన కక్కఱలేదనియు, అంతయు నావు ప్రయాగస్వామికి సమర్పించుచున్నానని సెలవిచ్చిరి. మరియు నిట్లనిరి,

శ్రీప్రభుదత్తబ్రహ్మచారిగారు 'భాగవత చరిత' అను పద్యభాగవతమును వ్రజభాషలో ఛప్పయ వృత్తమున రసవత్తరముగ రచించిరి. దానికి వ్యాఖ్యానరూపముగ అష్టాదశ పురాణములనుండి అనేక నూతన గాథలను, విషయములను సేకరించి 'భాగవత కథా' అను పుస్తకములను అరువది భాగములుగ రచించిరి. వారి యాజ్ఞనే నే నీ అరువది భాగములను తెలుగుభాషయందనువదించితిని. అత్యధిక పరిశ్రమచే నేత్రావరోధమును కలిగినది. వానిని ప్రకటించి ప్రచారము జేయుట శిష్యులయొక్కయు, అభిమానులయొక్కయు కర్తవ్యమైయున్నది. నేనెన్నడును గురువుకావలెనని తలంచలేదు. ఇప్పుడును నాకాభావము హృదయమందులేదు. ఒకనికి గురువుగా నుండుటకంటె నూరుగురకు శిష్యుడుగా నుండుట క్షేమము. నేను పలువురకు శిష్యునిగానుండ గోరువాడను. కాని నేను తీవ్రముగ నష్ఠానము జేయునపుడు (పురశ్చరణ జేయునపుడు) మా గురుదేవులు స్వప్నమందు దర్శనమిచ్చి

యిట్లనిరి. "నిన్నడుగువారికి మంత్రమీయ ననుచున్నావే నేనుకూడ నీవలెనే తిరస్కరించి మంత్రమీయకున్న నీగతి ఏమయ్యెడిది"! వారి యాజ్ఞ శిరోధార్యమగుటచే నాయందు భక్తిగలవారికి మంత్రము నొసంగితిని. నేను శిష్యులకిచ్చినది అతిశయమైన మంత్రము. దానికై వారుగూడ గురుదక్షిణ అతిశయమైన వస్తువు (హృదయము) నే యీయవలెను. నే నిచ్చిన మంత్రమును శ్రద్ధాభక్తులతో జపించి సిద్ధినిబొందినచో నదియే నాకు పదివేలు. సాధనాసిద్ధి బొందినవారే నాకత్యంత ప్రియులు, వారియందు నాకు యదార్థమైన వాత్సల్యముండును.

శ్రీరామశరణ్ గారియందు ఆదరాభిమానములుగల వారు చాలమందికలరు. వారందరు షష్టిపూర్త్యుత్సవ సమయమునందు తమతమ సందేశములను బంపిరి. రాగలిగినవారు విచ్చేసి ఉపన్యాసముద్వారా తమ అభిమానమును వ్యక్తపరచిరి. రాజాలనివారు సందేశములను వ్రాసిపంపిరి. అందుకొన్నింటిని ఇచ్చట ఉదహరించుట సమంజసముగా దోచుచున్నది.

భక్తావతంస, శ్రీరామశరణ్
శ్రీకుందుర్తి వెంకటనరసయార్యపాకయాజినః
షష్టిపూర్త్యుత్సవాభినందనాశీః

శ్లో. శ్రీకుందుర్తి కుల ప్రదీపకమణిః, శ్రీరామనామామృతా
పారాంభోధి నిరంతరాంతర విహారానందపూర్ణః, సుధీః,
వాగ్మీ, ధర్మపరః, ప్రబోధనిపుణః, షష్ట్యబ్ద పూజాఫలాద్
శ్రీమద్వేంకట నర్సయార్యవిబుధః, సాధుశ్చిరం జీవతు.

మహామహోపాధ్యాయ, కాశీ కృష్ణాచార్య
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాస్థానకవిః

నృసింహపురీ

వైశాఖ శు ౫ విశ్వావసు

బ్రహ్మశ్రీ రామశరణ్ శ్రీ తందుర్తి వెంకట నరసయ్యగారికి అనేక నారాయణాశీస్సులు.

మీ శిష్యులు అభిమానులు కలసి మీ షష్టిపూర్త్యుత్సవము జరుపుట హరిసన్మానమనే నేను భావించుచున్నాను. బృందావనమునుండి సంతత ప్రయాణ మొనర్చి నందిగామలో కథా సంకీర్తనము చేయుట హరిభక్తులకు హరి యొసంగు బలమునకు నిదర్శనము. మీరు చక్కని ఆరోగ్యమును యనుభవించుచు ఇంకను సకల భారతావనిలో హరినామ ప్రభావమును దీర్ఘకాలము ప్రచార మొనరించుటకు శ్రీ శంకరభగవానుడు దీర్ఘాయువును ప్రసాదించుగాక. అని శ్రీనారాయణ స్మృతిః

శ్రీవిద్యారణ్యస్వామి

సంస్కృతాంధ్రములందు కవిపుంగవులును, అనేక శాస్త్రపాండిత్యము కలవారును, శ్రీకృష్ణభక్తులు నగు బ్రహ్మశ్రీ ఉ. కృష్ణశాస్త్రిగారు తాను రచించిన 'భగవదనుభావనం' యను చంపూ గ్రంథమందు తృతీయాశ్వాసమున వ్రాసిన విషయమిది.

శ్లో॥ తందుర్తి శ్రీ వేంకటనరస్యాఖ్య గ్రంథాంబుధేర్వాఙ్ముఖసన్నివిష్టః
కృష్ణోమ్యనుద్రుత్య భగవంతమద్య హారే మురారే కిము భావసేన.

విశేషసార్థం భగవద్గుణానాం పురాణజాలేష్వవిశేషితానాం
కలావతారేణ పునశ్చజాతంయంవ్యాసమానిం ప్రవదంతి(భక్తాః)సంతః
శ్రీకృష్ణ సంకీర్తన కాంత కృష్ణం శ్రీరామ సంకీర్తన కృష్ణమేవ
యమాంధ్రదేశే చకృతావతారం పద్మావతీశం జయదేవ మాహుః

తదిదం మహదానందస్థానం, యదధునా బ్రహ్మశ్రీ మతాం శ్రీరామశరణ పదభూషణానాం కుందుర్తి వేంకట నరసయ్య పాకయాజి మహోదయానాం షష్ఠ్యబ్దిపూర్తి మహోత్సవః ప్రచలతీతి.

ఇమేఖలు మహాభాగాః అగణ్యపూర్వపుణ్య వశాదా బాల్యాదధిగత భగవద్భక్తిభావాః 'స్వయం తీర్ణః పరాంస్తారయేత్' ఇతి న్యాయేన బహువిధ భక్తి భావోద్బోధక గ్రంథ ప్రణయనేన, మోక్షసాధన పత్రికా సంపాదనేన, రామశరణ మందిరప్రతిష్ఠాపనేన, నిరంతర భగవన్నామ మహాత్మ్య ప్రఖ్యాపక కథాసంకీర్తన భజనోపన్యాసాదినాచ సర్వతోముఖం భక్తిప్రచార మనుతిష్ఠన్తీతినా విదితమిద మాస్తిక జనానాం.

త ఇమే మహానుభావాః ఇతః పరమపి షష్ఠివత్సర పర్యంతంశ్రుతి స్మృతి పురాణ సదాచార సమ్మతం భక్తి పదమనుసరన్తః అనుసారయన్తశ్చాస్తికలోక మాయురారోగ్య భాగ్య భరితాః సుఖం జీయాసురకంపయా భగవతో జానకీజానే రనుకంపయేత్యనవరత మాశాస్మహే.

సన్నిధానం లక్ష్మీనారాయణమూర్తిః అవధానీ

సాంగస్వాధ్యాయ భాస్కరః, మీమాంసా విద్యా ప్రవీణశ్చ

శ్రీరామశరణ్ కుందుర్తి వెంకటనరసయ్య పాకయాజి గారి షష్టిపూర్తి మహోత్సవము గాయత్రీ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతీస్వాములవారి ఆధ్వర్యమున జరుగుచుండుట అస్మదీయులకే గాక ఆంధ్రులెల్లరకును అత్యంత ముదావహము. శ్రీరామశరణ్ గారు చేయున్న భాషాసేవయు, మతసేవయు సకల జనాదర్శ ప్రాయములనుట అతిశయోక్తి కాదు. ఆయన శీలవ్యక్తిత్వములు అత్యంత మాననీయములు.

భగవంతుడు వీరికి పరిపూర్ణ భక్తిజ్ఞాన వైరాగ్యములను ఆయురారోగ్యాది సంపదలను అనుగ్రహించి వీరిచే లోకమునకు ఇతోధిక సేవలు చేయించుగాక.

చిరంతనానందస్వామి కనుపర్తిపల్లి

మీ షష్ట్యబ్ది ఉత్సవ సందర్భమున శ్రీ భగవాన్ మిమ్ము శతాయువులుగాను అపారభక్తి జ్ఞానములతో వర్ధిల్లునట్లుగాను ఆశీర్వదించుగాక.

ప్రభుదత్త బ్రహ్మచారి మహారాజ్
బృందావనం

నరసయ్య పాకయాజిగారు సత్వగుణ సంపన్నులు. ఆధ్యాత్మికముగా నున్నత స్థితికి వచ్చినవారు. కర్మానుష్ఠానమును, ఉపాసనమును ఆధారముగా గొని చిత్తశుద్ధిని చిత్తైకాగ్రతను సంపాదించుకొనిన ముముక్షువులైన మహానుభావులు.

ఇట్టి మహానుభావుని ఆదర్శముగా నుంచుకొని అస్మదాదులము ముందుకు సాగవలసియున్నది. ఇట్టివారిని పూజించుట మనకు శ్రేయఃప్రాపకము. వారు శతాయువులై మనల నాశీర్వదించు నట్లను గ్రహింపవలయునని పరమేశ్వరుని ప్రార్థించు చున్నాను.

జటావల్లభుల పురుషోత్తం కాకినాడ

శ్లో॥ మార్కండేయో మహాభాగా స్సప్తకల్పాంత జీవనః
ఆయురారోగ్య మైశ్వర్యం దత్వాపాయాచ్చ సంపతీ॥

ఉ. ఉక్కటి షష్ఠిపూర్తి యనునుత్సవమున్ దగ జేసుకున్న మే
మిక్కడ సంతసింపమని దేమిటి మాకిది జాలదయ్యె నీ
కెక్కడి భాగ్యమబ్బెనయ నియ్యెడనీవు సుధీమతుండవై
నొక్కడషష్ఠిపూర్తిమతిరొక్కటిసల్పిముదంబునొందుమా

చ. అరువది వత్సరాల్ తమకుహాగయినిండగసంతసంబునన్
నిరుపమ వైభవోన్నతిని నిశ్చలభక్తిని శాస్త్రపద్ధతిన్
సరగున వేడుకల్ జరుప జాలిరటంచును మీ చరిత్రలో
నరయుచునుంటిమట్టులెచిరాయువుమీకిడునచ్యుతుండిలన్

ఇట్లు విధేయుడు
చావలి వామనమూర్తి భట్టిప్రోలు

శ్రీరామశరణ్ వంటి సాధుజీవనులు చాల కొద్దిమంది ఉంటారు. ఈనాడు వీరినిగూర్చి నేను నిజము చెప్పకలిగినానని

నా హృదయపూర్వకముగా మామిత్రులకు జెప్పుచున్నాను. కోటిమందిని ఒకకోటికి తేగలిగిన సచ్చరిత్రులలో వెంకట నరసయ్యగారి చరిత్ర వినుతపాత్రమైనది. ఇట్లు మహాపురుషులు తామై కోరకపోయినా ఉత్తమ చరిత్ర పుట్టి ఆ ప్రాంతమును పవిత్రంచేస్తుంది. అట్టి చరిత్రలను సేకరించటం చరిత్రకారులకు కర్తవ్యం భక్తచరిత్రలు మహారాష్ట్ర దేశమునందువలె ఆంధ్రప్రదేశమున ప్రకటింపబడకుండుట దురదృష్టమనవచ్చు.

నిమేషకాలముకూడా శ్రీహరినామస్మరణచే పవిత్రమైన మానవజాతి అభ్యుదయము కలుగునని మడికట్టుకొని ఆదర్శముగ నిరూపించు శ్రీరామశరణ్ శ్రీకుందుర్తి వెంకట నరసయ్యగారు మాతరమువారని చెప్పుకొను భాగ్యము మాకున్నది. అనేక గ్రామసీమలలో శ్రీరామనామ సంఘము లేర్పడుట వారి కృషిఫలితము. వందలాదిగా వారిరచనలు సాగి సంశయ గ్రంధులను దెగటార్చు గ్రంధములై భక్తజన పాఠ్యములైనవి. భాగవతీకధ మొదలైన అనువదితములు ప్రభుదత్తములుగా ప్రకటించబడి ప్రభుదత్తానందజనకములైనవి. అది ఆంధ్రుల సుకృతఫలము. అంధతమస్సులో పడినా వారిప్రబోధదీప్తిలో పరమార్ధమును దర్శించి కృతార్థులైన వారనేకమంది యున్నారు.

శ్రీరామశరణ్ వెంకటనరసయ్యగారి కిది షష్ఠిపూర్తి సమయము. వారి ఆశయములను వెల్లడించు రచనలకిది విస్ఫూర్తి సమయము. ఇట్టిపరమ భాగవతోత్తములకు పరిపూర్ణము పుష్టినిచ్చుటకు తగినది శాక్తసమయము.

'హరికథాగానకళా ప్రపూర్ణ' పాతూరి మధుసూదనరావు

శ్రీరామశరణ్ కుందుర్తి వెంకట నరసయ్యగారిని దర్శించినప్పుడంతా శ్రీకృష్ణచైతన్యుని శిక్షాష్టకంలోని

"తృణాదపి సునీచేన తరోరివ సహిష్ణునా
అమానినా మానదేన కీర్తనీయ స్సదాహరిః"

అనే శ్లోకం పురుషాకారం ధరించి ఈ తీరున భూమిపై తిరుగుతుందా అనిపిస్తుంది. వారిని వ్యాఖ్యానించడం ఆశ్లోకానికి సజీవ వ్యాఖ్యానం.

పరమహంస శరణ్యుడు రఘుకులతిలకుడు రామభూపాలుడు వారిని శతాధిక ఆయుస్సంపన్నునిగ నొనర్చుగాక.

శ్రీరామ కృష్ణానందస్వామి
గీతావాణి సంపాదకులు

"కశ్చిత్ ధర్మః ప్రత్యగాత్మాన మైతుత్" ఆవృత్త చక్షుః అమృతత్వ మిచ్ఛన్"—అను పురుషసూక్తిని "మనుష్యాణాం సహస్రేషు కశ్చిత్ యతతి సిద్ధయే. యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తితత్త్వతః" అను శ్రీమద్భగవద్గీతా సూక్తికిని ఉదాహరణీయులు శ్రీ శ్రీరామశరణ్ కుందుర్తి వెంకట నరసయ్యగారు.

ఆబాల్యముభక్తిభరితులై, సిద్ధమహాపురుషులశిష్యులై రాత్రింబవలు శ్రీరామనామానుధ్యాన తత్పరులై యదృచ్ఛాలాభసతుష్టులై, నిష్కామ కర్మానుష్ఠాతులై లోక సంగ్ర

సార్థము జీవితయాత్రను గడుపుచున్న శ్రీనరసయ్యగారు షష్టిపూర్తి మహోత్సవములను జరుపుటకు తమశిష్యబృందము నకు తమయంగీకారమునిచ్చుట వారికి శిష్య భక్తకోటిపై గల యనుగ్రహమునకు తార్కాణము. వారి యనుజ్ఞను ఈ సందర్భమున నొందగల భక్తకోటికి నాయభివందనములు.

ఈ షష్టిపూర్తి సన్మానము కారణజన్ములై అద్వైత ప్రచారమునకు తనజీవితమును అంకితము చేసిన శ్రీవిద్యాశంకర భారతస్వాములవారి అధ్యక్ష్యమున జరుగుట సువర్ణమునకు తావి యబ్బినట్లే యగుచున్నది.

శ్రీ భాగవతుల కుటుంబరావు ఎం. ఏ. చిలకలపూడి

శ్రీరామశరణ్ కుందుర్తి వెంకటనరసయ్య పాకయాజి గారు పరమ భాగవతోత్తములు, నిరంతర భగవన్నామ సంకీర్తన ధన్యమూర్తులు, పరమసాత్వికులు, పిఠాపురమున శ్రీవేణుగోపాలస్వామి యాలయమందు జరిగిన మహోత్సవ ములో వీరి నృత్యసహిత సంకీర్తనము మఱపురానిదై యున్నది. ఇట్టిపావనమూర్తికి జరుపు షష్ఠిపూర్తిమహోత్సవము అభినంద నార్హము. వీరి యుపాస్యదైవము వీరికి చిరాయురారోగ్య భాగ్యములను ప్రసాదించుగాక.

వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి పిఠాపురం

శ్రీరామశరణ్ కుందుర్తి వేంకట నరసయ్యగారి భక్తిరసప్రపూర్ణ కథాసంకీర్తనమును విని ఎల్లరు భక్తిరసాంబుధిలో మునిగి తన్మయులై తమ్ము తాము మఱచి యానందింతురనిన నతిశయోక్తి కాదు. వారిదివ్యసంకీర్తనమునాస్వాదించి శ్రీరామచంద్ర పదారవింద సంసక్తచిత్తుడనై శ్రీవారి భక్తిప్రబోధమును నిత్యము స్మరించుకొనుచుందును. నేనే కాదు ఇట్లనుకొనువారిని పలువురను నే నెఱుగుదును. వారి సత్కర్మాచరణనిష్ఠ, భక్తిపారవశ్యము, లేఖినీవాగ్రూపమున ప్రబోధించు ఆస్తికత్వము కొనియాడదగినది. 'స్వయంతీర్ణః పరాన్ తారయతి' యను న్యాయమున కుదాహరణభూతులైన వీరు శ్రీరామానుగ్రహ పాత్రులై చిరాయుష్మంతులై లోకమును తరించునట్లు చేయుదురుగాక యని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను.

కప్పగంతుల సుబ్రహ్మణ్యశాస్త్రి, ఏలూరు

ప్ర శం స

కుందుర్తి నరసయాహ్వయుఁ
డందఱిలో రాముఁజూచు నార్తులఁదేర్పన్
గుండెంతయైన సైఁచును
ముందుగఁదోఁచున బలే! ముముక్షుల సభలోన్

బస్సుచెడి చీఁకటి నెడారి నుస్సురనెడి
పథికుల యవస్థ తనచెవింబడిన యంత

సదిర గంపెఁడు రొట్టెల నటకుఁ దెచ్చి
మంటలార్పిన యీ భక్తు మఱవఁజాల
ప్రేమకరుణ గాక రాముఁడెవం ? దాత్మ
నాదుకొనుటగాక యేది భక్తి ?
రామకరణుఁడెటకేఁగెరా రహస్యం బది
మేలు ! మేలు ! రాముఁడేలు నితని.

'అభినవతిక్కన' తుమ్మలసీతారామమూర్తి అశీస్సులు

బ్రహ్మశ్రీ కుందుర్తి వెంకట నరసయ్య పాకయాజి గారు ఆంధ్రదేశములోని భక్తలోకమునకెల్లను చిరపరిచితులు. ఉపాధ్యాయలోకమునకు వారు ఆదర్శ ప్రాయులు. కీర్తిసము పార్జితులు. సంస్కృతాంధ్ర భాషలలోనేగాక హిందీభాషలో గూడ వారునిష్ణాతులు. వారి తులసీరామాయణ ప్రవచన మాధుర్యము కర్ణాంజలుల తనివిదీరగ్రోలినవారికే తెలియును. శ్రీరామనామ ప్రాశస్త్యము వారికే విదితము. 'బావ్రవారి పరిపూర్ణలోచనులైన శ్రీమారుతుకి శ్రీరఘు నామసంకీర్తన మెంతహృద్యమో శ్రీనరసదాసుగారి కంత అనుభవైకవేద్య మని నాకు దోచుచున్నది. శ్రీరామనామమహాత్త్వమును కూలంకషముగా భక్తులకు దెలియజెప్పిన మహానుభావులలో వీరొకరు మధురమైన శ్రీరామనామమును వారెల్లపుడును గానము జేయుచూ తన్మయత్వము నొందుచుందురు. అట్టి భక్తశిఖామణికి శిష్యబృందము గురుపూజ జేసికొనుట ఆ

శిష్యకోటి పూర్వపుణ్య ఫలమని చెప్పనగును. అనంత కల్యాణ సంధాతయగు పరమేశ్వరుడు వీరికి పూర్ణాయుర్దాయము నొసగి ఆయురారోగ్యైశ్వర్యాదుల ప్రసాదించి భక్తిబీజముల సుక్షేత్రములందు వెదజల్లు నవకాశముల ననంతములుగా ప్రసాదించుగాక.

ఇట్లు శుభదీయుడు

మాధవపెద్ది నాగేశ్వరరావు Retd R. D.D. P. I. గుంటూరు.

పంచరత్న సమర్పణమ్

కుందుర్తివంశజో మాతః రచనాఫలసంయుతః
నరసాఖ్యా భాసమానః అవాపమహతీం ప్రథాం.
పాకయాజీ పూతమనాః నరసార్యో మహామతిః
ఆర్షవిద్యాసముద్ధర్తా రాజతే భారతే భువి.
శ్రీగాయత్రీ పీఠాధ్యక్షః భారతీస్వామి పండితః
జనానాం పాపహరణే కరోతి మహతీం కృషిం.
వ్యుత్పత్తి ప్రతిభాయుక్తాః పండితాః భవ్యభారతే
హిందూమతం సముద్ధర్తుం సుప్రయత్న సమాయుతాః
పాకయాజీ షష్టిపూర్తిః శ్రీరామ శరణ గృహే
బుద్ధాం సంయుత సభాయాం అనేక శుభదాయినీ.

శాస్త్రి వెంకటనరసయ్య

ఉభయభాషాప్రవీణ, చిలకలూరిపేట.

రామశరణ ప్రశంస

శ్రీవరదాస! వెంకటనృసింహసుధీ! చిననాటినాటనే
నీవును బుల్లెశేషగిరి యిష్టులవెంబడి కృష్ణభక్తిఁ బుం
భావముతోటి గోపికల భాతి విహారము సల్పినట్టి యా
భావపురోప కంఠవనవాసము విస్మృతిజెందదెన్నడున్.

చిఱునాడేపుగ రంగురంగుమసితో శ్రీరామతో వ్రాయు చి
త్తరువుల్ నీమదినిల్చి కూర్చినవి సత్యజ్ఞాన సమ్మోద స
త్పరిణామంబును, నిత్యరామశరణత్వంబున్, మహామండలే
శ్వరతన్, దానఁదరింపజేసెద వశేషచ్ఛాత్ర సందోహమున్.

అవురా! సాహసమేదొ చిన్నతనమం దౌదార్యమేపారగన్
లవలేశంబు సమాదరించితని నిర్లక్ష్యంబు నాకేలనే
భవఘోరాంధతమో విలీనుడను నీవా! జ్ఞాన భానుండవున్
భవదీయుండను నన్ను రామశరణస్వామీ! కృపంజూడవే.

అరువదియేండ్ల వృద్ధుడవటందురు కొందరు నిన్ను నేను నీ
వరువదియేండ్ల యౌవనము పందితివందు – మఱర్వదేండ్లు శ్రీ
వరకరుణాకటాక్షము ప్రవాహముగా సుఖసంపదాయువుల్
వెరసి సమాశ్రితాళికి లభింపగనిమ్ము భవత్ప్రబోధముల్.

సంగీతాచార్య, సంగీతవిద్వాన్, సంగీతకాలేజీ
వైస్ ప్రిన్సిపాల్
శి. స. రాజశేఖరం.

మహామండలేశ్వర్ శ్రీరామశరణ్

శ్రీ కుందుర్తి వెంకటనరసయ్య పాకయాజిగారి

షష్ఠిపూర్తి శుభసందర్భమున పుష్పాంజలి

ఉ. శ్రీకరుడైన రాఘవుని చిన్మయగాథను తెల్గు, భూమిలో
ప్రాకటమొప్ప భక్తిరస భావతరంగము లుప్పతిల్లగా
లోకములెల్లబొంగ బుధలోకము మెచ్చగ బల్కుచుంటివో
వెంకటనర్సయాఖ్య! బుధవేద్య! గుణాకర! భక్తశేఖరా!

ఉ. సూరిజనుల్ నుతింప గుణ సుందర కావ్యములల్లి దీక్షతో
హరిహరదివ్యనామముల నార్ష సుధర్మసునీతి భావముల్
కరము మనోజ్ఞలీల భువిగానముజేయుచు నర్సయాఖ్యజీ
నూరువసంతకాలములు నూతన కాంతుల వెల్గుమిద్ధరన్.

తే॥ శ్రీకరంబగు కురుక్షేత్రసీమయందు పార్థునకు గీతబోధించుపరమగురుడు
సర్వశుభములునొసగుచు సాకగాక రామచరణాబ్జసేవకు, రామభక్త
వేదవిజ్ఞానసౌభాగ్య విమలచరితు, పావనాత్ముని, కవివరు, భక్తగురుని
ధరణిమందు కుర్తివెంకటనరసయాఖ్యుధర్మబోధకు. ధర్మాత్ముధర్మచరితు

గీతాసాహిత్య శిరోమణి

పండిత పెమ్మరాజు రాజారావు శివదేవునిచిక్కాల

శ్లో॥ సద్ధర్మభక్త్యుత్కబోధయుక్త శ్రీరామచంద్రే పరమానురక్తః
నాపప్రయాగే సుఖవాసశీలః శ్రీనర్సనాసోజయతాద్విముక్తః.
నర్సంగకాలీబహుపుస్తకానాం సందర్శనేనాత్తసుబోధశీలః
గురుప్రకాండానుగ్రహానర్వసేవ్యశ్రీనర్సనాసోజయతాత్ సుధీమణిః

భక్తోయమార్గాఽసుమతిం సమాప్య విజ్ఞాన పుంభావ సరస్వతీసదా,
విముక్తసంసార సమస్తబంధనః జీయాత్ రమాలాలిత పాదభక్తితః.

‘వ్యాకరణ వేదాన్త విశారద’

చిఱ్ఱావూరి అనంతపద్మనాభశాస్త్రి

శ్రీ విద్యాశంకర భారతస్వామివారి ఆద్వర్యమున శ్రీ శ్రీరామశరణ్ గారి షష్టిపూర్తి మహోత్సవము జరుగుట కొనియాడదగిన విషయము. ‘ససర్వాంశ్చలోకానాప్నోతి సర్వాంశ్చకామాన్ యస్తమాత్మాన మనువిద్య విజానాతీతిహ ప్రజాపతిరువాచ’ అను ఛాందోగ్యోపనిషత్తు చదువుచున్నప్పుడెల్ల ఇట్లుండునా? ఇటులెవ్వరైన సర్వకామములను పొందిరా? అను ప్రశ్న నాలో నుదయించుచుండెడిది. శ్రీ శ్రీరామశరణ్ గారితో పరిచయము లభించి వారి ఆధ్యాత్మికానుభవములను వెల్లడించినపుడు భారతభూమిలో నింతటి తత్త్వవేత్తలు ఈశ్వరాభిన్నులు, ఇట్టి బ్రహ్మవేత్తలు ఇట్టి సర్వపదార్థద్రష్టలు సాక్షాత్కృత సగుణబ్రహ్మలుండిరని నిర్ణయమునకు వచ్చివైచితిని. శ్రీరామశరణ్ గారికి రామునకు అంతటిస్నేహము నేనెక్కడ వినలేదు. వీరివంటి శుద్ధసత్త్వులు, పరమనైష్ఠికులు భాగవతోత్తములే దేశకల్యాణ సంధాయకులు.

చిలుకూరి వీరభద్రశాస్త్రి

లెక్చరర్ W. U. B. కాలేజి, భీమవరం

బ్రహ్మశ్రీ కందుర్తి నరసయ్యగారు నాకు చిరపరిచితులు. సనాతన ధర్మసిద్ధాంతములను హృదయాంగమొనరించుకొనిన పవిత్రజీవులు. రూపుదాల్చిన సనాతనధర్మమే వారని తెలిపినచో అతిశయోక్తి కాజాలదు. వీరుభుజించు ఓదనము రామనామసందీపితమైయుండును. వీరి జీవనలహరి గంగాశైవలినికి సహపాఠి. వీరిని స్మరించినంతనే హృదయము పునీతమగును.

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి
చినగంజాము.

శ్రీరామశరణ్ బాబూ !

మీ షష్టిపూర్తి మహోత్సవమెంతయు సంతోషము గలిగించినది. శ్రీసాయిభగవానుడు చిరాయురారోగ్య భోగ భాగ్య వంశాభివృద్ధులను ప్రసాదించి పలువురు సోదరభక్తులను ఆధ్యాత్మికమార్గమున నడిపించి సుఖశాంతులను పొందు మార్గము మీచే నిర్దేశింపజేయుచు శతహాయనములు మిమ్ము మీకుటుంబమును రక్షించుగాక యని ప్రార్థించువాడను.

ఇట్లు, మీ సోదరభక్తుడు
బాపట్ల హనుమంతరావు

శ్రీ కృష్ణా ఆసుపత్రి తెనాలి

శ్రీరామశరణ్ కుందుర్తి నరసయ్యగారు మహాభక్తులనియు, నిర్మలహృదయులనియు, ప్రజానీకమును భక్తిమార్గము

లోనికి వలిచెడు నైపుణ్యముగల యోధులనియు చెప్పుటలో నతిశయోక్తి లేదు. స్వయముగా వెళ్ళి వారి మందిర వాతావరణమును జూచినపుడేగాక వారికి కంటి శుక్లము తీయునపుడు వారు చూపిన మనోధైర్య స్థైర్యములు నాకెంతయు ఆశ్చర్యానందములు కలిగించినవి. భగవంతుడు వారికి దీర్ఘాయువునిచ్చి సమాజసేవకై యవకాశము ప్రసాదించు గాక.

వెంపటి సూర్యనారాయణ.

శ్రీరామశరణ్ కుందుర్తి వెంకటనరసయ్య పాకయాజి గారు నిరాడంబరులు - నిరంతర భగవన్నామ సంకీర్తనాసక్తులు. రోమరోమమున రామనామమును నినదించు ...ఏ పరమభక్తులు. నిత్యము సత్సంగమునభిలషించు సాధువులు. అస్మదీయుల షష్ఠిపూర్తి శుభసమయమున హృదయపూర్వక శుభాశంసల నందించుచున్నాను. భగ...డు వారికి సర్వశుభములు సమకూర్చుగాక.

"ఆర్ష విద్యాలంకార"
కల్లూరి చంద్రమౌళి.

శ్రీరామనామాంకితమైన జీవిత ప్రగతిలో మోక్ష ...రహస్య పరిశోధనతో విరాజిల్లు వేంకటనరసయ్యగారి ...పరంపరలు భారతదేశమునకు శ్రేయస్కరములు. వారి

ప్రబోధములు పరమార్థ ప్రదాయకములు. వారి సత్కథా కాలక్షేపములు, సంకీర్తన కార్యక్రమములు సకల సంపత్కరములు. వారి షష్టిపూర్తి మహోత్సవము భక్తకోటికి పుష్టికరము. శ్రీరామచంద్రమూర్తి వారికి ఆయురారోగ్య భాగ్యములను ప్రసాదించి భక్తిప్రచారాధిక్యము నొసగూర్చుగాక.

ధనకుధరం వరదాచార్యులు

ఎడిటర్ : శ్రీరామానుజ కీర్తి కౌముది.

సీ. ఘనరామ భక్తుని నిను పుత్రుగాగాంచి
శ్రీలక్ష్మినరసయ్య శ్రేష్ఠుడయ్యె
తనయందు నుద్భవంబును బొందుటను జేసి
కుందుర్తి వంశంబు గొప్పదయ్యె
జనరంజనంబు పెంపునుగన నీవుంట
గుంటూరు మండలమ్మంటె మిన్న
మనవాడ నెడి బుద్ధి కనజేయుచుండుట
మావంటి మిత్రులు మాన్యులైరి

తే. ఏమి బోధించితివో కాని ఎఱుగరాదు
శిష్యవర్గము నిరతంబు చిద్రహస్య
మాత్మ నెఱుగుచు సాంఖ్యయోగానుభూతి
నంది బ్రహ్మంబు కెందినట్లుందురయ్య.

క. శ్రీరామశరణ బిరుదున
నోరారగ నామజపము నుడివి తరింపన్
గోరి ప్రబోధము సేతువు
వీరా నీ షష్ఠిపూర్తి వేడుకయగుగా.

ధూళిపాళ వెంకటసుబ్రహ్మణ్యము
చిలకలూరిపేట.

శ్రీరామశరణ్‌గారి షష్టిపూర్తి మహోత్సవమందు
సమర్పించు నమోవాక భక్తిభావ కుసుమములు

శ్లో. శ్రీరామపాద సరసీరుహ భృంగరాజః
శ్రీరామనామ మధుపాన విశేష చిత్తః
కుందుర్తి వేంకటనృసింహబుధాగ్రగణ్యః
జేజీయతాంభువి నిరంతర రామభక్త్యా.

జయోస్తు రామభక్తాయ బుద్దాం గ్రామ నివాసినే
శ్రీరామశరణరూపాయ మంత్రపూతాయతే నమః

నవవిధ భక్తిమార్గము లనంతముఖమ్ముల శిష్యకోటికిన్
భవరహితమ్ములంచు పలుభంగుల భక్త కథా విశేషముల్
ప్రతిమల మాధురీకథనచాతురి భక్తిమెయిన్ వెలార్చి దా
నవనిసతంబురామపరమార్థ మహాత్మ్యము దెల్పె ధన్యులై.

విధేయుడు
మల్లాప్రగడ శ్రీరంగరావు.

మహామండలేశ్వర్, భాగవతచరితవ్యాస్, శ్రీరామశరణ్

శ్రీ కుందుర్తి వేంకటనరసయ్య పాకయాజగారి

వ జన్మదినోత్సవ సందర్భమునవ్రాసిన ప్రశంసాపద్యములు.

సీ. రామనామజపాన రమ్యతగల్గిన
తండులాల్ భుజియించు ధన్యమూర్తి
వేయిగాయిత్రిని విడువక ప్రత్యహ
మాదృతిజపియించు నార్యమూర్తి
మంత్రోపదేశాల మహినెంతమందికో
మాన్యతసల్పిన మాన్యమూర్తి
భక్త్యుపన్యాసాలు పారవశ్యముగల్గ
సల్పెడు సరససౌజన్యమూర్తి

తే. శాంతమూర్తి దయాసత్య శౌచమూర్తి
నిత్యనైమిత్తికాచార కృత్యమూర్తి
రామనామసుధారసా రామమూర్తి
పూజ్యగురుమూర్తి నరసయ్యపుణ్యమూర్తి

సీ. నీయాకృతినిజూడ నిత్యసాత్వికమైన
నిశ్చలతత్వంబు నిత్యమొదవు
నీదుస్తులనుజూడ నిర్మలనామంబు
కందోయికెవ్వేళ గానబడును
నీప్రసంగము విన్న నిరవధికానంద
సంప్రాప్తిగల్గును సన్నుతముగ
నీదుసంకీర్తన నిరితినివిన్నచో
తనుపారవశ్యంబు తనరుచుండు

తే. నీదుగుణముల నుతియింప నేరనయ్య
నతజనాధారనముగావు నరసయార్య
సహృదయానంద సంధానశక్తినొసగి
సమధికాసీస్సులిడి రక్షసల్పుమయ్య.

శిష్యపరమాణువు
R. వెంకటేశ్వర్లు M. A.
సంస్కృతపండితుడు H. S. స్కూలు. విశాఖపటం.

శ్రీరామశరణ్ గురుస్వామివారి షష్టిపూర్త్యుత్సవ సమయమందలి వినయపూర్వక విన్నపములు

సీ. హరినామబోధకు నాశ్రితవత్సలు
మందస్మితానను మధురభాషు
కమనీయకల్యాణ ఘనగుణశోభితు
వైరాగ్యయుతు వేణుపత్రపాలు
నామసంభాషు శ్రీరామలేఖనలోలు
విందునిభాస్యు నానందదాయు
నంచిత రామనారాయణ హృదయస్థు
శ్రీరామనామ సుచేలధారు

తే. సకలతీర్థ సంచరణు శేషాంబరమణు
శమదమాభరణు పవిత్రచారుశరణు
లోకమంగళకరణు భక్తైకశరణు
గురుశిరోమణి శ్రీరామశరణుదలతు.

సీ. అల సూర్యభగవాను డంధకారము బాప
నవనిపై స్థిరముగా నాగె నొకఁడు
భక్తవత్సలత యే భక్తులందఱిఁ జూడ
వేడ్కతో మూర్తిభవించె నొకఁడు
రామచంద్రుని భవ్యనామమహిమ దెల్ప
భూతనాథుండిల బుట్టె నొకఁడు
సకలశాస్త్రంబుల సారంబునుం, గాని
వచియింపవచ్చిన వ్యాసుఁడొకఁడు

తే. యనగ మనమున దోఁచెడు మనగురువుల
వారి షష్ఠిపూర్త్యుత్సవ వైభవంబు
దురితదూరంబు పరమసంతోషదంబు
మృడకటాక్షంబు ముక్తిదంబది నిజంబు.

నిరాడంబరము

సీ. పండితశాలువల్ నిండుగా ధరియించి
ఎత్తైన గద్దియ లెక్కు గురువు
శిష్య విత్తంబుపై చిత్తంబునుంచి పై
మక్కువ జూపించు టక్కు గురువు
అందరికంటె నేనధికుండనని యహం
కారముతోడను పోరుగురువు
పరమతంబులవారి పరికించి ఈర్ష్యతో
మంచి లేదని వారినెంచు గురువు

తే. కొందఱొందఱో నిల చాలమంది గలరు
కాని భృంగము రీతిగా బూని శిష్య

లందఱిని తనరూపుగా జెందఁజేయు
గురుఁడు శ్రీరామశరణుఁగా కొరుఁడుగలఁడె

ఆదరముఁజూపు స్వభావము

సీ. చూడవచ్చినవారిఁ జూడఁగానే లేచి
సంభ్రమంబున కడుసంతసమున
కుశలమడిగి నెంతో కూరిమి పానీయ
మిచ్చి ఆదరముగా వచ్చి దరికి
ఎంతదూరమునుండి నిటకేఁగుదెంచితో
పాపమెంతో శ్రమపడితివయ్య
భోజనమున కెంతో ప్రొద్దుపోయెను గాన
తిన్నఁగా గూర్చుండి తినుము యనుచు
తే॥ తృప్తిగా భోజనంబిడి తేనెలొలుకు
మాటలాడుచు ఆనందమయుని జేయు
శుద్ధసాత్త్విక గుణముల ముద్దయైన
గురునిగాంతుమె శ్రీరామ శరణువంటి.

సభాపాండిత్యము

చ. చదువఁగలేదు వేదములు సంస్కృతమందునుజూడఁగొప్పకో
విదుఁడునుగాదు సత్సభల వీనులవిందుగ నామవందనం
బు దగినసాధనంబు జనముక్తికి నీ చతురాశ్రమాళికిన్
ఇదినిగమాగమోపనిషదీయమునంచు ప్రమాణమిచ్చుచో
వదనముమూసి తాశిరముఁద్రాల్చరె పండితతార్కికోత్తముల్.

స్వకీయ పరకీయ భేదము లేమి

సీ. పరులగుణంబుల పరికించుటేగాని
అవగుణంబుల నెప్డు నరయబోడు
విద్యాభివృద్ధికై విలువనిచ్చునుగాని
తెలియని వారిగాదలచబోడు
గొప్పవారిని జూపగోరును మదిగాని
పరమతస్థులు యని పలుకబోడు
శైవవైష్ణవుల సచ్ఛీలతగనుగాని
చిహ్నములే ఘనమని చెప్పబోడు
తే. మనమున స్వకీయపరకీయమైనమమత
నించుకేనియు నెప్పుడు నుంచబోడు
భావసంశుద్ధి నుత్తమ భక్తియనును
రామశరణాఖ్య దేశికస్వామివారు.

సుబోధకుడు

సీ. సగుణనిర్గుణములు చక్కగా బోధింప
కరతలామలకము కరణిదోచు
భక్తి రసంబుల బలుకుచో హృదయము
కఠినత్వమును వీడి కరగిపోవు
ధ్యానయోగంబును పూనికతో దెల్ప
తెలియుపద్ధతి తేటతెల్లమగును
కర్మమార్గమునందు మర్మంబు జెప్పుచో
సందేహమంతయు సమసిపోవు

తే. తత్త్వమసి సోహమనెడి వేదాంతమెల్ల
కరమునుంచిన ఫలముల కరణిమరియు
కనులు మూసినట్టులు జెప్పగలసుబోధ
కుండు శ్రీరామశరణుగా కొండుగలడే.

కధాసంకీర్తన

సీ. కాళ్ళకు గజ్జెలుగట్టి కథాకీర్త
నము జేయు సొంపు వర్ణింపనగునె
బాలకృష్ణుని కొంటెలీలలు బాడుచో
పడతి యశోద భావంబు కెందు
శబరి రాముని చారు చరణంబులంబడు
కథబాడ కరుణలో గరగిపోవు
విదురాణి నాతిధ్యవిధము జెప్పుచు శుద్ధ
ప్రేమలో పూర్తిగాలీనమగును

తే. భక్తిరస వెల్లువలజల్లు భావములను
హృదయమునుగూర్చు మధుర వాక్సుధలతోడ
చూపరులచూడ్కులను గొనురూపములను
ప్రజలముంచును ఆనందరాశిలోన.

రామనామ ప్రచారకరత్నము

సీ. వేదంబులందును వేదాంతములయందు
నామమేవర సాధనముగ జెప్పె
ఉపనిషత్తులయందును పురాణములయందు
నామమే జనశరణ్యముగనుడివె

సంహితలందును సాధనములయందు
నామమే భవపాశనాశనియనె
మంత్రశాస్త్రంబుల తంత్రశాస్త్రంబుల
నామమే జపతపసిముమనియె

ఇటుల శాస్త్ర ప్రమాణంబులిచ్చి సకల
పండితుల నామకీర్తనపరుల జేసి
రామనామప్రచారక రత్నమయని
వేరుగానెమనగురువులవారుజగతి.

సద్గురు ప్రాప్తియదృష్టము

మరుభూమియందున బడలికనలవడు
పాంథుముందట గంగ పాఱినట్లు
ఆకటిచిచ్చుచే నలమటబడువాని
దోసిట నమృతంబువోసినట్లు
కడులేమిచే నొడల్ సడలిన పేదకు
పెరటిలో బెన్నిధిదొరకినట్లు
బహుప్రవాహంబునబడి సుడిదిరిగెడు
వానిదరికి దెప్పవచ్చినట్లు

కలుషపూరితమైన ఈ కలియుగమున
వరకృపారసభరితుడు నరసదాస
గురువరునిభవ్యచరణముల్ శరణమయ్యె
దారిదెమనకిప్డు సంజీవకరణిధరణి.

గురువునుమించిన దైవములేదు

సీ. తాపత్రయంబుచే దగ్ధమౌవారికి
నాచార్యపాదము లమృతసములు
దేహమే తానని మోహమొందెడువారి
కాచార్యవచనముల్ జ్యోతిదములు
మంచిచెడ్డలు మది నెంచ నేరనివారి
కాచార్యవరసూక్తి అగ్రగామి
విషయవాసనలచే వెతజెందువారికి
నాచార్యనియమము లౌషధంబు

తే. జగతిగురుచరణంబులే శరణమింక
గురువుమించిన దైవంబు ధరణిలేదు
గురుకటాక్షంబుగలుగుట పరమసిద్ధి
గురుఋణంబును దీర్చగాదరముగాదు.

ఛప్పయ: రామశరణగురునాథ్ చారుచరణనిసిరనాఊం
శుద్ధప్రేమపరిపూర్ణ మూర్తికూం నితమనధ్యాఊం
విషయఘనఘసిలోగ భవాంబుధిడూబే కలిమహాం
జోగజగ్య అరుధ్యానసబనితే ముహామోడహింహాం
తామనామకూంబోలికే సబతారనహిత ఉమాపతి
నరసదాసగురునాథ్ బని ఉతర్యో కైలాసనె జగతి.

శుద్ధప్రేమ పరిపూర్ణమూర్తులైన శ్రీరామశరణ్ గారి పాదములకు నమస్కారము. కలికాలమందు విషయవాసన

యందు లోలురై ప్రజలు భక్తిజ్ఞానములను పూర్తిగామఱచుటచే సులభోపాయమైన నామముచే ప్రజలనుద్ధరించుటకు

భగవంతుడు నరసదాసరూపములో వచ్చిరి.

ఛప్పయ: సబ్ శాస్త్రనిమహఁ నాఁముబడాయీ అధికదిఖాయీ

చైతన్‌ప్రభుజీ తులసిసూర అరుమీరాబాయీ
చాఖ్యో శ్రీహరినామ సుధాకూఁ బనికేమట్ పద
దేఖ నపాయో హమఉనిసంతని మంగళమృదుపద
అబ్ సునిగురుముఖసేహమ సమఝుగయాహరినామరస
మధురమధుర అతిమధురమయ ముఁహాతో ఛోటా
కహూఁకైస.

శాస్త్రములన్నిటియందును నామమహిమ విశేషముగా జెప్పబడినది. చైతన్యప్రభువులవారు, తులసీదాసుగారు, సూరదాసుగారు, మీరాబాయీ మొదలైన భక్తశిఖామణులు తుమ్మెదలై హరినామములోని మాధుర్యమకరందము ననుభవించిరి. కానిమనము ఆసత్పురుషులయొక్క మంగళదాయకములైన మృదువచనములను ప్రత్యక్షముగా ననుభవించలేకపోతిమి. ఇప్పుడు గురువుగారి వదన కమలమునుండి ఆహరి నామరసమును చవిచూడ గలిగితిమి, ఆనామరస మధురాతి మధురమును జెప్పనోరుచాలదు.

పద్యాల సోదరులు

ఈ గ్రంథముద్రణకు విరాళము నొసంగిన వారు

శ్రీ బొలిశెట్టి సీతారామయ్యగారు	116
,, పోలిశెట్టి ఆంజనేయ గుప్తగారు	116
ఒక భక్తురాలు	200
,, పాటిబండ్ల వెంకటేశ్వర్లుగారు	116
,, సనకా వెంకటేశ్వర్లుగారు	116
,, విష్ణుమొలకల సీతారామయ్యగారు	116
,, బొలిశెట్టి హనుమంతరావుగారు	58
,, కర్పూరపు వెంకటనారాయణగారు	58